# భారతదేశ పాలన

## (ప్రభుత్వ పాలన శాస్త్రం)

## బి. ఎ. ద్వితీయ సంవత్సరం

## సెమిష్టర్ –3


**రచయితలు**

**డా. డి .వెంకటేశ్వరరావు**
అధ్యాపకులు,
ప్రభుత్వ పాలనా శాస్త్రవిభాగం (పి. జి.),
శ్రీ వై. ఎన్. కళాశాల, నర్సాపూర్.

**శ్రీ కె.రఘునాధ్**
సమన్వయకర్త,
బి. అర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం,
పి. బి. సిద్ధార్థ కళాశాల, విజయవాడ.

**శ్రీమతి మెహరున్నీసా బేగం**
అధ్యాపకులు

**శ్రీ నీలకంఠం వెంకటేశ్వర్లు**
అధ్యాపకులు

**డా. ఎ. వెంకటరావు**
సహ ఆచార్యులు,
రాజనీతి శాస్త్రము మరియు
ప్రభుత్వ పాలనా శాస్త్రవిభాగం
ఎ. యు. ఎం. ఎస్. ఎన్. పి. జి. సెంటర్, కాకినాడ.

**శ్రీ పసుమర్తి అప్పారావు**
అధ్యాపకులు,
టి.జె.పి.ఎస్. కళాశాల,
గుంటూరు.

**డా.కె. వి.ఆర్. శ్రీనివాస్**
రాజనీతి శాస్త్రము మరియు
ప్రభుత్వ పాలనా శాస్త్రవిభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

**సంపాదకులు**

**ఆచార్య బి. దోసగిరిరావు**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఎ.యం.యస్.యన్. పి.జి. సెంటర్, కాకినాడ.

**సంచాలకులు**

**డా. నాగరాజు బట్టు**
*ఎం ,.ఏ.బీ.ఎంహెచ్..ఆర్.ఎం.,ఎం.ఎస్. సి.(సైకాలజి), ఎల్ ,.ఎం.ఎల్.ఎం.ఏ.(సోషియాలజి), ఎంఇ.. డి., ఎం.ఫీల్., పిహెచ్.డి.*
దూర విద్యాకేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జున నగర్ – 522 510, గుంటూరు.

**Ph : 0863 - 2346208, 2346222, 2346259 ( Study Material)**
**e-mail : anucdedirector@gmail.com**

# బి. ఎ. ద్వితీయ సంవత్సరం, సెమిష్టర్ – 3
# ప్రభుత్వ పాలన శాస్త్రం : భారతదేశ పాలన

**తొలి ప్రచురణ : 2023**

**కాపీల సంఖ్య :**

**© ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం**

ఈ పాఠ్య పుస్తకం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని దూర విద్యాకేంద్రం నందు ద్వితీయ సంవత్సరం బి. ఎ. విద్యనభ్యసించుచున్న విద్యార్థుల కొరకు ప్రత్యేకంగాను మరియు పరిమిత పంపిణికై ఉద్దేశించి ముద్రించబడినది.

**ప్రచురణ కర్త :**
**డా. నాగరాజు బట్టు,**
**సంచాలకులు,**
**దూర విద్యాకేంద్రం,**
**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.**

**ప్రచురించినది :**

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు,పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే 'A' గ్రేడ్ ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడాని సంతోషిస్తున్నాను.ప్రస్తుతం గుంటూరు , ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలలకు డిప్లమో, డిగ్రీ , పీజీ స్థాయి విద్యా బోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003 –2004 లో దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్లి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక గల గృహిణులకు ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బీ.కాం., బి. ఎస్ సి. , పీజీ స్థాయిలో ఎం.కామ్., ఎం.ఎస్ సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బీ.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అని సర్టిఫికెట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యను అభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీవిద్యార్థులు, ఉపాధ్యాయులు, నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి ముమ్ముందు మరింత నిర్దిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాకు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూర విద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవన యాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగ అవకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో–ఆర్డినేటర్లకు, అకాడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్**

**ఉపకులపతి**

**ఆచార్యనాగార్జునవిశ్వవిద్యాలయం.**

**B.A. PUBLIC ADMINISTRATION**

**SECOND YEAR : SEMESTER – III**

**INDIAN ADMINISTRATION (PA-3)**

**Learning outcomes :**

1. Knowledge about the evolution and growth of Indian Administration
2. Familiarity with the constitutional framework on which Indian Administration is based.
3. Grasping the role of Union Executive
4. Understanding the in-built control mechanisms over constitutional bodies in particular and administration in general
5. Delineating the constitutional provisions and dynamics of union -state relationships
6. Awareness about the institutions and mechanism in force for citizen-state interface

**SYLLABUS :**

**UNIT – I : Evolution & Constitutional Framework**

Evolution of Indian Administration during Ancient, Medieval and British period; Constitutional Framework of Indian Administration; and Salient Features of Indian Administration

**UNIT – II : Union Government**

President ; Prime Minister & Council of Ministers; Vice-President:Central Secretariat

**UNIT – III : State Government**

Governor, Chief Minister and Council of Ministers, State Secretariat.

**UNIT – IV : Constitutional Institutions, Union State Relations & Control over Administration**

Election Commission of India; Union Public Service Commission; Union State Relations (Legislative, Executive and Financial).

**UNIT - V : Citizen and State Interface**

Citizens' Grievances Redressal Institutions and Mechanisms; Institutional Mechanism for Prevention of Corruption: Central Vigilance Commission; Lok Pal and Lok Ayukta;

**Recommended Readings :**


1) Arora, Ramesh K. and Goyal, Rajni (1997) Indian Public Administration: Institutions and Issues. New Age International Publishers: New Delhi

2) Avasthi, A and Avasthi, A P (2004) Indian Administration. LaksmiNarain Aggarwal: Agra

3) Balfour, Lady Betty (2015) Lord Lytton's Indian Administration 1876-1880 The Untold History. Gyan Books: New Delhi

4) Basu, D D (2013) Introduction to the Constitution of India (21st Edition). Lexus Nexus: New Delhi

5) Chakraborty, Bidyut (2016) Indian Administration. Sage: New Delhi

6) Fadia, B L and Fadia, Kuldeep (2017) Indian Administration, (New Edition). Sahitya Bhawan: Agra

7) Ghuman, B S; Monga, Anil and Johal, Ramanjit Kaur (Eds.) (2012) Corruption and Quality of Governance: Experiences of Select Commonwealth Countries. Aalekh Publishers: Jaipur

8) Kangle R P (1972) The KautilyaArthshastra. Motilal Banarsidass: New Delhi

9) Kapur, Devesh; Mehta, Pratap Bhanu and Vaishnav, Milan (Eds.) (2017) Rethinking Public Institutions in India. Oxford University Press: New Delhi

10) Maheshwari, S R (2000) Indian Administration. Orient Longman: New Delhi

11) Palmer, N D (1961) Indian Political System. George Allen and Unwin: London

12) Sarkar, Jadunath Sir (1972) Mughal Administration. M.C. Sarkar: Calcutta

13) Sharma, Ashok(2016) Administrative Institutions in India. RBSA Publishers: Jaipur

14) Sharma, M (2007) Indian Administration. Anmol: New Delhi

15) Sharma, Prabhu Datta and Sharma, B M(2009) Indian Administration: Retrospect and Prospect. Rawat Publications: Jaipur

16) Singh, M and Singh, H (1989) Public Administration in India. Sterling Publishers: New Delhi.

# MODEL QUESTION PAPER

## B.A. DEGREE EXAMINATION.

## Second Year – Third Semester

## Part – II : Public Administration

## Paper III – INDIAN ADMINISTRATION

**Time: Three hours** **Max. Marks : 70**

**SECTION A** **( 5 x 4 = 20 Marks)**

Answer any **FIVE** questions.
Each question carries 5 marks.

1. Vice – President.
   ఉపరాష్ట్రపతి.
2. Central Secretariat.
   కేంద్ర సచివాలయం.
3. Governor.
   గవర్నర్.
4. Chief Minister.
   ముఖ్య మంత్రి.
5. Council of Ministers.
   మంత్రి మండలి.
6. Sarkaria Commission.
   సర్కారియా కమిషన్.
7. Abolished 370 Article.
   370 వ అధికరణం రద్దు.
8. Citizen's Grievances.
   పౌర పిర్యాదులు.
9. Lok Sabha Speaker.
   లోక్ సభ స్పీకర్.
10. President Rule.
    రాష్ట్రపతి పాలన.

**SECTION – B** **(5 x 10 = 50 Marks)**

Answer ALL questions.

Each question carries 10 marks.

11. Explain the Indian Administration and its salient features of Indian Administration.
    భారత పాలనను వివరించి, దాని ముఖ్య లక్షణాలను వివరించండి.

    Or

    Explain the powers and functions of the President of India.

    భారత రాష్ట్రపతి అధికారాలు విధుల –ను వివరింపుము.

12. Explain the composition, powers and functions of the Union council of ministers.
    కేంద్ర మంత్రి మండలి నిర్మాణం, అధికారాలు – విధులను వివరించండి.

    Or

    Explain the composition, state secretariat powers and functions.

    రాష్ట్ర సచివాలయం నిర్మాణము, అధికారాలు – విధులను వివరింపుము.

13. Explain the composition of Election Commission, powers and functions.
    ఎన్నికల సంఘం నిర్మాణము, అధికారాలు విధులను వివరింపుము.

    Or

    Explain the composition, Union public service Commission powers and functions (UPSC).

    UPSC నిర్మాణము, అధికారాలు విధులను వివరింపుము.

14. Explain the Union – State Relations.
    కేంద్ర రాష్ట్రా సంబంధాలను –వివరింపుము.

    Or

    Define corruption and its prevention of corruption.

    అవినీతి నిర్వచించి , అవినీతి నివారణ మార్గాలను వివరింపుము.

15. Explain the Central Vigilance Commission powers and functions.
    కేంద్ర విజిలెన్స్ కమిషన్ అధికారాలు విధులు – వివరించండి.

    Or

    Lok Pal and Lok Ayukta.

    లోక్ పాల్ మరియు లోకాయుక్త.

*****

# విషయసూచిక


| యూనిట్ సంఖ్య | పాఠం సంఖ్య | పాఠం పేరు | పేజి సంఖ్య నుండి | వరకు |
|---|---|---|---|---|
| యూనిట్ - 1 | 1 | ప్రాచీన, మధ్య యుగ మరియు బ్రిటిష్ కాలంలో భారతదేశ పరిపాలన యొక్క పరిణామం | 1.1 - | 1.10 |
| | 2 | భారత పరిపాలన యొక్క రాజ్యాంగ ముసాయిదా మరియు భారత పరిపాలన యొక్క లక్షణాల | 2.1 - | 2.7 |
| యూనిట్ - 2 | 3 | భారత రాష్ట్రప తి – ఎన్నికల విధానం, అధికారాలు మరియు విధుల | 3.1 - | 3.10 |
| | 4 | ప్రధాన మంత్రి మరియు మంత్రి మండలి అధికారాలు మరియు విధులు. | 4.1 - | 4.10 |
| | 5 | ఉపరాష్ట్రపతి – కేంద్ర సచివాలయం | 5.1 - | 5.14 |
| యూనిట్ - 3 | 6 | గవర్నర్ నియామకం – అధికారాలు మరియు విధులు | 6.1 - | 6.9 |
| | 7 | ముఖ్య మంత్రి మరియుమంత్రుల మండలి – అధికారాలు మరియు విధులు | 7.1 - | 7.9 |
| యూనిట్ - 4 | 8 | భారత ఎన్నికల సంఘం | 8.1 - | 8.4 |
| | 9 | యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన | 9.1 - | 9.4 |
| | 10 | కేంద్ర – రాష్ట్రసంబంధాలు (శాసన, కార్య నిర్వాహక మరియు ఆర్థిక) | 10.1 - | 10.13 |
| యూనిట్ - 5 | 11 | కేంద్రీయ సత్కారత ఆయోగ్ (సెంట్రల్ విజిలెన్స్ కమిషన్) | 11. 1 - | 11.9 |
| | 12 | లోక్ పాల్ మరియు లోకాయుక్త | 12. 1 - | 12.8 |

# పాఠం-1

# ప్రాచీన, మధ్యయుగ మరియు బ్రిటిష్ కాలంలో భారతదేశ పరిపాలన యొక్క పరిణామం

**లక్ష్యము :**

భారతదేశంలో పరిపాలన వివిధ కాలాలలో అనగా మౌర్యుల కాలంలోను, గుప్తుల కాలంలోను, మొగలుల కాలంలోన ఏవిధముగా పరిణామం చెందినదీ వివరించుటయే ఈ పాఠము యొక్క లక్ష్యము.

బ్రిటీష్ వారు భారత దేశంలోనికి ఏ ఉద్దేశ్యంతో ప్రవేశించినది, ఆ తరువాత వారు క్రమేణా యావత్ భారత దేశమును తమ పాలన క్రిందకు తెచ్చుకొని వివిధ పాలనా వ్యవస్థలను, వాటి నిర్మాణాలను ఏ విధముగా అభివృద్ధి చేసినది వివరించుటయే ఈ పాఠము యొక్క లక్ష్యము.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

1.1 పరిచయం
1.2 మౌర్యుల పాలన
1.3 గుప్తుల పాలన
1.4 మొగలుల పాలన
1.5 ఈస్టిండియా కంపెనీ పాలన
1.6 1858 భారత ప్రభుత్వ చట్టము
1.7 బ్రిటీష్ పాలనా ముఖ్య లక్షణాలు
1.7.1 కేంద్రీకృత పాలన
1.7.2 విస్తృతమైన రాజ్య వ్యవస్థ
1.7.3 ప్రాంతీయ ప్రభుత్వాలు
1.7.4 జిల్లా పాలన
1.7.5 సమన్యాయ పాలన
1.7.6 వ్యవస్థీకృత సివిల్ సర్వీసు
1.7.7 స్థానిక సంస్థలు
1.7.8 న్యాయ వ్యవస్థ
1.8 సారాంశం
1.9 స్వీయ అంచనా ప్రశ్నలు
1.10 ఉపయుక్త గ్రంధాలు

## 1.1 పరిచయం :

ప్రస్తుత భారతదేశ పరిపాలనా వ్యవస్థలోని ఎక్కువ అంశాలు దాదాపు రెండు వందల సంవత్సరాల పాటు మనదేశాన్ని- పరిపాలించిన బ్రిటిష్ వారసత్వము ద్వారా మనకు సంక్రమించినవే. అయినప్పటికీ మనదేశంలో పాలనకు సంబంధించిన పునాదులు ప్రాచీన కాలము నుండీ ఏర్పడి వివిధ కాలాలలో, వివిధ రాజకీయ మరియు ఇతరవ్యవస్థలలో వచ్చిన మార్పులకనుగుణంగా అనేక మార్పులు చెందుతూ ప్రస్తుతము ఈ స్థితికి వచ్చినవి. అయితే భారతదేశ పరిపాలనా స్వరూప, స్వభావాలను సమగ్రంగా అవగాహన చేసుకొనవలెనంటే తప్పనిసరిగా పరిపాలనకు సంబంధించిన ముఖ్య చారిత్రక పరిణామాలను స్థూలముగా తెలుసుకొనవలసిన అవసరము ఎంతైన ఉన్నది. ఎందుచేతంటే మనదేశంలో బ్రిటిష్ వారి పాలన ప్రారంభమమయ్యేటప్పటికి వారు మొగలుల పాలనాయంత్రాగముపై ఆధారపడ్డారు. అదే విధంగా మొగలులు తమ పాలనా కాలంలో వారి కంటే ముందు పరిపాలించిన షేర్షా, గుప్తులు, మౌర్యులు మొదలగు వారి కాలంలో ప్రవేశపెట్టిన పాలనా పద్ధతులను అనుకరించి

పరిపాలన చేయటం జరిగింది. కాబట్టి భారత దేశంలో పాలనా పరిణామాన్ని అవగాహన చేసుకోవాలంటే ప్రాచీన కాలంలోని మౌర్యుల పాలన, గుప్తుల పాలన, మధ్యయుగంలోని మొగలుల పాలన, ఆధునిక కాలంలోని బ్రిటీష్ పాలనకు సంబంధించినటువంటి పరిణామాలను సమగ్రంగా అవగాహన చేసుకోవడం ఎంతైనా అవసరము.

## 1.2 మౌర్యుల పాలన :

వేదకాలంనుండే భారత దేశంలో పరిపాలన ప్రారంభమైనప్పటికీ ఒక నిర్దిష్టమైన పరిపాలనా విధానము వాస్తవంగా మౌర్యుల కాలములోనే ఏర్పడిందని చెప్పవచ్చు. మౌర్య సామ్రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు.

మౌర్యసామ్రాజ్యము క్రీ.పూ. 322 నుంచి 237 వరకు కొనసాగినది. మౌర్య చక్రవర్తులలో చంద్రగుప్త మౌర్యుడు, బింబిసారుడు, అశోకుడు మొదలగు వారు ముఖ్యులు. అశోకుని,తరువాత మౌర్య వారసులు కొంతమంది ఉన్నప్పటికీ ఒక అర్థ శతాబ్ధములోనే మౌర్య సామ్రాజ్యము అంతరించిపోయింది. అయితే మౌర్యుల పరిపాలనను గురించి తెలుసుకొవటానికి మనకు ఎన్నో చారిత్రక ఆధారాలు కలవు. వాటిలో కౌటిల్యుని 'అర్థ శాస్త్రము' మెగస్తనీసు వ్రాసిన 'ఇండికా' అను గ్రంథము, అశోకుని కాలము నాటి శిలాశాసనములు ప్రధానమైనవి. అయితే వీటిలో కౌటిల్యుడు వ్రాసిన అర్థ శాస్త్రము చాలా ప్రధానమైనది. ఇతనినే చాణుక్యుడు లేదా విష్ణుశర్మ అని కూడా అంటారు. ఇతడు వ్రాసిన అర్థశాస్త్రాన్ని మౌర్యులు తమ పరిపాలనకు ఒక మార్గదర్శక ఉద్గ్రంధంగా భావించారు. కౌటిల్యుడు చంద్రగుప్త మౌర్యునికి గురువుగాను, ఆ తరువాత అతని ఆస్థానంలో మంత్రిగాను పనిచేసాడు. మౌర్యుల కాలంలోని పాలనా లక్షణాలను ఈ క్రింది విధముగా వివరించవచ్చు.

**మౌర్యుల పాలనా లక్షణాలు :**

a. కేంద్రపాలన రాజు, రాజ్య స్వభావము: మౌర్యుల కాలంలో రాజ్యము, 'రాజరిక వ్యవస్థ' స్వభావము కలిగి ఉండేది. ఫలితంగా సర్వాధికారాలు రాజుచేతిలో కేంద్రీకృతమైనాయి. అతడే ప్రధాన శాసన కర్త, పాలకుడు, న్యాయనిర్ణేత, సర్వసైన్యాధ్యక్షుడు, అయినప్పటికీ రాజు నిరంకుశంగా పరిపాలించక, దేశధర్మానికి కట్టుబడి ఉండేవాడు. రాజు అధికారాలపై పౌరసభ, జనపద సభ అనే రెండు ప్రజాసభలు అదుపు కలిగిఉండేవి. పౌర సభలో నగర ప్రతినిధులు సభ్యులుగాను, జనపద సభలో గ్రామీణ ప్రాంతాల ప్రతినిధులు సభ్యులుగాను ఉండేవారు. పరిపాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనడానికి ఈ సభలు ఉపయోగపడేవి. ఈ సభల ద్వారా మౌర్యులు కొంతవరకు పాలనలో ప్రజలను భాగస్వాములను చేసినారు.

b. మంత్రి పరిషత్ మౌర్యుల కాలంలో రాజుకు సలహాలివ్వటానికి 4గురు లేదా 5గురితో కూడిన ఒక మంత్రి పరిషత్ ఉండేది. అవసరాన్ని బట్టి ఒక్కొక్క సభ్యుడు మంత్రిత్వశాఖకు అధిపతిగా ఉండేవాడు. వీరికి సహాయము చేయుటకు కొంతమంది అధీనోద్యోగులుండేవారు.

c. మంత్రి పరిషత్తుకు కార్యాలయ విధులలో సహాయమందించేందుకు ఒక సెక్రటరీ ఇన్ చార్జ్ ఉండేవాడు. మెజారిటీ మంత్రుల అభిప్రాయం ప్రకారం రాజు నడుచుకొనేవాడు. ఈ విధంగా మంత్రుల సలహాల ప్రకారమే రాజు నడుచుకునే ఉత్తమ సాంప్రదాయంతో మౌర్యుల పరిపాలనా కాలము కొనసాగినదని చెప్పవచ్చు.

**న్యాయపాలన :**

న్యాయపాలనకు చక్రవర్తి ప్రధాన అధినేతగా ఉండేవాడు. పట్టణాలలోను, గ్రామ ప్రాంతాలలోను ఎన్నో న్యాయస్థానాలుండేవి. వీటిలో గ్రామాధిపతి మరియు కొంతమంది గ్రామపెద్దలు సభ్యులుగా ఉండేవారు. న్యాయస్థానాలను ప్రధానంగా రెండు రకములుగా వర్గీకరించవచ్చు.

అవి

1. ధర్మ స్థాయ
2. కంటక శోధన.

వీటిలో మొదటి దానిని సివిల్ కోర్టుతోను, రెండవ దానిని క్రిమినల్ కోర్టుతోను పోల్చవచ్చు. మౌర్యులు కాలంలో శిక్షలు చాలా కఠినంగా ఉన్నందు వల్ల నేరాలు చాలా తక్కువ ఉండేవని మెగస్తనీసు తవ గ్రంధములో వ్రాసినాడు. అయితే అశోకుని కాలంలో న్యాయనిర్వహణ విధానం చాలా సరళం చేయబడింది.

**సైనిక పాలన :**

మౌర్యుల కాలంలో రాజు పర్వసైన్యాధ్యక్షుడు. యుద్ధ సమయాలలో రాజు స్వయంగా పాల్గొని సైన్యాన్ని నడిపించేవాడు. మౌర్యుల సైనిక బలంలో కాల్బలము, అశ్వబలము, గ బట్టము నావికా బలము ముఖ్యమైనవి. అంతేగాక వీరి కాలంలో సమర్ధవంతమైన గూఢచార వ్యవస్థ ఉండేది. వీరు వర్తకులు, విద్యార్థులు, సన్యాసుల రూపంలో రాజ్యంలో జరిగే విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొనేవారు.

## 1.3 గుప్తుల పాలన :

మౌర్య సామ్రాజ్యము అంతరించిన తరువాత అనేక రాజ్యాలు ఏర్పడటం, పతనము కావటము జరిగినప్పటికీ సామ్రాజ్యాలను ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష పాలకులలో పన్నగిల్లలేదు. ఫలితంగా మౌర్య సామ్రాజ్యము తరువాత చెప్పుకోదగినది గుప్త సామ్రాజ్యము. క్రీ.శ. 300 నుండి క్రీ.శ. 550 వరకు అంటే దాదాపు 250 సం॥ల పాటు ఉత్తర భారతదేశంలో సామ్రాజ్యము కొనసాగినది. వీరి కాలాన్ని భారతదేశ చరిత్రలో స్వర్ణయుగమని చరిత్రకారులు వర్ణిస్తారు.

గుప్తులలో సముద్రగుప్తుడు, రెండవ చంద్రగుప్తుడు, కుమార గుప్తుడు, స్కంధగుప్తుడు మొదలగువారు ముఖ్యులు. గుప్తుల పరిపాలనను గురించి తెలుసుకొనటానికి కాళిదాసు రచనలు, సముద్రగుప్తుని అలహాబాద్ శాసనము, చైనా యాత్రికుడైన ఫాహియాన్. రచనలు ముఖ్యమైన ఆధారాలు.

**రాజు - అతని అధికారాలు :**

వారినే తమ గుప్తుల కాలంలో రాజరికము వంశ పారంపర్యము. అయితే రాజులు తమ కుమారులలో సమర్థులైన వారసునిగా ప్రకటించేవారు. అలహాబాద్ శాసనములో రాజు దైవాంశ సంభూతునిగా వర్ణింపబడినాడు. రాజు సర్వాధికారి, శాసన, రాజకీయ, కార్యనిర్వాహక, సైనిక అధికారాలన్నీ అతనికే అప్పగించబడినాయి. రాజే ఉన్నత న్యాయాధీశుడు.

**మంత్రిమండలి :**

రాజుకు పరిపాలనా వ్యవహారాలలో సహాయ, సహకారాలందించుటకు 8 లేదా 9 మంది మంత్రులతో కూడిన ఒక మంత్రిమండలి ఉండేది. వీరందరి పదవులు వంశపారంపర్యాలే. మంత్రిమండలిలో సాధారణముగా యువరాజులు, కుమారామాత్యులు మొదలగు వారు సభ్యులు. వీరిని రాజే నియమించేవాడు. అయితే మంత్రిమండలి యిచ్చిన సలహాలను రాజు పాటించవచ్చు లేదా పాటించక పోవచ్చు. తుది నిర్ణయము తీసుకునే అధికారము రాజుకే వదిలివేయటము జరిగినది.

**కేంద్ర పాలవ :**

మౌర్యుల వలే గాక గుప్తులు పరిపాలనా వికేంద్రీకరణపై తమ దృష్టిని ఎక్కువగా సారించినారు. రాజధాని నగరంలో 'సర్వాధ్యక్షుడు' అనే అధికారి కేంద్ర ప్రభుత్వము యొక్క ఆదేశాలను రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసేవాడు. అంతేగాక రాజు గారి కొలువులో ప్రతిహార ముఖ్య ప్రతిహార' అనే అధికారులుండేవారు. వీరు రాజ ప్రసాదానికి సంబంధించిన ముఖ్య పనులన్నింటిని చూచెడివారు. వీరుగాక కేంద్ర స్థాయిలో ఎంతోమంది అధికారులుండేవారు.

**రాష్ట్ర, స్థానిక పాలన :**

గుప్తుల కాలంలో సామ్రాజ్యమును పరిపాలనా సౌలభ్యము కొరకు భుక్తిలుగా (రాష్ట్రాలుగా), భుక్తిలు విషయాలుగా' (జిల్లాలుగా) విషయాలు' కొన్ని గ్రామాలుగా విభజించబడినవి. భుక్తిలకు 'ఉపారిక ను అధిపతిగా నియమించేవారు. అయితే వీటిలో కొన్ని సామంత రాజుల ఆధీనములోను, మరికొన్ని రాజప్రతినిధుల అధీనంలోనూ ఉండేవి.

'విషయాల' కు అధిపతిగా "విషయం నిండేవాడు. గ్రామ వ్యవహారాలను 'మహత్' అనే గ్రామ పెద్ద చూచెడివాడు. ఇతనికి 'గ్రామజనపద' అనే ప్రముఖులతో కూడిన ఒక సభ తోడ్పడేది. ఇవిగాక గుప్తుల కాలంలో వివిధ రకాల ప్రతినిధులతో కూడిన జిల్లా పరిపాలనా సంఘాలు ఉండేవి. ఇవి జిల్లాపాలనను నిర్వహించేవి. నగరాల పాలన నగర సంఘాల ద్వారా జరిగేది. దీని అధిపతిని 'నగరిక' అని పిలిచేవారు.

**న్యాయ పాలన :**

గుప్తుల కాలంలో రాజే ఉన్నత న్యాయాధీశుడు. అతని తీర్పులపై అప్పీలు లేదు. దిగువ న్యాయస్థానాలు యిచ్చిన తీర్పులపై రాజధాని నగరములో ఉన్నటువంటి ఉన్నత న్యాయస్థానమునకు అప్పీలు చేసుకొనవచ్చును. గుప్తుల కాలంలో నేరాల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. చాలా వేరాలకు జరిమానా మాత్రమే శిక్షగా విధించేవారు. దేశద్రోహము, తిరుగుబాటు వంటి పెద్దవేరములకు అంగవిచ్ఛేదనము శిక్షగా ఉండేది. ఉరిశిక్ష ఆ కాలంలో లేదని అనేక రచనల ద్వారా తెలియుచున్నది. ఇంతేగాక శ్రేణులు, తదితర స్వచ్ఛంధ వ్యవస్థల సభ్యులు వారి మధ్య వివాదాలను పరిష్కరించుకొవటానికి అనధికారి న్యాయస్థానములను ఏర్పరచుకొనేవారు.

**సైనిక పాలన :**

గుప్తుల కాలంలో సమర్ధవంతమైన సైనిక బలము ఉండేది. రాజే సర్వసైన్యాధ్యక్షుడు. ఎందరో మహాసేనాపతులు సైన్యాన్ని నిర్వహించేవారు. యుద్ధాలలో రాజే స్వయముగా సేవలను నడిపేవాడు.

**రెవిన్యూ పాలన :**

ఆనాటి ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయము. కావున భూమిశిస్తు ప్రధాన ఆదాయ వనరుగా ఉండెడిది. పండిన పంటలలో 1/6 వంతును శిస్తుగా నిర్ణయించేవారు. శిస్తును ధన రూపంలో గానీ, ధాన్య రూపంలో గానీ చెల్లించవచ్చును. ఇవిగాక రేవులు, వస్తువులపై అమ్మకపు పన్ను, గనులు, అడవులు మొదలగు వాటి నుండి ప్రభుత్వమునకు ఆదాయము వచ్చేది..

## 1.4 మొగలుల పాలన :

మౌర్య, గుప్త చక్రవర్తుల తరువాత భారతదేశాన్ని ఒక సార్వభౌమత్వ దేశముగా తీర్చిదిద్దటానికి వివిధ ప్రయత్నాలు జరిగినప్పటికీ ఈ ప్రయత్నాలలో మొగలులు మాత్రమే విజయం సాధించినారని చెప్పవచ్చును. మొగలు సామ్రాజ్యమును క్రీ.శ. 1526వ సం॥లో బాబరు స్థాపించాడు. మొగలు సామ్రాజ్య పాలకులలో బాబరు, హుమాయూన్, అక్బరు, షాజహాను, ఔరంగజేబులు ముఖ్యులు.

1707 సం॥లో ఔరంగజేబు మరణించుటతో మొగలు సామ్రాజ్యము దాదాపు అంతరించినదని చెప్పవచ్చును. మొగలులు భారతదేశాన్ని దాదాపు పూర్తిగా తమ పరిపాలన క్రిందకు తెచ్చుకొనగలిగినారు. మొగలు చక్రవర్తులలో ప్రధానమైనవాడు అక్బరు, ఇతడు తన 50 సంవత్సరాల పరిపాలనలో దేశంలో సమర్ధవంతమైన పరిపాలనా పద్ధతులను ప్రవేశపెట్టి మంచి పరిపాలనాదక్షునిగా పేరుగాంచినాడు. అయితే హుమాయూను ఓడించి ఢిల్లీని ఆక్రమించిన ఆఫ్ఘన్ నాయకుడైన సేల్ హుమాయూన్ను పూర్తిగా ఓడించివాడు.

ఫలితముగా మొగలు రాజ్యము తాత్కాలికముగా పతనమై పోయినది. షేర్ 5 సం॥లు పరిపాలన పద్ధతుల ప్రభావము అక్బరుపై ఎంతగానో కలదు. షేర్ క్రీ.శ. 1540 సం॥లో జరిగిన కనోశియుద్ధములో మాత్రమే పరిపాలించినప్పటికీ చెక్కుని పరిపాలనా పద్ధతులను ప్రవేశ పెట్టినాడు. కావున అక్బరు ప్రవేశపెట్టిన పరిపాలనా.. వ్యవస్థపై సేరా ప్రవేశపెట్టిన పరిపాలనా వ్యవస్థ ప్రభావము ఎంతగానో కలదు. షేరే గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు చక్కని పరిపాలనా పద్ధతులను ప్రవేశపెట్టి ఉే, పరిపాలనా వ్యవహారాలలో చక్రవర్తీ సర్వాధికారి అయినప్పటికీ అతడు నిరంకుశముగా పరిపాలించలేదు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పరిపాలించినాడు. తన సామ్రాజ్యాన్ని 47 సర్కారులుగా విభజించి వాటికి వేరు వేరు ఉద్యోగులను నియమించినాడు. భూసారాన్ని మరియు పండే పంటను బట్టి భూమిని అనేక తరగతులుగా విభజించినాడు.

పంటలో 1/3 వంతు శిస్తుగా వసూలు చేసేవారు. రైతులకు పట్టాలిచ్చి వారి నుండి 'కబాలియన్ లను తీసుకొనివాడు. ప్రభుత్వము పట్ల రైతుకు గల బాధ్యతను తెలుపునది కబాలియత్. రోడ్ల కిరువైపులు చెట్లను నాటించుటయే గాక, బాటసారులు సౌకర్యము కొరకు అక్కడక్కడ పత్రములను ఏర్పాటు చేసినాడు. మొత్తము మీద షేర్షా పరిపాలు కాలము కొద్ది కాలమే అయినప్పటికి చక్కని పరిపాలనా పద్ధతులను ప్రవేశపెట్టినాడు.

**మొగలుల పరిపాలనా వ్యవస్థ :**

క్రీ.శ. 1526 సం॥లో పానిపట్టు వద్ద నాటి ఢిల్లీ సుల్తానయిన ఇబ్రహీం లోడిని ఓడించి బాబరు మొగలు సామ్రాజ్యమునకు పునాదులు వేసినాడు. నాటి నుండి దాదాపు 1857 వరకు మనదేశమును మొగలులు పరిపాలించినారు. మొగలు చక్రవర్తులలో బాబరు, హుమయూన్, అక్బరు, జహంగీరు, షాజహాన్, ఔరంగజేబులు

ప్రధానమైన వారు. అయితే వీరిలో బాబరు, హుమయూన్లు సామ్రాజ్య విస్తరణకై కృషిచేయగా అక్బరు దాదాపు 50 సం॥ పాటు పరిపాలించి సుస్థిరమైన పరిపాలనా వ్యవస్థను ప్రవేశపెట్టినాడు. కావున మొగలుల పాలనకు సంబంధించిన అధ్యయనము అక్బరు నుండి మాత్రమే ప్రారంభమవుతుంది. ఆ తరువాత వచ్చిన మొగలు చక్రవర్తులు కొద్దిపాటి మార్పులతో అక్బరు పాలననే అనుకరించినారు.

**కేంద్రపాలవ :**

రాజు మొగలుల పరిపాలనా పద్ధతిని మజుందార్ అనే రచయిత పారశీక అరబిక్ పద్ధతిగా అభివర్ణించినాడు. ఎందుచేతనంటే 'తూర్పున ఖురాన్ భాషయైన అరబ్బీని, పురాతనము, ప్రసిద్ధమైన పారశీకాన్ని మేళవించి రెండు నాగరికతలను ఐక్యము చేసినాడు. ఈ మిశ్రమంలో పర్షియా నాగరికత పాలు ఎక్కువ కావటంతో దీనిని పారశీక అరబ్బీపద్ధతి అని పిలిచినారు. మొగలుల కాలంలో రాజుకున్న అధికారాలు అసాధారణమైనవి. అతడు శాసన, కార్యనిర్వాహక, న్యాయాధిపతి, సైన్యాధిపతి. అతని మాటకు తిరుగు లేదు. అయినప్పటికీ ఇస్లాం మత సంప్రదాయాలు, సంస్కృతులు అతని పాలనా చర్యలను నియంత్రణ చేసేవి.

**మంత్రి మండలి :**

చక్రవర్తికి పరిపాలనా వ్యవహారాలలో సహాయ సహకారాలందించుటకు 4 గురు అధికారులతో కూడిన ఒక మంత్రిమండలి ఉండేది. వీరిలో 'వకీల్' అనే అధికారి భూమిశిస్తు, పన్నులు, ఆదాయ, వ్యయాలు మరియు ఇతర ఆర్థిక విషయాలకు సంబంధించి చక్రవర్తికి కుడి భుజముగా వ్యవహరించేవాడు. 'మీర్ భక్షి' సైన్యాధికారిగా వ్యవహరించి చక్రవర్తికి సైనిక విషయాలలో సహాయ సహకారాలందించేవాడు. దేశంలోని వివిధ అధికారులు, రాజప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారుల యొక్క కార్యకలాపములకు సంబంధించి సమగ్రమైన నివేదికలను తయారుచేసి దానిని చక్రవర్తికి సమర్పించేవాడు. అంతేగాక చక్రవర్తికి సంబంధించిన భద్రతా ఏర్పాట్లు కూడా ఇతనే చూనెడివాడు. 'సాదర్' అనే అధికారి మతపరమైన వ్యవహారాలు చూసేవాడు.

**రెవిన్యూ పాలన :**

రెవిన్యూ విషయంలో ముఖ్యంగా భూమిశిస్తు విషయంలో అప్పటి దివాన్ అయిన తోడరమల్లు కృషి ఫలితంగా అక్బరు సరియైన భూమిశిస్తు విధానాన్ని ప్రవేశపెట్టినాడు. భూసారాన్ని బట్టి భూములను నాలుగు రకాలుగా వర్గీకరించినాడు. పంటలో 1/3 వంతును పన్నుగా చెల్లించవలసి ఉంటుంది. పన్నును ధనరూపంలో గానీ లేదా ధాన్య రూపంలో గానీ చెల్లించవచ్చును. కరువు కాటకాలు వచ్చినపుడు శిస్తును పూర్తిగా మాఫీ చేయుటయే గాక, తిరిగి పంటలకు ఋణాలు యిచ్చేవారు. రైతులు తమ భూమి శిస్తును నేరుగా ప్రభుత్వ కోశాగారమునకు చెల్లించే సదుపాయము కల్పించబడినది. భూమి శిస్తేగాక ఎగుమతి, దిగుమతి పన్నులు, ఉప్పు పన్ను, వర్తక, వ్యాపారాలపై అమ్మకపు పన్ను. గనులపై పన్ను మొదలగు వాటి ద్వారా, ప్రభుత్వమునకు ఆదాయము లభించేది. అయినప్పటికీ ప్రభుత్వమునకు లభించే ఆదాయములో అధికభాగము భూమిశిస్తు నుండే లభించేది.

**న్యాయపాలన :**

మొగలుల కాలంలో న్యాయపాలనకు మంచి ప్రాముఖ్యత యివ్వబడినది. అందుకుగాను క్రిందిస్థాయి నుండి పై స్థాయివరకు వ్యవస్థీకృతమైన న్యాయస్థాన యూనిట్లు ఉండేవి. దేశంలో అత్యున్నత న్యాయస్థానము 'చక్రవర్తి న్యాయస్థానమే'. ఇతడు ఇస్లామిక్ చట్టము ప్రకారము నిర్ణయములు చేసేవాడు. ఈ విధి నిర్వహణలో చక్రవర్తికి ఇతర న్యాయవేత్తలు సహాయపడేవారు. ఇదేగాక ప్రతిరోజు సూర్యోదయమైన కొద్దిసేపటికే చక్రవర్తి ప్రజలకు దర్శనమిచ్చి వారి అర్జీలను, ఫిర్యాదులను విచారించి న్యాయనిర్ణయము చేసేవాడు. దీనినే, 'జరోఖి-ఇ-దర్శన్' అని అందురు. ఇది ఒక ధర్మ దర్శనము వంటిది. కానీ ఔరంగజేబు కాలంలో ఈ పద్ధతి రద్దుచేయబడినది. ఆనాటి కాలంలో శిక్షలు చాలా భయంకరముగా ఉండేవి. కనుగుడ్లలో సూదులను గుచ్చి అంధులను చేయటం, జంతు చర్మాలతో నేరస్తులను కట్టి వీధులలో తిప్పడం, కొరడా దెబ్బలను కొట్టడం, జైలులో విషమివ్వటం మొదలగు శిక్షలను రాజకుటుంబీకుల నుంచి సామాన్యుల వరకు విధించేవారు. ఫలితంగా నేరాల సంఖ్య అతి స్వల్పంగా ఉండేది.

**తపాలా-గూఢచారి శాఖ :**

ఈ శాఖకు అధిపతిగా కేంద్రములో ఒక మంత్రి ఉండేవాడు. ఇది దేశ వ్యాప్తమైన శాఖ. ఈ శాఖకు సంబంధించిన మంత్రికి దేశములోని వివిధ యూనిట్ల నుండి ఎప్పటికప్పుడు వార్తలందుతూ ఉండేవి. గూఢాచారులలో కొరియర్, రన్నర్ అనే 2 రకాల వారుండేవారు. వీరిలో 'కొరియర్' గుర్రము మీద దూర ప్రాంతాలకు,

రన్నర్ నడిచి గానీ, పరుగెత్తి గానీ కొన్ని దగ్గర ప్రాంతాలకు వెళ్ళేవాడు. ఈ విధంగా మొగలుల కాలంలో తపాలా గూఢాచారి శాఖ సమర్థవంతంగా తన విధులను నిర్వహించేది.

## 1.5 ఈస్టిండియా కంపెనీ పాలన :

క్రీ.శ. 1600 సం॥లో చొరవ కలిగిన కొంతమంది ఆంగ్లేయ వర్తకులు ఒక వర్తక సంఘమును ఏర్పాటు చేసినారు. దీనినే 'లండన్ కంపెనీ' అని అందురు. ఈ కంపెనీ నాటి ఇంగ్లండు రాణియైన ఎలిజబెతు భారతదేశముతోను, ఇతర తూర్పు దేశాలతోను వర్తకము చేయుటకు తమ కంపెనీకి అనుమతి నివ్వవలసిందిగా అభ్యర్థించినారు. ఫలితంగా క్రీ.శ. 1600 సం॥ డిసెంబరు 31వ తేదీ వాడు 'లండన్ కంపెనీ' కి 15 సం॥ పాటు స్వేచ్ఛగా వ్యాపారము చేసుకొనటకు అనుమతి పత్రాన్ని మంజూరు చేయడమైనది. ఫలితంగా కంపెనీ నాటి భారత దేశ చక్రవర్తియైన జహంగీరు అనుమతితో భారత దేశంలోని ముఖ్య పట్టణాలలో ముఖ్యంగా సముద్ర తీరప్రాంతమందలి రేవు పట్టణాలలో వ్యాపార కేంద్రాలను నెలకొల్పి వాటి పరిరక్షణకై బలమైన కోటలను నిర్మించినది.

1702 సం॥లో లండన్ కంపెనీకి పోటీగా మరొక క్రొత్త కంపెనీ అవతరించి దానితో పోటీకి సిద్ధపడినది. ఫలితంగా రెండు కంపెనీలు తీవ్రంగా నష్టపోయి ఒక ఒప్పందానికి వచ్చినాయి. ఆ ఒప్పందము ప్రకారము రెండు కంపెనీలు కలసి 'యునైటెడ్ ఈస్టిండియా కంపెనీ'గా ఏర్పడినాయి. అయితే బ్రిటీష్ వారు భారత దేశానికి రాక పూర్వమే పోర్చుగీసువారు, డచ్చివారు, ఫ్రెంచివారు మన దేశంలో వర్తకము చేస్తూ వుండేవారు. భారత దేశంలో వర్తకాధిపత్యము సాధించుటకు ఒకరితో మరొకరు ఘర్షణలకు దిగి పోరాటాలు కొనసాగించినారు. ఈ పోరాటాలలో బ్రిటీష్ వారు ఫ్రెంచి, డచ్చి, పోర్చుగీసు వారిని ఓడించి విజేతలైనారు. కాలక్రమేణా కంపెనీ తన సైనిక బలగాలను పెంపొందించుకొంటూ భారత దేశ రాజకీయాలలో తలదూర్చి కొన్ని స్వదేశీ సంస్థానాలపై యుద్ధాలను ప్రకటించి వాటిని కైవసము చేసుకొన్నది. ఈ యుద్ధాలలో 1757వ సం॥లో జరిగిన ప్లాసీ యుద్ధము, 1764వ సం॥లో జరిగిన బక్సారు యుద్ధాలు చాలా ప్రధానమైనవి.

ఈ విధంగా 1773వ సం॥ నాటికి కంపెనీ సువిశాలమైన సామ్రాజ్యమును స్థాపించి, నూతన పరిపాలనా విధానమును ప్రవేశపెట్టినది. కానీ కంపెనీ పరిపాలన అవినీతికి, అధిక వ్యయానికి గురి కావడంతో సమస్యల సుడిగుండంలో చిక్కుకొని దివాలాకు సిద్ధమైనది. ఇటువంటి పరిస్థితులలో కంపెనీ వారు ఇంగ్లండు ప్రభుత్వాన్ని ఒక మిలియన్ పౌండ్ల ఋణానికై అర్ధించినారు. కంపెనీ వ్యాపారుల మరియు ఉద్యోగుల అవినీతి, అక్రమ చర్యలను అరికట్టుటకు బ్రిటిష్ పార్లమెంటు, కంపెనీ భారతీయ వ్యవహారాల్లో జోక్యము చేసుకొనవలసి వచ్చినది. దీని పర్యవసానమే 1773వ సం॥లో బ్రిటీష్ పార్లమెంటు రూపొందించిన మొట్ట మొదటి చట్టము రెగ్యులేటింగ్ చట్టము.

ఈ చట్టము ప్రకారము బెంగాలు పరిపాలిస్తున్న గవర్నరు ఇకపై గవర్నరు - జనరల్ గా వ్యవహరించబడతాడు. అంతేగాక మద్రాసు, బొంబాయి గవర్నరులు తమ విధి నిర్వహణలో బెంగాల గవర్నర్ జనరల్ ఆజ్ఞలకు లోబడి వ్యవహరించవలసి ఉంటుంది. ఆ తరువాత ఈ చట్టములో వున్నటువంటి లోపాలను 1781వ సం॥లో రూపొందించబడిన సవరణ చట్టము, 1784వ సం॥లోని పిట్స్ ఇండియా చట్టాలు తొలగించినాయి. ఈ విధంగా అవసరాన్ని బట్టి బ్రిటీష్ పార్లమెంటు కంపెనీ వ్యవహారాలలో జోక్యము చేసుకొని కావలసిన శాసనాలను రూపొందించినది. ఆ తరువాత ప్రతి 20 సం॥ల కొకసారి కంపెనీ వ్యాపార హక్కుమ పొడిగిస్తూ బ్రిటీష్ పార్లమెంటు ఛార్టర్ చట్టాలను రూపొందించినది. వీటిలో 1793, 1813, 1833 చట్టాలు ప్రముఖమైనవి.

1813 ఛార్టరు చట్టము కంపెనీ గుత్త వ్యాపారము చేసుకొనే హక్కును రద్దుచేసి ఆ హక్కును బ్రిటనులోని వర్తకులందరికీ అప్పగించినది. 1833 ఛార్టరు చట్టము మిగిలిన శాసనములలో కెల్లా చాలా ప్రధానమైనది. ఈ చట్టము ప్రకారము బెంగాల్ గవర్నర్ - జనరల్ భారత దేశ గవర్నరు జనరల్ అయినాడు. అంతేగాక ఈ చట్టము ద్వారా కంపెనీ వ్యాపారధికారాలు రద్దయి పాలనాధికారాలు మిగిలినాయి. పార్లమెంటు అధికారము పెరిగినది. 1853 ఛార్టరు చట్టము ఆంగ్లదేశపు పార్లమెంటు జారీ చేసిన చిట్టచివరి శాసనము. ఈ చట్టము కంపెనీ అధికారాలను మరొక 20 సం॥లకు పొడిగించలేదు. దీని ప్రకారము కంపెనీ అధికారాలు పూర్తిగా తొలగిపోయి పార్లమెంటు అధికారము పెరిగినది. ఇదే క్రీ.శ. 1858 సం॥లో కంపెనీ ప్రభుత్వము రద్దు కావడానికి నాంది అని చెప్పవచ్చును.

## 1.6 1858 భారత ప్రభుత్వ చట్టము :

అసమర్థమైన కంపెనీ పరిపాలన, డల్హౌసీ ప్రవేశపెట్టిన రాజ్య సంక్రమణ సిద్ధాంతము వలవ స్వదేశ రాజులలోను, ఉన్నతవర్గాలలోను తీవ్రమైన అసంతృప్తి ఏర్పడి 19వ శతాబ్దంలో భారతీయులు అనేక తిరుగుబాటులు చేసినారు.

వాటిలో 1857వ సం॥లో జరిగిన తిరుగుబాటు చాలా ప్రధానమైనది. దీనినే సిపాయిల తిరుగుబాటు' లేదా 'మొదటి స్వాతంత్ర్య సంగ్రామము' అని అందురు. ఈ తిరుగుబాటు 1857వ సం॥ మే 10వ తేదీన మీరట్లో ప్రారంభమైనది. ఢిల్లీ, ఆగ్రా, అయోధ్య ప్రాంతాలలోను, మధ్య ఇండియాలోనూ ఉధృతముగా కొనసాగినది. మీరట్లో సిపాయిలు యూరోపియన్ అధికారులను వధించి వెంటనే ఢిల్లీకి పోయి రెండవ బహదూర్షాను భారత చక్రవర్తిగా ప్రకటించినారు. కానీ బ్రిటీష్ వారు ఈ తిరుగుబాటును చాలా క్రూరముగా అణచివేసినారు. చక్రవర్తి బహదూర్షాను పదవి నుండి తొలగించి, రంగూన్లో ప్రవాస శిక్షను విధించినారు. తిరుగుబాటు ప్రయత్నము విఫలము కావటంతో దీనిని ఆసరాగా తీసుకొని బ్రిటీష్ పార్లమెంటు 1858 వ సం॥ ఆగస్టులో భారత ప్రభుత్వ చట్టమును రూపొందించినది.

ఈ చట్టము ద్వారా భారతదేశంలో పాలనాధికారము కంపెనీ నుండి రాజమకుటానికి బదిలీచేయబడింది, అంతేగాక పిట్స్ ఇండియా చట్టము ప్రవేశపెట్టిన ద్వంద్వ ప్రభుత్వము రద్దుచేయబడి బ్రిటీష్ మంత్రిమండలిలోని సభ్యుడైన భారత వ్యవహారాల కార్యదర్శి (Secretary of State for India) ద్వారా భారత దేశములో పరిపాలన సాగించటము ప్రారంభమైనది. ఇతడు భారత దేశ పరిపాలనకు సంబంధించి బ్రిటీష్ పార్లమెంటుకు బాధ్యత వహిస్తాడు. పాలనా వ్యవహారాలలో ఇతనికి సలహాల నిచ్చేందుకు గాను ఒక సలహా మండలి' (Advisory Council) ఏర్పాటైనది. దీనిలో మొత్తము 15 మంది సభ్యులుంటారు. వీరిలో 8 మందిని బ్రిటీష్ రాజు లేదా రాణి నియమించగా, మిగిలిన 7 గురిని కంపెనీ డైరెక్టర్లు ఎన్నుకుంటారు. వీరిలో సగము మందికి పైగా భారత దేశ పాలనా వ్యవస్థలో కనీసము 10 సం॥లు అనుభవము కలిగిన వారై ఉండవలెను. ఈ మండలికి అధ్యక్షులుగా భారత వ్యవహారాల కార్యదర్శి ఉంటాడు.

ఆర్థిక విషయాలలో తప్ప మిగిలిన విషయాలలో కౌన్సిల్లోని అధిక సంఖ్యాకుల అభిప్రాయాన్ని కార్యదర్శి త్రోసిపుచ్చవచ్చును. అంతేగాక ఈ చట్టము ద్వారా గవర్నర్-జనరలు ఇక నుండి రాజప్రతినిధిగా (Viceroy) కూడా వ్యవహరిస్తారు. అయితే ఈ చట్టంలో కూడా కొన్ని లోపాలు లేకపోలేదు. ముఖ్యంగా ఈ చట్టము శాసన నిర్మాణంలో భారతీయులకు ప్రాతినిధ్యము కల్పించలేదు. అందువలన 1861వ సం॥లో భారత కౌన్సిళ్ళ చట్టాన్ని బ్రిటీష్ ప్రభుత్వము రూపొందించి కేంద్ర, రాష్ట్ర శాసనసభలలో అనధికార సభ్యుల పేరిట భారతీయులకు ప్రాతినిధ్యము కల్పించినది. ఆ తరువాత 1909, 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలను బ్రిటీష్ పార్లమెంటు ఆమోదించి భారతీయులకు తగు విధంగా శాసన నిర్మాణ శాఖలలో ప్రాతినిధ్యము కల్పించినది.

## 1.7 బ్రిటీష్ పాలన ముఖ్య లక్షణాలు :

దాదాపు 200 సం॥ల పాటు బ్రిటీష్ వారు మనదేశమును పరిపాలించుట జరిగినది. ఈ సుదీర్ఘ పాలనా కాలంలో తమ ప్రయోజనాలను పరిరక్షించుకోవటానికి భారతదేశ పరిపాలనలో వారు అనేక మార్పులను ప్రవేశపెట్టినారు. ఈ మార్పులు ప్రత్యక్షముగా బ్రిటీష్ వారికి అనేక లాభములు చేకూర్చి పెట్టినప్పటికీ, పరోక్షంగా భారతీయులకు కూడా కొన్ని ప్రయోజనములు కలుగ చేసినవి. వీటిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు బ్రిటీష్ పాలనా ముఖ్య లక్షణాలను పరిశీలించుదాము.

### 1.7.1 కేంద్రీకృత పాలన :

బ్రిటీష్ వారు తమ వ్యాపార మరియు వ్యాపారేతర ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి కేంద్రీకృత పాలనా వ్యవస్థను ప్రవేశపెట్టినారు. దీనికి సంబంధించిన ఛాయలు మొట్టమొదటిసారిగా 1773వ సం॥లో చేసిన రెగ్యులేటింగ్ చట్టములో మనకు విశదమవుతాయి. ఈ చట్టము ప్రకారము బెంగాల్ గవర్నరు ఇకపై ఇతర ప్రెసిడెన్సీలైన బొంబాయి, మద్రాసు గవర్నర్ల గవర్నర్ జనరల్ గా వ్యవహరించబడతాడు.

వీరు తమ విధి నిర్వహణలో బెంగాల్ గవర్నర్ జనరల్ ఆజ్ఞలకు ఆదేశాలకు లోబడి వ్యవహరించవలసి ఉంటుంది. పరిపాలనా విషయాలలో గవర్నర్ జనరలక్కు సలహాలిచ్చుటకు 4 గురు సభ్యులత కూడిన ఒక కౌన్సిల్ ఏర్పడినది. అదే విధంగా 1784వ సం॥లో చేసిన పిట్స్ ఇండియా చట్టము కూడా మరింత కేంద్రీకృ పాలనకు దోహదము చేసినది. ఈ చట్టము ప్రకారము ఇంగ్లండులో ఒక 'నియంత్రణ బోర్డు' (Board of Control) ఏర్పా చేయబడినది. దీనిలో 6 గురు సభ్యులుంటారు. కంపెనీకి సంబంధించిన సివిల్, మిలటరీ, రెవిన్యూ వ్యవహారాలను ఈస్టిండియా కంపెనీ యొక్క 'సంచాలకులు కోర్టు' (Court of Director) కేవలము నామమాత్రపు సంస్థగా మిగిలిపోయింది. మద్రాసు, బొంబాయి రాష్ట్రాలపై గవర్నర్ జనరల్ అధికారాలు విస్తృతమైనవి. అదే విధముగా 1833 ఛార్టరు చట్టము బెంగాల్ గవర్నరు జనరల్ హోదామ భారత గవర్నర్ జనరల్ గా మార్చి మరింతగా కేంద్రీకృత పాలనను ప్రవేశపెట్టినది. ఆ తరువాత 1857వ సం॥లో జరిగిన సిపాయిల తిరుగుబాటు వలన 1858వ సం॥లో భారత ప్రభుత్వ చట్టాన్ని రూపొందించవలసి వచ్చినది.

ఈ చట్టము వలన భారత దేశ పరిపాలన కంపెనీ నుండి రాజముకుటానికి (Crown) బదిలీ చేయబడి, భారత వ్యవహారాల కార్యదర్శి (Secretary of State for India) అనే పదవి ఏర్పాటయినది. ఫలితంగా అంతకు ముందున్న బోర్డు ఆఫ్ కంట్రోలు, డైరెక్టర్ల కోర్టులు రద్దయి, వాటి అధికారాలు భారత వ్యవహారాల కార్యదర్శికి బదిలీ చేయబడినాయి. అంతేగాక 1915లో చేయబడిన ఏకీకరణ చట్టము (Consolidation Act of 1915) కూడా కేంద్రీకృత పాలనా వ్యవస్థను మరింత బలపడేటట్లు చేసినది. అయినప్పటికీ పరిపాలనలో కొంతవరకు భారతీయులకు భాగస్వాములను చేయుటకు కూడా కొన్ని ప్రయత్నాలు జరిగినవి. ముఖ్యంగా 1919 మాంటేగు - చేమ్స్ ఫర్డు సంస్కరణల చట్టము కేంద్ర, ప్రాంతీయ ప్రభుత్వాల మధ్య అధికార విభజన చేసినది. అంతేగాక ప్రాంతీయ ప్రభుత్వాలకు కొంతవరకు వాటికి సంబంధించిన అంశాలలో స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించినది. అయినప్పటికీ భారతదేశ వ్యవహారాల కార్యదర్శి శక్తివంతమైన అధికరిగా కొనసాగినాడు. ఈ విధంగా బ్రిటీష్ వారు భారతదేశంలో కేంద్రీకృత పాలనను నెలకొల్పినారు.

### 1.7.2 విస్తృతమైన రాజ్య వ్యవస్థ :

ప్రారంభంలో తూర్పు ఇండియా కంపెనీ కేవలము రెండు శాఖల లేదా కమిటీల సహాయంతో పనిచేసేది. అవి సెలక్ట్ కమిటీ మరియు రహస్య కమిటీలు. కానీ ఆ తరువాత పబ్లిక్ శాఖ, వాణిజ్య శాఖలు ఏర్పడినవి. కానీ 1772వ పం॥లో సెలక్ట్ కమిటీ స్థానంలో రెవిమ్యూ బోర్డు ఏర్పాటైనది. ఆ తరువాత 1774లో సైనిక శాఖ ఏర్పాటైనది. ఈ విధంగా అవసరాల కనుగుణముగా అనేక శాఖలను ఏర్పాటే చేయవలసి వచ్చినది. ఫలితంగా 1945వ సం: నాటికి కేంద్రంలో శాఖల సంఖ్య 194 పెరిగినది. ఈ విధంగా బ్రిటీష్ ప్రభుత్వము విస్తృతమైన రాజ్య వ్యవస్థను ఏర్పాటు చేసినది.

### 1.7.3 ప్రాంతీయ ప్రభుత్వాలు :

వర్తక, వ్యాపారాల కొరకు మన దేశానికి వచ్చిన బ్రిటీష్ వారు ఇక్కడ వున్న రాజకీయ అనైక్యతను ఆధారముగా చేసుకొని భూభాగములను ఆక్రమించుచూ క్రమేణా భారత దేశమునంతటిని తమ ఆధీనంలోనికి తెచ్చుకొనివారు. మొదట బొంబాయి, మద్రాసు, కలకత్తా, ప్రెసిడెన్సీలను ఏర్పాటు చేసినారు. కానీ అవి చాలా చిన్న ప్రదేశాలు, కానీ కాలక్రమేణా కంపెనీ కొత్త ప్రదేశాలను సంపాదించి వాటిని ఈ మూడు ప్రెసిడెన్సీలలో ఏదో ఒక దానిలో విలీనము చేయటము జరిగినది. కానీ ఆ తరువాత కంపెనీ ఎక్కువ భూభాగాలను సంపాదించటంతో నూతన రాష్ట్రాలను ఏర్పాటు చేయవలసిన అవసరము ఏర్పడినది. 1919 చట్టము రూపొందించే సమయము నాటికి మద్రాసు, బొంబాయి, కలకత్తా, సంయుక్త పరగణాలు, పంజాబ్, బీహార్, ఒరిస్సా, బర్మాలు లేఫ్టినెంట్ గవర్నర్లు ఆధీనంలోని రాష్ట్రాలుగా ఉండేవి. అస్సాము, మధ్య పరగణాలు 'చీఫ్ కమీషనరుల అధీనంలోని రాష్ట్రాలుగా ఉండేవి.

1919 చట్టము పాలనా విషయాలను కేంద్ర, ప్రాంతీయ ప్రభుత్వాల మధ్య విభజించినది. అంతేగాక, ఈ చట్టము ప్రాంతీయ ప్రభుత్వాలలో ద్వంద్వ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, అవి నిర్వహించుకొనే వ్యవహారాలలో కొంత వరకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించినది. కానీ ఇది మన దేశ నాయకులను సంతృప్తి పరచలేదు. 1935 భారత ప్రభుత్వ చట్టము క్రింద 11 గవర్నర్ రాష్ట్రాలున్నాయి. ఈ చట్టము రాష్ట్రాలలోని ద్వంద్వ ప్రభుత్వాన్ని రద్దుచేసి వాటికి కొంతవరకు స్వయంపాలనాధికారము కల్పించి బాధ్యతాయుత ప్రభుత్వ విధానమును ఏర్పాటు చేసినది. ఈ చట్టము పాలనాంశాలను మూడు జాబితాలుగా విభజించినది.

అవి

1. సమాఖ్య జాబితా
2. రాష్ట్ర జాబితా
3. ఉమ్మడి జాబితా

ప్రాంతీయ ప్రాముఖ్యత కలిగినటువంటి దాదాపు 54 పాలవాంశాలు రాష్ట్ర జాబితాలో చేర్చబడినాయి.

అంతేగాక ప్రజల చేత ఎన్నుకొనబడిన మంత్రుల సలహా నమపరించి గవర్నర్ రాష్ట్ర పరిపాలనను. నిర్వహించవలసి ఉంటుంది. దీనినే రాష్ట్రాల స్వయంపాలన (Provincial Autonomy) అని అంటారు. ఈవిధముగా 1919 చట్టముతో పోల్చి చూచినట్లయితే 1935 భారత ప్రభుత్వ చట్టము రాష్ట్రాలకు అధిక స్వయం ప్రతిపత్తిని కల్పించినది. 1 స్వాతంత్ర్యము పొందే నాటికి A, B, C అనే మూడు తరగతుల రాష్ట్రాలు, D తరగతికి చెందిన కేంద్రపాలిత ప్రాంతాలు; ఉన్నాయి.

### 1.7.4 జిల్లా పాలన :

బ్రిటీష్ పాలనా కాలంలో రాష్ట్రాలు చాలా పెద్దవిగా ఉన్నందువలన వలస పాలకులు పెద్ద మొత్తంలో భూమి శిస్తుమ' సమాలు చేయుటకు ఆనాటి రాష్ట్రాలను అనేక జిల్లాలుగా విభజించినారు. జిల్లా పరిపాలక అధికారిని 'కలెక్టరు' అని అందురు.' ఈ కలెక్టరు పదవి 1772వ సం॥లో ఏర్పాటు చేయబడినది. నాటి నుండి మొత్తము పాలనా వ్యవస్థలో జిల్లా ఒక ప్రధాన యూనిట్ గుర్తించబడినది. అయితే జిల్లా కలెక్టరు కార్యాలయము ప్రసిద్ధిచెందుటకు దోహదము చేసిన వ్యక్తి వారన్ హేస్టింగ్స్ అని చెప్పవచ్చును. భూమిశిస్తు వమాలుచేసే అధికారి కాబట్టి అతనికి కలెక్టరు అనే పేరు స్థిరపడిపోయింది. కానీ ? వేడు అతడు నిర్వహిస్తున్న అనేక విధులను పరిశీలించినట్లయితే భూమిశిస్తు వసూలు చాలా స్వల్పమైన విషయమైనది. వేడు కలెక్టరు రెవిన్యూ విధులు, పోలీసు విధులు, పంచాయితీరాజ్ సంస్థలకు సంబంధించిన విధులతో తనమునకలై ఉన్నాడు. బ్రిటిష్వారు ఏర్పరచిన ఈ కలెక్టర్ల వ్యవస్థే వేటికీ కొద్ది మార్పులతో కొనసాగుచున్నది.

### 1.7.5 సమన్వయపాలన :

బ్రిటిష్ పాలనా కాలములోని మరొక ముఖ్య లక్ష్యము దేశంలో 'సమవ్వయపాలన" ను ప్రవేశపెట్టుట అని చెప్పవచ్చును. 19 - 20 శతాబ్దాల మధ్య కాలంలో ప్రపంచమంతటా వ్యాపించిన ఉదార భావాల ఫలితముగా మన దేశంలో సమన్యాయపాలనను ప్రవేశపెట్టవలసి వచ్చినది, ఇంతకు ముందున్న ప్రభుత్వాల మాదిరిగా కాక శాసనాల క్రోడీకరణ జరిగి, ప్రభుత్వాల అధికార దుర్వినియోగము చేయకుండా బ్రిటిష్వారు ప్రభుత్వాన్ని స్థాపించారు. ఈ విధంగా బ్రిటిష్ వారు మన దేశంలో 'సమన్వయ పాలన' ను ప్రవేశపెట్టినారు.

### 1.7.6 వ్యవస్థీకృత సివిల్ సర్వీసు :

తూర్పు ఇండియా కంపెనీ తన ప్రయోజనాల పరిరక్షణకు, రెవిమ్యాలను పెంచుకోవడానికి ఒక సంస్థాపరమైన సివిల్' సర్వీస్ యొక్క ఆవవ్యకతను గుర్తించినది. 1854వ సం॥లో లార్డ్ మెకాలే అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన కమిటి సివిల్ సర్వీసు పదవుల భర్తీకి పోటీ పరీక్షలు నిర్వహించాలని సూచించినది. ఫలితంగా 1861వ సం॥లో ఇండియన్ సివిల్ సర్వీసుల చట్టము ఆమోదించబడినది. ఈ సర్వీసుకు చెందిన అధికారులు కేంద్ర, ప్రాంతీయ ప్రభుత్వములలో చాలా కీలకమైన. పదవులు నిర్వహించేవారు. అంతేగాక జిల్లా మరియు హైకోర్టు బడ్జీలుగా కూడా వీరు నియమించబడేవారు. ఈ సివిల్' సర్వీసు రాష్ట్రాలపై కేంద్రానికుండే ఆధిపత్యానికి, ప్రాంతీయ సమగ్రతకు ఉపయోగపడేది. ముఖ్యంగా ఈ సివిల్ సర్వీసులు భారతదేశంలో సామ్రాజ్యవాద పాత్రను సంఘటితము చేయుటలో ప్రధాన పాత్ర వహించేవి.

### 1.7.7 స్థానిక సంస్థలు :

1857వ సం॥లో జరిగిన సిపాయిల తిరుగుబాటు బ్రిటిష్ పాలకుల యొక్క ఆలోచనా విధానములో చాలా మార్పులకు తీసుకొని వచ్చినది. ప్రజలలో పెరిగిన అసమ్మతిని, అసంతృప్తిని తొలగించడానికి ప్రభుత్వము అనేక చర్యలను పట్టు వాటిలో ప్రజలను పరిపాలనలో భాగస్వాములను చేయడానికి స్థానిక సంస్థలను ఏర్పాటు చేయుట ఒకటి అని చెప్పవచ్చు అయితే బ్రిటిష్ పాలనా కాలంలో స్థానిక సంస్థలు ఏర్పాటు చేసిన ఘనత గవర్నర్ జనరల్ లార్డ్ మేయోకు దక్కుతుంది. 100 మేయో (Mayo) తన ఆర్థిక వికేంద్రీకరణలో భాగముగా ప్రజలు తమ గ్రామాల, పట్టణాభివృద్ధికి కవపరమైన ధనాన్ని రూపంలో సేకరించి, ఆ ధనాన్ని సక్రమంగా వినియోగించుకోడానికి ప్రభుత్వాధికారుల పర్యవేక్షణలో పనిచేసే స్థానిక సంస్థలు ఏర్పాటు చేయవలెనని 1870వ సం॥లో ఆమోదించిన ఒక తీర్మానంలో ప్రకటించుట జరిగినది. దీనివలన ప్రభావము చెంట్లు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పట్టణాలలో పురపాలక సంఘాలను ఏర్పాటు చేసినాయి. ఆ తరువాత 1882 పంలో స్థాపి ప్రభుత్వాలలపై నాటి గవర్నర్ జనరల్ లార్డ్ రిప్పన్ జారీ చేసిన తీర్మానము. స్థానిక స్వపరిపాలనా చరిత్రలో ఒక ఘట్టముగా అభివర్ణించవచ్చును. ఈ తీర్మానము కేవలము ప్రభుత్వ పరిపాలనను మెరుగు పరచుటయే గా రాజకీయ, లౌకక పరమైన విజ్ఞానమును పెంపొందించుటకు స్థానిక ప్రభుత్వము ఒక పరికరముగా ఉండవలెవని అభిప్రాయపడింది. అంతేకాక స్థానిక సంస్థలలో అనధికారుల సంఖ్య ఎక్కువగా ఉండవలెనని ఈ తీర్మానము గుర్తించినది. ఇది ప్రభుత్వ విధానము? వచ్చిన ఒక గొప్ప మార్పు.

అందుచేతనే రిప్పను ప్రభువును భారత దేశంలో స్థానిక స్వపరిపాలనకు మూల పురుషునిగా, పీతల అభివర్ణించుట జరిగినది. ఈ తీర్మానము ఫలితంగా 1882 - 84 సం॥ల మధ్య కాలంలో వివిధ రాష్ట్రాలు అనేక చట్టాలు రూపొందించినాయి. ఫలితంగా దేశమంతటా పురపాలక సంఘాలు, జిల్లా బోర్డులు, తాలూకా బోర్డులు ఏర్పడినాయి. ఇచివుం పన్ను, ఇంటిపన్ను మొదలగు వాటిద్వారా వచ్చే ఆదాయంలో ప్రజలకు అనేక సౌకర్యాలను కలుగజేసినవి.

1919 చట్టము స్థానిక సంస్థల శాఖను రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించి, దానికి ఒక మంత్రి అజమాయిషీలో ఉం వీటిపై ప్రజాప్రతినిధుల యొక్క పాత్రను విస్తరింపజేసినది. 1935 భారత ప్రభుత్వ చట్టము ఏర్పాటుతో స్థానిక సంస్థలు వేటు. పుంజుకొని, స్వాతంత్ర్యము వచ్చిన తరువాత సంపూర్ణ స్థానిక సంస్థల స్థాపనకు కృషి జరిగినది. ఆ తరువాత నూతన రాజ్యాంగ ద్వారా స్థానిక స్వపరిపాలన కొరకు దేశమంతటా గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయవలెనని ఆదేశ సూత్రాలలో వృధ్ధు చెప్పటము జరిగినది. ఫలితంగా 1952 సం॥లో దేశవ్యాప్తంగా సమాజాభివృధ్ధికి పధకాలను (Community Developra Programmes) ఏర్పాటు చేయుట జరిగినది. కానీ అవి ఆశించిన మేరకు సరియైన సత్ఫలితాలు యివ్వక పోవటం.

### 1.7.8 న్యాయ వ్యవస్థ :

బ్రిటిష్ వారు తమ పాలనాకాలంలో వేర్వేరు స్థాయిలలో సివిల్, క్రిమినల్ న్యాయస్థానాలను ఏర్పాటు చేసి ఒక మాతన న్యాయవ్యవస్థను నెలకొల్పినారు. ఈ వ్యవస్థకు పునాదులు వేసినది వారన్ హేస్టింగ్స్ అయినప్పటికి దీనిని మెరుగుపరచిన గవర్నరు - జవరల్ కారన్ వాలీస్ అని చెప్పవచ్చును.

దీని ప్రకారము గ్రామస్థాయిలో గ్రామన్యాయ స్థానాలుండేవి. న్యాయాధికారులు భారతీయులే, జిల్లా స్థాయిలో సివిల్ మరియు క్రిమినల్ న్యాయస్థానాలుండేవి. రాష్ట్రాల స్థాయిలలో నాలుగు పంచార న్యాయస్థానాలను (Circul Courts) ఏర్పాటు చేసినారు. ఇందులోని న్యాయమూర్తులు సంవత్సరమునకు 2 సార్లు జిల్లాలలోని శాంతిభద్రతలను పరిశీలించి, సివిల్, క్రిమినల్ వివాదాలను పరిష్కారము చేసేవారు. దీనిపై కలకత్తాలోని గవర్నర్ జనరల్ అధ్యక్షతన ఉన్న 'పాదర్ దివానీ అదాలత్' సివిల్ వివాదములను, గవర్నర్ జనరల్ కౌన్సిల్ అధ్యక్షతన ఉన్న 'పాదర్ నిజామత్' అదాలత్' క్రిమినల్ న్యాయవివాదాలను పరిష్కారము చేసేవి. వీటి తీర్పులపై లండన్లోని 'ప్రీవీ కౌన్సిల్' కు అప్పీలు చేసుకొనవచ్చును. న్యాయ విషయాల శిక్షాస్మృతిని (Penal Code) T.B. మెకాలే ప్రవేశపెట్టినాడు. దీనిని 1860వ సం॥ నుండి అమలు పరచినారు. నేడు మనము అనుసరిస్తున్న సివిల్ మరియు క్రిమినల్ ప్రొసీజర్ కోడు ఇదే ప్రధాన మూలాధారమైనది.

### 1.8 సారాంశం :

ఈ విధంగా వ్యాపార నిమిత్తము భారతదేశానికి వచ్చిన బ్రిటిషారు దేశమును ఆక్రమించి క్రమేణా కొన్ని పాలవా సంస్థలను ఏర్పాటు చేసినారు. వీరు ఏర్పాటు చేసిన పాలన సంస్థలకు సంబంధించిన అవశేషాలే వేటికీ మనదేశంలో కొద్దిపాటి మార్పులతో కొనసాగుతున్నాయి. వీటినే మనము బ్రిటిష్ కాలంలోని పాలవ లక్షణాలుగా పేర్కొనవచ్చును.

### 1.9 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. బ్రిటిష్ కాలంలోని పాలనా లక్షణములను సవివరముగా వ్రాయుము.
2. ఈస్ట్ ఇండియా కంపెనీ నుండి 1857 చట్టం దాకా పాలనా లక్షణములను వ్రాయుము
3. రెగ్యులేటింగ్ చట్టము , 'భారత వ్యవహారాల కార్యదర్శి' , 1857న చట్టము.
4. మొగలుల పరిపాలనా వ్యవస్థను గురించి సవివరముగా వ్రాయుము.
5. మౌర్యుల కాలంలోని పరిపాలనా విధానమును సంక్షిప్తముగా వర్ణింపుము.
6. గుప్తుల పాలనా లక్షణములను వివరింపుము.

### 1.10 ఉపయుక్త గ్రంధాలు :


1. యస్.ఆర్. మహేశ్వరి : ఇండియన్ అడ్మినిస్ట్రేషన్
2. పి.సత్యనారాయణ & బి. జగదీశ్వరరావు : భారతదేశ పాలనా వ్యవస్థ తెలుగు అకాడమీ
3. యస్.కె. చటర్జీ : ఇండియన్ అడ్మినిస్ట్రేషన్



**రచయిత:**
**నీలకంఠం వెంకటేశ్వర్లు**

# పాఠం - 2
# భారత పరిపాలన యొక్క రాజ్యాంగ ముసాయిదా మరియు భారత పరిపాలన యొక్క లక్షణాలు

**లక్ష్యము :**

విద్యార్థులకు భారతదేశ స్వాతంత్ర్యమునకు పూర్వము, తరువాత కేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాల నిర్మాణములో, నిర్వహణలో వచ్చిన మార్పులను తెల్పి, ప్రస్తుతము దేశములో కొనసాగుతున్న పరిపాలనను గురించి తెలియచేయుట.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

2.1 పరిచయం

2.2 ఆనాటి భారతదేశ పాలనా బాధ్యత ఎదుర్కొన్న సమస్యలు

2.3 మార్పులు, కూర్పులతో అవిచ్ఛిన్నంగా కొనసాగిన పాలన వ్యవస్థ

2.4 ప్రభుత్వ పాలనలో వచ్చిన మార్పులు

2.5 కేంద్రీకృత లక్షణాలు గల సమాఖ్య పరిపాలన విధానం

2.6 సమవ్వయ పాలవ - ఏకీకృత న్యాయవ్యవస్థ

2.7 ఆల్ ఇండియా సివిల్ సర్వీసులము - అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులుగా మార్చుట

2.8 అధికార వికేంద్రీకరణ - స్థానిక స్వపరిపాలన సంస్థల కొనసాగింపు - పంచాయితీరాజ్ సంస్థల స్థాపన

2.9 జిల్లా పాలనా వ్యవస్థ - కలెక్టరు పాత్ర

2.9.1 రెవిన్యూ విధులు

2.9.2 శాంతిభద్రతల నిర్వహణ

2.9.3 అభివృద్ధికి సంబంధించిన విధులు

2.9.4 పౌర సరఫరాల విధులు

2.9.5 జిల్లా పరిపాలనాధిపతిగా విధులు

2.9.6 రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా విధులు

2.9.7 మిశ్రమ విధులు

2.10 సారాంశం

2.11 స్వీయ అంచనా ప్రశ్నలు

2.12 ఉపయుక్త గ్రంధాలు

## 2.1 పరిచయం :

భారతదేశ పాలన స్వాతంత్ర్యకాలము నాటికి అనేక అంతర్జాతీయ మార్పులకు, స్వదేశీ రాజకీయ ప్రభావమునకు లోనైనది. రెండవ ప్రపంచయుద్ధంలో బలహీనపడ్డ బ్రిటిష్ వారికి 1947 ఆగస్టు 15 నాటికి మన దేశానికి స్వాతంత్ర్యము ఇవ్వ తప్పలేదు. స్వాతంత్ర్య సముపార్జనతో భారతదేశములో సుమారు రెండు వందల సంవత్సరముల వలస పాలన అంతమైనది బ్రిటిష్ ప్రభుత్వము స్వప్రయోజనాలకు ఉద్దేశించిన అనుసరించిన ఉదారభావ సూత్రాలు భారత సమైక్యతపై దెబ్బతీయుటక అనుసరించిన విభజించు పాలించు పద్ధతి బ్రిటిష్ ఇండియా పాలనా వ్యవస్థను సుస్థిరము, సంస్థాపితము చేసింది.

కాని ఈ పద్ధతులు భారతదేశ రాజకీయ పరిస్థితులపైన, తద్వారా సామాజిక వ్యవస్థపైన ప్రభావాన్ని చూపినవి. అవిభక్త ఇండియా నుండి పాకిస్తాన్ చీలిపోవడమే కాక ప్రజలు, మతం, కులం ప్రాతిపదికన విభజనకు లోనై ప్రస్తుత

సాంఘిక, సామాజిక అశాంతికి లోనుకావటానికె బ్రిటిష్వారు అవలంభించిన కుటిల రాజకీయ నీతి చాలా వరకు కారణము.

## 2.2 ఆనాటి భారతదేశ పాలనా బాధ్యత - ఎదుర్కొన్న సమస్యలు :

దేశానికి స్వాతంత్ర్యము వచ్చే నాటికి, 1946 సెప్టెంబరు 2వ తేదీన పండిత జవహర్లాల్ నెహ్రూ ఉపాధ్యక్షునిగా ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వము అధికారంలో ఉంది. ముస్లింలీగు సభ్యులు ఈ ప్రభుత్వములో చేరినప్పటికీ ప్రత్యేక పాకిస్తాన్ ఏర్పాటు ఉద్దేశ్యంతో దానితో సహకరించలేదు.

### తాత్కాలిక ప్రభుత్వము ఎదుర్కొన్న సమస్యలు :

దేశ స్వాతంత్ర్యము అత్యంత ఆనందదాయకమైనప్పటికీ జాతిపిత గాంధీ మహాత్ముడితో పాటు అనేక మంది జాతినాయకులకు రెట్టింపుగా కలవరపరచిన మతకలహాలు, మారణహోమం, దేశ విభజనలు పరోక్షంగా ఆనాటి కాలనా వ్యవస్థ భారాన్ని ద్విగుణీకృతము చేసినవి. ఈ క్రింది సమస్యలు ప్రధానమైన సవాలుగా నిలిచినవి.

- శరణార్ధులకు పునరావాసం
- బెంగాల్, బీహార్ మొదలగు రాష్ట్రాలలో నెలకొన్న దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొనువట
- 500 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయుట
- కాశ్మీర్ సమస్య వలన ఏర్పడిన యుద్ధ పరిస్థితి ఎదుర్కొనుటకు పాలనా వ్యవస్థ యుద్ధ సన్నాహకాలు చేయుట .
- ఉన్నత కార్యనిర్వాహణ బాధ్యత నిర్వహించుచున్న యూరోపియన్ అధికారులు మూకుమ్మడిగా వారి స్వదేశానికి తరలి వెళ్ళగా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసి పౌరజీవితము స్థంభించకుండా చూచుట.

## 2.3 మార్పులు - కూర్పులతో అవిచ్ఛిన్నముగా కొనసాగిన పాలనా వ్యవస్థ :

సుమారు రెండు వందల సంవత్సరాలు వలస పాలనలో మగ్గి, 1857 సిపాయిల తిరుగుబాటుని మొట్టమొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామముగా పరిగణించినట్లైతే సుమారు 100 సం॥ల జాతీయోద్యమం తరువాత సంపాదించిన స్వాతంత్ర్యము దేశపాలనా వ్యవస్థలను తీర్చిదిద్ద వలసిన అవసరం ఎంతైనా ఏర్పడింది. కాని భారతీయులు సాంప్రదాయ వాదులు కనుక వలస పాలకులు ఏర్పాటు చేసిన పాలనా వ్యవస్థలనే దేశకాల పరిస్థితులకనుగుణంగా మార్చి కొనసాగించారు.

అయితే బ్రిటీషువారి పాలనా వ్యవస్థలోని సుగుణాలను కొనియాడక తప్పదు.

వీనిలో

- పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ
- కేంద్రీకృత లక్షణములు గల సమాఖ్య పరిపాలనా విధానము
- ఏకీకృత న్యాయవ్యవస్థ, సమన్యాయ పాలన
- ఆల్ ఇండియా సివిల్ సర్వీసులను అడ్మినిస్ట్రేటివ్ పర్వీసులుగా మార్చుట
- అధికార వికేంద్రీకరణము - స్థానిక సంస్థల కొనసాగింపు - పంచాయితీ రాజ్ సంస్థల స్థాపన
- జిల్లా పాలన - కలెక్టరు నిర్వహించు పాత్ర మొదలగు వాటిని వివరంగా పరిశీలిద్దాం.

## 2.4 ప్రభుత్వ పాలవలో వచ్చిన మార్పుల వివరణ :

### పార్ల మెంటరీ ప్రభుత్వ విధానము :

బ్రిటీషు వలస ప్రభుత్వం భారత దేశాభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి పాటుపడలేదు. కాని భారతదేశ స్వాతంత్ర్య ప్రకటన వెలువడక ముందే భారత రాజ్యాంగ పరిషత్తు రాజ్యాంగ రచనకు పూనుకుంది. 1946వ సం॥

డిశంబరు 9వ తేదీన భారతరాజ్యాంగ పరిషత్తు తొలి సమావేశం గవర్నర్ జనరల్ లార్డ్ వేవెల్ ఆదేశామసారం జరిగింది. 296 మంది మొత్తం సభ్యుల్లో, కులమత వర్గాలు ప్రాతినిధ్యం ప్రకారం 211 మంది (ముస్లిం లీగ్ పూర్తి బహిష్కరణతో) హాజరైయ్యారు. వీరిలో 82 శాతం కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం కాబట్టి భారత రాజ్యాంగ పరిషత్ కాంగ్రెస్ పార్టీ పరిషత్తుగా విమర్శకు గురి అయింది.

డా॥ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షుడుగా, డిశంబరు 11, 1946వ సంజ జరిగిన తొలి రాజ్యాంగ పరిషత్ సమావేశంలో సహకార ప్రాతిపదికపై భారత దేశం కామన్వెల్తు రాజ్యంకావాలని కుల, మత వర్గరహిత సమాజం ఏర్పడే దశలో పయనించే ప్రభుత్వ నిర్మాణం ఏర్పాటు జరిగే విధంగా రాజ్యాంగ రచన తన ఆకాంక్షయని తెలియజేశారు.

పండిత్ జవహర్లాల్ నెహ్రూ రాజ్యాంగ ఆశయాలను లక్ష్యాలను తన తీర్మానంలో ప్రతిపాదిస్తూభారత ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, చట్టరీత్యా సమానత్వాన్ని, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా చట్టబద్ధమైన పరిమితులలో పౌరులందరికీ స్వేచ్ఛను కల్పించడానికి హామీ ఇస్తుందని తెలియ చెప్పారు.

భారత ప్రజలకు ప్రజాస్వామ్య, అల్ప సంఖ్యాకులకు వెనుకబడిన తరగతులకు, తెగలకు, అణగారిన వర్గాలకు ప్రత్యేక రక్షణ కల్పిస్తూ, ప్రపంచ దేశాలలో గౌరవస్థానాన్ని పొంది, ప్రపంచంలో శాంతి కాముక దేశంగా భారతదేశం తన రాజ్యాంగాన్ని రూపొందించి 1950 జనవరి 26వ తేది నుండి భారత పాలనా వ్యవహారాలను నిర్వహించడం జరిగింది. రాజ్యాంగ రచనలో డా॥ అంబేద్కర్ పాత్ర ప్రముఖమైంది.

పార్లమెంటరీ (ప్రజాస్వామ్య) ప్రజాప్రతినిధుల ప్రభుత్వవ్యవస్థలో, ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రతినిధులు (పార్లమెంటు) తిరిగి ప్రజలకు బాధ్యత వహించి ప్రజలకు విశ్వాసమున్నంతకాలమే ప్రజల నియంత్రణలో అధికారంలో ఉంటారు. రాజకీయ పార్టీలు లేకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణము జరగదు. జాతీయోద్యమంలో ప్రధాన పాత్ర వహించిన భారత జాతీయ కాంగ్రెస్ ఒక గొప్ప రాజకీయ పార్టీగా రూపొందింది. దాని నాయకత్వంలో కేంద్రంలో, రాష్ట్రాలలో ఏక పార్టీ పాలన ఏర్పడింది.

పార్లమెంటు (శాసనసభ), మంత్రిమండలి (కార్యనిర్వాహక వర్గం) పాలనపై తమ అధికారాన్ని, నియంత్రణను కలిగి ఉంటుంది. భారతదేశంలో స్వాతంత్ర్యం తరువాత ఉద్యోగి స్వామ్యం (ప్రభుత్వ అధికారులకు చెందిన అధికారం) కేంద్ర రాష్ట్రాలలో ఏకపార్టీ పాలనా ప్రాబల్యానికి గురైందని, తద్వారా ఉద్యోగులు స్వప్రయోజిత సంబంధాలను ఏర్పరచుకొని, సాంఘిక, సంక్షేమ విధానాలను చిత్తశుద్ధితో అమలు చేయటం లేదన్న విమర్శ కూడా ప్రబలంగా ఉంది.

అయితే పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో ప్రభుత్వాలను మార్చటం ఓటర్ల చేతుల్లో ఉంది కాబట్టి ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజల అప్రమత్తత ప్రభుత్వాన్ని, ఉద్యోగస్వామ్యాన్ని, చురుకుగా లక్ష్యసాధనకు కృషికి పాటుపడేలా చేస్తుంది.

## 2.5 కేంద్రీకృత లక్షణాలు గల సమాఖ్య పరిపాలనా విధానం :

భారత రాజ్యాంగములో ఎక్కడ 'సమాఖ్య' అనే పదము వాడబడనప్పటికి భిన్నత్వం ఉన్న ప్రజాసముదాయాన్ని సమైక్యం చేయడానికి సమాఖ్య పరిపాలనా విధానమే సరియైనదని రాజ్యాంగకర్తలు భావించారు. భిన్నత్వంలో ఏకత్వము సాధించడానికి కేంద్రీకృత లక్షణాలు గల సమాఖ్య కేంద్ర ప్రభుత్వ నిర్మాణము తప్పలేదు. కొన్ని సమాఖ్య లక్షణాలు గల ఏకకేంద్ర ప్రభుత్వ నిర్మాణ, నిర్వహణ ఉన్న మన రాజ్యాంగాన్ని 'అర్థ సమాఖ్య' గా కె.సి. వేర్ వర్ణించాడు.

రాజ్యాంగరీత్యా విభజింపబడిన కేంద్ర జాబితాలోని అంశాలపై కేంద్ర పార్లమెంటుకు రాష్ట్ర జాబితాలోని అంశాలపై రాష్ట్ర శాసనసభలకు శాసనాలు చేయు అధికారము యివ్వబడింది. ఉమ్మడి జాబితాలోని అంశాలపై కేంద్ర పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు యిద్దరికి శాసనాలు చేయు అధికారమున్నప్పటికీ యీ రెండింటి మధ్య ఘర్షణ ఏర్పడితే పార్లమెంటు శాసనము అమలులోకి వస్తుంది.

ఇది ఉమ్మడి అంశాలపై కేంద్ర అధికారము పెంచినది. దీనితో కేంద్ర పార్లమెంటు శాసనములు చేయు అంశాలు రెండితలైనవి.

పైపెచ్చు అవశిష్టాధికారాలపై కేంద్రానికే పెత్తనము ఇవ్వబడింది. రాజ్యాంగ నిర్మాణవేత్తల అభిప్రాయంలో కేంద్రాన్ని బలపరచటమే అత్యవసరం, ప్రత్యేక పరిస్థితులలో పాటు జాతీయ ప్రయోజనాలు దృష్ట్యా కూడా రాష్ట్ర జాబితాలోని అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెత్తనము ఏక కేంద్ర లక్షణాన్ని స్పష్టము చేస్తుంది.

లిఖిత, దృఢ, అత్యున్నత రాజ్యాంగము, కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో ప్రభుత్వాలు, అధికార పంపిణీ, స్వతంత్ర న్యాయవ్యవస్థ సమాఖ్య లక్షణాలు రాష్ట్రాలపై అధికార అధికారం గల కేంద్రం, కేంద్రంపై ఆధారపడక తప్పని రాష్ట్రాలు, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, రాష్ట్ర గవర్నర్ కేంద్ర నియామక విధానము, రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధింపు, అత్యవసర పరిస్థితి ప్రకటన, సమైక్య న్యాయవ్యవస్థ, ఏక పౌరసత్వం, కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర రాష్ట్ర పద్దులను ఆడిట్ చేసే కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, ఆర్థిక కమీషన్, ప్రణాళికా సంఘం ఏర్పాటు మొదలయినవన్నీ ఏక కేంద్ర లక్షణాలు.

మన రాజ్యాంగం సంపూర్ణ సమాఖ్యగాని, సంపూర్ణ ఏకకేంద్రం గాని కాదని, అది ఆ రెంటి కలయికేవని డాక్టరు బాసు పేర్కొన్నారు. డి.ఎన్. బెనర్జీ, ప్రొఫెసర్ మారిన్ జోన్స్, ఆస్టిన్, పాల్ ఆపిల్ బీల అభిప్రాయంలో ఈ రాజ్యాంగ నిర్మాణము భారతదేశాన్ని "సహకార సమాఖ్య"గా రూపొందించింది.

## 2.6 సమన్యాయపాలన- ఏకీకృత న్యాయవ్యవస్థ :

దుష్టశిక్షణ, శిష్టరక్షణకు న్యాయవ్యవస్థ ముఖ్యం. చట్టం దృష్టిలో కుల, మత, వర్గ, లింగ, ధనిక, పేద, ప్రాంతీయ, వ్యత్యాసాలు పాటించక ప్రజలందరూ సమానులు (Rule of Law) అన్నదే సమన్యాయపాలనా విధానం. ప్రజల స్వేచ్ఛాస్వాతంత్ర్యం, సమానత్వాల రక్షణతోపాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేది. ఇంగ్లీషువారు యావత్ ప్రపంచానికి నేర్పిన న్యాయపాలనా విధానాన్ని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా మనం అనుసరిస్తున్నాము. దేశానికి సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానంగా, దాని పాలనాపరమైన పర్యవేక్షణలో పనిచేసే రాష్ట్రాల హైకోర్టులు భారత న్యాయవ్యవస్థను ఏకీకృత లేదా సమీకృత (సంఘటిత) వ్యాయపాలనా వ్యవస్థగా మార్చటం జరిగింది.

## 2.7 ఆల్ ఇండియా సివిల్ సర్వీసు - అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులుగా మార్చుట :

బ్రిటిష్ ఇండియా పాలనలో ఐ.సి.యస్. ఉద్యోగులు ఉన్నత కార్యనిర్వహణలో ప్రముఖ పాత్ర వహించారు. రాష్ట్ర గవర్నర్లు, జిల్లా కలెక్టర్లు, న్యాయమూర్తులు అందరూ యూరోపియన్లే. చాలా కొద్ది మంది భారతీయ మేధావులు మాత్రమే ఐ.పి.యస్. స్థాయికి ఎదుగగలిగారు. స్వాతంత్ర్యానంతరం యూరోపియన్ (I.C.S.) ఉద్యోగులందరు స్వదేశానికి తరలివెళ్ళగా, రాజ్యాంగం.

సివిల్ సర్వీసు ఉద్యోగులకు భర్తీ చేయుటకు స్వతంత్ర ప్రతిపత్తి గల U.P.S.C. (Union Public Service Commission) ని, రాష్ట్రాలలో రాష్ట్రసర్వీసు కమీషన్ను ఏర్పాటు చేసింది. I.C.S. ను I.A.S. (Indian Administrative Service) గా మార్చి, కేంద్ర, రాష్ట్ర ఉన్నత ప్రభుత్వోద్యోగుల విధులలో, బాధ్యతలలో మన సమాజాభివృద్ధికి దోహదము చేయు అనేక మార్పులను సూచించటం జరిగింది. వీరు ప్రస్తుతము మన పాలనా వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో సాంఘిక, పంక్షేమ సమాజ పునఃనిర్మాణంలో అత్యంత కీలకమైన పాత్రను నిర్వహిస్తున్నారు.

## 2.8 అధికార వికేంద్రీకరణ - స్థానిక స్వపరిపాలన సంస్థల కొనసాగింపు- పంచాయితీరాజ్ సంస్థల స్థాపన :

భారతదేశ పరిపాలన నిమిత్తం బ్రిటిష్ పార్లమెంట్్వ జారీచేయబడిన 1919వ సంవత్సరము, 1935వ సంవత్సరము భారత ప్రభుత్వ పరిపాలనా చట్టాలు తెచ్చిన పాలనా మార్పులు, బాధ్యతాయుత పాలన నేపథ్యంలో భారతీయులకు పాలనా వ్యవస్థలో భాగస్వామ్యాన్ని కల్పించినవి. భారతీయ మంత్రులు, శాసనమండలి సభ్యులకు ప్రభుత్వ యంత్రాంగంలో కలిసి పనిచేయుటకు అవకాశాన్ని కల్పించటంతోపాటు పాలనలో అనుభవాన్ని గడించిపెట్టినవి.

చట్టరీత్యా, పదవీ బాధ్యత నిర్వహణలో, భారతీయుల స్థానం కొంత బలహీనమయినప్పటికి, సాంఘిక దురాచారాలను అరికట్టి స్థానిక స్వపరిపాలనా సంస్థల ఏర్పాటుకు పై చట్టాలు దోహదము చేసినవి. లార్డ్ మేయో, లార్డ్ రిప్పన్ తీర్మానాలు స్థానిక సంస్థల నిర్మాణ నిర్వహణకు తోడ్పడి లార్డ్ రిప్పన్ భారతదేశంలో స్థానిక సంస్థల పితామహుడుగా కొనియాడబడ్డాడు. కానీ నిజమైన అధికార వికేంద్రీకరణము జరుగలేదు.

భారత రాజ్యాంగ నిర్మాతలు ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణ కృషిలో భాగంగా, రాజ్యాంగపు 40వ నిబంధనలో పంచాయితీరాజ్ సంస్థ ఏర్పాటును పేర్కొన్నారు.

1952లో సమాజాభివృద్ధికి వేసిన పథకాలు (Community Development Programmes), వాటిని సమీక్షించటానికి 1956లో నియమించబడిన బల్వంత్ రాయ్ మెహతా కమిటి నివేదికను అనుసరించి మూడంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థ ప్రారంభించబడింది. పంచాయితీ రాజ్ వ్యవస్థను ప్రప్రథమంగా ప్రారంభించిన ఘనత రాజస్థాన్ రాష్ట్రానికి

చెందగా రెండవ రాష్ట్రము ఆంధ్రప్రదేశ్ 1859వ సంవత్సరములో ప్రారంభమయిన పంచాయితీ వ్యవస్థ గ్రామీణ స్థానిక ప్రభుత్వాల ద్వారా అధికార వికేంద్రీకరణ అభివృద్ధికి తోడ్పడినవి.

## 2.9 జిల్లా పాలనా వ్యవస్థ కలెక్టరు పాత్ర :

భారతదేశంలో జిల్లా కలెక్టరు పదవి బ్రిటిష్ వారి కాలంలో ఏర్పడింది. 1772లో ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో భూమిశిస్తు వసూలుకు, రెవిన్యూ పాలనకు, శాశ్వతమైన, సుస్థిరమైన ఏర్పాటు నిమిత్తం ఈ పదవిని సృష్టించింది. బ్రిటిష్ పాలనకు భారతదేశంలో కలెక్టరు ఉక్కుచట్రం అని అభివర్ణించడం జరిగింది. జిల్లా పరిపాలనకు కలెక్టరు ప్రధాన కేంద్రం అయినాడు.

స్వాతంత్ర్యానంతరం కలెక్టరు పదవి అధికారంలో, బాధ్యతలలో గణనీయంగా బలపడి కొనసాగించబడుతుంది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే బహిరంగ పోటీ పరీక్షల ద్వారా ఎంపికచేయబడ్డ వ్యక్తిని కలెక్టరుగా నియమించడం జరుగుతుంది. స్వాతంత్ర్యానికి పూర్వం, తరువాత కూడా మనదేశ పాలనకు జిల్లాయే ప్రధాన యూనిట్, కలెక్టరు జిల్లా పరిపాలనాధిపతి. భూమిశిస్తు పరిపాలనా వ్యవస్థలో కలెక్టరు కీలకపాత్ర నిర్వహిస్తాడు. శాంతి భద్రతలకు కూడా అతడు బాధ్యుడు, జిల్లాలోని పోలీస్ సిబ్బందిని అతని నియంత్రణ క్రిందనే ఉంచడం జరిగింది.

జిల్లా కలెక్టరు విధులు ఆరు శీర్షికలలో విభజింపబడినవి.

అవి:

i. రెవిన్యూ విధులు
ii. శాంతి భద్రతల నిర్వహణ
iii. అభివృద్ధి విధులు
iv. పౌరసరఫరాల విధులు
v. జిల్లా పరిపాలనాధిపతిగా విధులు
vi. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా విధులు
vii. మిశ్రమ విధులు

### 2.9.1 రెవిన్యూ విధులు :

భూమిశిస్తు వసూలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టరు బాధ్యత వహిస్తాడు. ఈ విధి నిర్వహణలో రెవిమ్యూ మండలాధి కారులు, తహసిల్దార్లు, గ్రామాధికార్లు తోడ్పడతారు. తక్కావి ఋణాల పంపిణీ, వసూలు, భూమి రికార్డులను నిర్వహించటం, నియంత్రించడం రెవిన్యూ విధుల పరిధిలోనికి వస్తాయి.

వ్యవసాయక గణాంకాలను సేకరించడం, వ్యవసాయ ఆదాయం, పన్నులను అంచనా వేసి వసూలు చేయడం, జిల్లాలోని ప్రభుత్వ ఆస్తులు, ఎస్టేట్లను నిర్వహించటం, పర్యవేక్షించటం కలెక్టరు బాధ్యతయే.ఈ విధుల నిర్వహణకు నియమించబడిన సిబ్బందిపై అజమాయిషీ కలెక్టరుదే.

### 2.9.2 శాంతిభద్రతల నిర్వహణ :

భారత రాజ్యాంగము కార్యనిర్వాహక వర్గం నుంచి న్యాయ శాఖను వేరు చేయాలనే సిద్ధాంతానికే కట్టుబడి, రాష్ట్ర హైకోర్టు క్రింద వేరుగా పనిచేసే జిల్లా సెషన్సు కోర్టును ఏర్పాటు చేయడం జరిగింది. సెషన్సు జడ్జి జిల్లా న్యాయ శాఖాధిపతి. దీనితో స్వాతంత్ర్యానంతరం జిల్లా కలెక్టరుకు న్యాయవిధులు తప్పినవి.

జిల్లాలో శాంతిభద్రతలను కాపాడుటకు కలెక్టరు పోలీస్ సిబ్బంది. సహాయాన్ని పొందుతాడు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తదితర పోలీస్ సిబ్బంది జిల్లా కలెక్టరు నియంత్రణ క్రిందనే పనిచేస్తారు. జిల్లాలో అవసరమైనప్పుడు శాంతి భద్రతల ప్రయోజనాల దృష్ట్యా నిషేధాజ్ఞలకు, కాల్పులకు, కర్ఫ్యూ విధింపుకు ఆదేశాలను యివ్వడం; జిల్లా పరిధిలో ఉన్న విద్యాలయాలను, కళాశాలలను నిర్వహించటం.

ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు,శాంతి భద్రతల ముప్పు వాటిల్లినప్పుడు శెలవులను ప్రకటించటం జిల్లా కలెక్టరుకు ఉన్న అధికారాలు.

### 2.9.3 అభివృద్ధికి విధులు :

స్వాతంత్రయ అనంతరం మన ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది. జిల్లా కలెక్టరుకు ఈ అభివృద్ధికి సంబంధించిన బాధ్యతలను అప్పగించడం జరిగింది. గ్రామీణాభివృద్ధి గ్రామీణ పునర్నిర్మాణము కార్యక్రమాలకు పెంచాయితీ రాజ్య వ్యవస్థలో, జిల్లా పరిషత్లో పనిచేస్తున్న స్థాయి సంఘాలకు ఎక్స్ అఫీషియా సభ్యుడుగా కలెక్టరుకు ప్రధాన బాధ్యత ఉన్నది.

జిల్లాకు సంబంధించిన పారిశ్రామిక, వ్యవసాయక, ప్రణాళికలను జిల్లా పరిషత్ ఛైర్మన్, జిల్లా అభివృద్ధి అధికార్లతో కలపి రూపొందించటంలోను, అమలుపరచే విషయంలోను కలెక్టరు ముఖ్య భూమికను నిర్వహిస్తాడు. కలెక్టరు వ్యవస్థను బలపరచవలసిన ఆవశ్యకతమ ప్రణాళిక సంఘం కూడా నొక్కి చెప్పింది.

### 2.9.4 పౌర సరఫరాల విధులు :

జిల్లాలో ప్రజలకు సరఫరా చేయబడుతున్న అత్యవసర వస్తువులు అవగా బియ్యం, పంచదార, వంటనూనెలు, కిరోసిన్ మొదలగునవి చౌకధర డిపోలకు సత్వరం, పక్రమంగా అందించి, సమర్థవంతంగా పంపిణీ చేయించవలసిన బాధ్యత జిల్లా కలెక్టరే. పౌరసరఫరాల శాఖ కలెక్టరు నియంత్రణలో పనిచేస్తుంది.

### 2.9.5 జిల్లా పరిపాలనాధిపతిగా విధులు :

జిల్లాలో పనిచేయు పరిపాలనాశాఖలన్నింటికి చెందిన జిల్లా అధికారులు జిల్లా కలెక్టరు పర్యవేక్షణ, దర్శకత్వంలో పనిచేస్తారు. జిల్లా అధికారులందరితోను సన్నిహిత పరిచయం పెట్టుకొని ప్రధాన సమన్వయకర్తగా పనిచేస్తాడు.

### 2.9.6 రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా విధులు :

జిల్లా కలెక్టరు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ప్రతినిధి. ఈ హోదాలో అతడు స్వాతంత్ర్యదినోత్సవం, రిపబ్లిక్ దినోత్సవం మొదలైన సందర్భాలలో పతాకవందనం చేయటం, గౌరవ వందనాలను స్వీకరించటం చేస్తాడు. అధికార బాధ్యత నిర్వహణ నిమిత్తము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ప్రముఖుల పర్యటన, విడిది, స్వాగత, విడ్కోలులను ఏర్పాటు చేయవలసి ఉంది. జిల్లాకు సంబంధించిన విషయాలన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టరు ఎప్పటికప్పుడు నివేదిస్తాడు.

### 2.9.7 మిశ్రమ విధులు :

1. పురపాలక సంఘాలపై పర్యవేక్షణ
2. తుపాకీ లైసెన్సుల మంజూరు
3. సినిమాహాలులకు లైసెన్సుల జారీ
4. వ్యవసాయదారులకు సకాలంలో నీటి సరఫరా

జిల్లా పరిపాలనపై ఏ అంశము మీదనైనా సరే ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకారం మొదలైన విధులను కూడా కలెక్టరు తప్పనిసరిగా నిర్వహించవలసియున్నది.

### 2.10 సారాంశం :

ఇన్ని మార్పులు చేర్పులతో స్వాతంత్ర్యానంతరం నిర్మించి, నిర్వహించబడుతున్న మనదేశ పాలనను, రాజకీయ స్వప్రయోజనాల నిమిత్తము కూడా అనేక పర్యాయాలు రాజ్యాంగ సవరణల ద్వారా కూడా మార్చటం జరిగింది. ప్రభుత్వ వ్యవస్థల నిర్మాణ, నిర్వహణ విధులలో కూడా అనేక మార్పులు వచ్చినవి. మన పాలనా యంత్రాంగం మనదేశ, రాజకీయ, ఆర్థిక సాంఘిక అవసరాలకు అనుగుణంగా రూపురేఖలను మార్చుకుంటూనే ఉంది.

## 2.11 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. స్వాతంత్ర్య కాలములో భారత పాలనా వ్యవస్థ ఎదుర్కొన్న సమస్యలను వివరించుము.
2. స్వాతంత్ర్యానంతరం భారత పాలనా వ్యవస్థలో వచ్చిన మార్పులను వివరింపుము.
3. స్వాతంత్ర్యానంతరం జిల్లా కలెక్టరు నిర్వహించుచున్న బహుముఖ పాత్ర వివరించుము.
4. పార్లమెంటరీ ప్రభుత్వ విధానమును గురించి వ్రాయుము.
5. కేంద్రీకృత లక్షణాలు గల సమాఖ్య ప్రభుత్వ పరిపాలనా విధానమును గూర్చి వ్రాయుము.
6. సమన్వయ పాలన
7. అధికార వికేంద్రీకరణ
8. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్
9. ఏకీకృత న్యాయవ్యవస్థ
10. భారతరాజ్యాంగంలో సమాఖ్య
11. బ్రిటిష్ కాలము నాటి బిలీ
12. భారతదేశంలో సామాజిక అభివృద్ధి పథకాలు
13. భారతదేశంలో అమలులో ఉన్న న్యాయవ్యవస్థ
14. భారతదేశంలోని న్యాయపాలనా విధానం
15. జిల్లా కలెక్టరు ముఖ్య విధులు

## 2.12 ఉపయుక్త గ్రంధాలు :


1. భారతదేశ పాలన
   బి.ఏ. ద్వితీయ సంవత్సరం) - తెలుగు అకాడమి
2. ప్రభుత్వ పాలనా శాస్త్రం
   (తృతీయ సంవత్సరం) - తెలుగు అకాడమి
3. భారతదేశ పాలన - రాజకీయాలు
   (బి.పి. ద్వితీయ సంవత్సరం) - తెలుగు అకాడమి
4. కానిస్టిట్యూషనల్ హిస్టరీ ఆఫ్ ఇండియా - యమ్.వి. పైలీ


**శ్రీమతి మెహ్రున్నీసా బేగం.**

# పాఠం – 3

# భారత రాష్ట్రపతి ఎన్నికల విధానం, అధికారాలు మరియు విధులు

**లక్ష్యము :**

భారత రాష్ట్రపతి అధికార విధులు మరియు ఆయన పాత్రగురించి వివరించటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


3.1 పరిచయం
3.2 భారత రాష్ట్రపతి
3.3 రాష్ట్రపతి - అర్హతలు
3.4 రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి
3.5 పదవీ ప్రమాణ స్వీకారం
3.6 రాష్ట్రపతి ఎన్నిక వివాదాలు
3.7 పదవీ కాలం
3.8 రాష్ట్రపతి జీతభత్యాలు
3.9 రాష్ట్రపతి అధికారాలు - విధులు
3.9.1 కార్యనిర్వాహణాధికారాలు
3.9.2 శాసనాధికారాలు - విధులు
3.9.2.1 రాష్ట్రపతి వీటో అధికారము
3.9.2.2 అబ్సల్యూట్ వీటో
3.9.2.3 క్వాలిఫైడ్ వీటో
3.9.2.4 స స్పెన్సివ్ వీటో
3.9.2.5 పాకెట్ వీటో
3.9.3 ఆర్థిక అధికారాలు – విధులు
3.9.4 న్యాయాధికారాలు - విధులు
3.9.4.1 క్షమాభిక్ష విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు
3.9.5 సలహా అధికారం
3.9.6 సైనిక అధికారాలు
3.9.7 రాష్ట్రపతి అత్యవసర అధికారాలు
3.9.7.1 జాతీయ అత్యవసర పరిస్థితి
3.9.7.2 రాజ్యాంగపరమైన అత్యవసర పరిస్థితి లేక రాష్ట్రపతిపాలన
3.9.7.3 ఆర్థిక అత్యవసర పరిస్థితి
3.9.8 రాష్ట్రపతి ఇతర అధికారాలు
3.9.9 రాష్ట్రపతి విచక్షణాధికారాలు
3.10 సారాంశం
3.11 స్వీయ అంచనా ప్రశ్నలు
3.12 ఉపయుక్త గ్రంధాలు

## 3.1 పరిచయం :

భారతదేశం చాలాకాలం బ్రిటీష్వారి పరిపాలనలో ఉండటం వలన పార్లమెంటరీ వ్యవస్థకు ప్రజలు అలవాటుపడ్డారు. వివిధ వైవిధ్యాలున్న మనదేశంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యతను కల్పించటానికి పార్లమెంట్ వ్యవస్థ అనువైనదిగా ఉంటుందని రాజ్యాంగ నిర్మాతలు ఈ వ్యవస్థను ఎంపిక చేశారు. పార్లమెంటరీ వ్యవస్థ బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని అందిస్తుంది మరియు మనదేశ పరిస్థితు - - లకు అనువైనది.

పార్లమెంటరీ వ్యవస్థలో రెండు రకాలైన అధిపతులు ఉంటారు. ఒకటి, నామమాత్రపు అధిపతి, రెండు వాస్తవ అధిపతి. నామమాత్రపు అధిపతిగా రాష్ట్రపతి లేదా రాజు ఉంటాడు. అన్ని అధికారాలు వీరి పేరుతో చెలాయించబడతాయి. చట్టపరంగా లేదా శాసనపరంగా అన్ని అధికారాలు వీరికి ఉండటం వల్ల వీరిని చట్టపర అధిపతి అంటారు. అలాగే ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రిమండలిని వాస్తవ లేదా రాజకీయ అధిపతి అంటారు. చట్టపరంగా అధికారం లేనప్పటికీ వాస్తవానికి అన్ని అధికారాలు చెలాయి - స్తారు.

## 3.2 భారత రాష్ట్రపతి :

భారతదేశంలో బ్రిటీష తరహా పార్లమెంటు ప్రభుత్వాన్ని కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో ఏర్పాటు చేశారు. రాజ్యాంగపరంగా అన్ని అధికారాలు రాష్ట్రపతికి మాత్రమే ఉన్నాయి. భారత రాజ్యాంగం 5వ భాగంలో 52 నుంచి 78 వరకు గల ప్రకరణలు కేంద్ర కార్యనిర్వాహకశాఖకు సంబంధించిన విషయాలను తెలుపు - -తున్నాయి. రాజ్యాంగంలో ప్రకరణ 52 ప్రకారం, భారతదేశానికి రాష్ట్రపతి ఉంటారు మరియు ప్రకరణ53 ప్రకారం కేంద్ర కార్యనిర్వాహక అధికారాలన్ని రాష్ట్రపతికి దక్కుతాయి. ఈ అధికారాలను రాష్ట్రపతిస్వయంగాకానీ, తన క్రింది అధికారుల సహాయంతోగాని నిర్వర్తిస్తారు. అంటే ప్రధానమంత్రి నాయకత్వంలో ఉండే మంత్రిమండలి సహాయంతో తన విధులను నిర్వహించటం జరుగుతుంది.

## 3.3 రాష్ట్రపతి – అర్హతలు :

భారత రాష్ట్రపతిగా ఎన్నిక కావటానికి ఈ క్రింద పేర్కొన్న అర్హతలు ఉండాలి.

- భారతదేశ పౌరులై ఉండాలి.
- 35 సంవత్సరాలు నిండి ఉండాలి.
- శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతుడై ఉండాలి.
- లాభదాయక ప్రభుత్వ పదవుల్లో ఉండరాదు.
- దివాళాతీసి ఉండరాదు.
- నేరారోపణ ఋజువై ఉండరాదు.
- లోక్‌సభ సభ్యుడిగా ఎన్నిక అవటానికి ఉండవలసిన ఇతర అర్హతలు కల్గి ఉండాలి.
- పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

## 3.4 రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి :

భారత రాజ్యాంగంలోని ప్రకరణ 324 ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రపతి ఎన్నికలను నిర్వహిస్తుంది. అయితే రాజ్యాంగంలో, రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి సమగ్రమైన వివరణలేదు. భారత పార్లమెంటు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి చట్టాన్ని 1952లో రూపొందించింది. అలాగే 19 74లో రాష్ట్రపతి ఎన్నిక నియమావళిని రూపొందించారు. రాష్ట్రపతి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రొటేషన్ పద్ధతిలో లోక్ సభ లేదా రాజ్యసభ సెక్రటరీ జనరల్ వ్యవహరిస్తారు. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడడానికి ముందు 60 రోజులు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమౌతుంది. ప్రకరణ 54 ప్రకారం, రాష్ట్రపతిని ఎన్నుకోవ - -టానికి ఒక ప్రత్యేక ఎన్నికల గణం ఉంటుంది. ఇందులో పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులు, రాష్ట్ర విధాన -సభకు ఎన్నికైన సభ్యులు మరియు కేంద్రపాలిత ప్రాంతాలైన పాండిచ్చేరి మరియు ఢిల్లీ శాసన సభ్యులు కూడా పాల్గొంటారు. ప్రకరణ 55(3) ప్రకారం, రాష్ట్రపతిని నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఒక ఓటు బదలాయింపు రహస్య ఓటు పద్ధతి ద్వారా ఎన్నిక అవుతారు. ఎన్నికల్లో పాల్గొనే ఓటర్లయిన ఎం.ఎల్.ఏ, ఎం.పి.లఓటు విలువలను ఒక ప్రత్యేక సూత్రం ద్వారా లెక్కిస్తారు.

ఎం.ఎల్.ఏ ఓటు విలువ = $\frac{\text{రాష్ట్రం మొత్తం జనాభా}}{\text{ఎన్నికైన విధానసభ సభ్యుల సంఖ్య}} \times \frac{1}{1000}$

అత్యధికంగా ఎం.ఎల్.ఏ ఓటు విలువను కల్గిఉన్న రాష్ట్రాలు - ఉత్తరప్రదేశ్ - 208, తమిళనాడు- 176, ఝార్ఖండ్ - 176, మహారాష్ట్ర - 175, బీహార్ - 173, ఆంధ్రప్రదేశ్ - 159, తెలంగాణ - 132 గా ఉంది. అయితే అతి తక్కువ ఓటు విలువ కల్గి ఉన్న రాష్ట్రాలు - సిక్కిం - 7, మిజోరాం - 8, అరుణాచల్ ప్రదేశ్ - 8, నాగాలాండ్ - 9 గా ఉంది.

అదే విధంగా ఎం.పి.ల ఓటు విలువను గణించే పద్ధతి

ఎం.పి.ల ఓటు విలువ = $\frac{\text{మొత్తం రాష్ట్రాల శాసన సభ్యుల ఓటు విలువ}}{\text{మొత్తం రాష్ట్రాల శాసన సభ్యులు ఓటువిలువ}}$

లోక్‌సభ లో మొత్తం సభ్యుల సంఖ్య 543 మరియు రాజ్యసభలో మొత్తం సభ్యుల సంఖ్య 233. ఎం.పి.ల ఓటు విలువ దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉంటుంది. 2017లో 15వ రాష్ట్రపతి ఎన్నికలో ఎం.పి. ఓటు విలువ 708. రాష్ట్రపతిగా ఎన్నిక అవ్వటానికి అభ్యర్థికి కోటా ఓట్లు రావాలి. కోటా అనగా మొత్తం పోలైన చెల్లిన ఓట్లలో సగంకంటే ఎక్కువ. రాష్ట్రపతి ఎన్నికకు ప్రధానంగా రెండు సూత్రాలు ఉన్నాయి.

1. ఏకరూపతా సూత్రం
2. సామ్యతా సూత్రం

ఏకరూపతా సూత్రం ప్రకారం, రాష్ట్ర విధానసభ్యుని ఓటు విలువ ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. ప్రతి రాష్ట్రానికి ఓటు విలువ మారుతుంది. అయితే సామ్యతా సూత్రం ప్రకారం దేశంలోని ఎం.పి.ల ఓటు విలువ ఒకే విధంగా ఉంటుంది. రాష్ట్రాల వారిగా తేడాలు ఉండవు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఎం.ఎల్.ఏ, ఎం.పి.లకు నిర్దేశించిన విధంగా ఫలానా అభ్యర్థికే ఓటు వేయాలని విప్ జారీచేసే అధికారం రాజకీయ పార్టీలకు ఉండదు. కారణం, ఈ ఎన్నికలు శాసనసభ బయట జరుగుతాయి. విప్ శాసనసభలో జరిగే తీర్మానాలకు, బిల్లులకు మాత్రమే వర్తిస్తుంది. ప్రకరణ 57 ప్రకారం, రాష్ట్రపతిగా ఎన్నిసార్లు అయినా పోటీ చేయవచ్చు. కాకపోతే, సాంప్రదాయంగా ఒక అభ్యర్థి రెండు పర్యాయాలు మాత్రమే పోటీ చేయటం జరుగుతుంది. ఈ సాంప్రదాయాన్ని జవహర్లాల్ నెహ్రు ప్రతిపాదించారు. ఇప్పటి వరకు డా. రాజేంద్రప్రసాద్ మాత్రమే రెండు పర్యాయాలు రాష్ట్రపతిగా ఉన్నారు.

## 3.5 పదవీ ప్రమాణ స్వీకారం :

ప్రకరణ 60 ప్రకారం, రాష్ట్రపతిగా ఎన్నికైన అభ్యర్థిచేత సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి, లేదా ప్రధాన న్యాయమూర్తి అందుబాటులో లేని పక్షంలో సీనియర్ న్యాయమూర్తి పదవీ ప్రమాణస్వీకారం చేయిస్తారు. రాష్ట్రపతి తన ప్రమాణాన్ని ఆత్మసాక్షిగా గాని, దేవునిపేరుతోగాని చేస్తారు. భారతరాజ్యాంగ శాసనాన్ని పరిరక్షించి దేశ ప్రజల సేవకు, వారి సంక్షేమం కోసం సంపూర్ణ సామర్థ్యంతో అంకితమవుతానని ప్రమాణం చేస్తారు.

## 3.6 రాష్ట్రపతి ఎన్నిక వివాదాలు :

రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి ఎన్నికల వివాదానికి సంబంధించిన అన్ని విషయాలను ప్రకరణ 71 ప్రకారం సుప్రీంకోర్టులోనే పరిష్కరించుకోవాలి. ఈ వివాదాలు సుప్రీంకోర్టు యొక్క ప్రారంభ పరిధిలోకి వస్తుంది. రాష్ట్రపతి ఎన్నికను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేయాలంటే నియోజకగణంలోని 20 మంది సభ్యులు పిటిషన్పై సంతకాలు చెయ్యాలి. అయితే ఎన్నిక జరిగిన 30 రోజులలోపే పిటిషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. రాజ్యాంగ పరిమితికి లోబడి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన అంశాలను పార్లమెంటు ఒక చట్టం ద్వారా నిర్ణయించవచ్చు. రాష్ట్రపతిని ఎన్నుకునే నియోజక గణంలో కొన్నిఖాళీలు ఏర్పడితే ఎన్నికలు కొనసాగించాలా, వాయిదా వెయ్యాలా అనే వివాదంలో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ, కొన్ని ఖాళీలు ఉన్నంత మాత్రాన రాష్ట్రపతి ఎన్నికను వాయిదా చెయ్యాల్సిన అవసరం లేదని తీర్పునిచ్చింది. రాష్ట్రపతి ఎన్నిక వివాదాన్ని సాధారణ పౌరులు న్యాయస్థానంలో ప్రశ్నించడానికి వీలులేదు. పదవికి పోటీచేసిన అభ్యర్థులకు లేదా నియోజకగణంలోని ఓటర్లకు మాత్రమే ఆ హక్కు ఉంటుంది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ప్రకటిస్తే, గతంలో ఆ రాష్ట్రపతి

లేదా ఉపరాష్ట్రపతి తీసుకున్న నిర్ణయాలు, జారీచేసిన ఆదేశాలు చెల్లుబాటు అవుతాయి. అదేవిధంగా సస్పెండ్ అయిన ఎం.పి.లు, ఎం.ఎల్.ఏలు కూడా రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనవచ్చును.

### 3.7 పదవీ కాలం :

భారత రాజ్యాంగంలోని ప్రకరణ 56 ప్రకారం, రాష్ట్రపతి పదవీ ప్రమాణ స్వీకారం రోజు నుండి 5 సంవత్సరాలు పదవిలో ఉంటారు. అయితే రాష్ట్రపతి పదవి ఈ పరిస్థితిలో ఖాళీ ఏర్పడుతుంది. పూర్తి పదవీకాలం ముగిసినప్పుడు, రాష్ట్రపతి పదవిలో ఉండగా మరణించినప్పుడు, రాష్ట్రపతి ఎన్నిక చెల్లదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పుడు, మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించినా ఖాళీ ఏర్పడుతుంది. రాష్ట్రపతి రాజీనామా చేసినప్పుడు ఖాళీ ఏర్పడుతుంది. రాజీనామా చేసినప్పుడు తన రాజీనామా పత్రాన్ని ఉపరాష్ట్రపతికి సంబోధిస్తారు. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకరుకు కూడా తెలియజేయాలి. ప్రకరణ 61(1) లో రాష్ట్రపతిని తొలగించే ప్రక్రియను పేర్కొన్నారు. దీనినే మహాభియోగ తీర్మానం అంటారు. ఈ పద్ధతిని అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించడం జరిగింది. "రాజ్యాంగ అతిక్రమణ" అనే ఏకైక కారణంవల్ల రాష్ట్రపతి తొలగించబడతారు. ఈ తీర్మానాన్ని పార్లమెంటులో రెండు సభలలో దేనిలోనైనా ప్రవేశపెట్టవచ్చు. ఏ సభలో ప్రవేశ పెడుతున్నారో ఆ సభలోని మొత్తం సభ్యులలో 1/4 వంతు సభ్యులు సంతకాలు చేసి 14 రోజుల ముందస్తు నోటీసును సంబంధిత సభకు మరియు రాష్ట్రపతికి ఇవ్వాలి.

రాష్ట్రపతిని తొలగించే తీర్మానం ఇచ్చిన సభలో, దానిపై చర్చ జరుగుతుంది. చర్చించిన తరువాత ఆ సభలోని మొత్తం సభ్యులలో 2/3 వంతు సభ్యులు ఆ అభియోగాన్ని ఆమోదిస్తే మహాభియోగ ప్రక్రియలో మొదటిదశ పూర్తవుతుంది. ఈ ప్రక్రియ తరువాత రెండో సభకు మహాభియోగ తీర్మానం పంపడం జరుగుతుంది. ఈ దశలో రెండవసభ కమిటీ ద్వారాగానీ, స్వయంగా గానీ విచారణ చేయటం జరుగుతుంది. రాష్ట్రపతి తన న్యాయవాది ద్వారాగానీ, స్వయంగాగానీ తన వాదన వినిపించుకోవచ్చు. రెండవసభలో కూడా మొత్తం సభ్యులలో 2/3 వంతు సభ్యులు మెజారిటీతో మహాభియోగ తీర్మానాన్ని అమోదిస్తే, ఆమోదించిన రోజునుండి రాష్ట్రపతి తొలగింపు అమలవుతుంది.

### 3.8 రాష్ట్రపతి జీతభత్యాలు :

ప్రకరణ 59 ప్రకారం, పార్లమెంటు రాష్ట్రపతి జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది. ఈ జీతభత్యాలను కేంద్ర ప్రభుత్వ సంఘటిత నిధి నుండి చెల్లిస్తారు. అంతే కాకుండా, వీటిని ఎట్టి పరిస్థితుల లోనూ తగ్గించడానికి వీలులేదు. రాష్ట్రపతి ప్రస్తుత వేతనం 5,00,000 మరియు ఉచిత నివాసము, ఇతర సౌకర్యాలు కూడా ఉంటాయి. పదవీ విరమణ తరువాత పెన్షన్ సౌకర్యం ఉంటుంది. రాష్ట్రపతి అధికార నివాసాన్ని రాష్ట్రపతి భవన్ అంటారు. దీని రూపకర్తలు ఎడ్విన్ లుటియన్స్ మరియు బేకర్. దీనిని 1921 లో నిర్మాణం ప్రారంభించి 1927 నాటికి పూర్తిచేశారు. దీని విస్తీర్ణం 320 ఎకరాలు మరియు 340 గదులు కల్గిఉన్నది. దీనిని గతంలో వైస్రాయి రెసిడెన్స్ అని పిలిచేవారు. 1950 జనవరి 26 నుండి దీన్ని రాష్ట్రపతి భ వన్గా వ్యవహరించేవారు. అలాగే ప్రకరణ 361 ప్రకారం, రాష్ట్రపతి ఏ న్యాయస్థానానికీ జవాబుదారీకాడు. ఇతని పదవీకాలంలోని చర్యలకు ఏ న్యాయస్థానంలోను దావా వేయరాదు. రాష్ట్రపతికి సికింద్రాబాద్లో ని బొల్లారంలో శీతాకాల విడిది, సిమ్లాలో వేసవి విడిది ఉన్నాయి. భారతదేశంలో మరియు విదేశాలలో ప ర్య-టించేటప్పుడు రాజ్యగౌరవాన్ని పొందుతారు. భారతదేశ మొట్టమొదటి రాష్ట్రపతిగా డా. బాబూ రాజేం- -ద్రప్రసాద్ పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్రపతిగా రామ్నాథ్ కోవింద్ పనిచేస్తున్నారు.

### 3.9 రాష్ట్రపతి అధికారాలు – విధులు :

భారతగణతంత్ర రాజ్యాధినేత, దేశ మొదటి పౌరుడు రాష్ట్రపతి. 53వ ప్రకరణ ప్రకారం, కేంద్ర కా ర్యనిర్వహణాధికారం రాష్ట్రపతికి ఉంటుంది. రాజ్యాంగం ప్రకారం, రాష్ట్రపతి తన అధికారాలను స్వయంగా గానీ, తన క్రింది అధికారుల ద్వారా నిర్వహించటం జరుగుతుంది. రాజ్యాంగంలో రాష్ట్రపతి అధికారాల ఎక్కడ కూడా విభజించలేదు. అయితే అవగాహన కోసం ఈ అధికారాలను మూడు రకాలుగా విభజించవచ్చు.

- సాధారణ అధికారాలు - విధులు
- అసాధారణ అధికారాలు
- విచక్షణాధికారాలు.

### 3.9.1 కార్య నిర్వహణాధికారాలు :

భారతగణతంత్ర రాజ్యానికి రాష్ట్రపతి ముఖ్య కార్యనిర్వహణాధిపతి. ప్రకరణ 74(1) ప్రకారం, ప్రధానమంత్రి అధ్యక్షతన గల కేంద్రమంత్రి మండలి సలహా, సహాకారాలతో రాష్ట్రపతి తన విధులను నిర్వహిస్తారు. ప్రకరణ 77 ప్రకారం, కార్యనిర్వహణాధికారాలు రాష్ట్రపతి పేరుమీదే ప్రకటించాలి. తన అధి- -కార నిర్వహణలో సహాయంగా ఉండటానికి అనేక నియామకాలు చేస్తాడు. రాజ్యాంగ సూత్రాల ప్రకారం వారిని తొలగిస్తాడు. రాష్ట్రపతి కార్యనిర్వహణాధికారాల క్రింద ప్రధానమంత్రి, మంత్రిమండలి, అటార్నీ జనరల్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తుల నియామకం, గవర్నర్లు, కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్, రాష్ట్ర హైకోర్టు, ఇతర న్యాయమూర్తులు, కేంద్రపాలిత ప్రాంతాలకు లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులను, మంత్రిమండలిని, అంతర్రాష్ట మండలి, ఆర్థిక సంఘం, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడు, సభ్యుల నియామకం, ప్రధాన ఎన్నికల కమీషనర్, ఎలక్షన్ కమిషన్ సభ్యులు, షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ అధ్యక్షుడు, సభ్యులు షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ అధ్యక్షుడు, సభ్యులను నియమించడం జరుగుతుంది. రాష్ట్రపతి ఏదైన ప్రాంతాన్ని షెడ్యూలు ప్రాంతంగా ప్రకటించవచ్చు. ప్రకరణ 78 ప్రకారం, కేంద్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాల సమాచారాన్ని తెలుసుకునే హక్కు రాష్ట్రపతికి ఉంది.

### 3.9.2 శాసనాధికారాలు – విధులు :

రాష్ట్రపతి పార్లమెంటులో ఏ సభలోనూ సభ్యుడు కాదు. అయితే ప్రకరణ 79 ప్రకారం రాష్ట్రపతి పార్లమెంటులో అంతర్భాగం. రాష్ట్రపతి శాసనాధికారాలలో భాగంగా పార్లమెంటు ఉభయసభలను సమావేశపరచటం, వాయిదా వేయటం, రద్దుచేయటం, పార్లమెంటు ఉభయసభల మధ్య ప్రతిష్టంభన ఏర్పడితే దీనిని పరిష్కకరించడానికి ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేయడం, ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను లోక్‌సభ కు నామినేట్ చేయడం, పార్లమెంటు సభ్యుల అనర్హతలను నిర్ణయించడం, రాజ్యసభకు 12 మంది వివిధ రంగాలలో నిష్ణాతులను నామినేట్ చేయడం, పార్లమెంటు సభలలోగానీ సంయుక్త సమావేశంలో ఉన్నప్పుడుగాని ప్రసంగించడం, పార్లమెంటు సమావేశంలో లేనప్పుడు ఆర్డినెన్సు జారీచేయడం, లోక్సభ లో ఆర్థిక బిల్లులను రాష్ట్రపతి అనుమతితోనే ప్రవేశపెట్టటం, లోకసభ, రాజ్యసభ సమావేశాలు నిర్వహించడానికి సభాధ్యక్షుడు లేనప్పుడు తాత్కాలిక సభాధ్యక్షులను నియమించడం, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, ఆర్థికసంఘ నివేదికలను పార్లమెంటు పరిశీలనకు పంపడంపార్లమెంటు ఆమోదించిన బిల్లులను చట్టాలుగా మారటానికి ఆమోదం తెలపడం, రాష్ట్ర గవర్నర్ తనకు పంపించిన రాష్ట్ర బిల్లులను ఆమోదించటం లేదా తిరస్కరించటం, రాజ్యాంగ సవరణ బిల్లులకు ఆమోదముద్ర వేయడం వంటి శాసనాధికారాలను కల్గి ఉన్నారు.

రాష్ట్రపతి బిల్లులను ఆమోదించే క్రమంలో కొన్ని రకాల వీటో అధికారాలను కల్గి ఉంటారు.

### 3.9.2.1 రాష్ట్రపతి వీటో అధికారము:

ఆంగ్లంలో ఫర్బిడ్ అంటారు. వీటో అనే పదము లాటిన్ భాష నుండి గ్రహించబడింది. వీటో అనగా తిరస్కరించే అధికారం అని అర్థం. ఏదైన ప్రతిపాదనగాని, బిల్లుగాని పార్లమెంటు ఆమోదించిన తరువాత రాష్ట్రపతి ఆమోదానికి పంపితే 111 ప్రకారం రాష్ట్రపతి బిల్లు ఆమోదించవచ్చు, బిల్లును ఆమో- -దించకుండా అట్టిపెట్టవచ్చు, ద్రవ్యబిల్లును మినహాయించి పునఃపరిశీలనకు పంపవచ్చు, లేక బిల్లుపై ఎలాంటి అభిప్రాయం చెప్పకుండా మౌనంగా ఉండవచ్చు.

వీటిని ఆధునిక ప్రజాస్వామ్యంలో –

- ❖ అబ్స- ల్యూట్ వీటో
- ❖ క్వాలిఫైడ్ వీటో
- ❖ సస్పెన్సివ్ వీటో
- ❖ పాకెట్ వీటో అంటారు

### 3.9.2.1.1 అబ్సల్యూట్ వీటో :

ఏదైన బిల్లును రాష్ట్రపతి తిరస్కరిస్తే, ఆ బిల్లు ఎట్టి పరిస్థితులలో చట్టంగా మారదు. ఆ బిల్లు శాశ్వతంగా రద్దవుతుంది. రాష్ట్రపతి ఎటువంటి సందర్భంలో ఈ వీటో అధికారాన్ని ఉపయోగిస్తారు అంటే క్యాబినెట్ ఆమోదం

పొందిన ప్రభుత్వ బిల్లులు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడి, రాష్ట్రపతి ఆమోదం తెలుపకముందే మంత్రిమండలి రాజీనామా చేస్తే, క్రొత్తగా ఏర్పడిన మంత్రిమండలి ఆ బిల్లులను ఆమోదించవద్దని రాష్ట్రపతికి సలహా ఇచ్చినప్పుడు కొన్ని బిల్లుల విషయంలో ఉపయోగించవచ్చు.

### 3.9.2.1.2 క్వాలిఫైడ్ వీటో :

పార్లమెంటుచేత ఆమోదించబడి రాష్ట్రపతి ఆమోదానికి బిల్లును పంపినట్లయితే, రాష్ట్రపతి తిర- -స్కరిస్తే, రెండవ పర్యాయం అదే బిల్లును పార్లమెంటు 2/3 వంతు మెజారిటీతో ఆమోదిస్తే రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదాన్ని తెలపాలి. ఈ తరహా అధికారం అమెరికా అధ్యక్షునికి ఉంది కానీ భారత రాష్ట్రపతికి లేదు.

### 3.9.2.1.3 సస్పెన్సివ్ వీటో :

పార్లమెంటు ఒక బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపినప్పుడు మొదటిసారి దానిని తిరస్కరిస్తే, రెండవసారి అదే బిల్లును పార్లమెంటు సాధారణ మెజారిటీతో ఆమోదించి తిరిగి పంపితే రాష్ట్రపతి ఆ బిల్లును తప్పనిసరిగా ఆమోదించాలి. ఒకవేళ ఆమోదించకపోయినా, ఆమోదించినట్లుగా భావిస్తారు.

### 3.9.2.1.4 పాకెట్ వీటో :

బిల్లులు పార్లమెంటుచేత ఆమోదించబడి, రాష్ట్రపతి ఆమోదముద్రకు పంపినప్పుడు ఆ బిల్లుల ను తిరస్కరించకుండా, పునఃపరిశీలనకు పంపకుండా రాష్ట్రపతి నిరవధికంగా తన నిర్ణయాన్ని వాయిదా వేస్తారు. దీనినే పాకెట్ వీటో అంటారు. ఉదాహరణకు 1986లో రాష్ట్రపతిగా ఉన్న జైల్సింగ్ పోస్టల్ బిల్లు విషయంలో ఈ వీటో అధికారాన్ని ఉపయోగించి 18 నెలలు బిల్లును అట్టిపెట్టారు.

ప్రకరణ 201 ప్రకారం, రాష్ట్రశాసనసభ రూపొందించిన బిల్లులను గవర్నర్ అవసరం అను కుంటే రాష్ట్రపతి ఆమోదంకు పంపవచ్చు. ఈ సందర్భంలో, రాష్ట్రపతి తన ఆమోదాన్ని తెలపవచ్చు, ఆమోదం తెలపకుండా అటి పెట్టవచ్చు, పునఃపరిశీలనకు పంపవచ్చు. రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతికి సంపూర్ణ వీటో అధికారం ఉంటుంది.

### 3.9.3 ఆర్థిక అధికారాలు - విధులు:

రాష్ట్రపతి ఆర్థిక అధికారాల క్రింద పార్లమెంటులో ప్రవేశపెట్టే ద్రవ్యబిల్లులకు పూర్వానుమతి ఇవ్వడం, ప్రతి 5 సంవత్సరాలకు ఒక సారి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్రపతి అనుమతితోనే కేంద్ర సంఘటిత నిధి నుండి ఖర్చు చెయ్యాలి, భారత అగంతక నిధి రాష్ట్రపతి ఆధీనంలోనే ఉంటుంది. పార్లమెంటు ఆమోదం పొందే వరకు వచ్చే అత్యవసర ఖర్చులకు అడ్వాన్సు మంజూరు చేయడం, ఆర్థిక సంవత్సర ప్రారంభంలో వార్షిక బడ్జెట్ను, సప్లిమెంటరీ బడ్జెట్ను తన పేరుపై పార్లమెంటులో ప్రవేశపెట్ట- -డానికి అనుమతినివ్వటం వంటి చర్యలు చేపడతారు.

### 3.9.4 న్యాయాధికారాలు – విధులు :

భారత రాష్ట్రపతి రాజ్యాంగం ప్రకారం, సర్వాధికారాలు కల్గి ఉన్నారు. రాష్ట్రపతి దేశ అధిపతి అవటం వల్ల పౌరుల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ఉంటుంది. ముద్దాయిలు పరివర్తన చెందడానికి కూడా క్షమాబిక్ష అధికారాలు ఉపకరిస్తాయి. రాజ్యాంగేతగా ఉన్నత న్యాయస్థానాలు విధించిన శిక్షలను నిలిపివేయవచ్చు లేదా శిక్ష అమలు వాయిదా వేయవచ్చు లేదా ఒక రకమైన శిక్షను మరోక రకంగా మార్చవచ్చు. దీని ముఖ్య ఉద్దేశ్యం న్యాయస్థానాల పొరపాట్లను సరిదిద్దడం. అయితే ఈ అధికారాలను రాష్ట్రపతి మంత్రిమండలి సలహా మేరకు నిర్వహించవలసి ఉంటుంది. విచక్షణకు ఆస్కారం లేదు. అలాగే క్షమాబిక్ష అధికారాలను వినియోగించే సమయంలో రాష్ట్రపతి ప్రజాభిప్రాయాన్ని, బాధిత కుటుంబాల మనోభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

### 3.9.4.1 క్షమాబిక్ష విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు :

1. కేంద్ర క్యాబినెట్ సలహాల మేరకు రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలి.
2. ముద్దాయికి నేరుగా రాష్ట్రపతికి తమ వాదనను వినిపించే అవకాశం ఉండదు.
3. రాష్ట్రపతి తదుపరి వెలుగులోకి వచ్చిన సాక్ష్యాలను ఆధారాలను రాష్ట్రపతి పరిగణలోకి తీసుకొని కోర్టు ఇచ్చిన తీర్పు కంటే భిన్నమైన అభిప్రాయాన్ని కలిగి ఉండవచ్చు.

4. రాష్ట్రపతి తీసుకున్న నిర్ణయానికి కారణాలు చెప్పాల్సిన అవసరంలేదు.
5. రాష్ట్రపతి నిర్ణయంలో నిర్హేతుకత, దురుద్దేశం, విచక్షణరాహిత్యం ఉన్నప్పుడు ఆ నిర్ణయాన్ని
6. సుప్రీంకోర్టులో ప్రశ్నించవచ్చు.
7. రాష్ట్రపతి ఏ విధంగా తన అధికారాలను వినియోగించుకోవాలో సూచించే అధికారం ఎవ్వరికి లేదు.

### 3.9.5 సలహా అధికారం :

ప్రకరణ 143 ప్రకారం రాజ్యాంగపరమైన, చట్టపరమైన, ప్రజాసంభంధమైన వ్యవహారాల్లో సుప్రీంకోర్టు సలహాను రాష్ట్రపతి తీసుకోవచ్చు. అయితే ఇది సలహాగా మాత్రమే పరిగణించబడుతుంది. రాష్ట్రపతి ఈ సలహాకు కట్టుబడి ఉండవలసిన అవసరం లేదు.

### 3.9.6 సైనిక అధికారాలు :

ప్రకరణ 53(2) ప్రకారం, రాష్ట్రపతి భారతప్రభుత్వ సర్వసైన్యాధిపతి. రక్షణ శాఖను నిర్వహించే రక్షణ మంత్రిని, రక్షణ మంత్రిత్వశాఖలోని ముఖ్యమైన అధికారులను నియంత్రించడం, యుద్ధం ప్రకటిం- చడానికి, సంధి షరతులు చేసుకోవడానికి రాష్ట్రపతికి అధికారం ఉంది. మిత్రదేశాలకు రాయబారులను నియమించటం, అంతర్జాతీయ వ్యవహారాలను ప్రతినిధిగా వ్యవహరించుట, భారతదేశానికి, ఇతర దేశాలకు మధ్య సంబంధాలను ఏర్పాటు చేయడానికి కృషి చేయడం, ఐక్యరాజ్య సమితికి భారతదేశ ప్రతినిధులను నియమించడం.

### 3.9.7 రాష్ట్రపతి అత్యవసర అధికారాలు :

దేశంలో ఏర్పడే కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా దేశ భద్రత, సమగ్రత, దేశ ఐక్యతకు ప్రమాదం వాటిల్లుతుందని బావిస్తే, అలాంటి పరిస్థితిని అత్యవసర పరిస్థితిగా పరిగణిస్తారు. అత్యవసర పరిస్థితికి సంబంధించిన అధికారాలను రాజ్యాంగంలో పొందుపరచాలని రాజ్యాంగ పరిషత్లో అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, డా. బి. ఆర్. అంబేద్కర్ మరియు టి.టి. క్రిష్ణమాచారి సమర్థించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా కేంద్రానికి ప్రత్యేక అధికారాలు అవసరం. భారత రాజ్యాంగంలో 18వభాగంలో ప్రకరణ 352 నుండి 360 వరకూ మూడు రకాలైన అత్యవసర సరిస్థితులకు సంబంధించిన అంశాలను పేర్కొన్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో కేంద్రానికి సంపూర్ణ అధికారాలు సంక్రమిస్తాయి.

### అత్యవసర పరిస్థితులు – రకాలు :

రాజ్యాంగంలో మూడు అత్యవసర పరిస్థితులను పేర్కొన్నారు.

- జాతీయ అత్యవసర పరిస్థితి.
- రాజ్యాంగ పరమైన అత్యవసర పరిస్థితి లేదా రాష్ట్రపతి పాలన.
- ఆర్థిక అత్యవసర పరిస్థితి.

### 3.9.7.1 జాతీయ అత్యవసర పరిస్థితి :

జాతీయ అత్యవసర పరిస్థితిని రెండు కారణాల వల్ల విధించవచ్చు. అంటే బాహ్యకారణాలు అనగా విదేశీదాడి మరియు యుద్ధం మొదలైన కారణాల వల్ల దేశ సమగ్రతకు భంగం కలిగినప్పుడు లేదా కలుగుతుందని రాష్ట్రపతి భావించినప్పుడు, అలానే అంతర్గత కారణాలు దేశంలో అంతర్గత కల్లోలం ఏర్పడినప్పుడు, తద్వారా దేశ భద్రత, సమగ్రత, ఐక్యతకు భంగం వాటిల్లుతుందని రాష్ట్రపతి భావించిన- -ప్పుడు అత్యవసర పరిస్థితి ప్రకటిస్తారు. జాతీయ అత్యవసర పరిస్థితిని దేశవ్యాప్తంగా కానీ దేశంలో కొన్ని ప్రాంతల్లోకానీ లేదా ఒక రాష్ట్రంలో కానీ లేక ఒక రాష్ట్రంలోని కొంత భాగంలో గానీ విధించవచ్చు. ఈ ఏర్పాటును 1976 లో42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు. 1978లో 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా “అంతర్గత కల్లోలం” అనే పదాన్ని తొలిగించి "సాయుధ తిరుగుబాటు” అనే పదాన్ని చేర్చారు. అలానే ఈ సవరణ ద్వారానే క్యాబినెట్ మరియు లిఖిత పూర్వక అనే పదాలను ప్రకరణ 352 కు చేర్చడం జరిగింది. రాష్ట్రపతి జారీ చేసిన అత్యవసర పరిస్థితిని పార్లమెంటు 30 రోజుల లోపల ప్రత్యేక మెజారిటీలో అనగా 2/3 వంతు హాజరై ఓటు వేయాలి.

రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ప్రకటించే సమయానికి లోక్‌సభ రద్ధయి ఉండినా లేదా విధించిన రోజు నుండి 30 రోజుల లోపల అత్యవసర పరిస్థితిని ఆమోదించకుండా రద్ధయినా తిరిగి క్రొత్త లోక్-సభ ఏర్పడిన రోజు నుండి 30 రోజుల లోపల రాష్ట్రపతి ఆదేశాన్ని లోక్‌సభ ఆమోదించాల్సి ఉంటుంది. ఈ మధ్యకాలంలో అత్యవసర పరిస్థితి తీర్మానాన్ని రాజ్యసభ ఆమోదించాల్సి ఉంటుంది. లేకపోయినట్లు- -యితే అత్యవసర పరిస్థితి దానంతట అదే రద్దువుతుంది. ఒక్కసారి పార్లమెంటు ఆమోదిస్తే, జాతీయ అత్యవసర పరిస్థితిని ఆరు నెలలపాటు అమలులో ఉంటుంది. పార్లమెంటు అనుమతిలో ఎన్ని పర్యాయాలు అయినా పొడిగించుకోవచ్చు. రాష్ట్రపతి ప్రకరణ 352 (7 & 8) ప్రకారం మరొక ఆదేశం ద్వారా జాతీయ అత్యవసర పరిస్థితిని రద్దు చేయవచ్చు. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితి రద్దుకు సంబంధించిన తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించిన తర్వాత అత్యవసర పరిస్థితిని రద్దు చేస్తారు. మన దేశంలో ఇప్పటికి మూడు సార్లు జాతీయ అత్యవసర పరిస్థితిని విధించటం జరిగింది. రెండు సార్లు బాహ్యకారణాల వల్ల మరియు ఒకసారి అంతర్గత కారణాల వల్ల విధించారు. చైనా దురాక్రమణ కారణంగా అక్టోబర్ 26, 1962 నుండి జనవరి 10, 1968 వరకు మరియు పాకిస్తాన్ దాడి కారణంగా డిసెంబర్ 3, 1971 నుంచి మార్చి21, 1977 వరకు విధించటం జరిగింది. అయితే అంతరంగిక కల్లోలం కారణంగా జూన్ 25, 1975 నుంచి మార్చి 21, 1977 వరకు జాతీయ అత్యవసర పరిస్థితిని విధించటం జరిగింది. ఈ జాతీయ అత్యవసర పరిస్థితి కారణంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై, లోక్‌సభ మరియు రాష్ట్రశాసనసభలపైన ప్రాథమిక హక్కులపైన, ఆర్థిక సంభందాల పైన తీవ్ర ప్రభావం చూపటం జరుగుతుంది.

### 3.9.7.2 రాజ్యాంగ పరమైన అత్యవసర పరిస్థితి లేక రాష్ట్రపతి పాలన :

ఈ అంశాన్ని, భారత ప్రభుత్వ చట్టం 1935లోని సెక్షన్ 93 నుండి గ్రహించారు. ప్రకరణ 355 ప్రకారం ప్రతి రాష్ట్రం రాజ్యాంగ పరంగా పరిపాలన కొనసాగించేలా చూడవలసిన భాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. అయితే ఏదైనా ఒక రాష్ట్రంలో రాజ్యాంగ పరమైన సంక్షోభం ఏర్పడినప్పుడు లేదా రాజ్యాంగపరంగా ఆ రాష్ట్రంలో ప్రభుత్వం కొనసాగలేదని రాష్ట్ర గవర్నర్ ప్రకరణ 356(1) ప్రకారం నివేదిక ఇచ్చినప్పుడు లేదా ఇతర కారణాల వల్ల ప్రధానమంత్రి అధ్యక్షతన గల మంత్రిమండలి సలహ మేరకు రాష్ట్రపతి ఆదేశం ద్వారా రాష్ట్రపతి పాలన విధించబడుతుంది. రాజ్యాంగపరమైన అత్యవసర పరిస్థితిని పార్లమెంటు రెండు నెలలలోగా సాధారణ మెజారిటీతో ఆమోదించాలి లేకపోయినట్లయితే రెండు నెలల తర్వాత రాష్ట్రపతి పాలన రద్ధవుతుంది.

ప్రకరణ 356(3) ప్రకారం రాష్ట్రపతిపాలన విధించే సమయానికి లోక్‌సభ రద్ధయి ఉన్నట్లుయితే రాజ్యసభ ఆ ఆదేశాన్ని ఆమోదిస్తే సరిపోతుంది. పార్లమెంటు ఆమోదించిన రోజు నుండి 6 నెలలు వరకు రాష్ట్రపతి పాలన కొనసాగుతుంది. తరువాత రాష్ట్రపతి పాలన కొనసాగాలంటే మళ్ళీ పార్లమెంటు ఆమోదం తప్పనిసరి. అయితే 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా, పార్లమెంటు రాష్ట్రపతి పాలన ఆమోదించిన తరువాత, ఒక సంవత్సరం పాటు కోనసాగేలా రాజ్యాంగ సవరణ చేశారు కానీ 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా తిరిగి దీనిని 6 నెలలకే పరిమితం చేశారు.

జనవరి 2021 వరకు దేశవ్యాప్తంగా 128 సార్లు రాష్ట్రపతిపాలన విధించారు మొట్టమొదటిసారిగా రాష్ట్రపతి పాలనను 1951లో పంజాబ్లో విధించారు. 1959 లో కేరళ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేశారు. అత్యధి- -కంగా 10 సార్లు మణిపూర్ విధించారు. ఇప్పటివరకు రాష్ట్రపతి పాలన విధించబడని రాష్ట్రాలు తెలం - -గాణా మరియు చత్తీస్ఘడ్. 1975 - 77 మధ్యకాలంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానిగా ఉన్నకాలంలో 21 సార్లు మరియు మొత్తంగా 27 సార్లు విధించారు. 1977 లో జనతా ప్రభుత్వం ఒకేసారి 9 రాష్ట్రాలలో రాష్ట్రప్రభుత్వాలను బర్తరఫ్ చేసింది. అదే మాదిరిగా, 1980లో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 9 రాష్ట్రాలలో ప్రభుత్వాలను బర్తరఫ్ చేసింది.

ఆంధ్రప్రదేశ్లో ఇప్పటి వరకు మూడు సార్లు రాష్ట్రపతి పాలన విధించటం జరిగింది. మొదటి సారి, మద్యపాన నిషేదం కారణంగా 15 నవంబర్ 1954 నుండి 29 మార్చి 1955 వరకు, రెండవసారి జైఆంధ్రఉద్యమం కారణంగా జనవరి 11, 1973 నుంచి డిసెంబర్ 10, 1973 వరకు, మూడవ సారి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం కారణంగా మార్చి 1, 2014 నుంచి జూన్ 8, 2014 వరకు రాష్ట్రపతి పాలన విధించటం జరిగింది.

### 3.9.7.3 ఆర్థిక అత్యవసర పరిస్థితి :

- ❖ ప్రకరణ 360 ప్రకారం దేశ ఆర్థిక పరిస్థితికి ప్రమాదం వాటిల్లుతుందని రాష్ట్రపతి బావించినప్పుడు ఆర్థిక అత్యవసర పరిస్థితిని రాష్ట్రపతి ప్రకటించవచ్చు.

- ❖ డా. బి. ఆర్. అంబేద్కర్, దీనిని అమెరికా లోని నేషనల్ రికవరీ యాక్ట్ 1933తో పోల్చవచ్చని పేర్కొన్నారు.

- ప్రధానమంత్రి అధ్యక్షతన గల మంత్రిమండలి సలహా మేరకు, రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తాడు.

- ఆర్థిక అత్యవసర పరిస్థితిని పార్లమెంటు రెండు నెలలలోపు సాధారణ మెజారిటీతో ఆమోదించాలి. ఒకసారి పార్లమెంటు ఆమోదిస్తే, తిరిగి రాష్ట్రపతి రద్దు చేసే వరకు అమలులో ఉంటుంది.

- మిగతా అత్యవసర పరిస్థితులవలే ప్రతి 6నెలలకు ఒక పర్యాయము ఆర్థిక అత్యవసర పరిస్థితిని పొడిగించాల్సిన అవసరంలేదు. ప్రకరణ 360(2) ప్రకారం రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని రద్దు చేయవచ్చు.

- ఆర్థిక అత్యవసర పరిస్థితి వల్ల కేంద్ర రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను నియంత్రిస్తు ఆదేశాలు జారీ చేయవచ్చు.

- రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతభత్యాలను తగ్గించమని ఆదేశించవచ్చు. రాష్ట్ర ద్రవ్య బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపాల్సి ఉంటుంది.
- రాష్ట్రపతి ఒక్క ఆదేశం ద్వారా కేంద్రంలో పని చేస్తున్న ఉద్యోగుల జీతభత్యాలను, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలలో సహ అందరి జీతభత్యాలను తగ్గించవచ్చు.

- అయితే ఇంత వరకు దేశంలో ఆర్థిక అత్యవసర పరిస్థితిని విధించలేదు.

### 3.9.8 రాష్ట్రపతి ఇతర అధికారాలు :

రాష్ట్రపతి జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్, సభ్యులు, సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ సభ్యులును సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సభులను, పరిపాలన ట్రిబ్యునల్ ఛైర్మన్ మరియు ఇతర సభ్యులను, ప్రసార భారతి ఛైర్మన్, ప్రెస్ట్రస్ట్ ఛైర్మన న్ను మొదలగు వారిని నియమిస్తారు. రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, సభ్యులను తొలగిస్తారు.

### 3.9.9 రాష్ట్రపతి విచక్షణాధికారాలు :

రాష్ట్రపతి కొన్ని ప్రత్యేక పరిస్థితులలో విచక్షణాధికారాలను ఉపయోగించటం జరుగుతుంది.

లోక్‌సభ జరిగే ఎన్నికలలో ఏ పార్టీ సంపూర్ణ మెజారిటీని సాధించని సందర్భంలో ప్రధానమంత్రి నియామకంపై రాజ్యాంగంలో ఎలాంటి మార్గదర్శక సూత్రాలను సూచించటం లేదు. ఈ విషయంలో రాష్ట్రపతి తన విచక్షణాధికారాలను వినియోగించి ప్రధానమంత్రిని నియామకం చేయడం జరుగుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం అధికారం కోల్పోయినపుడు ప్రత్యమ్నాయ ప్రభుత్వనికి అవకాశాన్ని కల్పించడం లేక లోక్‌సభ ను రద్దు చేసి ఎన్నికలకు పిలుపునివ్వడం రాష్ట్రపతి విచక్షణ పైనే ఆధారపడి ఉంటుంది. కేంద్ర మంత్రిమండలి లేక పార్లమెంటు ఆమోదించి పంపిన బిల్లుల విషయంలో రాష్ట్రపతి పాకెట్ వీటోను వినియోగించటం.

## 3.10 సారాంశం :

భారతదేశంలో బ్రిటీష్ తరహా పార్లమెంటరీ వ్యవస్థ కొనసాగించడంవల్ల, రాష్ట్రపతి బ్రిటీష్ వ్యవస్థ లోగల రాజు లేదా రాణి స్థానాన్ని పొందారు. ఆయన పరిపాలనలో ఉత్సవవిగ్రహం వంటిది. ఆయన జాతికి ప్రతీక అయినా జాతిని పరిపాలించడు. ఆయన జాతి నిర్ణయాలను తెలియజేసే ఒక రబ్బరు ముద్ర వంటిదని డా.బి.ఆర్. అబేద్కర్ రాజ్యాంగ పరిషత్తు చర్చల్లో పేర్కొన్నారు. అయితే సర్వేపల్లి రాధకృష్ణన్, ఆయన పదవీ విరమణ సందర్భంగా మాట్లాడుతూ "రాష్ట్రపతి జాతి ప్రయోజనానికి, జాతి సమైక్యతకు ప్రతీక. రాష్ట్రపతి పదవి దేశ స్థిరత్వం, ప్రగతిపై చాల ప్రభావం చూపగలదు అని అన్నారు. ఈ అభిప్రాయం ప్రకారం రాష్ట్రపతి స్థానం మరియు అధికారాల ప్రాముఖ్యతను వెల్లడిస్తున్నాయి. అయితే 1976 లో చేసిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రపతి అధికారాలు నామమాత్రంగా మరియు ప్రధనమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రిమండలి ఇచ్చిన సలహా మేరకు రాష్ట్రపతి తనవిధులను నిర్వర్తించాలి. అయితే 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా తనకు సలహా ఇచ్చిన మంత్రిమండలిని పునఃపరిశీలించమని రాష్ట్రపతి కోరవ -చ్చు, అయితే రెండవసారి మంత్రిమండలి సలహా ప్రకారం మాత్రమే చేయవలసి ఉంటుంది. విభిన్న సందర్భాలలో నిష్పాక్షికంగా వ్యవహరించేందుకు రాజ్యాంగాన్ని అనుసరించే లక్షణం రాష్ట్రపతికి ఉండాలి.

## 3.11 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. భారత రాష్ట్రపతి గురించి వివరణాత్మకంగా వివరించుము.
2. భారత రాష్ట్రపతి అధికార విధులను గురించి వివరించుము.
3. భారత రాష్ట్రపతులుగా పనిచేసిన వారి ప్రత్యేకతలను వివరించుము.

## 3.12 ఉపయుక్త గ్రంథాలు :


1. The constitution of India, ministry of law and Justice, Legislative, Department, Government of India, 2009.
2. Dr. B.R. Ambedkar, the constitution of India, Buddham publishers, Jaipur, 2019
3. Dr. B.R. Ambedkar, the constitution of India, Jain Book Agency, Delhi, 2021.
4. Dr. P.K. Agrawal, Dr. K.N. Chaturvedi, commentary on the constitution of India, Prabhat Prakashan, New Delhi, 2017.
5. Lokendra Malik & Anjum Hassan, selected Reflections on Indian constitutional law and Governance, Satyam Law International, Delhi, 2015.
6. Austin Granville, The Indian Constitution: Corner stone of A Nation, Oxford University Press, Oxford, 1999.
7. D. D. Basu, Introduction to the Constitution of India, New York, 2019.

# పాఠం – 4

# ప్రధాన మంత్రి మరియు మంత్రుల మండలి అధికారాలు మరియు విధులు.

**లక్ష్యము :**

భారత ప్రధానమంత్రి రాజ్యాంగ స్థానాన్ని, అధికార విధులను, ఆధునిక కాలంలో ప్రధాని పదవి ప్రాబల్యాన్ని వివరించటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


4.1 పరిచయం
4.2 ప్రధానమంత్రి రాజ్యాంగ ప్రస్తావన
4.3 ప్రధానమంత్రి అర్హతలు
4.4 పదవీ ప్రమాణస్వీకారం
4.5 ప్రధాని పదవీకాలం
4.6 ప్రధాని జీతభత్యాలు
4.7 ప్రధానమంత్రి అధికార – విధులు
4.8 ప్రధానమంత్రి – మంత్రిమండలి
4.9 లోక్‌సభ నాయకుడు
4.10 భారత దేశ పరిపాలన సమన్వయకర్త
4.11 ప్రధానమంత్రి - అంతర్జాతీయ వ్యవహారాలు
4.12 ఇతర అధికారాలు
4.13 ప్రధానమంత్రి పాత్రపైన ప్రముఖుల అభిప్రాయాలు
4.14 ప్రధానమంత్రి ప్రాబల్యం పెరగటానికి కారణాలు
4.15 ప్రధానమంత్రి కార్యాలయం
4.16 ఇప్పటి వరకు భారతదేశ ప్రధానులుగా పనిచేసిన వారు - వారి ప్రత్యేకతలు
4.17 సారాంశం
4.18 స్వీయ అంచనా ప్రశ్నలు
4.19 ఉపయుక్త గ్రంధాలు


**4.1 పరిచయం :**

పార్లమెంటరీ వ్యవస్థ ముఖ్య లక్షణం రెండు రకాలైన అధిపతులు కల్గి ఉండటం. రాజ్యాంగపరంగా రాష్ట్రపతి నామమాత్ర అధికారాన్ని కలిగి ఉంటే, ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రిమండలి అన్ని అధికారాలను చెలాయిస్తుంది. భారతదేశంలో బ్రిటీష్ తరహ పార్లమెంటరీ వ్యవస్థ ఉంది. దీనినే "వెస్ట్ మినిస్టర్" పద్ధతి అని కూడా అంటారు.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వానికి పుట్టినిల్లు అయిన బ్రిటన్ భారతదేశాన్ని పరిపాలించిన కాలంలో పార్లమెంటరీ తరహా పద్ధతు లను ప్రవేశపెట్టడం జరిగింది. బ్రిటీష్ ప్రభుత్వ పరిపాలనా కాలంలో ప్రవేశ పెట్టిన శాసన, కార్యనిర్వాహక చట్టాలు మనదేశంలో బలమైన పార్లమెంటరీ తరహా విధానానికి పునాదులు వేశాయి. భారత జాతీయ నాయకులు మరియు రాజ్యాంగ రూపకల్పన లో కీలక పాత్ర పోషించిన జవహర్లాల్ నెహ్రూ, బాబూ రాజేంద్ర ప్రసాద్, సర్దార్ వల్లభాయి పటేల్, మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ మరియు డా. బి. ఆర్. అంబేద్కర్ వంటి నాయకులు మన దేశానికి పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని అనుసరిం -చాలని కోరటంతో భారత రాజ్యాంగ పరిషత్ ఈ విధానాన్ని ఆమోదించింది.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం ప్రకారం, దేశానికి ఇద్ధరు అధిపతులను ఏర్పాటు చేసుకోవడం. బ్రిటన్ దేశం లో మాదిరిగానే మన దేశంలో కూడా భారత రాష్ట్రపతి దేశాధిపతిగా డీ-జ్యూరీ సార్వభౌమాధికారి అనగా నామమాత్రమైనా సార్వభౌమాధికారిగా వ్యవహరిస్తుండగా, ప్రధానమంత్రి అధ్యక్షతన ఉండే మంత్రి మండలి డీఫ్యాక్టో అనగా వాస్తవమైన సారభౌమాధికారిగా వ్యవహరించడం జరుగుతుంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన మార్పుల ప్రభావం భారతదేశంపై చూపింది. ఈ సందర్భంలో ఆర్.యస్. క్రాస్మన్ చెప్పినట్లు రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పార్ల మెంటరీ తరహా ప్రభుత్వం ప్రధానమంత్రి తరహా ప్రభుత్వంగా మారినది అనే అంశం వాస్తవికమైన రూపాన్ని పొందింది.

పార్లమెంట్ ద్వారా ఏర్పడే మంత్రిమండలి పరిపాలనలోను అత్యంత కీలకమైన పాత్రను పోషించగా, కాలక్రమంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ నిర్మాణంలోను మరియు నిర్వహణలోను కర్త, కర్మ, క్రియగా వ్యవహరించడం చూస్తున్నాం. భారత రాజ్యాంగం పార్లమెంటరీ లేదా మంత్రివర్గ పాలిత ప్రభుత్వాన్ని నిర్దేశించటం జరిగింది. రాజ్యాంగ రీత్యా దేశాధిపతి రాష్ట్రపతి అయితే ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రిమండలి వాస్తవమైన కార్య నిర్వాహక అధికారాలను కలిగి ఉంటుంది. భారత రాజకీయాలలో ప్రభుత్వ నిర్మాణంలో మరియు పరిపాలనలో ప్రధానమంత్రి పదవీ కీలకమైనది. ఇటీవల కాలంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పరిణామ క్రమంలో వచ్చిన మార్పులు, ప్రభుత్వ ఆచరణలో వచ్చిన మార్పులు అలాగే మనదేశంలో గల వ్యక్తి ఆకర్షక రాజకీయాలు అంటే ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించిన వ్యక్తుల యొక్క ప్రాధాన్యత కూడా మనదేశంలో ప్రధానమంత్రి పదవికి అత్యంత ప్రాముఖ్యాన్ని తెచ్చింది. భారతదేశ నాయకుడిగా వ్యవహరించడంలో పరిపాలన నిర్వహనతో, ప్రభుత్వాన్ని నడిపించటంలో ప్రధానమంత్రి వ్యక్తిగత సామర్థ్యంపైననే దేశ సర్వతోముఖాభివృద్ధి ఆధారపడిఉంటుంది.

## 4.2 ప్రధానమంత్రి రాజ్యాంగ ప్రస్థావన :

భారత రాజ్యాంగంలోని 5వ భాగంలో ప్రకరణలు 74,75 మరియు 78లో ప్రధానమంత్రికి సంభందించిన వివరాల ను పేర్కొనటం జరిగింది. ప్రకరణ 74(1) ప్రకారం, రాష్ట్రపతికి తన విధి నిర్వహణలో సహాయ సలహలను అందించడానికి ప్రధానమంత్రి అధ్యక్షతన మంత్రిమండలి ఉంటుంది. వీరి సలహ మేరకు రాష్ట్రపతి తన విధులను నిర్వర్తించాలి. ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర మంత్రిమండలి ఇచ్చిన సలహాలను రాష్ట్రపతి తప్పని సరిగా పాటించాలనే అంశాన్ని రాజ్యాంగంలో చేర్చారు. అయితే 1978లో జనతా ప్రభుత్వం 44వ సవరణ ద్వారా 42వ సవరణలో మార్పు చేస్తూ కేంద్ర మంత్రిమండలి సలహాను రాష్ట్రపతి తప్పని సరిగా పాటించాల్సిన అవసరం లేదని పునఃపరిశీ లనకు వెనక్కు పంపవచ్చని ఒకవేళ మంత్రిమండలి తీర్మానాన్ని రెండవ సారి పంపితే రాష్ట్రపతి తప్పని సరిగా ఆమోదించాలనే అంశాన్ని చేర్చారు.

రాజ్యాంగంలో 74(2) అధికరణ ప్రకారం కేంద్ర మంత్రిమండలి పరిపాలనా విషయంలో రాష్ట్రపతికి ఇచ్చే సలహాల ను న్యాయస్థానంలో ప్రశ్నించరాదు మరియు మంత్రిమండలి సలహాలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రావు.

- ప్రకరణ 75(1) ప్రకారం ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. అలాగే ప్రధాని సలహమేరకు ఇతర మంత్రులు రాష్ట్రపతి చేత నియమించబడతారు. లోక్‌సభ లో ఏ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించని సందర్భంలో రాష్ట్రపతి తన విచక్షణతో ప్రధానిని నియమిస్తారు.
- ప్రకరణ 75(1 A) ప్రకారం, ప్రధానమంత్రితో కల్పి కేంద్ర మంత్రి మండలి సంఖ్య లోక్‌సభ సభ్యుల మొత్తం సంఖ్యలో 15% మించరాదు.
- ఈ 75(1A) క్లాజును 2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.
- 75(1) అధికరణ ప్రకారం ఏ వ్యక్తినైనను పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ని అనుసరించి సభాపతి అనర్హుడిగా ప్రకటించిన తర్వాత అదే వ్యక్తిని ఎట్టి పరిస్థితులలోను ఎటువంటి పదవిలో నియామకం చేయరాదు. ఈ అనర్హత ఆ వ్యక్తి తిరిగి పార్లమెంటుకు ఎన్నికయ్యే వరకు వర్తిస్తుంది. ఒకవేళ ఎన్నిక కానిచో ఆ సభ పదవీకాలం ముగిసే వరకూ కూడ అనర్హత వర్తిస్తుంది.
- ప్రకరణ 75(2) ప్రకారం, రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతవరకు మాత్రమే ప్రధానమంత్రి తన పదవిలో కొనసాగు - తారు. అంటే కేంద్ర మంత్రిమండలి లోక్‌సభ లో తన మెజారిటీని కాపాడుకున్నంత వరకు అధికారంలో ఉంటారు. కేంద్ర - మంత్రులు వ్యక్తిగతంగా రాష్ట్రపతికి బాధ్యత వహించాలి. మంత్రిమండలిని రాష్ట్రపతి తొలగించవచ్చు.

- ప్రకరణ 75(3) ప్రకారం ప్రధానమంత్రి, మంత్రులు సంయుక్తంగా లోక్‌సభ కు బాధ్యత వహిస్తారు. లోక్‌సభ లో విశ్వాసం కాపాడుకున్నంత వరకు కేంద్ర మంత్రి మండలి అధికారంలో ఉంటుంది.
- ప్రకరణ 75(4) ప్రకారం ప్రధానమంత్రి తన పదవిలో ప్రవేశించే ముందు రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణం చేయాలి.
- ప్రకరణ 75(5) ప్రకారం ప్రధానమంత్రిగా నియమింపబడిన రోజు నుంచి ఆరు నెలలపాటు పార్లమెంటు సభ్యునిగా లేనిచో తన పదవిని కోల్పోవలసి వస్తుంది.

అయితే ప్రధానమంత్రి నియామకానికి సంబంధించి రాజ్యాంగంలో పూర్తి ప్రక్రియను వివరించలేదు. పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం, లోకసభ ఎన్నికలలో సంపూర్ణ మెజారిటీ సాధించిన రాజకీయ పార్టీ యొక్క నాయకుడిని రాష్ట్రపతి ఆహ్వానించి, ప్రధానమంత్రిగా నియమించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని కోరతాడు. అయితే కొన్ని సందర్భంలలో ఏ రాజకీయ పార్టీకి నిర్ధిష్టమైన మెజారిటీ సీట్లు లభించనప్పుడు, రాష్ట్రపతి తన విచక్షణాధికారాన్ని ఉపయోగించి స్థిరమైన ప్రభుత్వాన్ని ఎర్పరెచ్చె క్రమంలో అత్యధిక స్థానాలు సాధించిన రాజకీయ పార్టీ లేదా పార్టీల కూటమి యొక్క నాయకుడిని ప్రధానిగా నియమించి, మెజారిటీ నిరూపించుకోమని కోరతాడు. లోక్ సభ లో సంపూర్ణ మెజారిటి లేకుండా వి.పి.సింగ్ 1989 లో, చంద్రశేఖర్ 1990 లో, పి.వి.నరసింహరావు 1991 లో, ఎ.బి. వాజ్పేయి 1996 లో, దేవగౌడ 1996 లో, ఐ.కె.గుజ్రాల్ 1997 లో, మరలతిరిగి ఎ.బి. వాజ్పేయి 1998 లో, డా మన్మోహన్సింగ్ 2004 మరియు 2009 లో ప్రధానమంత్రులుగా నియమించబడ్డారు.

### 4.3 ప్రధానమంత్రి అర్హతలు :

రాజ్యాంగంలో ప్రధానమంత్రి పదవికి సంబంధించి ఎటువంటి అర్హతలు పేర్కొనలేదు. అయితే పార్లమెంటు లో సభ్యుడై ఉండాలి. నియమించబడే సమయానికి పార్లమెంటులో సభ్యత్వం లేకపోతే, ప్రధానిగా నియమించబడిన 6 నెలలలోపు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నిక కావాలి. సాధారణంగా ప్రధానమంత్రి లోక్‌సభ సభ్యుడై ఉండాలి. రాజ్యాసభ సభ్యు లుగా ఉండి ప్రధానమంత్రులు అయినవారు ఇందిరాగాంధీ, దేవగౌడ, ఇందర్ కుమార్ గుజ్రాల్, మన్మోహన్ సింగ్.

### 4.4 పదవీ ప్రమాణ స్వీకారం :

రాష్ట్రపతి ప్రధానమంత్రి చేత పదవీ ప్రమాణస్వీకారం చేయిస్తారు. ప్రధానమంత్రి భారత ఐక్యతను, సమగ్రతను పరిరక్షిస్తామని, నిర్భయంగా, నమ్మకంగా మరియు నిజాయితీగా తన విధులను నిర్వహిస్తానని ప్రమాణం చెయ్యాలి.

### 4.5 ప్రధాని పదవీకాలం :

ప్రధానమంత్రి పదవీకాలం 5 సంవత్సరాలు. లోక్‌సభ లో మెజరిటీ మరియు విశ్వాసంపైన వాస్తవంగా పదవీ కాలం ఆధారపడి ఉంటుంది. ప్రధాని పదవిలో కొనసాగుటకు ఇష్టపడనిచో రాష్ట్రపతికి రాజీనామా పత్రాన్ని సమర్పిస్తారు. ప్రధాని రాజీనామా చేసినప్పుడు మంత్రిమండలి కూడా రద్దు అవుతుంది. ప్రధానమంత్రి ఎప్పుడు తన పదవిని కొల్పోతాడు అంటే లోకసభ లొ విశ్వాస తీర్మానం వీగిపోయినప్పుడు, లోక్‌సభ లో మంత్రిమండలిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినప్పుడు లోక్‌సభ ద్రవ్య బిల్లును తిరస్కరించినప్పుడు, రాష్ట్రపతి ప్రసంగానికి సంబంధించిన ధన్యవాద తీర్మానం వీగిపోవడం లేదా ప్రతిపక్షం ప్రతిపాదించిన సవరణలు నెగ్గటం లేదా బడ్జెట్పై కోత తీర్మానం నెగ్గినప్పుడు పదవి పోతుంది. లోకసభ లో ప్రధానిపట్ల విశ్వాసం చెక్కుచెదరనంత వరకు అతనిని పదవి నుంచి తొలగించడం సాధ్యపడకపోవచ్చు.

### 4.6 ప్రధాని జీతభత్యాలు :

ప్రధానమంత్రి జీతభత్యాలు పార్లమెంటు ఒక చట్టం ద్వారా నిర్ణయిస్తుంది. పార్లమెంటు సభ్యుల కిచ్చే జీతభత్యాలు మరియు ఇతర సౌకర్యాలు కలిగి ఉంటారు. ప్రస్తుతం 1,60,000 జీతం పొందుతున్నారు.

### 4.7 ప్రధానమంత్రి అధికార – విధులు :

దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించటంలో ప్రధానమంత్రి పాత్ర అతి ముఖ్యమైనది. ప్రకరణం 78 ప్రకారం, రాష్ట్రపతికి ప్రభుత్వానికి సంభందించిన సమాచారాన్ని తెలియజేయట ప్రధానంత్రి ముఖ్యవిధి. ప్రకరణ 78 (2) ప్రకారం, ప్రధానమంత్రి మంత్రిమండలి నిర్ణయాన్ని రాష్ట్రపతికి తెలియజేస్తారు. ప్రకరణ 78 (b) ప్రకారం, రాష్ట్రపతి

ప్రభుత్వనికి సంభంధించిన ఇతర సమాచారాన్ని ప్రధానమంత్రి ద్వారా తెలుసుకోవచ్చు. ప్రకరణ 78 (C) ప్రకారం, సమర్పించిన సమాచారం ప్రకారం మంత్రిమండలి లేదా మంత్రి చేసిన నిర్ణయాన్ని, మరలా పునఃపరిశీలించమని ప్రధానమంత్రిని రాష్ట్రపతి కోరవచ్చును, ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వాధినేత, కేంద్రమంత్రి మండలికి అధ్యక్షుడు. ఇతనికి విశేషమైన అధికారాలు మరియు విస్తృతమైన విధులు ఉన్నాయి.

### 4.8 ప్రధానమంత్రి – మంత్రిమండలి :

ప్రధానమంత్రిదే కీలకమైన పాత్రగా మంత్రిమండలి ఎంపిక జరుగుతుంది. మంత్రిమండలిలో మార్పులు, చేర్పులు ప్రధాని ఇష్టయిష్టాలపై, ప్రాధాన్యతలపై ఆధారపడి ఉంటాయి. మంత్రులకు, సహాయ మంత్రులకు శాఖలను కేటాయించటం జరుగుతుంది. మంత్రిమండలికి అధ్యక్షత వహిస్తారు. సక్రమంగా, సమర్థవంతంగా పనిచేయని మంత్రులను రాజీ -నామాచేయ మని కొరతాడు. అలాగే ఆ మంత్రులను తొలగించమని రాష్ట్రపతికి సలహా ఇస్తారు. మంత్రిమండలి సంయుక్త బాధ్యతతో పనిచేసేల చూడవలసిన బాధ్యత కూడా ప్రధానమంత్రిదే. ఈ కారణాల చేత రాష్ట్రపతికి మరియు మంత్రిమండలికి ప్రధానమంత్రి అనుసంధానకర్తగా వ్యవహరిస్తారు. దేశంలో అన్ని ముఖ్య నియామకాలు ప్రధాని నిర్ణయం మేరకే జరుగుతాయి

### 4.9 లోక్‌సభ నాయకుడు :

ప్రధానమంత్రి లోక్‌సభ లో సభ్యుడైతే, లోక్‌సభ కు నాయకుడిగా వ్యవహర్తిస్తారు. పార్లమెంటు సమావేశాలు, దీర్ఘకాలిక వాయిదా వంటి అంశాలపైన రాష్ట్రపతికి సలహాలిస్తాడు. లోక్‌సభ లో ప్రధాన వక్తగా ఉంటారు. ప్రధాని సలహా మేరకు రాష్ట్రపతి లోక్‌సభ ను రద్దు చేస్తాడు. లోక్‌సభ కు నాయకత్వం వహించి దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించటంతో పాటు దేశాన్నిశత్రు దాడుల నుండి కూడా రక్షించటం జరుగుతుంది.

### 4.10 భారతదేశ పరిపాలన సమన్వయ కర్త :

దేశ పరిపాలనను సమన్వయ పరచటంలో ప్రధానమంత్రి కీలక పాత్ర పోషించటం జరుగుతుంది. దేశంఎదుర్కొనే అనేక రకాలైన సమస్యలపై అధ్యయనానికి అనేక కమిటీలను నియమించటంలో కీలక పాత్ర పోషిస్తారు. కేంద్ర విజిలెన్స్ కమీషన్, జాతీయ మానవ హక్కుల కమీషన్, పరిపాలనా ట్రిబ్యునళ్ల ఛైర్మన్లను మరియు సమాచార హక్కు చట్టం కమీషనర్ల పేర్లను సూచించే స్క్రీనింగ్ కమిటీలకు నేతృత్వం వహిస్తారు.

### 4.11 ప్రధానమంత్రి - అంతర్జాతీయ వ్యవహారాలు :

అంతర్జాతీయ రాజకీయ వ్యవహారాలలో ప్రధానమంత్రిదే కీలకపాత్ర. ప్రధానమంత్రి జాతికి నాయకుడు, కేంద్ర ప్రభుత్వానికి అధికార ప్రతినిధి మరియు సంక్షోభాల నివారణా నిర్వహకుడు. దేశాల మధ్య శాంతియుత వాతవరణం కల్పించే రథసారధి.

### 4.12 ఇతర అధికారాలు :

క్యాబినెట్ ముఖ్య కమిటీలు అయిన రాజకీయ వ్యవహారాల కమిటి, నియామకాల కమిటీ, అంతర్జాతీయ వ్యవహారాల కమిటీకి ఛైర్మన్ గా ఉంటారు. జాతీయాభివృద్ధి మండలి, జాతీయ సమగ్రతా మండలి, నీతి ఆయోగ్, అంతర్రాష్ట్ర మండలి, జాతీయ భద్రతా మండలి, జాతీయ జలవనరుల మండలి, విపత్తు నిర్వహణ మండలి, జాతీయ నైపుణ్యత అభివృద్ధి మండలి వంటి వాటికి ఛైర్మన్ గా వ్యవహరిస్తారు.

### 4.13 ప్రధానమంత్రి పాత్రపైన ప్రముఖుల అభిప్రాయాలు :

ప్రధానమంత్రి పదవిని గురించి వివిధ సంధర్భంములలో అనేక మంది ప్రముఖులు తమ అభిప్రాయాలను తెలియజేయటం జరిగింది. లార్డ్లే ప్రధాని సమానుల్లో ప్రధమడు అని మరియు క్యాబినెట్ సౌధానకి మూలస్తంభం లాంటివాడు అని పేర్కొన్నాడు. హెర్బర్ట్ మారిసన్, మొదట్లో ప్రధానమంత్రి సమానులలో ప్రధముడైనా ప్రస్తుతము మాత్రం చుక్కల్లోచంద్రుడు అని, రామ్సే మ్యూర్, రాజ్యమనే నౌకకు ప్రధానమంత్రి చోదక చక్రం వంటివాడు అని, హెచ్. జె. లాస్కీ, ప్రధానమంత్రి మంత్రిమండలిలో కేంద్రకం, జీవం మరియు మరణకారం కనుక ఇతడు ప్రభుత్వ యంత్రాంగానికి ఇరుసు వంటివాడుఅని, మన్రో, రాజ్యమనే నౌకకు ప్రధానమంత్రి కేప్టన్ అని, హెచ్. ఆర్.జి. గ్రీవ్స్, ప్రభుత్వం దేశానికి యజమాని అయితే ప్రధానమంత్రి ప్రభుత్వానికి యజమాని అని, ఐవర్ జెన్నింగ్స్, ప్రధానమంత్రి సూర్యుడైతే, సూర్యుని చుట్టు తిరిగే గ్రహాలే మంత్రులు అని డా బి.ఆర్.అంబేద్కర్, భారత ప్రధానమంత్రిని అమెరికా అధ్యక్షునితో పోలిస్తే, ప్రధానమంత్రి సరియైన పోలికవుతుంది కాని రాష్ట్రపతి కాదు అని పేర్కొన్నారు.

### 4.14 ప్రధానమంత్రి ప్రాబల్యం పెరగటానికి కారణాలు :

భారత రాజ్యాంగపరంగా ప్రధానమంత్రికి ప్రత్యేక హోదా లేనప్పటికి, దేశ రాజకీయంగా ప్రధానపాత్ర పోషిస్తారు. నేటి ఆధునిక రాజకీయ వ్యవస్థలో ప్రధానమంత్రి పదవికి ప్రాబల్యం పెరగడానికి అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. అనగా జనాకర్షక విధానాలు, పార్లమెంటు సభ్యుల ప్రభావం తగ్గడం, పార్టీ యంత్రంగ గతిశీలక విధానాలు, ఆకర్షణీయమైన, సమ్మోహక నాయకత్వం విదేశీ విధానాల రూపకల్పనలో పాత్ర, పార్టీలో, ప్రభుత్వంలో అధికార కేంద్రీకరణ మరియు ప్రసార సాధనాల పాత్ర వల్ల ప్రధానమంత్రి ప్రాభల్యం పెరగటానికి కారణమైనది.

### 4.15 ప్రధానమంత్రి కార్యాలయం :

ప్రధానమంత్రి ప్రభుత్వాధిపతిగా కార్యనిర్వాహక అధికారాలలో కీలకపాత్ర పోషిస్తారు. ప్రధానమంత్రికి పనిలో సహాయ పడటానికి ప్రధానమంత్రి కార్యలయం లేదా సచివాలయం ఉంటుంది. ఇది రాజ్యాంగేతర సంస్థ మరియు స్టాఫ్ ఏజెన్సీ. దీనిని 1947 లో ఏర్పాటు చేయటం జరిగింది. దీనికి డిపార్టుమెంటు హోదా ఉంది. అప్పటి బ్రిటిష్ పరిపాలనలో గవర్నర్ జనరల్కు వ్యక్తిగత కార్యదర్శి హోదాలో ఇది పనిచేసింది. అయితే 1977వ సంవత్సరము నుండి దినిని ప్రధానమంత్రి సచివాలయంగా పిలుస్తున్నారు. పరిపాలనాపరంగా ప్రిన్సిపల్ కార్యదర్శి ఉంటారు. ప్రధానమంత్రి దీనికి అధిపతిగా ఉంటారు.ఒకరు లేక ఇద్దరు అదనపు కార్యదర్శులు అలాగే మూడు లేదా ఐదుమంది సంయుక్త కార్యదర్శులు మరియు డైరెక్టర్లు, సహాయ కార్యదర్శులు మరియు ఇతర సిబ్బంధి ప్రధాని విధి నిర్వహణలో సహాయ సహకారాలను అందించటం జరుగుతుంది. ముఖ్యంగా ఈ కార్యలయం నిర్వహించే విధులు ప్రధానమంత్రికి అవసరమైన సెక్రటేరియల్ సర్వీసులు అందిస్తుంది. ప్రధానమంత్రికి వ్యూహకర్తగావ్యవహరిస్తుంది. ఇతర మంత్రిత్వ శాఖలు, విభాగాల మధ్య సమన్వయాన్ని చేకురుస్తుంది. ఇతర శాఖాలకు కేటాయించని అంశాలను పర్యవేక్షిస్తుంది.

ప్రధానమంత్రి కార్యాలయం ప్రస్తుత పరిస్థితులలో అనూహ్య ప్రాధాన్యం సంతరించుకుంది. అందువల్ల దీనిని సూపర్ క్యాబినెట్ లేదా మైక్రో క్యాబినెట్, సూపర్ మినిస్ట్రి, సూపర్ సెక్రటేరియట్ అని పిలుస్తారు. అలాగే, దీనిని ప్రభుత్వం పైన ప్రభుత్వంగా అభివర్ణిస్తారు.

### 4.16 ఇప్పటి వరకు భారతదేశ ప్రధానులుగా పనిచేసిన వారు: వారి ప్రత్యేకతలు :

### 1. జవహర్లాల్ నెహ్రు 1947 – 1964 :

భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి నెహ్రూ గారు ఉత్తర ప్రదేశ్లో జన్మించారు. నాలుగు పర్యాయాలు ప్రధాన - మంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసి, భారతదేశానికి అత్యధిక కాలము అనగా 16 సంవత్సరాల 286 రోజులు ప్రధానమంత్రి గా పనిచేశారు. భారత విదేశాంగ విధాన రూపకర్త, పంచశీల సిద్ధాంతకర్త, పంచశీల ఒప్పందంపై చైనాతో 1954లో సంతకం చేశారు. ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని మనదేశంలో ప్రవేశపెట్టినారు, లౌకిక వాద సిద్ధాంతాన్ని ఆచరణాత్మకంగా నిరూపించారు. ఆధునిక నవభారత నిర్మాతగా పిలవబడ్డారు. అలీన ఉద్యమ నిర్మాణంలో ఒకరిగా పేరొందినారు. 1953 సంవత్సరంలో కాకాసాహెబ్ కేల్కర్ నేతృత్వంలో మొదటి వెనుకబడిన తరగతుల కమీషను ఏర్పాటు చేశారు. భారత రత్న అవార్డు పొందిన తొలి ప్రధానమంత్రి. ఎర్రకోటపై ఎక్కువ పర్యాయాలు జెండాను ఎగురవేసిన ప్రధానమంత్రి. ప్రణాళికాబద్ధమైన ఆర్థికవ్యవస్థకు శ్రీకారం చుట్టారు. భారతదేశ పారిశ్రామిక రాజ్యంగంగా పేర్కొనే 1956 పారిశ్రామిక తీర్మానమును ప్రవేశపెట్టారు. వీరి కాలంలో అత్యధిక ఆర్డినెన్సులు జారీ చేయబడ్డాయి. ప్రధానమంత్రి పదవిలో ఉండగా మరణించిన మొదటివ్యక్తి.

### 2. గుల్జారీలాల్ నందా – 1964 :

నందా గారు సియాల్కోట్, పంజాబ్ రాష్ట్రం (ప్రస్తుతం పాకిస్థాన్లో ఉంది) జన్మించారు. నెహ్రూ మరణం తర్వాత 1964 లోనే తాత్కాలిక ప్రధానిగా 16 రోజులు పనిచేశారు. దేశంలో రెండు సార్లు తాత్కాలిక ప్రధానిగా పనిచేసిన ఏకైక వ్యక్తి. కేంద్రమంత్రిగా పనిచేసి ప్రధాని అయిన మొదటి వ్యక్తి 1997లో భారత రత్న అవార్డును పొందినారు. (మరణానంతరం).

### 3. లాల్బహదూర్ శాస్త్రి 1964 – 1966 :

శాస్త్రిగారు ఉత్తర ప్రదేశ్ జన్మించారు. జై జవాన్, జై కిసాన్ నినాదాన్ని ఇచ్చారు. 1965లో పాకిస్థాన్తో జరిగిన యుద్ధాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొన్నారు. 1966లో పాకిస్థాన్లో అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్తో తాష్కెంట్ ఒప్పందపై సంతకాలు చేసినారు. రైల్వే మంత్రిగా కర్ణాటకలో జరిగిన రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ నెహ్రూ ప్రభుత్వం

నుండి రాజీనామా చేసినారు. విదేశీ పర్యటనలో మరణించిన ప్రధానమంత్రి మరియు పదవిలో ఉండగా మరణించిన రెండవ ప్రధానమంత్రి. 1966లో భారతరత్న అవార్డు పొందినారు (మరణానంతరం అవార్డు పొందిన మొదటి వ్యక్తి).

### 4. గుల్జారీలాల్ నందా 1966 :

తాత్కాలిక ప్రధానిగా పనిచేశారు.

### 5. శ్రీమతి ఇందిరా గాంధీ 1966-1977 :

ఇందిరా గాంధీ గారు ఉత్తరప్రదేశ్లో జన్మించారు. భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి. 1964 నుండి 1966 వరకు సమాచార మంత్రిత్వశాఖ మంత్రిగా పనిచేశారు. 1967 నుండి 1969లో విదేశాంగశాఖ మంత్రిగా, ప్రధానమంత్రి హెూదాలో ఆర్థిక మంత్రిత్వ శాఖను మరియు రక్షణ మంత్రిత్వ శాఖను నిర్వహించిన తొలి మహిళ. భారత దేశానికి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన రెండవ వ్యక్తి. మొదటి మధ్యంతర ఎన్నికలను నిర్వహించిన ప్రధాని (1971). మొదట సారిగా 14 బ్యాంకులను 1969లో జాతీయం చేయటం జరిగింది. ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ విప్లవాత్మక మార్పులను తీసుకు రావటం జరిగింది. 1970లో రాజభరణాలను రద్దు చేయటం జరిగింది.

20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టారు. గరీబీ హఠావో అను నినాదాన్ని 1971లో ఇచ్చారు. మన దేశంలో అత్యధిక సార్లు అత్యవసర పరిస్థితులను వీరి కాలంలోనే విధించారు. భార తరాజ్యాంగంలో అధిక సవరణలు వీరి కాలంలోనే జరిగినాయి. 1974లో మొదటి సారిగా పోఖ్రాన్లో అణుపరీక్షలు నిర్వహించారు. 1975లో జాతీయ అంతరంగిక అత్యవసర పరిస్థితి విధించటం జరిగింది. జాతీయ ఎమర్జెన్సీ కాలంలో జరిగిన అవకతవకల పై అరెస్టు గావింపబడిన ప్రధానమంత్రి. ప్రధాని పదవిలో ఉండగా ఓడి పోయిన మొదటి పార్లమెంటు సభ్యురాలు.

1971 లో నాటి అగ్రరాజ్యమైన రష్యాతో 20 సంవత్సరాలు శాంతి ఒప్పందాన్ని కుదుర్చు కోవటం జరిగింది. 1972లో చారిత్రాత్మకమైన సిమ్లా ఒప్పందాన్ని పాకిస్థాన్ ప్రధానిఅయిన జుల్ఫీకర్ అలీ భుట్టోతో కుదుర్చుకున్నారు. 1975లో అలహాబాద్ హైకోర్టు ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని తీర్పునిచ్చింది. రాజ్యసభ సభ్యురాలిగా ఉండి ప్రధాని అయిన మొదటి మహిళ. బ్లూస్టార్ ఆపరేషన్ వీరికాలంలోనే జరిగింది.

1982లో 9వ ఆసియా క్రీడలు ఇందిరా గాంధీ నేతృత్వంలో జరిగాయి. ఎంఐఎస్ఎ (MISA) యాక్ట్, ఎన్ఎస్ఏ (NASA) యాక్ట్ వీరి కాలంలో ప్రవేశపెట్టారు. 7వ అలీన శిఖరాగ్ర సదస్సుకు ఛైర్మన్ వ్యవహరించింది. అత్యధిక సార్లు అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్న ప్రధానమంత్రి. భారతదేశంలో అత్యధిక కాలం మూడవ ప్రధానమంత్రి. మరియు హత్యకు గురైన మొదటి ప్రధానమంత్రి. 1971 భారతరత్న అవార్డును పొందిన మొదటి మహిళ ప్రధానమంత్రి.

### 6. మొరార్జీ దేశాయ్ - 1977 – 1979 :

ఈయన గుజరాత్ రాష్ట్రంలో జన్మించారు. దేశంలో తొలి సంకీర్ణ ప్రభుత్వం అయిన జనతా ప్రభుత్వంకు నేతృత్వం వహించారు. తొలి కాంగ్రేసేతర ప్రధానమంత్రి మరియు రాజీనామా చేసిన మొదటి ప్రధానమంత్రి. ముఖ్యమంత్రిగా పదవి నిర్వహించి ప్రధానియైన మొదటి వ్యక్తి. పార్లమెంట్లో అత్యధిక సార్లు (9 సార్లు సాధారణ, 2 సార్లు ఓటాన్ అకౌంట్) బడ్జెట్ ప్రవేశ పెట్టారు. నిరంతర ప్రణాళికను ప్రవేశ పెట్టారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థను, స్థానిక సంస్థల్ని పునర్నించటానికి అశోక్ మెహతా కమిటీని నియమించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల యందు ఓబిసిలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశం తోమండల్ కమీషన్లను నియమించారు. ఏక కాలంలో ఇద్దరు ఉప ప్రధానులను (చరణ్ సింగ్, జగ్జీవన్ రామ్) కలిగియున్న ప్రధానమంత్రి. వాస్తవిక అలీన విధానాన్ని అనుసరించాలని తీర్మానించారు. ఉప ప్రధానిగా పనిచేసి ప్రధాని అయిన మొదటి వ్యక్తి. పాకిస్తాన్ ఇచ్చే పురస్కారం నిషాన్-ఇ-పాకిస్తాన్ పొందిన తొలి భారతీయుడు 1991లో భారతరత్న అవార్డు గ్రహించారు.

### 7. చరణ్సింగ్ - 1979 - 1980

ఈయన ఉత్తరప్రదేశ్లో జన్మించారు. ఉపప్రధానిగా పనిచేసి ప్రధానమంత్రి అయిన రెండవ వ్యక్తి. పార్లమెంట్ను ఎదుర్కొకుండానే రాజీనామా చేసిన ప్రధానమంత్రి. రైతు బాంధవుడిగా పేరుగాంచారు. భారతీయ క్రాంతిదళ్, సంయుక్త విదాయక్ఫ సంస్థలను నడిపించారు. ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రధానియైన రెండవ వ్యక్తి. కేంద్రమంత్రిగా పనిచేసి ప్రధాని అయిన 5వ వ్యక్తి.

### 8. శ్రీమతి ఇందిరా గాంధీ - 1980 – 1984 :

1980 - 1984 మధ్య కాలంలో ప్రధానమంత్రిగా పనిచేశారు.

### 9. రాజీవ్ంధి - 1984 – 1989 :

రాజీవ్ గాంధీ గారు బొంబాయిలో జన్మించారు. అతి చిన్న వయస్సులో (42) ప్రధానమంత్రిగా పదవి చేపట్టిన వ్యక్తి. లోక్‌సభ లో అత్యధికంగా 414 స్థానాలను గెలుపొందిన ప్రధానమంత్రి. కేంద్ర మంత్రిమండలిని అత్యధిక సార్లు పునర్ వ్యవస్థీకరించారు. భారతదేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేశారు. నూతన విధ్యా విధానాన్ని 1986లో ప్రవేశ పెట్టారు. 1985 లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం తీసుకువచ్చారు.

1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు యొక్క వయో పరిమితి 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు. బికారీ హఠావో అను నినాదాన్ని ఇచ్చారు. ఆఫ్రికా ఫండ్ను ఏర్పాటు చేశారు. ముస్లిం మహిళ వివాహం, విడాకులు, హక్కుల బిల్లు 1986లో ప్రవేశపెట్టబడింది. వివాదాస్పద పోస్టల్ బిల్లు ఆమోదంచబడింది. పంచాయతీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడం కోసం ఉద్దేశింపబడిన 64వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టగా లోక్‌సభ ఆమోదించి రాజ్యసభ 4ఓట్ల తేడాతో తిరస్కరించడం జరిగింది.

అస్సాం ఒప్పదం కుదిరింది. మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్, గోవా, రాష్ట్రాలుగా ఆవిర్భవించాయి. 1991లో భారతరత్న అవార్డును పొందారు (మరణానంతరం).

### 10. వి.పి.సింగ్ - 1989 – 1990 :

వి.పి. సింగ్ గారు ఉత్తరప్రదేశ్లో జన్మించారు. ముఖ్యమంత్రిగా పని చేసి ప్రధానమంత్రి అయిన 3వ వ్యక్తి. కేంద్రమంత్రిగా పని చేసి ప్రధాని అయిన 6వ వ్యక్తి. అవినీతికి వ్యతిరేకంగా ఒనమోర్చా అనే సంస్థను స్థాపించారు. మనదేశంలో సంకీర్ణ ప్రభుత్వాలకు శ్రీకారం చుట్టారు. మండల్ కమీషన్ సిఫార్సుల అమలుకు శ్రీకారం చుట్టారు.

1990లో అంతర్ రాష్ట్ర కౌన్సిల్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంస్కరణల కోసం దినేష్ గోస్వామి కమిటిని నియమించారు. 1989లో ఎస్. సి. ఎస్. టి అట్రాసిటీ చట్టం ప్రవేశపెట్టబడింది. అయోధ్య వివాదంలో బి.జె.పి. తన మద్ధతును ఉపసంహరించుకోవడం వల్ల అధికారాన్ని కోల్పోయారు. విశ్వాస తీర్మానాలు ద్వారా అధికారాన్ని కోల్పోయిన మొదటి ప్రధానమంత్రి.

### 11. చంద్రశేఖర్ - 1990 – 1991 :

ఈయన ఉత్తర ప్రదేశ్లో జన్మించారు. భోండ్సీ బాబాగా పేరొందారు. భారతదేశంలో రాజకీయ పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మొదటి వ్యక్తి. ఇతన్ని యంగ్ టర్క్ అని కూడా అంటారు.

1991లో జరిగిన గల్ఫ్ యుద్ధ కాలంలో అమెరికన్ యుద్ధ విమానాలకు ఇంధనం సరఫరా చేయడం వివాదాస్పదం అయ్యింది.

### 12. పి.వి నరసింహరావు - 1991 – 1996 :

ఈయన కరీంనగర్ (తెలంగాణా) లో జన్మించారు. తొలి తెలుగు మరియు తొలి దక్షిణాది ప్రధానమంత్రి. ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రధాని అయిన వ్యక్తుల్లో నాల్గవ వ్యక్తి. పార్లమెంటులో ఏ సభలోనూ సభ్యత్వం లేకుండానే ప్రధాని అయిన మొదటి వ్యక్తి. తర్వాత నంద్యాల నుండి లోక్‌సభ కు ఎన్నికయ్యారు. అత్యధిక మెజారిటీతో గెలిచిన ప్రధానమంత్రి.

మైనార్టీ ప్రభుత్వాన్ని పూర్తి పదవీకాలం నిర్వహించారు. “లుక్ ఈస్ట్" అను విదేశాంగ విధానాన్ని ప్రవేశపెట్టారు. భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు వీరి కాలంలోనే ప్రవేశ పెట్టబడ్డాయి. విశ్వనాధ సత్యనారాయణ రచించిన వేయిపడగలు నవలను “సహస్రఫణ్” అనే పేరుతో హిందీలోకి తర్జుమా చేశారు. “ద ఇన్సైడర్” అనే ఆత్మ కధను రాశారు. దేశ్ బచావో, దేశ్ బనావో అనే నినాదాన్ని ఇచ్చారు.

బాబ్రీ మసీదు విధ్వంసం వీరి కాలంలోనే జరిగింది. పదవిలో ఉండి, మోసపూరిత కేసులో (జార్ఖండ్ ముక్తి మోర్చా ఎం.పి అవినీతి కేసు) 3 సంవత్సరముల శిక్ష విధింపబడిన తొలి ప్రధానమంత్రి. అయితే, తర్వాత హైకోర్టు దీనిని తోసిపుచ్చింది.

**13. ఎ.బి. వాజ్పేయ్ – 1996 :**

ఈయన మధ్య ప్రదేశ్ జన్మించారు. జై విజ్ఞాన్ అను నినాదాన్ని ఇచ్చారు. నూతన ఆర్థిక విధానాలను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. అత్యధిక పార్టీల ఫ్రంట్ ప్రభుత్వానికి నాయకత్వం వహించారు.

కార్గిల్ యుద్ధాన్ని విజయవంతంగా ఎదుర్కొన్న ప్రధానమంత్రి. ప్రోఖ్రాన్లో 2వ సారి అణు పరీక్షలు 1998లో వీరి కాలంలోనే జరిగినాయి. అమెరికా లో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నించాడు. పాక్తో స్నేహ సంబంధాలు నెలకొల్పుటకు లాహోర్ 'బస్సు దౌత్యం' ప్రారంభించారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీని ఉద్దేశించి హిందీలో ప్రసంగించిన మొదటి వ్యక్తి. అత్యధిక కాలం ప్రధాని పదవిలో కొనసాగిన కాంగ్రెసేతర ప్రధాని. 2002లో వివాదాస్పదమైన పోటా చట్టం ఆమోదించబడింది.

2002లో జస్టిస్ వెంకటాచలయ్య నేతృత్వంలో రాజ్యాంగ పునఃసమీక్ష కమీషన్ ఏర్పాటు చేయటం జరిగింది. మైనార్టీల సంక్షేమంపై రంగనాథ్ మిశ్రా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. 2003లో 89వ రాజ్యాంగ సవరణ ద్వారా జతీయ ఎస్.టి కమిషన్ను ప్రత్యేకంగా వేరు చేసి రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు. 2002లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును పొందారు. 2014లో భారతరత్న బిరుదును పొందారు.

**14. హెచ్. డి దేవగౌడ - 1996 1997 :**

ఈయన కర్ణాటక రాష్ట్రంలో జన్మించారు. దక్షిణ భారతదేశం నుండి ప్రధాని అయిన రెండవ వ్యక్తి. ముఖ్యమంత్రిగా పని చేసి ప్రధాని అయిన ఐదవ వ్యక్తి. పార్లమెంటులో ఏ సభలో సభ్యుడు కాకుండా ప్రధానమంత్రి పదవి చేపట్టిన రెండవ వ్యక్తి. 13 పార్టీలతో కూడుకున్న యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు.

రాజ్యసభ సభ్యుడిగా ఉండి ప్రధాని పదవిచేపట్టిన రెండవ వ్యక్తి. కేవలం 44 మంది లోక్ సభ సభ్యులను కలిగియుండి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వారు. కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వాన్ని నిర్వహించారు. విశాస తీర్మానం ద్వారా ఓడిపోయి అధికారం కోల్పోయిన రెండవ ప్రధాని. మహిళా రిజర్వేషన్ బిల్లును మొదటి సారిగా పార్లమెంటులో ప్రవేశపెట్టింది వీరికాలంలోనే.

**15. ఐ.కె. గుజ్రాల్ - 1997 – 1998 :**

ఈయన జీలం (పంజాబ్) పాకిస్థాన్లో ఉంది. దేవెగౌడ్ ప్రభుత్వ పతనానంతరం యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి నాయకత్వం వహించారు.

రాజ్యసభ సభ్యుడిగా ప్రధానమంత్రి పదవిని నిర్వహించిన మూడవ వ్యక్తి. కేంద్ర మంత్రిగా పనిచేసి ప్రధానమంత్రి అయిన ఏడవ వ్యక్తి. "గుజ్రాల్ డాక్టిన్" పేరుతో మన దేశ విదేశాంగ విధానానికి నూతన దృక్పథాన్ని ఏర్పరచిన ప్రధానమంత్రి. కాంగ్రెస్ మద్దతు ఉపసంహరణతో ప్రధాని పదవికి రాజీనామా చేశారు.

**16. ఎ.బి. వాజ్పేయ్ - 1998 – 2004 :**

1998 నుండి 2004 వరకు ప్రధానమంత్రిగా పనిచేశారు.

**17. డా. మన్మోహన్ సింగ్ - 2004 – 2014 :**

ఈయన గాహ్ (పశ్చిమ పంజాబ్) ప్రస్తుతం పాకిస్థాన్లో ఉంది. మనదేశంలో కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన తొలి సంకీర్ణ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ కూటమి ద్వారా ప్రధానమంత్రి పదవిని చేపట్టారు.

నెహ్రూ తర్వాత పూర్తి పదవీ కాలం నిర్వహించిన వరుసగా 2వ సారి అధికారం చేపట్టిన ప్రధానులలో మొదటి వ్యక్తి. రాజ్య సభ్యడిగా ఉండి ప్రధానమంత్రి పదవిని చేపట్టిన నాల్గవ వ్యక్తి. 17 పార్టీలతో కూడిన యూపిఏ కూటమికి 2004 - 09 వరకు మొదటిసారి, 13 పార్టీలతో కూడిన యూపిఏ కూటమికి 2009-14 వరకు 2వ సారి నేతృత్వం వహించారు. 2005లో సమాచార హక్కు చట్టాన్ని, జాతీయ బాలల హక్కుల చట్టాన్ని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను, గృహ హింస నిరోధ చట్టాన్ని ప్రవేశ పెట్టారు.

2007లో జాతీయ బాలల హక్కుల కమీషన్ ఏర్పాటుచేశారు, 2007లోనే ఆదివాసీ హక్కుల చట్టాన్ని ప్రవేశ పెట్టారు. 2009లో వృద్ధుల సంరక్షణా చట్టాన్ని మరియు జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని ప్రవేశపెట్టారు. 2006 లో

మైనార్టీల సంక్షేమంపై రాజేంద్ర సచార్ కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. 2007లో కేంద్ర, రాష్ట్ర సంబంధాల పరిశీలనకు మదన్మోహన్ పూంచీ కమీషన్ ఏర్పాటు చేశారు.

శివరాజ్ పాటిల్ నేతృత్వంలో అంతర్ రాష్ట్ర మండలి నుండి ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేసి శాంతి భద్రతల పరిరక్షణపై కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై తగిన సూచనలు కోరటం జరిగింది. 2012లో 97వ రాజ్యాంగ సవరణ ద్వారా సహకార సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.

2013లో నిర్భయ చట్టాన్ని ప్రవేశ పెట్టారు. 2013లో లోక్పాల్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పి.వి. నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా తొలి ఆర్థిక సంస్కరణలను, ప్రధానమంత్రిగా 2వ ఆర్థిక సంస్కరణలను ప్రవేశ పెట్టారు. మైనార్టీల సంక్షేమానికి 15 సూత్రాల పథకం ప్రవేశ పెట్టారు. ఒక పదవీ కాలంలో రెండు సార్లు విశ్వాస పరీక్ష ఎదుర్కొన్నారు. ఐతే, అమెరికాతో 123 అణు ఒప్పందాన్ని కుదుర్చుకున్న వ్యక్తి.

### 18. నరేంద్ర దామోదర్ దాస్ మోడీ - 2014 నుండి భారతదేశ ప్రధానిగా పని చేయుచున్నారు :

ఈయన వాద్ నగర్, మహసన్ జిల్లా, బొంబాయి రాష్ట్రం అంటే ప్రస్తుత గుజరాత్లో జన్మించారు. ప్రధానమంత్రి పదవి చేపట్టిన 15వ వ్యక్తి. కాంగ్రెసేతర ప్రధానమంత్రులలో 8వ వ్యక్తి, ముఖ్యమంత్రిగా పని చేసి ప్రధాని అయిన అరవవ్యక్తి.

జాతీయ ప్రణాళిక సంఘం యొక్క పేరును నీతి ఆయోగ్ గా మార్చడం జరిగింది బేటి పడావో బేటి బచావో నినాదం ఇచ్చారు. పరిశుభ్రతపై స్వచ్ఛభారత్ నినాదం ఇచ్చారు. ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన రెండవ ప్రధానమంత్రి. బ్రిటన్ పార్లమెంట్ (వెస్ట్ మినిస్టర్) ప్రసంగించిన మొదటి ప్రధానమంత్రి.

ఇదే ప్రాంతం నుండి మొదట ప్రసంగించిన భారతీయుడు మహాత్మాగాంధీ. ప్రస్తుతం కరోనాతో దేశంలో ప్రజలు భయాందోళనలు చెందుతున్న వేళ, అందరికీ ఉచిత వ్యాక్సిన్ ద్వారా ధైర్యం నింపుతున్నారు.

## 4.17 సారాంశం :

కాలక్రమంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వం యొక్క పరిణామ క్రమంలోను, మరియు ఆచరణలోను సంభవించిన మార్పుల రీత్యా దేశపరిపాలనా నిర్వహణలో ప్రధానిమంత్రి అత్యంత కఠికమైన మరియు ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. డి.కె. బారువా అనే పార్లమెంట్ సభ్యుడు 1975లో భారత పార్లమెంట్లో 'ఇండియన్ ఇందిర' అదేవిధంగా 'ఇందిరన్ ఇండియా'గా వర్ణించబడగా ప్రధానమంత్రి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తున్నది.

అయితే 1989 తర్వాత మనదేశంలో సంకీర్ణ ప్రభుత్వాల యుగం ప్రారంభమైన తర్వాత మాత్రమే ప్రధానమంత్రులు మంత్రిమండలిలోని సభ్యుల యొక్క సలహాను పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది. కేంద్రంలో ఏకపార్టీ ఆధిపత్యం రాజకీయ వ్యవస్థ నశించడం ఇతర పార్టీల పద్ధతి లోప్రభుత్వాలను ఏర్పాటు చేయడం వలన వారి యొక్క అభిప్రాయాలను ఆలోచనలను కూడా పరిగణనలోనికి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంటే, కేంద్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య బద్ధంగా అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

ప్రధానపంత్రి భారతదేశ వాస్తవ రాజకీయ అధిపతి, ప్రభుత్వదినేతగా దేశ రాజకీయాలలో కీలకమైన పాత్రను పోషించటం జరుగుతుంది. జాతికి నాయకత్వం వహించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించటంలో ప్రధానిపాత్ర అద్వితీయమైనది. రాజకీయంగా దేశాన్ని ఏకీకృతం చేయటానికి ప్రధాని పదవి ప్రజలపైన అత్యంత ప్రభావాన్ని చూపించటం జరుగుతుంది.

తన తోటి మంత్రులను సమన్వయం చేసుకుంటు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించటానికి నిరంతరం కృషి చేస్తునే ఉంటాడు. లోకసభకు నాయకుడిగా వ్యవహరిస్తాడు. మంత్రులతోపాటు ప్రధాని కూడా పార్లమెంటుకు సమిష్టి బాధ్యతను వ్యవహరించటం జరుగుతుంది. మంత్రిమండలికి రాష్ట్రపతికి మధ్య వారధిలా వ్యవహరించటం జరుగుతుంది. ఇరుగుపొరుగు దేశాల మధ్య స్నేహపూర్వక సంభంధాలను ఏర్పర్చి మంచి వాణిజ్య సంభంధాలను ఏర్పర్చటంలో ప్రధానమంత్రి పాత్ర కీలకమైనది, దేశంలోని వివిధ రాష్ట్రలను సమన్వయం చేసుకుంటూ, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అత్యున్నతమైన స్థానమే ప్రధానమంత్రి పదవి.

## 4.18 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. ప్రధానమంత్రి అధికార విధులను గురించి వివరించుము

2. ప్రధానమంత్రి స్థానాన్ని విపులంగా వివరించుము.
3. భారత ప్రధానమంత్రులుగా పనిచేసిన వారి ప్రత్యేకతలను వివరించుము.

### 4.19 ఉపయుక్త గ్రంధాలు :


1. The constitution of India, ministry of law and Justice, Legislative, Department, Government of India, 2009.
2. Dr. B.R. Ambedkar, the constitution of India, Buddham publishers, Jaipur, 2019
3. Dr. B.R. Ambedkar, the constitution of India, Jain Book Agency, Delhi, 2021.
4. Dr. P.K. Agrawal, Dr. K.N. Chaturvedi, commentary on the constitution of India, Prabhat Prakashan, New Delhi, 2017.
5. Lokendra Malik & Anjum Hassan, selected Reflections on Indian constitutional law and Governance, Satyam Law International, Delhi, 2015.
6. Austin Granville, The Indian Constitution: Corner stone of A Nation, Oxford University Press, Oxford, 1999.
7. D. D. Basu, Introduction to the Constitution of India, New York, 2019.

## పాఠం - 5

# ఉపరాష్ట్రపతి - కేంద్ర సచివాలయము

**లక్ష్యం:**

ఈ పాఠం చదివిన తరువాత కేంద్ర కార్యనిర్వాహక వర్గంలో ఒకరైన ఉపరాష్ట్రపతి అధికారాలు, విధులు, ఎన్నిక తెలుసుకోవచ్చు మరియు కేంద్ర సచివాలయ ఉద్యోగుల అధికారులు, విధులు అర్థం చేసుకోవచ్చు.

రాజ్యాంగంలోని Vవ భాగంలో ప్రకరణ 63 నుండి 71 వరకు గల '9' ప్రకరణలు భారత రాష్ట్రపతిని గురించి తెలుపుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతిని అమెరికా ఉపాధ్యక్ష పదవితో పోల్చవచ్చు. ఈ పదవిని అమెరికా దేశం నుండి గ్రహించడం జరిగింది. (ఉప రాష్ట్రపతిని ఏర్పాటు చేయాలని రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించినది - H.V. కామత్)

**విషయక్రమం:**


5.1 పరిచయం

5.2 ఉపరాష్ట్రపతి ఎన్నిక అర్హతలు

5.3 ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానము

5.4 ఎన్నిక ఫిర్యాదులు

5.5 నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక

5.6 జీతభత్యాలు - సౌకర్యాలు

5.7 పదవీ ప్రమాణ స్వీకారం

5.8 రాజీనామా - పదవి నుండి తొలగింపు

5.9 ఉపరాష్ట్రపతి - అధికారాలు

- 5.9.1 రాజ్యసభ అధ్యక్షుడు
- 5.9.2 తాత్కాలిక రాష్ట్రపతి
- 5.9.3 ఇతర అధికారాలు

5.10 ఉపరాష్ట్రపతి స్థానం

5.11 కేంద్ర సచివాలయం పరిచయం

5.12 కేంద్ర సచివాలయం విధులు

5.13 కేంద్ర సచివాలయం వ్యవస్థా నిర్మాణం

- 5.13.1 డిపార్టుమెంట్
- 5.13.2 వింగ్

5.13.3 డివిజన్
5.13.4 బ్రాంచ్
5.13.5 సెక్షన్
5.14 సచివాలయ అధికారులు
5.14.1 కార్యదర్శి
5.14.2 అదనపు కార్యదర్శి
5.14.3 సంయుక్త కార్యదర్శి
5.14.4 సంచాలకులు
5.14.5 ఉపకార్యదర్శి
5.14.6 అండర్ సెక్రటరీ
5.14.7 డెస్క్ ఆఫీసర్
5.15 సచివాలయ ఉద్యోగుల భర్తీ
5.16 కేబినేట్ సచివాలయం
5.17 కేబినేట్ సచివాలయం విధులు
5.18 ముగింపు
5.19 నమూనా ప్రశ్నలు
5.20 ఉపయుక్త గ్రంథాలు

## 5.1 పరిచయం:

భారత రాజ్యాంగ నిబంధన 63 ప్రకారం "భారతదేశానికి ఒక ఉపరాష్ట్రపతి ఉంటాడు." నైష్పత్తిక ప్రాతినిధ్యం ప్రకారం అతన్ని పార్లమెంటు ఉభయ సభలు ఎన్నుకుంటాయి. 1961కి ముందు ఉపరాష్ట్రపతి ఎన్నిక ఉభయ సభల సంయుక్త సమావేశంలో జరిగేది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అభ్యర్థిగా ఉన్నప్పుడు అతనికి పోటీ ఉండేది కాదు. అందువల్ల ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయవలసిన అవసరం ఏర్పడలేదు. అయితే, ఉభయ సభల సంయుక్త సమావేశం అసలే జరగని కారణాన కొందరు అలాంటి ఎన్నిక చెల్లదని అభ్యంతరం చెప్పారు. దీని దృష్ట్యా 1961లో 11వ రాజ్యాంగ సవరణ చట్టం చేయడం జరిగింది. ఈ చట్టంలో ఉభయ సభల సంయుక్త సమావేశం జరిపే అంశాన్ని తొలగించి వేశారు. కొందరు విమర్శకులు రాష్ట్రపతిని ఎన్నుకొన్నట్లుగానే ఉపరాష్ట్రపతి ఎన్నిక నిమిత్తం "నియోజక గణం" ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఎందుకంటే రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడిన పరిస్థితిలో ఉప రాష్ట్రపతి, తాత్కాలిక రాష్ట్రపతి హోదాలో బాధ్యతలను నిర్వహించవలసి ఉంటుంది. అంతేకాదు, ఆ పదవి కూడా రాష్ట్రపతి పదవి లాగానే హుందాతనం, మర్యాదతో కూడి ఉంటుంది. ఈ విషయమై రాజ్యాంగ పరిషత్తులో రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడు డా॥ బి. ఆర్. అంబేద్కర్ ఇలా సమాధానం చెప్పారు. "రాజ్యాంగ అధినేతగా రాష్ట్రపతి అధికారాలు కేంద్రం, రాష్ట్రాలకు విస్తరిస్తాయి. అందువల్ల అతని ఎన్నికలో పార్లమెంటు సభ్యులు కాక, రాష్ట్ర విధాన సభ సభ్యులు కూడా పాల్గొనడం సమంజసం, ఉప రాష్ట్రపతి విషయంలో అయితేనే అతని బాధ్యతలు రాజ్యసభకు అధ్యక్షత వహించడం సమంజసం. ఉప రాష్ట్రపతి

విషయంలో అయితేనే, అతని బాధ్యతలు, రాజ్యసభకు అధ్యక్షత వహించడం వరకే పరిమితం. చాలా అరుదుగా కాని అతడు రాష్ట్రపతి పదవీ బాధ్యతలను నిర్వహించడు. అది కూడా తాత్కాలికంగా మాత్రమే. అందువల్ల ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో రాష్ట్ర విధాన సభ సభ్యులు కూడా పాల్గొనడం అవసరం".

## 5.2 ఎన్నికకు అర్హతలు:

ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడానికి ఈ దిగువ తెలిపిన అర్హతలుండాలి.

1. భారత పౌరుడై ఉండాలి.
2. 35 సం॥ వయసు నిండిన వాడు కావాలి.
3. రాజ్యసభ సభ్యుడు కావడానికి కావలసిన అర్హతలుండాలి.
4. లాభదాయకమైన అధికార పదవుల్లో గాని, కేంద్ర-రాష్ట్ర లేదా స్థానిక ప్రభుత్వ ఉద్యోగాల్లో కాని ఉండరాదు.
5. లోక్‌సభ, రాజ్యసభ లేదా రాష్ట్ర శాసన సభ మండలి వీటిలో ఏ ఒక్క దానిలో సభ్యుడై ఉండరాదు. ఒకవేళ సభ్యుడై ఉన్న పక్షంలో ఉప రాష్ట్రపతి పదవీ ప్రమాణ స్వీకారం చేయడంతో ఆ సభ్యత్వాన్ని కోల్పోతాడు.

## 5.4 ఉప రాష్ట్రపతి ఎన్నిక విధానము:

రాజ్యాంగములోని ప్రకరణ 66 ఉప రాష్ట్రపతి ఎన్నిక విధానమును తెలుపుతుంది.

**ప్రకరణ 66(1) -** ప్రకారం పార్లమెంట్ ఉభయ సభల సభ్యుల (నామినేటెడ్ సభ్యులతో సహా)తో ఏర్పడిన ఒక ఎలక్ట్రోరల్ కాలేజీ సభ్యులు నైష్పత్తిక విధానంలో ఏక బదిలీ ఓటు ద్వారా రహస్య ఓటింగ్ విధానములో ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.

* రాష్ట్ర శాసన సభ్యులకు ఉప రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొని ఓటువేసే అవకాశం లేదు.

* రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఇద్దరూ పరోక్ష ఎన్నిక విధానంలోనే ఎన్నుకోబడతారు.

**ప్రకరణ 66(2) -** ప్రకారం ఉప రాష్ట్రపతి పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభలలో సభ్యుడై ఉండరాదు. ఒకవేళ పార్లమెంట్ లేదా శాసనసభలలో సభ్యుడై ఉండి ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనట్లయితే ఆ విధంగా ఎన్నికైన మరుక్షణమే అతని పార్లమెంట్ సభ్యత్వం లేదా శాసనసభ సభ్యత్వం రద్దు అవుతుంది.

## 5.4 ఉప రాష్ట్రపతి - ఎన్నిక ఫిర్యాదులు:

ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ఫిర్యాదులను సుప్రీం కోర్టు విచారిస్తుంది. (నిబంధన 71-1) 11వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం "నియోజక గణం"లో ఖాళీలున్నాయని కారణం చూపి రాష్ట్రపతి ఎన్నికను సవాలు చేయడానికి వీలు లేదు. అయితే సుప్రీం కోర్టు ఒక ఉప రాష్ట్రపతి ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పినప్పుడు ఆ తీర్పు ప్రకటించక పూర్వం అతడు హోదాలో ఉండి నిర్వహించిన చర్యలు చట్టం విరుద్ధం అని ప్రకటించడానికి వీలులేదు. పార్లమెంటు చట్టరీత్యా ఏయే కారణాలతో ఉపరాష్ట్రపతి ఎన్నిక చెల్లదో నిర్ధారణ చేయవచ్చు. ఆ చట్టం లేదా చట్టాల ఆధారంగా సుప్రీం కోర్టు తీర్పు చెప్పవచ్చు. సుప్రీం కోర్టు ఉప రాష్ట్రపతి ఎన్నిక జరిగిన తరువాతనే ఎన్నిక ఫిర్యాదును స్వీకరిస్తుంది. ఎన్నిక జరగక ముందు కాదు.

39వ రాజ్యాంగ సవరణ చట్టం 1975 ద్వారా ఉప రాష్ట్రపతి ఎన్నిక ఫిర్యాదులను సుప్రీం కోర్టు పరిధి నుంచి మినహాయించి,

పార్లమెంటు నియమించే ఒక ఫోరమ్ విచారించాలని నిర్ణయించారు. కాని 44వ రాజ్యాంగ సవరణ చట్టం 1978 ఆ ఫోరం రద్దు పరచి, తిరిగి ఆ అధికారాన్ని సుప్రీంకోర్టుకు ఇవ్వడం జరిగింది.

ఇంతవరకు కేవలం రెండు పర్యాయాలు ఉప రాష్ట్రపతి ఎన్నిక సుప్రీం కోర్టులో సవాలు చేయడం జరిగింది. సెప్టెంబరు 1969లో హెచ్.వి. కామత్ ఉప రాష్ట్రపతి జి.ఎస్. పాఠక్ ఎన్నికను సవాలు చేశాడు. అతడు తన ఫిర్యాదులో చూపెట్టిన కారణం ఏమిటంటే రిటర్నింగ్ అధికారి, డా॥ షాకేజా అనే అభ్యర్థి పోస్టు ద్వారా పంపిన నామినేషన్ పత్రాలను త్రోసి పుచ్చి పొరపాటు చేశాడని అప్పుడు న్యాయమూర్తి యస్.ఎమ్. సిక్రీ తన తీర్పులో నామినేషన్ పత్రాలను అభ్యర్థి స్వయంగా కాని, తన పేరును ప్రతిపాదించిన వ్యక్తి లేదా బలపరచిన వ్యక్తియే వచ్చి సమర్పించుకోవాలి. అలా సమర్పించుకోలేకపోతే అవకతవకలు జరిగే ప్రమాదం ఉంటుంది అనే కారణం చూపి జి.ఎస్. పాఠక్ ఎన్నిక చెల్లుతుందని ప్రకటించాడు.

## 5.5 నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక:

రాజ్యాంగంలోని ప్రకరణ 68 నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికను తెలియజేస్తుంది.

**ప్రకరణ 68(1) -** ప్రకారం ప్రస్తుతం ఉన్న ఉప రాష్ట్రపతి పదవీ కాలం పూర్తికాకమునుపే నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలి.

**ప్రకరణ 69(2) -** ప్రకారం రాజీనామా చేయడం వలన గాని, చనిపోవడం వలన గాని, తొలగించబడటం వలన గాని లేదా మరే ఇతర కారణాల వలన ఉప రాష్ట్రపతి పదవికి ఖాళీ ఏర్పడితే, ఆ ఖాళీని సాధ్యమైనంత త్వరగా భర్తీ చేయాలి. ప్రకరణ 67లోని నిబంధనల ప్రకారం, ఉప రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన వ్యక్తి పదవిని చేపట్టిన రోజు నుండి 5 సంవత్సరాలపాటు పదవిలో కొనసాగుతాడు.

* ఒక వ్యక్తి ఉప రాష్ట్రపతిగా ఎన్నిసార్లయినా ఎన్నుకోబడవచ్చు. దీని పై రాజ్యాంగంలో ఎటువంటి నియంత్రణలు లేవు.

**ప్రకరణ** 69 రాష్ట్రపతిగాని లేక రాష్ట్రపతి నియమించిన వ్యక్తిగాని ఉప రాష్ట్రపతి చేత క్రింది విధంగా ప్రమాణ స్వీకారం చేయిస్తాడు.

"...... అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన రాజ్యాంగంపట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, ఉప రాష్ట్రపతిగా నా విధులను నమ్మకంగా నిర్వహిస్తానని దేవుని సాక్షిగా/అంతరాత్మ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను." (రాష్ట్రపతి రాజ్యాంగాన్ని రక్షిస్తానని ప్రమాణం చేస్తాడు.)

## 5.6 జీతభత్యాలు - సౌకర్యాలు:

ఇతనికి ఉప రాష్ట్రపతి హోదాలో ఏ విధమైన జీతభత్యాలు లభించవు. కాని రాజ్యసభ అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ఇతని నెలసరి వేతనం రూ॥ 4,00,000లు ఇతనికి ఉచిత గృహవసతి, వాహనం ఉంటాయి. ఇతని జీతభత్యాలకు సంబంధించిన ఖర్చులన్నీ భారత సంఘటిత, నిధి నుంచి భరించడం జరుగుతుంది.

## 5.7 పదవీ ప్రమాణ స్వీకారం:

ఉప రాష్ట్రపతి ఎన్నిక జరిగిన తరువాత నిబంధన 69 ప్రకారం పదవీ బాధ్యతలను స్వీకరించే ముందు అతడు రాష్ట్రపతి సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకారం దిగువ తెలిపిన ప్రకారం చేయాలి.

"నేను .................... చట్టరీత్యా రూపొందించిన రాజ్యాంగ శాసనానికి చిత్తశుద్ధితో కట్టుబడి ఉంటానని నేను వహించిన పదవీ బాధ్యతలను నమ్మకంతో నిర్వహిస్తానని భగవంతుని సాక్షిగా ప్రమాణం చేసి చెపుతున్నాను."

## 5.8 రాజీనామా - పదవి నుండి తొలగింపు:

ఏ కారణం చేతనైనా ఉప రాష్ట్రపతి తన పదవికి రాజీనామా చేయవలసి వస్తే సొంత దస్తూరితో రాజీనామా లేఖను రాసి రాష్ట్రపతికి అంద చేయవలసి ఉంటుంది. (నిబంధన 67ఎ) అయితే ఒకానొక పరిస్థితిలో రాష్ట్రపతి పదవి ఖాళీ పడి ఉండి, తాను తాత్కాలిక రాష్ట్రపతి హోదాలో ఉండగా రాజీనామా లేఖను ఎవరికివ్వాలి? ఈ విధమైన ప్రశ్న ఉప రాష్ట్రపతి వి.వి. గిరి ఎదుర్కొనవలసి వచ్చింది. ఆ పరిస్థితిలో అటార్నీ జనరల్ సలహాను పురస్కరించుకొని వి.వి. గిరి ఉప రాష్ట్రపతి హోదాలో రాజీనామా పత్రం వ్రాసి రాష్ట్రపతి కార్యాలయానికి అందచేసి, దాని ప్రతులను భారత ప్రధాన మంత్రికి, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి అందచేయడం జరిగింది.

ఉప రాష్ట్రపతిని పదవి నుంచి తొలగించడానికి మహాభియోగ తీర్మానం చేయవలసి ఉంటుంది. ఇది చాలా సులభమైన పద్ధతి. రాజ్యసభ 14 రోజుల ముందు నోటీసు ఇచ్చి తీర్మానాన్ని ఆమోదించాలి. దాన్ని లోక్‌సభకు పంపాలి. లోక్‌సభ కూడా ఆ తీర్మానాన్ని ఆమోదిస్తే అతడు పదవి నుంచి తొలగిపోతాడు (నిబంధన 67-బి). ఈ విషయంలో ఈ దిగువ పేర్కొన్న అంశాలను ముఖ్యంగా గమనించాలి.

* మహాభియోగ తీర్మానాన్ని రాజ్యసభలో మాత్రమే ముందు ప్రవేశపెట్టాలి.
* తీర్మానం ప్రవేసపెట్టడానికి 14 రోజుల ముందే నోటీసు జారీ చేయాలి.
* అతడు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకొనే అవకాశం ఇవ్వాలి.
* రాజ్యాసభ తీర్మానాన్ని ఆమోదించి లోక్‌సభకు పంపితే ఆ సభ ఆ తీర్మానాన్ని ఆమోదించడానికి కాల పరిమితి లేదు. ఆ సభలో కూడా తీర్మానం ఆమోదించే వరకు అతడు పదవిలో కొనసాగుతాడు.
* లోక్‌సభలో తనను తొలగించే తీర్మానం పరిశీలనలో ఉన్న కాలంలో అతడు రాజ్యసభ, అధ్యక్షుడుగా బాధ్యతలను నిర్వహించవచ్చు. కాని అతడు తన ఓటు వేయడు. (నిబంధన 92-2)

| క్రమ.సంఖ్య | భారత ఉప రాష్ట్రపతులు | పదవీ కాలం |
|---|---|---|
| 1. | డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ | 1952 - 1962 |
| 2. | జాకీర్ హుస్సేన్ | 1962 - 1967 |
| 3. | వి.వి. గిరి | 1967 - 1969 |
| 4. | జి.ఎస్. పాఠక్ | 1969 - 1974 |
| 5. | బి.డి. జెట్టి | 1974 - 1979 |
| 6. | హిదాయతుల్లా | 1979 - 1984 |
| 7. | ఆర్. వెంకటరామన్ | 1984 - 1987 |
| 8. | శంకర్‌దయాల్ శర్మ | 1987 - 1992 |
| 9. | కె.ఆర్. నారాయణన్ | 1992 - 1997 |
| 10. | కృష్ణకాంత్ | 1997 - 2002 |
| 11. | బైరాన్ సింగ్ షెఖావత్ | 2002 - 2007 |

| | | |
|---|---|---|
| 12. | మహ్మద్ అమీద్ అన్సారీ | 2007 - 2017 |
| 13. | వెంకయ్య నాయుడు | 2017 - 2022 |
| 14. | జగదీప్ ధనఖర్ | 2022 నుంచి |

## 5.9 ఉపరాష్ట్రపతి - అధికారాలు:

ఉప రాష్ట్రపతి ముఖ్యంగా ఈ దిగువ తెలిపిన అధికార బాధ్యతలను నిర్వర్తిస్తాడు.

**5.9.1 రాజ్యసభ అధ్యక్షుడు:** హోదారీత్యా ఉప రాష్ట్రపతి రాజ్యసభ, కార్యకలాపాలను నిర్వహిస్తాడు. ఆ హోదాలో ఇతని అధికారాలు లోక్‌సభ స్పీకర్‌తో సమానంగా ఉంటాయి. ఒక్క ఆర్థిక బిల్లుల విషయంలో మాత్రం ఇతనికి స్పీకర్‌కున్న అధికారం ఉండదు.

**5.9.2 తాత్కాలిక రాష్ట్రపతి:** రాష్ట్రపతి అనారోగ్య కారణం వల్ల తన బాధ్యతలను నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నా లేదా రాజీనామా చేసిన లేదా మహాభియోగ తీర్మానం ద్వారా ఆ పదవికి ఖాళీ ఏర్పడినా ఉప రాష్ట్రపతి తాత్కాలికంగా 6 నెలల కాలం వరకు మాత్రమే రాష్ట్రపతి పదవీ బాధ్యతలు చేపడతాడు. ఆరు నెలల వ్యవధి ముగిసే లోపల నూతన రాష్ట్రపతి ఎన్నికలు విధిగా నిర్వహించి గడువు ముగిసే నాటికి అతనికి అప్పగించవలసి ఉంటుంది. 1961లో రాజేంద్రప్రసాద్ అస్వస్థతగా ఉన్నప్పుడు ఉ ప రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, అస్వస్థుడుగా ఉన్నప్పుడు జాకీర్ హుస్సేన్ తాత్కాలిక రాష్ట్రపతి పదవులు నిర్వహించారు. 1969లో రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ మరణం మూలంగా వి.వి. గిరి 1977లో రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ హఠాన్మరణం కారణంగా ఉప రాష్ట్రపతి బి.డి. జట్టి తాత్కాలిక రాష్ట్రపతి పదవిని నిర్వహించవలసి వచ్చింది.

తాత్కాలిక రాష్ట్రపతి హోదాలో ఉన్నప్పుడు ఉప రాష్ట్రపతి రాజ్యసభకు చెందిన బాధ్యతలను వదులుకుంటాడు. ఆ కాలంలో అతడు రాష్ట్రపతి పదవికి చెందిన అన్ని అధికారాలు, జీతభత్యాలు సౌకర్యాలు మొదలైనవన్నీ లభిస్తాయి.

**5.9.3 ఇతర అధికారాలు:** పైన పేర్కొన్న అధికారాలే గాక ఉప రాష్ట్రపతి ఈ దిగువ తెలిపిన గౌరవ బాధ్యతలను కూడా నిర్వహిస్తాడు.

1. కొన్ని కేంద్ర విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్‌గా పని చేస్తాడు.
2. గౌరవ బిరుదు ప్రధాన కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తాడు.
   ఉదా॥ భారత రత్న, పద్మభూ,ణ, పద్మవిభూషణ, పద్మశ్రీ మొదలైనవి.
3. భారత ప్రభుత్వ విముక్తి పై విదేశీ పర్యటనలు జరిపి భారత జాతికి ప్రాతినిధ్యం వహిస్తాడు.
4. రాష్ట్రపతి లేదా ప్రధానమంత్రి కోరిక పై రాజ్యాంగ చట్ట సంబంధమైన, దౌత్య సంబధమైన విషయాల్లో సలహాలను అందజేస్తుంటాడు.

**విశ్లేషణ:**

* ఉపరాష్ట్రపతులుగా పని చేసి ఆ తరువాత రాష్ట్రపతులు అయినవారు 1. డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, 2. డా॥ జాకీర్ హుస్సేన్, 3. వి.వి. గిరి, 4. ఆర్. వెంకట్రామన్, 5. డా॥ శంకర్‌దయాల్ శర్మ, 6. కె.ఆర్. నారాయణన్.
* ఏకగ్రీవంగా ఎన్నికైన ఉప రాష్ట్రపతులు 1. డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, 2. యం. హిదయతుల్లా, 3. డా॥ శంకర్‌దయాల్ శర్మ.
* అత్యధిక మెజారిటీతో ఎన్నికైన ఉప రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ (700 ఓట్లు)
* పదవిలో ఉండగా మరణించిన ఏకైక ఉపరాష్ట్రపతి - కృష్ణకాంత్
* రెండుసార్లు ఉప రాష్ట్రపతి పదవిని నిర్వహించినవారు - సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మద్ హమీద్ అన్సారీ.
* తాత్కాలిక రాష్ట్రపతిగా పని చేసి ఆ తరువాత రాష్ట్రపతిగా ఎన్నికైనది - వి.వి. గిరి

* ఆంధ్రప్రదేశ్ గవర్నర్లుగా పని చేసిన ఉప రాష్ట్రపతులు - శంకర్ దయాళ్ శర్మ, కృష్ణకాంత్.
* కృష్ణకాంత్ సమాధిని నిగమ్‌బోధ్ ఘాట్ అంటారు.
* ఉప రాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి కానివారు -
  1. జి.ఎస్. పాఠక్, 2. బి.డి. జెట్టి (తాత్కాలిక రాష్ట్రపతిగా పని చేశారు), 3. మహ్మద్ హిదయతుల్లా, 4. కృష్ణకాంత్, 5. బైరాన్ సింగ్ షెకావత్, 6. అమీద్ అన్సారీ.

ప్రకరణ 70 ప్రకారం కొన్ని ఊహించని ప్రత్యేక పరిస్థితులలో రాష్ట్రపతి యొక్క అధికార విధుల నిర్వహణ గురించి ఆదేశాలు జారీ చేసే అధికారం పార్లమెంటుకు ఉంటుంది.

ప్రకరణ 71 రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నిక వివాదముల గురించి తెలియ చేస్తుంది.

ప్రకరణ 71(1) రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన వివాదములను సుప్రీం కోర్టు మాత్రమే విచారించి తీర్పు చెప్పాలి. ఈ విషయమై మరే ఇతర కోర్టును ఆశ్రయించడానికి వీలులేదు.

ప్రకరణ 71(2) ఒకవేళ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నిక చెల్లదని సుప్రీం కోర్టు తీర్పు చెబితే, తీర్పు వెలువడుటకు ముందు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతిగా పని చేస్తున్న వ్యక్తి తీసుకున్న చర్యలు చెల్లుబాటు అవుతాయి.

ప్రకరణ 71 (3) రాజ్యాంగ నిబంధనలకు లోబడి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన శాసనాలను పార్లమెంట్ రూపొందించవచ్చు.

ప్రకరణ 71 (4) రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతులను ఎన్నుకునే ఎలక్ట్రోరల్ కాలేజి (ఎన్నికల గణం)లో ఖాళీలు ఉన్నంత మాత్రాన, ఆ కారణం పై వారి ఎన్నికను ప్రశ్నించరాదు.

## 5.10 ఉపరాష్ట్రపతి స్థానం:

ఉప రాష్ట్రపతి పదవికి ఎంతో హెూదా, గౌరవం ఉన్నాయి. అమెరికా ఉపాధ్యక్షుని పదవితో మన ఉప రాష్ట్రపతి పదవిని పోల్చవచ్చు. ఎందుకంటే ఇద్దరూ తమతమ దేశాలలో ఎగువ సభలకు అధ్యక్షత వహిస్తారు. రాష్ట్రపతి అధికారాలను పొందినపుడు భారత ఉపరాష్ట్రపతి 6 నెలలకు మించని కాల పరిమితి వరకే ఆ పదవిలో ఉంటారు. అమెరికా ఉపాధ్యక్షుడు మాత్రం మిగిలిన అధ్యక్ష పదవీ కాలమంతా అధ్యక్షునిగా కొనసాగుతారు. ప్రపంచ రాజ్యాలలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినపుడు ఆయా రాజ్యాలలో పర్యటించి, సంప్రదింపులు జరిపి, శాంతియుత పరిస్థితులు పెంపొందించడానికి ఉప రాష్ట్రపతి సహాయపడతాడు. కొన్ని కేంద్ర విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్‌గా వ్యవహరించడమే గాక భారత ప్రభుత్వం తరపున విదేశీ పర్యటనలు జరిపి భారత జాతికి ప్రాతినిధ్యం వహిస్తాడు.

## 5.11 కేంద్ర సచివాలయం పరిచయం:

కేంద్ర సచివాలయం భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలతో కూడుకుని ఉంటుంది. ఇది బ్రిటీష్ వైట్‌హాల్ విధానాన్ని పోలి ఉండినను, పూర్తిగా అదే నిర్మాణాన్ని అనుసరించలేదు. భారత కేంద్ర సచివాలయ మూలాలు గవర్నర్ జనరల్ యొక్క ఈ కార్యాలయం విధాన రూపకల్పనకు అవసరమైన సమాచారాన్ని సేకరించి కంపెనీ ప్రభుత్వానికి అందజేసి ప్రభుత్వ అదేశాలను అమలుపరిచేది. అయితే గడచిన రెండు వందల సంవత్సరాల కాలంలో కేంద్ర సచివాలయం యొక్క పరిమాణం మరియు విధుల పరిధిలో విశేషస్థాయిలో మార్పు చెంది కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలు, ఆశయాల స్వభావానికి అనుగుణంగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తోంది.

లార్డ్ కారన్‌వాలీస్ కేంద్ర సచివాలయాన్ని వ్యవస్థీకృతం మరియు సుదృఢం చేసేందుకు కొన్ని చర్యలు తీసుకున్నాడు. అందులో భాగంగా సెక్రటరీ జనరల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశాడు. ఈ కార్యాలయ అధిపతిని తర్వాత కాలంలో ఛీఫ్ సెక్రటరీ అని వ్యవహరించారు.

ఇతనికి అనేక అధికారాలు, బాధ్యతలు అప్పగించబడినవి. లార్డ్ వెల్లస్లీ ఈ సచివాలయాన్ని పునర్ వ్యవస్థీకరించి అది నిర్వర్తించవలసిన విధులను మరింత విస్తృతం చేశాడు.

మాంటేగ్-ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు (1919) సచివాలయ విధులను కేంద్ర, రాష్ట్ర (ప్రావిన్షియల్) ప్రభుత్వాల మధ్య విభజించాయి. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడంతో ప్రభుత్వం మరిన్ని నూతన విధులను, బాధ్యతలను నిర్వర్తించవలసిన అవసరం ఏర్పడింది. దీని కారణంగా కొత్తగా ప్రత్యేక అధికారుల నియామకం జరిగి పాలనా యంత్రాంగం విస్తృతమైనది. 1919లో కేంద్ర సచివాలయ ఉద్యోగుల సంఖ్య 29 కాగా రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో 200కి పెరిగింది. (2014 సం॥ నాటికి ఈ సంఖ్య 11 వేలకు పైగా పెరిగింది). స్వాతంత్ర్యానంతర కాలంలో అన్ని ప్రభుత్వాలు సంక్షేమ విధాన రూపకల్పనకు ప్రాధాన్యమిస్తుండంతో కేంద్ర సచివాలయ ప్రాముఖ్యత పెరిగింది.

## 5.12 కేంద్ర సచివాలయం విధులు:

మంత్రులకు క్రింది విషయాలలో సలహా మరియు సహాయాన్ని అందించడం కేంద్ర సచివాలయ ప్రధాన విధి.

* కాలానుగుణంగా విధానాలను తయారు చేయడం మరియు వాటిని మార్పు చేయడం.
* వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన శాసనాలను, నిబంధనలను, నియంత్రణలను రూపొందించడం.
* వివిధ మంత్రిత్వ శాఖలు జరిపే వ్యయాలకు సంబంధించిన బడ్జెటింగ్ మరియు నియంత్రణ చేయడం, కార్యావర్తన కార్యక్రమాలకు అవసరమైన ప్రణాళికలకు, వాటి తదుపరి సవరణలకు ఆర్థికపరమైన ఆమోదానివ్వడం.
* వివిధ రంగాలకు సంబంధించిన ప్రణాళికలను మరియు కార్యక్రమాలను రూపకల్పన చేయడం.
* క్షేత్రస్థాయి ఏజన్సీల ద్వారా విధానాలు మరియు కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షించడం, నియంత్రించడం మరియు వాటి ఫలితాలను విశ్లేషించడం.
* విధానాలను సమన్వయం చేయడం మరియు వాటిని అనువర్తింపచేయడం.
* ప్రభుత్వంలోని ఇతర శాఖలకు, విభాగాలకు అవసరమైన సహకారాన్ని అందించడం మరియు రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధాలను కొనసాగించడం.
* వ్యవస్థాపరమైన పరిపుష్టతను సాధించడానికి తగిన చొరవను తీసుకోవడం.
* మంత్రులు పార్లమెంటుకు బాధ్యత వహించడంలో అవసరమయ్యే అన్ని రకాల సేవలను అందించడం.

కేంద్ర సచివాలయ వాస్తవ స్థితిని అశోక్ చందా (మాజీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) గారు ఈ విధంగా వర్ణించారు. కేంద్ర సచివాలయం కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రధాన కార్యనిర్వాహక ఉపకరణం. ఇది కేంద్ర - అంశాల పాలనకు బాధ్యత వహించడమేగాక జాతీయ ప్రాముఖ్యత కలిగిన కార్యక్రమాలను సమన్వయం చేయడంతోపాటు ఆర్థికపరమైన మరియు విదేశాంగ విధానాల రూపకల్పనలో సహాయపడుతుంది.

పైన వివరించబడిన విషయాల కారణంగా కేంద్ర సచివాలయం ఒక వైపు విధాన నిర్ణయ, సమన్వయ పర్యవేక్షక ఏజన్సీవలె, మరొక వైపు ప్రభుత్వానికి ప్రధాన కార్యనిర్వాహక అంగంగా ఏక కాలంలో పని చేస్తోందని తెలుస్తుంది. పాలనకు సంబంధించిన ప్రతి విషయంలోను కేంద్ర సచివాలయం తన పాత్రను పోషిస్తుంది. కేంద్ర సచివాలయ విధులు మరియు బాధ్యతలు రోజురోజుకి వేగంగా విస్తరిస్తున్నాయి. కేంద్ర సచివాలయం జారీ చేసే ఆదేశాలు కేంద్ర ప్రభుత్వం జారీ చేసే ఆదేశాలు గానే భావింపబడతాయి. కేంద్ర

సచివాలయంలో విధులు నిర్వర్తించే కార్యదర్శకులందరూ భారత ప్రభుత్వానికి కార్యదర్శులుగానే భావింపబడతారు గాని ప్రత్యేకించి ఏదో ఒక మంత్రిత్వ శాఖకు కాదు. మొత్తం మీద కేంద్ర సచివాలయం ఒక ఉమ్మడి యూనిట్‌గా సమిష్టి బాధ్యతతో విధులు నిర్వర్తిస్తుంది.

## 5.13 కేంద్ర సచివాలయం వ్యవస్థా నిర్మాణం:

కేంద్ర సచివాలయం వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలతో కూడి ఉంటుంది. ప్రతి మంత్రిత్వ శాఖకు ఒక మంత్రి అధినేతగా ఉంటాడు. ప్రతి మంత్రిత్వ శాఖకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వహించడానికి ఆ మంత్రిత్వ శాఖను డిపార్ట్‌మెంట్స్, వింగ్స్, డివిజన్‌లు, బ్రాంచీలు, సెక్షన్‌లుగా విభజించడం జరుగుతుంది.

**5.13.1 డిపార్టుమెంట్:** ప్రతి మంత్రిత్వ శాఖలో డిపార్ట్‌మెంట్ ప్రాథమికమైన యూనిట్. ఒకే మంత్రిత్వ శాఖలో అనేక (ఒకటి కంటే ఎక్కువ) డిపార్ట్‌మెంట్‌లు ఉండవచ్చు. ఒక మంత్రిత్వ శాఖకు రాజకీయ అధిపతి సంబంధింత మంత్రి, భారత ప్రభుత్వ కార్యదర్శి ఆ శాఖకు పాలనాధిపతిగా ఉంటాడు. (ఒకవేళ ఏదైనా మంత్రిత్వ శాఖలో అనేక డిపార్ట్‌మెంట్‌లున్నట్లయితే ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ఒక కార్యదర్శి పాలనాధిపతిగా ఉంటాడు.)

**5.13.2 వింగ్:** ఒకే మంత్రిత్వ శాఖలో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ వింగ్‌లను ఏర్పాటు చేయవచ్చు. ఒక వింగ్‌కు ఒక అదనపు కార్యదర్శిని లేదా సంయుక్త కార్యదర్శిని అధిపతిగా నియమించవచ్చు. కార్యనిర్వహణా విషయంలో వింగ్‌కు తగినంత స్వేచ్ఛ ఉన్నప్పటికినీ అంతిమంగా ఆ శాఖ కార్యదర్శి పర్యవేక్షణకు లోబడి పని చేయవలసి ఉంటుంది.

**5.13.3 డివిజన్:** వింగ్‌లు మరింత సమర్థవంతంగా పని చేయడానికి వాటిని డివిజన్‌లుగా విభజిస్తారు. ప్రతి డివిజన్‌కు ఒక ఉప కార్యదర్శి నేతృత్వం వహిస్తాడు.

**5.13.4 బ్రాంచ్:** పరిపాలనా సౌలభ్యం కోసం డివిజన్‌ను రెండు బ్రాంచ్‌లుగా విభజిస్తారు. ఈ బ్రాంచ్‌కి ఒక అండర్ సెక్రటరీని అధిపతిగా/అధికారిగా నియమిస్తారు.

**5.13.5 సెక్షన్:** సమస్యలను వేగంగా పరిష్కరించడానికి బ్రాంచ్‌లను కొన్ని సెక్షన్‌లుగా విభజించడం జరుగుతుంది. ప్రతి సెక్షన్‌కు అధికారిగా ఒక నిపుణుడైన ఉద్యోగిని నియమిస్తారు. అందుకే ఇతనిని సెక్షన్ ఆఫీసర్‌గా పిలుస్తారు. ఇతనికి సహాయపడటానికి LDC, UDC లను, టైపిస్టులను నియమిస్తారు. ఒక సమస్యకు సంబంధించి అర్జీలు పెట్టుకోవడం లాంటి చర్యలు ఈ స్థాయిలోనే ప్రారంభమవుతాయి కాబట్టి సెక్షన్‌లను సచివాలయ మూల స్తంభాలుగా భావించడం పరిపాటి.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయానికి కేంద్ర సచివాలయంలో శాశ్వత ఉద్యోగులను నియమించేందుకు సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసు లేదు. దీంతో కేంద్ర సచివాలయంలో విధులు నిర్వర్తించేందుకు ప్రావిన్స్ (రాష్ట్రాల)ల నుండి డిప్యూటేషన్ పై అధికారులను నియమించేవారు. ఈ అధికారులు 3 లేదా 5 సంవత్సరాలపాటు కేంద్ర సచివాలయంలో విధులు నిర్వర్తించిన తర్వాత తిరిగి తమ స్వంత స్థానాలకు వెళ్ళిపోయేవారు. ఈ రకమైన విధానాన్ని 'పదవీ కాల పద్ధతి' లేదా ధారణావధి పద్ధతి (Tenure System) అంటారు. ఈ విధానం 1905 నుండి అమలులో ఉంది. ఈ విధానాన్ని లార్డ్ కర్జన్ ప్రవేశపెట్టడం వల్ల లార్డ్ కర్జన్‌ను టెన్యూర్ విధాన పితామహుడుగా చెప్పుకుంటారు. కర్జన్ దృష్టిలో జిల్లా పాలన అత్యంత ప్రధానమైనది. ప్రభుత్వ పాలన అంతా ప్రధానంగా జిల్లా స్థాయిలోనే జరుగుతుందని దీని కారనంగా జిల్లా స్థాయి అధికారులు పాలన పై సరైన అనుభవం కలిగి ఉంటారని కాబట్టి జిల్లా స్థాయిలో పని చేసి అనుభవం గడించిన అధికారుల సేవలను వినియోగించుకొనే అవకాశం సచివాలయానికి, సచివాలయ స్థాయిలో దీర్ఘకాల అనుభవం గడించిన ఉద్యోగుల సేవలను వినియోగించుకునే అవకాశం రాష్ట్రాలకు లభించడంతోపాటు క్షేత్రస్థాయిలోని పరిస్థితులను అర్థం చేసుకునే అవకాశం సచివాలయానికి లభిస్తుందని కర్జన్ అభిప్రాయపడ్డాడు.

పాలనా వికేంద్రీకరణ పై నియమించబడిన సైమన్ కమీషన్ (1930), వీలర్ కమిటీ (1936), మాక్స్‌వెల్ కమిటీ (1937)లు కూడా టెన్యూర్ విధానాన్ని సమర్థించాయి. అయితే టెన్యూర్ విధానానికి వ్యతిరేకమైన విమర్శలు కూడా ఉన్నాయి. కేంద్ర

మంత్రిత్వ శాఖలలోని విధులు ప్రత్యేక తరహా విధులని, టెన్యూర్ విధానం ప్రత్యేకీకరణను నిశ్చయపరచదని ఒక విమర్శతోపాటు జిల్లా పాలనానుభవం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిర్వహించే విస్తృత పరిధిలోని అన్ని విభాగాలలో టెన్యూర్ విధానాన్ని అమలుచేయడం లేదు. విదేశాంగ, రాజకీయ, ఆడిట్ అండ్ అకౌంట్స్ పోస్ట్ మరియు టెలిగ్రాఫ్, కస్టమ్స్ మరియు ఇన్‌కంటాక్స్ విభాగాలలో టెన్యూర్ విధానం అమలులో లేదు.

సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ (కేంద్ర సచివాలయ సర్వీసు) 1919లో ఏర్పాటు చేయబడిన టంపీరియల్ సెక్రటేరియట్ సర్వీసుకు కొనసాగింపుగా చెప్పుకోవచ్చు. మాంటెగ్-ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణల అమలు సందర్భంగా ఏర్పాటైన లాలిన్‌స్మిత్ కమిటీ పిరమిడ్ వంటి నిర్మాణం కలిగిన సచివాలయ వ్యవస్థను సూచించింది.

ఇందులో కార్యదర్శి అత్యున్నత స్థానంలో ఉండగా సహాయక కార్యదర్శులు అట్టడుగు స్థాయిలో ఉంటారని కమిటీ సూచించింది. మార్చి 1946లో ఏర్పాటు చేయబడిన టోటెన్ హామ్ కమిటీ సూపరింటెండెంట్‌లను, సహాయ కార్యదర్శులను మార్పు చేసి నూతన అధికార క్రమాన్ని ఏర్పాచు చేయాలని సిఫారసు చేసింది. స్వాతంత్ర్యానంతరం కేంద్ర సచివాలయ కార్యలయంలోని సిబ్బంది సంఖ్య క్రమేపీ పెరుగుతూ పోయింది. ప్రస్తుతం ఈ సంఖ్య 11 వేలకు పైగా ఉంది. కేంద్ర సచివాలయ సర్వీసు నిబంధనల (1962) ప్రకారం కేంద్ర సచివాలయ సర్వీస్ నిర్వహింపబడుతుంది. దీనిలో సంచాలకుడు, ఉప సెక్రటరీ, అండర్ సెక్రటరీ, సెక్షన్ అధికారి, సహాయకులు అనే 5 గ్రేడ్‌ల ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తారు.

## 5.14 సచివాలయ అధికారులు:

సచివాలయ మంత్రిత్వ శాఖలో ఉన్నతాధికారుల క్రమానుగత శ్రేణి క్రింద పేర్కొన్న విధంగా ఉంటుంది.

**5.14.1 కార్యదర్శి:** సీనియర్ I.A.S. అధికారులను మంత్రిత్వ శాఖలకు కార్యదర్శులుగా నియమిస్తారు. ఈ కార్యదర్శులు వారికి కేటాయించిన మంత్రిత్వ శాఖకు పాలనాధిపతిగా వ్యవహరించి సంబంధిత మంత్రిత్వ శాఖ సమర్థవంతంగా పని చేయడానికి కృషి చేస్తారు. కార్యదర్శి కింది విధులను నిర్వర్తిస్తాడు.

* ప్రతి కార్యదర్శి తన శాఖకు సంబంధించిన విధానాల అమలు తీరును పర్యవేక్షిస్తాడు,
* జాతీయ, అంతర్జాతీయ కమిటీల సమావేశాలలో, వివిధ పార్లమెంటరీ కమిటీల సమావేశాలలో తన శాఖ తరపున ప్రాతనిధ్యం వహిస్తాడు.
* విదేశీ ప్రభుత్వ ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం తరపున తన శాఖకు సంబంధించిన విషయాలలో సంప్రదింపులు జరుపుతాడు. ఈ విధంగా కార్యదర్శి ఒక సమన్వయకర్తగా, విధాన మార్గదర్శకుడుగా, సమీక్షకుడుగా పలు రకాల విధులను నర్విర్తిస్తూ తన శాఖ అభివృద్ధికి పాటుపడతాడు.

**5.14.2 అదనపు కార్యదర్శి:** కార్యదర్శి పలురకాల విధుసను నిర్వర్తించవలసి రావడం వలన అతనికి సహాయపడటానికి అదనపు కార్యదర్శిని నియమించడం జరుగుతుంది. ఇతను కార్యదర్శి తర్వాత ప్రముఖ అధికారిగా ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫైళ్ళను పరిష్కరిస్తాడు. ఇతను కార్యదర్శి, సంయుక్త కార్యదర్శుల మధ్య వారధిలాగ పనిచేసి తమ శాఖకు సంబంధించిన పనులను, సమస్యలను సమన్వయపరచి పరిష్కరించడమేగాక కార్యదర్శి ప్రత్యక్ష ఆధీనంలో పనిచేస్తూ తాను తీసుకున్న నిర్ణయాలను కార్యదర్శికి తెలియజేస్తాడు.

**5.14.3 సంయుక్త కార్యదర్శి:** ప్రభుత్వ విధాన రూపకల్పనలో ఇతని పాత్ర ప్రముఖమైనది. ఇతను పరిపాలనా శాఖలోని వింగ్‌కు పాలనాధిపతిగా వ్యవహరించడమేగాక వింగ్‌కు సంబంధించిన పాలనా విషయాలకు బాధ్యత వహిస్తాడు.

**5.14.4 సంచాలకులు:** ప్రతి మంత్రిత్వ శాఖలోను సంయుక్త కార్యదర్శికి క్రింది హోదాలో డైరక్టర్‌లను నియమించడం జరుగుతుంది. డైరక్టర్స్ యొక్క ప్రత్యేక విధులను మంత్రిత్వ శాఖ జారీ చేసే స్టాండింగ్ ఆర్డర్స్‌తో పేర్కొనడం జరిగింది. డైరక్టర్ అనే పదవి 1960లో ఏర్పాటయ్యింది.

**5.14.5 ఉపకార్యదర్శి:** పరిపాలనా సౌలభ్యం కోసం ప్రతి వింగ్‌ను కొన్ని డివిజన్‌లుగా విభజిస్తారు. ప్రతి డివిజన్‌కు ఒక ఉపకార్యదర్శిని నియమిస్తారు. ప్రతి ఉప కార్యదర్శి తన డివిజన్‌కు అప్పగించిన మంత్రిత్వ శాఖ కార్యకలాపాలను బాధ్యతతో నిర్వర్తిస్తాడు. కార్యదర్శులు/అదనపు కార్యదర్శులు/సంయుక్త కార్యదర్శులు ఇచ్చే ఆజ్ఞలను పాటిస్తాడు. అయితే ఈ ఆజ్ఞలను పాటించడంలో ఇతనికి విచక్షణాధికారాలుంటాయి. సంయుక్త కార్యదర్శికి, ఉప కార్యదర్శికి విధుల నిర్వహణలో తన సహాయ సహకారాలను అందిస్తాడు. తన డివిజన్‌కు సంబంధించిన అనేక పాలనా సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో ఉప కార్యదర్శి చొరవ ప్రదర్శిస్తాడు.

**5.14.6 అండర్ సెక్రటరీ:** ప్రతి డివిజన్‌ను కొన్ని బ్రాంచ్‌లుగా విభజిస్తారు. ప్రతి బ్రాంచ్‌కు ఒక సెక్రటరీని నియమిస్తారు. ఇతనినే అండర్ సెక్రటరీ అని లేదా బ్రాంచ్ మేనేజర్ అని పిలుస్తారు. ఉపకార్యదర్శి, సెక్షన్ ఆఫీసర్ మధ్య అండర్ సెక్రటరీ వారధిలాగా పని చేస్తాడు. తన బ్రాంచ్‌కు సంబంధించిన పనులను వేగవంతం చేసి, పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాడు. ముఖ్యంగా ప్రభుత్వ విధానాలకు సంబంధించి తన క్రింది ఉద్యోగులు పంపిన నివేదికలను పై అధికారికి అందజేయడం ఇతని ప్రధాన విధి. మంత్రిత్వ శాఖలకు సంబంధించి విధానాల రూపకల్పనకు అవసరమైన ప్రతిపాదనలతో కూడిన ఫైళ్ళు అండర్ సెక్రటరీ చొరవతోనే ముందుకు కదులుతాయి.

**5.14.7 డెస్క్ ఆఫీసర్:** ఒక మంత్రిత్వ శాఖ యొక్క ప్రత్యేక అవసరాలను తీర్చడానికి డెస్క్ ఆఫీసర్‌ను నియమించడం జరుగుతుంది. ఇతను సమస్యలను వేగంగా పరిష్కరించడంలో సంబంధిత సిబ్బంది సహాయ సహకారాలను తీసుకుంటాడు. డెస్క్ ఆఫీసర్ పద్ధతిని ప్రవేశ పెట్టడానికి ప్రధాన కారణం సమస్యలను సాధించడంలో కాలయాపనను తగ్గించడమే.

## 5.15 సచివాలయ ఉద్యోగుల భర్తీ:

సచివాలయంలో కార్యదర్శి మొదలుకొని అండర్ సెక్రటరీ వరకు గల అన్ని ఉన్నత పదవులకు అఖిల భారత సర్వీసులకు చెందిన లేదా కేంద్ర సర్వీసులకు చెందిన క్లాస్ - 1 ఉద్యోగులను అధికారులుగా నియమిస్తారు. ఈ ఉద్యోగులను కాల పద్ధతి విధానం ద్వారా భర్తీ చేస్తారు.

* సెక్షన్ అధికారులు, సహాయ సెక్షన్ అధికారులు వంటి దిగువ స్థాయి ఉద్యోగాలను ప్రత్యక్ష పద్ధతి ద్వారా భర్తీ చేస్తారు. UDCలను కూడా ప్రత్యక్ష పద్ధతి ద్వారా భర్తీ చేస్తారు. అయితే ఇటీవల కాలంలో LDCలకు పదోన్నతులు కల్పించడం ద్వారా UDC ఉద్యోగాల ఖాళీలను నింపుతున్నారు. LDC స్థాయి ఉద్యోగాలకు స్టాఫ్ సెలక్షన్ కమిటీ (SSC) అఖిల భారత స్థాయిలో పోటీ పరీక్షలను నిర్వహిస్తుంది.

**వ్యవస్థా నిర్మాణం**

| క్ర.సం. | మంత్రిత్వ శాఖలోని వ్యవస్థ | అధికారి | కాలం | నియామకం |
|---|---|---|---|---|
| 1. | శాఖ (Department) | సెక్రటరి | 5 | సెక్రటరిని కేబినేట్ ఎంపిక చేస్తుంది. |
| 2. | విభాగం (Wing) | అదనపు కార్యదర్శి | 5 | జాయింట్ సెక్రటరిని సీనియర్ సెలక్షన్ బోర్డు ఎంపిక చేస్తుంది. ఈ బోర్డుకు ఛైర్మన్ కేబినేట్ సెక్రటరీనే. |
| 3. | ఉప విభాగం (Division) | డిప్యూటీ సెక్రటరీ | 4 | డిప్యూటీ సెక్రటరిని ఎంపిక చేసేది సెంట్రల్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు. ఈ బోర్డుకు ఛైర్మన్ ఉద్యోగ బృంద మంత్రిత్వ శాఖ కార్యదర్శి |
| 4. | బ్రాంచ్ (Branch) | అండర్ సెక్రటరీ | 3 | అండర్ సెక్రటరినీ కూడా సెంట్రల్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డ్ ఎంపిక చేస్తుంది. |
| 5. | సెక్షన్ (Section) | సెక్షన్ ఆఫీసర్ | | |

## 5.16 కేబినేట్ సచివాలయం:

భారత పాలనలో పోర్ట్‌ఫోలియో విధానాన్ని ప్రవేశపెట్టక ముందు ప్రభుత్వ కార్యకలాపాలన్నీ గవర్నర్ జనరల్ మండలి ద్వారా నిర్వహించబడేవి. ఈ మండలి ఉమ్మడి సంప్రదింపుల బోర్డు వలె పని చేసేది. కాలక్రమేణా ప్రభుత్వ కార్యకలాపాల సంక్లిష్ట పరిమాణం పెరుగుతూ పోవడంతో వివిధ శాఖల కార్యకలాపాలను మండలిలోని సభ్యులకు తలా కొన్ని కేటాయించడం జరిగింది. గవర్నర్ జనరల్ లేదా మండలి సమిష్టిగా కొన్ని అతి ముఖ్యమైన కార్యకలాపాలను మాత్రమే నిర్వహించేవారు.

లార్డ్ కానింగ్ పాలనా కాలంలో కౌన్సిళ్ళ చట్టం 1861 జారీ చేయబడినది. ఈ చట్టం ద్వారా భారతదేశంలో మొదటిసారిగా పోర్ట్‌ఫోలియో విధానం అమలులోనికి వచ్చింది. వైశ్రాయ్ కార్యనిర్వహక మండలిలోని ప్రతి సభ్యునికి ఒక ప్రత్యేక శాఖకు సంబంధించిన పోర్ట్‌ఫోలియో కేటాయించబడినది. కార్యనిర్వాహక మండలి సచివాలయానికి వైశ్రాయ్ యొక్క వ్యక్తిగత కార్యదర్శి సారధ్యం వహించేవాడు. ఇతడు కైన్సిల్ సమావేశాలకు హాజరయ్యేవాడు కాడు. అయితే లార్డ్ విల్లింగ్‌టన్ పాలనా కాలంలో అతని వ్యక్తిగత కార్యదర్శి వైశ్రాయ్‌తో పాటు సమావేశాలకు హాజరు కావడం మొదలైంది. నవంబర్ 1935లో వైశ్రాయ్ వ్యక్తిగత కార్యదర్శికి, కార్యనిర్వాహక మండలి కార్యదర్శిగా అదనపు హెూదా కలుగ చేయబడింది. ఈ విధంగా కార్యనిర్వాహక మండలి కార్యదర్శిగా నియమింపబడిన మొదటి వ్యక్తి - సర్ ఎరిక్ కోట్స్.

సెప్టెంబరు 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కావడంతో వైశ్రాయ్ కార్యనిర్వాహక మండలి సచివాలయం యొక్క విధులలో స్వల్ప మార్పులు జరిగాయి. ఈ సచివాలయం పేరు "కేబినేట్ సెక్రటేరియట్ (మంత్రి మండలి సచివాలయం)"గా మార్పు చేయబడినది. స్వాతంత్ర్యానంతరం నుండి మంత్రి మండలి సచివాలయం వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని సాధించేందుకు, కేబినేట్‌కు దాని కమిటీలకు అవసరమైన సచివాలయ కార్యకలాపాలకు సంబంధించిన సేవలను అందిస్తుంది.

కేబినేట్ సచివాలయం ప్రధానమంత్రి ప్రత్యక్ష పర్యవేక్షణలో పని చేస్తుంది. 'కేబినేట్ కార్యదర్శి' కేబినేట్ సచివాలయ పరిపాలనా అధిపతి (Administrative Head). ఇతడు సివిల్ సర్వీసెస్ బోర్డుకు ఎక్స్ అఫిషియో ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తాడు.

కేబినేట్ సచివాలయం భారత ప్రభుత్వ (కార్యకలాపాల) నిబంధనలు - 1961 మరియు భారత ప్రభుత్వ కార్యకలాపాల కేటాయింపు) నిబంధనలు 1961 యొక్క పాలనా బాధ్యతను వహించి, ఈ నిబందనల అనుసారం వివిధ భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు సాఫీగా పని చేసేలా చేస్తుంది.

## 5.17 కేబినేట్ సచివాలయం విధులు:

కేబినేట్ కార్యదర్శి నాయకత్వంలోని కేబినేట్ సచివాలయ అధికారులు, ఉద్యోగుల బృందం ప్రభుత్వ విధానాల రూపకల్పనలో కీలకపాత్ర వహిస్తుంది.

* కేబినేట్ వ్యవహారాల నిర్వహణకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం.
* కేబినేట్ కమిటీలకు సంబంధించిన సచివాలయ విధులను నిర్వహించడం.
* కేబినేట్ సమావేశాలకు చెందిన అజెండాను, మినిట్స్‌ను అర్థవంతమైన రీతిలో తయారు చేయడం.
* కేబినేట్ చర్చలకు అవసరమైన సమాచారాన్ని, పత్రాలను అందుబాటులో ఉంచడం.
* కేబినేట్‌కు, దాని కమిటీలకు సంబంధించిన చర్చలను, నిర్ణయాలను లిఖిత రూపంలో నిక్షిప్తం చేయడం, కేబినేట్ సమావేశాల రికార్డులను నిర్వహించడం, ప్రధాని ఆమోదం పొందిన తర్వాత రికార్డులను సర్కులేషన్ చేయడం.
* కేబినేట్ ఆమోదం కొరకు నిరీక్షిస్తున్న వివిధ సమస్యల పై మెమొరాండంను కేబినేట్ మంత్రులకు సర్క్యులేషన్ పద్ధతిలో పంపించడం.
* కొన్ని ప్రత్యేక విషయాలకు సంబంధించిన నెలవారీ వివరణను కేబినేట్ ముందుంచడం.

* కేబినేట్ తీసుకున్న నిర్ణయాలను అన్ని మంత్రిత్వ శాఖలకు పంపించడం.
* వివిధ మంత్రిత్వ శాఖల ప్రధాన కార్యకలాపాలను రాష్ట్రపతికి, ఉప రాష్ట్రపతికి తెలియజేయడం.
* కేబినేట్ నిర్ణయాలను వివిధ మంత్రిత్వ శాఖలు, ఏజన్సీలు ఎంతవరకు ఆచరణలో పెడుతున్నాయో పర్యవేక్షిస్తుంది.
* ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని సాధించడం, వివాద పరిష్కారం.
* శాసనం చేయవలసిన విషయాలను, ఆర్డినెన్స్‌లు జారీ చేయవలసిన విషయాలను కేబినేట్ ముందుంచడం.
* పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగాన్ని కేబినేట్ ముందుంచడం.
* ఇతర దేశాలతో చేసుకున్న ఒప్పందాల విషయాలను కేబినేట్‌కు సమర్పించడం.
* రాష్ట్రపతి లేదా ప్రధానమంత్రి కోరిన విషయాలను కేబినేట్ ముందుంచడం.
* ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన విషయాలను కేబినేట్ ముందుంచడం.
* ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన విషయాలను కేబినేట్ ముందుంచడం.
* పార్లమెంటును సమావేశపరచడం, వాయిదా వేయడం లేదా రద్దు చేయడానికి సంబంధించిన విషయాలను కేబినేట్ ముందుంచడం.
* ప్రభుత్వ విధానాల రూపకల్పనలో కాని, అమలులో కాని ఏర్పడే సంక్షోభాలను నివారించడానికి చర్యలు చేపడుతుంది. వీటికి సంబంధించి న్యాయ సమస్యలు తలెత్తినపుడు న్యాయస్థానాలకు సమాచారాన్ని అందించి జవాబుదారీగా ఉంటుంది.
* వివిధ విచారణ కమిటీల ఏర్పాటు, అవి సమర్పించిన నివేదికలకు సంబంధించిన విషయాలను పరిశీలించడం.
* సమాచార హక్కు చట్టం పరిధిలో ప్రభుత్వ విదానాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందజేస్తుంది. తద్వారా పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందిస్తుంది.
* విదేశాలకు పంపించే ప్రతినిధుల బృందాల ఆమోదం.
* ఇంతకుముందు తీసుకున్న విధానపరమైన నిర్ణయాలను పున: సమీక్షించి యథాతథ స్థితికి తేవడం లేదా రద్దు చేయడం.
* ప్రభుత్వ వ్యవహారాలను వివిధ మంత్రిత్వ శాఖలకు, విభాగాలకు కేటాయించడం.
* సంకట పరిస్థితులను సమర్థవంతమైన రీతిలో నిర్వహించడం.

పై విధంగా కేబినేట్ సచివాలయం నిర్వర్తించే విధులను బట్టి, కేబినేట్ యొక్క సామర్థ్యం కేబినేట్ సచివాలయం పై ఆధారపడి ఉంటుందని భావించవచ్చు. కేబినేట్ సమావేశ పత్రాల కస్టోడియన్‌గా కేబినేట్ సచివాలయం వ్యవహరిస్తుంది.

కేబినేట్ సచివాలయం బ్రిటీషువారు ఏర్పాటు చేసిన పాలనా వ్యవస్థ. బ్రిటన్‌లో 1916లో లాయిడ్ జార్జి ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో మొదటిసారిగా కేబినేట్ సచివాలయం ఏర్పాటు చేయబడినది. దీనికి మొదటి కార్యదర్శి "సర్ మౌరిస్ హాంకే".

## 5.18 ముగింపు:

1946లో భారతదేశంలో ఏర్పాటు చేయబడిన కేబినేట్ సచివాలయానికి మొదటి కార్యదర్శిగా భారత సివిల్ సర్వీస్ ఉద్యోగి H.M. పటేల్ వ్యవహరించారు. 1950 వరకు కేబినేట్ సెక్రటరీ సంయుక్త కార్యదర్శి హోదాయే. అయితే ప్రభుత్వ యంత్రాంగ పునర్ వ్యవస్థీకరణ పై గోపాలస్వామి అయ్యంగార్ కమిటీ 1949లో సమర్పించిన నివేదికలో ఈ హోదాను తొలగించమని కోరడం జరిగింది. దీని కారణంగా 1950 నుండి కేబినేట్ కార్యదర్శిని దేశంలోని అత్యున్నత సివిల్ సర్వీస్ ఉద్యోగిగా గుర్తించడం మొదలైంది. ఈ విధంగా అత్యున్నత సివిల్ ఉద్యోగి స్థాయిలో మొదటి కేబినేట్ సెక్రటరీగా N.R. పిళ్ళై 6 ఫిబ్రవరి 1950 నుండి 13 మే 1953 వరకు విధులు

నిర్వర్తించారు. ప్రధానమంత్రికి, కేబినేట్‌కి, కేబినేట్‌కే, కేబినేట్ కమిటీలకు కేబినేట్ సెక్రటరీ ముఖ్య సలహాదారుడు. అందుకే దేశంలో అత్యున్నత స్థాయిలో రాజకీయ వ్యవస్థకు, సివిల్ సర్వీస్‌కు కేబినేట్ సెక్రటరీ వారధి వంటి వానిగా భావించబడతాడు.

కేబినేట్ సచివాలయంలోని అదనపు కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, ఉప కార్యదర్శులు, అండర్ సెక్రటరీలు, విభాగ అధికారులు, సీనియర్ మరియు జూనియర్ అసిస్టెంట్లు, స్టెనోలు, టైపిస్ట్‌ల వంటి ప్రభుత్వ సేవకులు కేబినేట్ కార్యదర్శికి విధి నిర్వహణలో సహాయపడతారు. కేబినేట్ సచివాలయంలో కేబినేట్ కార్యదర్శితో పాటు మరో ముగ్గురు కార్యదర్శులు ఉంటారు. వారు (1) సమన్వయ (సివిల్ కార్యదర్శి), (2) భద్రత (సైనిక) కార్యదర్శి, (3) రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్ కార్యదర్శి.

1988లో కేబినేట్ సచివాలయంలో డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ గ్రీవెన్సెస్ అనే ఒక ప్రధాన విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ సంస్థల పై వచ్చే ప్రజ క్లేశాలను ఈ విభాగం విచారిస్తుంది.

## 5.19 నమూనా ప్రశ్నలు:

1. ఉప రాష్ట్రపతి ఎన్నిక, అధికారాలు, విధులను వివరించండి.
2. రాజ్యసభ ఛైర్మన్‌గా ఉప రాష్ట్రపతి అధికారాలు వ్రాయండి.
3. కేంద్ర సచివాలయం అధికారాలు, విధులు, వివరించండి.
4. కేంద్ర సచివాలయ ఉద్యోగుల భర్తీ ప్రక్రియను వివరించండి.

## 5.20 ఉపయుక్త గ్రంథాలు:

జె.సి. జోహరి - ఇండియన్ పొలిటికల్ సిస్టమ్
హార్డ్‌మన్ - పొలిటికల్ ప్రాక్టీస్ ఇన్ ఇండియా
డూవర్జర్ - పొలిటికల్ పార్టీస్
డి. సూరంనాయుడు అండ్ బ్రదర్స్ - భారత రాజకీయ వ్యవస్థ

రచయిత
**డా॥ కె.వి.ఆర్. శ్రీనివాస్**
రాజనీతి శాస్త్ర విభాగం, A.N.U.

# పాఠం-6
# గవర్నర్ నియామకం - అధికారాలు మరియు విధులు

**లక్ష్యము :**

భారత రాజకీయ చరిత్రలో గవర్నరు వ్యవస్థకు ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. రాష్ట్ర పాలనా ప్రక్రియలో ముఖ్యమంత్రి ముందు గవర్నరు పదవి ఆవిర్భవించింది అనే విషయం గమనించాలి.

బ్రిటీష్ - భారత రాజ్యాంగ చరిత్రలో రాష్ట్ర పరిపాలన గవర్నరు నిర్వహించేవారు. అటువంటి గవర్నరు పదవికి సంబంధించిన సమాచారాన్ని వివరించటమే ఈ పాఠం లక్ష్యము.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

- 6.1 పరిచయం
- 6.2 గవర్నరు నియామకము
  - 6.2.1 అర్హతలు
  - 6.2.2 జీత భత్యాలు
- 6.3 పదవీకాలం గవర్నరు అధికారము
  - 6.3.1 రాజ్యాంగాధికారములు
  - 6.3.2 విచక్షణాధికారములు
- 6.4 సర్కారియా కమిషన్ సిఫారసులు
  - 6.4.1 గవర్నరుగా నియమించబడే వ్యక్తికి ఉండవలసిన అర్హతలు
  - 6.4.2 ముఖ్యమంత్రి నియామకానికి, తొలగింపుకు సంబంధించినవి
- 6.5 బొమ్మై - కేసు : సుప్రీమ్ కోర్టు తీర్పు
- 6.6 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నరుగా పనిచేసినవారి జాబిత
- 6.7 సారాంశము
- 6.8 స్వీయ అంచనా ప్రశ్నలు
- 6.9 ఉపయుక్త గ్రంధాలు

### 6.1 పరిచయం :

భారతదేశాన్ని బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలించిన తొలి రోజుల్లో ప్రభుత్వ నిర్వహణ కోసం గవర్నరు పదవి చేయబడింది. ఆ రోజుల్లో గవర్నరు చాలా శక్తివంతమైన అధికారి. కాని ఈ రోజుల్లో గవర్నరు పదవికి చెప్పుకోదగిన ప్రాధాన్యత లేదు. దానికి కారణం ప్రస్తుత గవర్నరుకు పెద్దగా వాస్తవ అధికారములు లేకపోవుటయే. 1773లో బ్రిటీష్ పార్లమెంటు జారీచేసిన రెగ్యులేటింగ్ చట్టం గవర్నరు అధికారాలను చట్టబద్ధంగా క్రమబద్ధీకరించింది. 1858లో జారీచేసిన పార్లమెంటు చట్టం, భారత దేశంలో, ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దు చేసింది. పార్లమెంటు ప్రత్యక్షముగా పరిపాలన చేపట్టింది.

అటు కేంద్రంలోను, ఇటు ప్రెసిడెన్సీలలోను పరిపాలన సమర్ధవంతంగా నిర్వహించడానికి కేంద్రస్థాయిలో గవర్నరు ఆవర ప్రెసిడెన్సీ స్థాయిలో గవర్నరుకు పటిష్టమైన అధికారాలు కల్పించబడ్డాయి. 1858 నుండి 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేవరకు, గవర్నర్లు రాష్ట్రపరిపాలనలో కీలకమైన భూమికను పోషించారు. భారతదేశంలో గవర్నరు పదవి, ఆంగ్లేయుల పాలనలో ఆంగ్లేయుల ద్వారా ఏర్పాటు చేయబడిందనే విషయం మరువరాదు.

1946లో భారతదేశానికి రాజ్యాంగం రచించుటకు రాజ్యాంగ చట్టసభ ఏర్పాటయింది. రాజ్యాంగ చట్టసభలో . గవర్నరు పదవి ఏర్పాటుపై విస్తృతమైన, ఆశక్తికరమైన చర్చ జరిగింది. అనేక సూచనలు, సలహాలు ఇవ్వబడ్డాయి. నాట్యంల నిర్ణయించడమైనది. భారతదేశంలో ఏర్పడబోయే సమాఖ్యప్రభుత్వ విధానంలో రాష్ట్ర గవర్నరు అటు

కేంద్రానికి, క్షుణ్ణంగా పరిశీలించిన పిమ్మట గవర్నరు పదవిని రద్దు చేయకుండా, కొన్ని మార్పులతో గవర్నరు పదవిని కొనసాగించాలను ఇటు రాష్ట్రం మధ్య సంధానకర్తగా నామమాత్రపు అధికారిగా కొనసాగుతాడని భావించారు రాజ్యాంగ నిర్మాతలు. అందుకే గవర్నరు ఎన్నుకోబడకుండా భారత రాష్ట్రపతి ద్వారా నియమమించబడే విధంగా ఏర్పాటు చేసారు. గవర్నరు పదవి రాజకీయాలఅతీతంగా ఉండాలని వారు భావించారు.

## 6.2 గవర్నరు నియామకము :

- రాజ్యాంగ నిబంధన 153 ప్రకారము భారత సమాఖ్యలో సభ్యత్వం కల ప్రతి రాష్ట్రానికి ఒక గవర్నరు ఉంటాడు

- నిబంధన 154 ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము యొక్క కార్యనిర్వాహక అధికారాలను గవర్నరే నిర్వహిస్తాడు. ఆత రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం గవర్నరు, ప్రత్యక్షముగా లేదా తన క్రింది అధికారుల ద్వారా నిర్వహించాలి. ఆ గవర్నరు రాష్ట్రానికి ముఖ్యకార్యనిర్వాహక అధికారి.

- నిబంధన 154 ప్రకారము భారత రాష్ట్రపతి గవర్నరును నియమిస్తాడు.

### 6.2.1 అర్హతలు :

1) భారత పౌరుడై ఉండాలి.
2) 35 సంవత్సరములు నిండినవాడై ఉండాలి.
3) పార్లమెంటులో కాని, రాష్ట్ర శాసనసభలో కాని సభ్యుడై ఉండరాదు.
4) ఆదాయం సమకూర్చే ఏ ఇతర పదవిని కలిగి ఉండరాదు.

### 6.2.2 జీత భత్యాలు :

రాజ్యాంగం ప్రకారం గవర్నరు జీతభత్యాలను భారత పార్లమెంటు నిర్ణయిస్తుంది. ఆయన పదవిలో కొనసాగినంతకాల జీతభత్యాలలో కోతవిధించరాదు.

ప్రస్తుతం గవర్నరు జీతం నెలకు రూ. 36,000. చట్టప్రకారము ఆయనకు ఇతర సౌకర్యములు లభిస్తాయి. రాజభవన్ సకల సౌకర్యములతో ఉచిత నివాసం కల్పించబడుతుంది. ఈ ఖర్చులన్నీ రాష్ట్ర సంఘటిత నిధి నుంచి ఖర్చు పెడతా కాబట్టి ఈ ఖర్చులకు రాష్ట్ర శాసనసభ ఆమోదం అవసరంలేరు.

### 6.2.3 పదవీకాలం :

1) రాజ్యాంగం 156(1) ప్రకారము రాష్ట్రపతికి ఇష్టం ఉన్నంతకాలం గవర్నరు పదవిలో కొనసాగుతారు. గవర్నరు పని నచ్చకపోతే పదవీకాలం పూర్తి కాకుండానే తొలగించవచ్చును. ఉదాహరణకు 2003 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరుగా నియమించబడి, గవర్నరు పదవిలో కొనసాగుతున్న సూర్జిత్ సింగ్ బర్నాలాను 2-11-2004న తమిళనాడు గవర్నరుగా బదిలీ చేసారు. కేంద్రంలో N.D.A సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియమించబడిన చాలా మంది గవర్నర్లను 22-5-2004న ఏర్పాటైన U.P.A సంకీర్ణ ప్రభుత్వం తొలగించి కొత్త వారిని నియమించింది. 1984లో N.T. రామారావును ముఖ్యమంత్రి పదవినుండి అప్రజాస్వామికంగా తొలగించిన గవర్నర్ రామోల్ పదవికి రాజీనామా చేయక తప్పలేదు.

2) రాజ్యాంగం 156(3) నిబంధన ప్రకారము గవర్నర్ పదవీ కాలం 5 సంవత్సరములు.

3) రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో గవర్నర్ పదవీ ప్రమాణం చేస్తారు.

## 6.3 గవర్నరు – అధికారాలు :

గవర్నరు అధికారాలను 2 రకాలుగా వర్గీకరించవచ్చు.

అవి

1) రాజ్యాంగాధికారాలు

2) విచక్షణాధికారములు.

### 6.3.1 రాజ్యాంగాధికారములు :

రాజ్యాంగాధికారములు అనగా రాజ్యాంగ బద్ధంగా నిర్వహించే అధికారములు, రాజ్యాంగం 163(1) ప్రకారము రాష్ట్ర గవర్నరు విధుల నిర్వహణలో సూచనలు, సలహాలు అందించటానికి ముఖ్యమంత్రి నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది. ' రాజ్యాంగం నిర్దేశించిన విచక్షణాధికారాల నిర్వహణలో మాత్రం మంత్రిమండలి సూచనలు, సలహాలు పాటించనవసరంలేదు. కనుక రాజ్యాంగం ప్రకారం మంత్రి మండలి సూచనలు, సలహాపై నిర్వహించే అధికారాలేమిటి? రాజ్యాంగాధికారాల నిర్వహణలో గవర్నరు అధికారాలు నామమాత్రమైనవి.

అవి మంత్రి మండలి నిర్ణయాలే తప్ప గవర్నరు స్వంత నిర్ణయాలు కావని గుర్తుంచుకోవాలి. గవర్నరు రాజ్యాంగాధికారాలను 4 రకాలుగా విభజింప వచ్చును.

అవి,

i. కార్యనిర్వాహక అధికారములు (Executive Powers)
ii. శాసన అధికారములు (Legislative Powers)
iii. ఆర్థిక అధికారములు (Financial Powrs)
iv. న్యాయాధికారములు (Judicial Powers)

### i. కార్యనిర్వాహక అధికారములు :

1. రాజ్యాంగం 154(1) ప్రకారము రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారములను గవర్నరు నిర్వహిస్తారు.
2. 164(1) నిబంధన ప్రకారము గవర్నరు ముందుగా ముఖ్యమంత్రిని నియమించును.
3. ముఖ్యమంత్రి నియామకం జరిగిన తర్వాత ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులతో ప్రమాణము చేయించును.
4. గవర్నరుకు, ముఖ్యమంత్రిని, ఇతర మంత్రులను మంత్రి పదవులనుండి తొలగించే అధికారము కలదు.
5. గవర్నరు. రాష్ట్ర హైకోర్టుకు న్యాయమూర్తులుగా నియమించబడే వారి పేర్లను రాష్ట్రపతికి సిఫారసు చేయును.
6. రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి జిల్లా జడ్జీలను నియమించును.
7. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషను, ఛైర్మన్ మరియు ఇతర సభ్యులను నియమించును.
8. రాష్ట్ర ప్రభుత్వ న్యాయసలహాదారును నియమించును.
9. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు వైస్-ఛాన్సలర్లను నియమించును.
10. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్గా పనిచేయును.

పైన పేర్కొన్న కార్యనిర్వాహక అధికారాల నిర్వహణలో, ముఖ్యమంత్రి నియామకం, తొలగింపు విషయంలో విస్తు మిగిలిన అధికారాల విషయంలో ముఖ్యమంత్రి మరియు ప్రతిబంధను చేసిన వారిని కాలకూ ప్రకారమే పనిచేస్తారు. వైస్ ఛాన్స నియానుకం విషయంలో మాత్రం అప్పుడప్పుడూ ముఖ్యమంత్రి సిఫారసు చేసిన వారిని కాకుండా తనకు నచ్చినవారిని నియమించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

### ii. శాసన అధికారాలు :

రాష్ట్ర గవర్నరు. శాసననిర్మాణ ప్రక్రియలో చాలా ముఖ్యమైన భూమికను నిర్వహిస్తాడు. రాష్ట్ర శాసనసభలో కవు అంతర్భాగం. రాష్ట్ర శాసనసభ ద్విసభావిధానం కలిగి ఉన్నప్పుడు అది గవర్నరు, విధాన పరిషత్ మరియు విధానసభలను కలిగి ఉంటుంది. ఏక సభావిధానంగా ఉంటే అది గవర్నరు మరియు విధాన సభలతో కూడి ఉన్నాయి.

1. రాజ్యాంగం 174(1) ప్రకారం రాష్ట్ర గవర్నరుకు, విధానసభను (Assembly) మరియు విధాన పరిషత్తును (Legislative council ) సమావేశపరిచే (To Summon) మరియు దీర్ఘకాలం వాయిదా (To Prorogue) వేసే అధికారం కలదు.

2. విధాన సభను రద్దుచేసే అధికారం కూడా కలదు. విధానపరిషత్తు శాశ్వతసభ కనుక రద్దుచేసే అధికారంలేదు.
3. సాధారణ ఎన్నికల అనంతరం జరిగే శాసనసభ సమావేశాలను గవర్నరు ప్రారంభిస్తాడు. ఆ సమావేశంలో గవర్నరు ప్రసంగించి నూతన ప్రభుత్వం యొక్క విధానాల గురించి తెలియ చేయును.
4. వార్షిక బడ్జెట్ సమావేశాన్ని గవర్నరు ప్రారంభించును.
5. రాజ్యాంగం 200 నిభంధన ప్రకారము శాసనసభ (ఉభయసభలు) ఆమోదించిన ప్రతీ బిల్లు విధిగా, గవర్నరు ఆమోదం పొందాలి. గవర్నరు ఆమోదం పొందిన తర్వాత మాత్రమే అది చట్టం (ACT) అవుతుంది. గవర్నరుకు పంపిన బిల్లును. ఆయన ఆమోదించవచ్చు, తిరస్కరించవచ్చు. లేదా పునఃపరిశీలనకై పంపించవచ్చు లేదా భారత రాష్ట్రపతి పరిశీలనకై రిజర్వ్ చేయవచ్చును.
6. బిల్లును రాష్ట్ర గవర్నరు, శాసనసభ పునఃపరిశీలనకై కొన్ని సూచనలతో కూడిన సందేశాన్ని జతపరచి పంపినపుడు, దానిని, శాసనసభ సమీక్షించి, 2వ సారి బిల్లును ఆమోదించి పంపినపుడు, గవర్నరు బిల్లును తప్పక ఆమోదించాలి. తిరస్కరించ వీలులేదు.
7. రాజ్యాంగం 213(1) ప్రకారం, శాసనసభ సమావేశాలు వాయిదా పడినపుడు, రాష్ట్రమంత్రివర్గం, అత్యవసర పరిపాలన విధుల నిర్వహణ కొరకు అవసరమని భావించిన ఎడల అందుకు అనుగుణంగా గవర్నరు ఆర్డినెన్సు జారీ చేయవచ్చు. ఈ ఆర్డినెన్సుల చట్టబద్ధతను దేశంలోని ఏ న్యాయస్థానంలోను, ఏ కారణంపైనా సవాలు చేయరాదు.
8. గవర్నరు ద్వారా జారీచేయబడిన ఆర్డినెన్సు, శాసనసభ సమావేశమైన 6 వారాలలోపు సభామోదం పొందాలి. లేని ఎడల ఆర్డినెన్సు రద్దు అవుతుంది.
9. రాజ్యాంగం 333(1) ప్రకారం, ఆంగ్లో-ఇండియన్లకు రాష్ట్ర శాసనసభలో తగినంత ప్రాతినిధ్యం లేదని భావిస్తే, వారినుంచి ఒకరిని శాసనసభకు నియమించవచ్చును.
10. రాజ్యాంగం 171(5) నిబంధన ప్రకారం, సాహిత్యము, విజ్ఞాన శాస్త్రం, కళలు సహకారోద్యమం, సంఘసేవలో లబ్ధప్రతిష్ఠులైన కొంతమందిని గవర్నరు, విధాన పరిషత్కు నామినేట్ చేయవచ్చును.

### iii. ఆర్థిక అధికారములు :

1. రాష్ట్ర ఆర్థికమంత్రి, ఆర్థిక బిల్లును (Money Bill) గవర్నరు అనుమతితో శాసనసభలో ప్రవేశపెట్టాలి.
2. రాష్ట్ర సంఘటిత నిధులనుండి చేసే ఖర్చులకు సంబంధించిన బిల్లులను గవర్నరు సిఫారసుతో మాత్రమే శాసనసభ పరిశీలిస్తుంది.
3. రాష్ట్రంలో అనుకోకుండా ఎదురయ్యే విపత్కర సంక్షోభాలను ఎదుర్కోవటానికి రాష్ట్ర ప్రభుత్వం చేసే ఖర్చుల కోసం రాష్ట్ర : గవర్నరు ఆధీనంలో రాష్ట్ర సంకీర్ణనిధి (Contingency Fund) ఉంటుంది.

### iv న్యాయాధికారములు :

1. రాజ్యాంగం 161 వ నిబంధన ప్రకారం, న్యాయస్థానం విధించిన శిక్షలపై నేరస్థులు పెట్టుకొన్న విజ్ఞాపనలపై గవర్నరు. పరిశీలన జరిపి, నేరస్తులకు క్షమాభిక్ష పెట్టవచ్చు, లేదా శిక్షాకాలాన్ని తగ్గించవచ్చు. కోర్టు విధించిన శిక్షను వేరే శిక్షగా మార్చవచ్చు, శిక్షను తాత్కాలికంగా వాయిదా వేయవచ్చు. అనేకరకాల శిక్షలను ఒకే శిక్షగా మార్చవచ్చు.
2. రాజ్యాంగం 217(1) ప్రకారం, రాష్ట్రపతి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను నియమించే ముందు గవర్నరు సలహా కోరతారు.
3. రాజ్యాంగం 233 (1) ప్రకారం గవర్నరు, రాష్ట్ర హైకోర్టును సంప్రదించి జిల్లాజడ్జీల నియామకం, పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేస్తారు.

## 6.3.2 విచక్షణాధికారములు :

రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం సలహా ప్రకారం నిర్వహించే అధికారాలను రాజ్యాంగాధికారములు అంటారు, వారి సలహాతో ప్రమేయం లేకుండా తాను వ్యక్తిగతంగా, విచక్షణతో తీసుకొనే నిర్ణయాలను విచక్షణాధికారములు అంటారు.

రాజ్యాంగం 163(1) నిబంధన గవర్నరుకు విచక్షణాధికారాలను ఇచ్చింది. గవర్నరు విచక్షణాధికారముల నిర్వహణలో అప్పుడప్పుడూ వివాదాలు, విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. గవర్నరు విచక్షణాధికారములకు అవకాశమున్న అంశాలేమిటి?

అవి

a) ముఖ్యమంత్రి నియామకం
b) ముఖ్యమంత్రి తొలగింపు మరియు మంత్రిమండలి రద్దు
c) 356(1) ప్రకారం రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధింపు
d) రాష్ట్ర అసెంబ్లీని రద్దు పరచుట

## ముఖ్యమంత్రి నియామకము :

రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఏదో ఒక రాజకీయపార్టీకి సంపూర్ణమైన మెజారిటీ లభించినప్పుడు, గవర్నరు ఆ పార్టీ ఎన్నుకొన్న శాసనసభాపక్ష నాయకుని ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆహ్వానిస్తాడు. ఇక్కడ ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండదు. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోతేనే సమస్య ఉత్పన్నమౌతుంది. ఇక్కడ గవర్నరు విచక్షణకు అవకాశం ఏర్పడుతుంది. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో జరిగిన ముఖ్యమంత్రి నియామకం, గవర్నరు విచక్షణాధికారానికి సంబంధించి ఒక సాంప్రదాయాన్ని నెలకొల్పింది.

1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి జరిగిన ఎన్నికలలో అటు కాంగ్రెస్ పార్టీకి కాని, ఇటు టంగుటూరి ప్రకాశం పంతులు నేతృత్వంలోని సంకీర్ణ కూటమికి కాని సంపూర్ణమెజారిటీ బాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరిని ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆహ్వానించాలి? రాజ్యాంగంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ఎలాంటి నిర్ణయం తీసుకోవాలి అనేది తెలియచేయలేదు. అప్పట్లో ఆ రాష్ట్రానికి గవర్నరు శ్రీప్రకాష్, గవర్నరు శ్రీప్రకాష్ కాంగ్రెసు పార్టీ శాసనసభా పక్షనాయకుడైన చక్రవర్తుల రాజగోపాలాచారిని ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆహ్వానించాడు.

ఏ పార్టీకీ, సంపూర్ణ మెజారిటీ రాకపోతే, ఏకైక పెద్ద పార్టీని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని కోరవచ్చును అంటూ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నాడు. శ్రీప్రకాష్ అప్పటినుండి ఈ సాంప్రదాయాన్ని, శ్రీప్రకాష్ డాక్ట్రిన్ లేదా శ్రీప్రకాష్ ఫార్ములాగా పిలవడం, పాటించడం మొదలైనది. అంటే ఏ పార్టీకి ఎన్నికలలో స్పష్టమైన మెజారిటీ లభించనపుడు ఏకైక పెద్ద పార్టీకి (Single Largest, Party) ముందుగా ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలి. అయితే ఈ సాంప్రదాయాన్ని ఆ తర్వాత కొన్ని సందర్భాలలో పాటించడం, కొన్ని సందర్భాలలో ఉల్లంఘించటం కూడా జరిగింది. ఈ రెండు సందర్భాలలోను గవర్నర్ల నిర్ణయాలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా జరిగినవేనని విమర్శకులంటారు.

## ముఖ్యమంత్రి తొలగింపు :

ముఖ్యమంత్రిని నియమించే అధికారం మరియు తొలగించే అధికారం గవర్నరుకే ఉంది అనే విషయం మరువకూడదు. ఈ రెండూ గవర్నరు విచక్షణాధికారం పరిధిలోనికే వస్తాయి. అయితే ఈ నిర్ణయాలు ఒక్కో సారి వివాదాస్పదంగా మారుతున్నాయి. భారతావనిలో త్యాగాలకు, విలువలకు, సిద్ధాంతాలకు, ప్రజాసేవకు పేరుగాంచిన రాజకీయతరం కాలం పోయింది, ప్రస్తుత తరం సంపాదనే లక్ష్యంగా రాజకీయాలలోనికి ప్రవేశిస్తున్నారు. ముఠాకొట్లాటలు, పార్టీ ఫిరాయింపులు, వెన్నుపోట్లు రాజకీయాల విలువలను దిగజారుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో గవర్నరు పాత్ర మందు నుయ్యి. వెనక గొయ్యిలా తయారయ్యింది. అధికార పార్టీలో ముఖ్యమంత్రి నాయకత్వానికి అసమ్మతి వైరస్ సోకి, పార్టీలో వివాదం తలెత్తి, ముఖ్యమంత్రికి మెజారిటీ లేదని వార్తలు వస్తే గవర్నరు ఏమి చెయ్యాలి ? దీనికి రాజ్యాంగంలో ఉన్న పరిష్కారమేమిటి ?

నిజానికి పైన చెప్పిన రాజకీయ సమస్యకు రాజ్యాంగంలో ఎలాంటి పరిష్కారమూ లేదు. సమయానుకూలంగా గవర్నరు. తన విచక్షణను ఉపయోగించి మంచి నిర్ణయం తీసుకోవాలి. కొన్ని కొన్ని రాష్ట్రాలలో గవర్నర్లు కొనినతీసుకొన్న కొన్ని నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి.

సాధారణంగా ఏ గవర్నరు కావాలని ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలద్వారా ఎన్నికైన, అధికారపార్టీ ఎన్నుకొన్న ముఖ్యమంత్రిని స తనంతట తానుగా తొలగించి వివాదాన్ని సృష్టించుకోడు. అధికార పార్టీలో విభేదాలు వచ్చి అసమ్మతి లేదా పార్టీ ఫిరాయింపుల వలన, ప్రభుత్వం మైనారిటీలో పడినపుడు మాత్రమే గవర్నరు. ముఖ్యమంత్రిని తొలగించే అంశానికి అవకాశం ఏర్పడుతుంది.

అసమ్మతి కార్యకలాపాల వలన లేదా పార్టీ ఫిరాయింపుల వలన ముఖ్యమంత్రికి మెజారిటీ లేదు అనే విషయ తెలుసుకోవటం ఎలా? ఈ అంశానికి సంబంధించి గవర్నర్ల నిర్ణయాలు వేరువేరుగా ఉంటున్నాయి. పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి మెజారిటీ ఉందా లేదా అనే వాస్తవం వివాదాలకు అతీతంగా నిరూపణ కావాలి అంటే అది దిగువ సభలో బలపరీక్ష ద్వారా నిరూపిస్తే ఏ సమస్యా ఉండదు. కాని కొన్ని సందర్భాలలో అలా జరగటంలేదు. అసమ్మతి నాయకుడో, లేదా పార్టీ ఫిరాయింపులకు నాయకత్వం వహించే వ్యక్తి, గవర్నరుకు ముఖ్యమంత్రి పై ఫిర్యాదు చేసి, ఒక సంతకాల విజ్ఞాపన పత్రాన్ని సమర్పించిన వెంటనే, గవర్నరు ఆ విషయాన్ని నిర్ధారించుకోకుండానే ముఖ్యమంత్రిని రాజీనామా చేయమని కోరటం. లేదా ముఖ్యమంత్రిని పదవినుండి డిస్మిస్ చేయటం జరుగుచున్నది. ఇది చాలా అన్యాయం, దుస్సాంప్రదాయం, అప్రజాస్వామికం.

ఇక్కడే వివాదాలు తలెత్తుతున్నాయి. అందువలన ముఖ్యమంత్రిని తొలగించే విషయంలో గవర్నర్లు ఈ మధ్య వారిలో ఈ దిగువ పేర్కొన్న పద్ధతిలో ఏదో ఒక పద్ధతిని అనుసరిస్తూ ముఖ్యమంత్రికి మెజారిటీ ఉందా లేదా అనే విషయాన్ని వ్యి వస్తున్నారు. ఆ పద్ధతులు ఏమనగా

1. జాబితా పద్ధతి (List System)
2. హాజరు పద్ధతి (Parade or Role Call System)
3. జాబితా నిరూపణ పద్ధతి (List Verification System)

**జాబితా పద్ధతి:**

ఈ పద్ధతి ప్రకారం గవర్నరు అసమ్మతివర్గం నాయకుడు లేదా పార్టీ ఫిరాయింపుదారుల నాయకుడు సమర్పించిన జాబితాలోని సభ్యుల సంతకాలను ప్రత్యక్షంగా నిరూపణ చేయకుండానే, ముఖ్యమంత్రికి మెజారిటీ లేదని భావించి, ముఖ్యమంత్రిని శాసనసభలో బలనిరూపణ చేసుకోమని కోరకుండా, అతని ప్రభుత్వాన్ని రద్దుచేసి ముఖ్యమంత్రికి వ్యతిరేక వర్గం ఎన్నుకొన్న నాయకుని ముఖ్యమంత్రిగా నియమించటం జరుగుతోంది.

ఉదాహరణకు 1984 ఆగష్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నరుగా పని చేస్తున్న రాష్రల్, ముఖ్యమంత్రి శ్రీ.N. T. రామారావుకి వ్యతిరేకంగా మంత్రి మండలి సభ్యుడైన నాదెండ్ల భాస్కరరావు చేసిన ఫిర్యాదుపై స్పందించి, భాస్కరరావు సమర్పించిన జాబితాను పరిగణనలోనికి తీసుకుని వెంటనే N.T రామారావును 16-8-1984న ముఖ్యమంత్రి పదివి నుండి డిస్మిస్ చేసి, నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియమించారు. గవర్నరు రామ్లాల్, N.T రామారావును మెజారిటీ నిరూపించుకోమని కోరకపోవటం విడ్డూరం, 24గంటలలో తన మెజారిటీని నిరూపించుకుంటానని N.T రామారావు ఎంత ప్రాధేయపడినా గవర్నరు. వివలేదు. అయితే ఆ తర్వాత తన అప్రజాస్వామిక తొందరపాటు నిర్ణయానికి తగిన మూల్యం చెల్లించుకున్నాడు.

**హాజరు పద్ధతి:**

గవర్నరు రామాల్ తీసుకున్న అప్రజాస్వామిక నిర్ణయాన్ని తిప్పికొట్టడానికి, ప్రజానాయకుడు: N.T రామారావు నిశ్చయించుకున్నాడు. తనకు మెజారిటీ ఉన్నప్పటికీ, రామాబ్, నాదెండ్ల భాస్కరరావులు కుట్రవల్ల తానెలా పదవి కోల్పోయింది కేంద్రప్రభుత్వానికీ మరియు లోకానికీ తెలియచెప్పటానికి, తనను సమర్థించే 160 మంది M.L. A. లతో రాజభవన్ నుండి రాష్ట్రపతి భవన్కు వెళ్ళి, రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ ముందు తన మద్ధతుదారులను హాజరు పరిచి బలప్రదర్శన నిర్వహించాడు. ఆ ప్రదర్శనలో మెజారిటీ సభ్యులను స్వయంగా పరిశీలించిన రాష్ట్రపతి జైల్ సింగ్. NT రామారావుకే మెజారిటీ ఉందని సంతృప్తి చెంది, వెంటనే ప్రధాని ఇందిరాగాంధీతో చర్చించి, N.T రామారావును తిరిగి ముఖ్యమంత్రిగా నియమించమని సూచించటం జరిగింది. తత్ఫలితంగా N.T రామారావు సెప్టెంబరు 16, 1984న (అంటే పదవి పోగొట్టుకున్న నెలరోజులు. తర్వాత) తిరిగి ముఖ్యమంత్రిగా నియమించబడ్డాడు.

**జాబితా నిరూపణ పద్ధతి :**

ఇ అనుసరించడానికి అవకాశం ఏర్పడిన సందర్భం కూడా ఆంధ్రప్రదేశ్ మరియు తెలుగు దేశం హయం లో జరగడం విశేషం. 1995లో ఆంధ్రప్రదేశ్ లో N.T రామారావు ముఖ్యమంత్రి. రామారావు 2 వ భార్య లక్ష్మీపార్వతికి, చంద్ర బాబు నాయుడు మధ్య పార్టీలో ఆధిపత్యపోరు ప్రారంభమై, చివరకు తెలుగుదేశం పార్టీ చీలికకు దారి తీసింది. అసమ్మతి వర్గానికి నాయకుడైన చంద్రబాబు నాయుడు తనకు మామ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ముఖ్యమంత్రి N. T రామారావుపైనే తిరుగుబాటు ప్రకటించాడు. రామారావుకు మెజారిటీ లేదని తనకే మెజారిటీ ఉందని గవర్నరు క్రిష్ణకాంతకు ఒక జాబితా సమర్పించాడు. ఆ జాబితాలోని పేర్లు, సంతకాలు సరైనవో, కాదో సరిచూడమని 1 గవర్నరు, అసెంబ్లీ స్పీకర్ యనమలరామకృష్ణుడిని ఆదేశించాడు. జాబితాను పరిశీలించిన స్పీకర్ సంతకాలన్ని సరైనవేనని రామారావు తన మెజారిటీని నిరూపించకోలేక రాజీనామా సమర్పిస్తూ, అసెంబ్లీని రద్దుచేసి, తాజాగా ఎన్నికలు నిర్వహించమని తరువాత గవర్నరు N.T రామారావును మెజారిటీ నిరూపించుకోమని కొంత గడువు కూడా ఇచ్చాడు.

అయితే కోరాడు. గవర్నిమ రాజీనామా ఆమోదించాడు కాని, అసెంబ్లీని రద్దుచేయలేదు ఎన్నికలు జరిపించలేదు. ఆ తర్వాత గవర్నరు చంద్రబాబు నాయుడిని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని కోరాడు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టి -మంత్రి మండలి ఏర్పాటుచేసి కొద్దిరోజులలోనే. అసెంబ్లీలో బలపరీక్ష నెగ్గి ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఈ విధముగా జాబితా నిరూపణ పద్ధతి ద్వారా గవర్నరు, ముఖ్యమంత్రిని తొలగించడం జరుగుతుంది.

**356వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి పాలన విధింపు :**

గవర్నరు కేంద్రానికి రాష్ట్రానికి మధ్య సంధానకర్తగా పనిచేయాలి. ఒక వేళ రాష్ట్రంలో అధికార పార్టీలో విభేదాలు ఏర్పడి, ప్రభుత్వం మైనారిటీలో పడి రాజ్యాంగ సంక్షోభం ఏర్పడితే, ఆ విషయాన్ని తెలియ పరుస్తూ గవర్నరు కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదిక పంపాలి. ఆ నివేదిక ఆధారంగా అనివార్యము అని భావిస్తే, కేంద్రం 356(1) నిబంధన ప్రకారం రాష్ట్రమంత్రి వర్గాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలనను విధిస్తుంది. రాష్ట్రపతిపాలనను గవర్నరు, ఆయన సలహాదారులు నిర్వహిస్తారు. అయితే రాష్ట్రపతిపాలన విధింపుపై గవర్నర్ల నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి.

**రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేయుట:**

రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత గవర్నరు రాష్ట్ర అసంబ్లీని రద్దు చేయమని సిఫారసు చేయవచ్చు. కొన్ని రాష్ట్రాలలో అసంబ్లీని రద్దుచేసి ఎన్నికలు నిర్వహించారు. కొన్నిరాష్ట్రాలలో మాత్రం అసెంబ్లీని రద్దుచేయకుండా సుప్తచేతనావస్థలో ఉంచి, పరిస్థితి చక్కబడిన తర్వాత తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేసారు. 1972లో ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకాంధ్ర ఉద్యమం ప్రారంభమై తీవ్రరూపం దాల్చింది.

పరిస్థితిని చక్కదిద్దటానికి రాష్ట్రంలో 18-01-1973న రాష్ట్రపతి పాలన విధించారు. అయితే అసెంబ్లీని రద్దుచేయలేదు. 1973లో పరిస్థితి చక్కబడిన తర్వాత 10-12-1973న జలగం వెంగళరావు ముఖ్యంత్రిగా మంత్రి మండలి ఏర్పడింది. ఇటీవల బీహార్లో 7-05-2005న రాష్ట్రపతి పాలన విధించి, 23-05-2005న అసెంబ్లీని రద్దుచేసారు.

## 6.4 సర్కారియా కమిషన్ సిఫారసులు :

గవర్నర్ల పని తీరుపై దేశంలోని రాజకీయ వర్గాలలో సదాభిప్రాయం లేదు. గవర్నర్లు కేంద్రప్రభుత్వ ఏజెంట్లుగా పని చేస్తున్నారని తీవ్రవిమర్శలు బయలు దేరాయి. గవర్నర్ల పనితీరును చక్కదిద్దటానికి అప్పుడప్పుడు కొన్ని సదస్సులు, కమిటీలు ఏర్పాటు చేయటం, అవి కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించటం జరుగుతూనే వుంది.

అయినప్పటికీ గవర్నర్ల పనితీరులో మాత్రం ఆశించిన మేరకు మార్పురావటంలేదు. 1983 మార్చినెలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, రంజిత్సింగ్ సర్కారియాతో ఒక కమిషన్ను ఏర్పాటు చేసింది.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలను సమీక్షించి అర్థవంతమైన సిఫారసులను చేయవలసిందిగా కమిషన్ ను కోరటం జరిగింది, సర్కారియా దేశంలో పర్యటించి కేంద్ర రాష్ట్ర సంబంధాలపై ఒక నివేదికను కూడా కేంద్రానికి సమర్పించాడు. గవర్నరు పదవికి సంబంధించి కమిషన్ చేసిన సిఫారసులలో ముఖ్యమైనవి:

### 6.4.1 గవర్నరుగా నియమించబడే వ్యక్తికి ఉండవలసిన అర్హతలు :

1) రాజకీయ రంగానికి అతీతంగా ఉండాలి. సామాజిక సేవలో పాల్గొని ప్రసిద్ధి చెంది ఉండాలి.
2) సంబంధిత రాష్ట్రానికి చెందకూడదు.
3) గవర్నరును నియమించేముందు సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించుట శ్రేయస్కరము.
4) బలమైన కారణం ఉంటే తప్ప గవర్నరు పదవీకాలాన్ని తగ్గించరాదు.

### 6.4.2 ముఖ్యమంత్రి నియామకానికి, తొలగింపుకు సంబంధించినవి :

1) శాసనసభలో మెజారిటీ పార్టీ నాయకుని ముఖ్యమంత్రిగా నియమించాలి.
2) ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించనప్పుడు,ఏకైక పెద్దపార్టీకి, ఆ తర్వాత సంకీర్ణానికి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలి.
3) శాసనసభలో మెజారిటీ ఉన్న ముఖ్యమంత్రిని ఎట్టి పరిస్థితిలోను పదవి నుంచి తొలగించరాదు.
4) ముఖ్యమంత్రికి మెజారిటీ ఉందా? లేదా? అనేది శాసనసభలోనే తేలాలి. అవసరమైతే బలనిరూపణకు తగిన సమయం ఇవ్వాలి.

### 6.5 బొమ్మైకేసు సుప్రీమ్ కోర్టు తీర్పు :

1994లో కేంద్ర ప్రభుత్వం VS బొమ్మై కేసులో సుప్రీంకోర్టు 356 నిబంధన ప్రకారం రాష్ట్రపతి పాలన విధింపుపై ఇచ్చిన తీర్పులోని వివరాలు,

1. న్యాయస్థానానికి రాష్ట్రపతి పాలనను సమీక్షచేసే అధికారం కలదు.
2. రాష్ట్రపతి, రాష్ట్ర పరిపాలనను చక్కదిద్దే చర్యలు, రాష్ట్రపతి పాలన విధింపు తీర్మానాన్ని పార్లమెంటు ఆమోదించిన తర్వాతనే చేపట్టాలి.
3. పార్లమెంటు రాష్ట్రపతి పాలన విధింపును ఆమోదించిన తర్వాత మాత్రమే రాష్ట్ర అసెంబ్లీని రద్దుపరచాలి.
4. రాష్ట్రపతి పాలన విధింపు చెల్లదని కోర్టు భావిస్తే పార్లమెంటు ఆమోదం లభించినప్పటికీ, కోర్టుకు యధాతథస్థితిని ఏర్పాటు చేసే అధికారం కలదు. రద్దయిన మంత్రి మండలిని, అసెంబ్లీని పునరుద్ధరిస్తుంది.

### 6.6 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నర్లుగా పనిచేసినవారి జాబితా :

| వరుస నెం : | పేరు | From Year | To |
|---|---|---|---|
| 1 | సర్వశ్రీ సి.యం.త్రివేది | 1956 | 1957 |
| 2 | సర్వశ్రీ భీమ్ సేన్ సచార్ | 1957 | 1962 |
| 3 | సర్వశ్రీ జనరల్ యస్.యమ్. నగేష్ | 1962 | 1964 |
| 4 | సర్వశ్రీ పట్టం, ధాను పిళ్ళై | 1964 | 1968 |
| 5 | సర్వశ్రీ ఖండూభాయి దేశాయ్ | 1968 | 1975 |
| 6 | సర్వశ్రీ జస్టిస్ యస్. ఓబులరెడ్డి | 1975 | 1976 (Incharge) |
| 7 | సర్వశ్రీ మోహన్ లాల్ సుఖాడియా | 1976(Jan To June) Incharge | |
| 8 | సర్వశ్రీ ఆర్. డి. భండారి | 1976 | 1977 |
| 9 | సర్వశ్రీ జస్టీస్, బి.డి. దివాన్ | 1977 | (Incharge) |
| 10 | శ్రీమతి శారదా ముఖర్జీ | 1977 | 1978 |

| | | | |
|---|---|---|---|
| 11 | సర్వశ్రీ కె.పి. అబ్రహాం | 1978 | 1983 |
| 12 | సర్వశ్రీ రామాల్ | 1983 | 1984 |
| 13 | సర్వశ్రీ డా ॥ శంకర్ దయాళ్ శర్మ | 1984 | 1985 |
| 14 | శ్రీమతి కుముద్ బిన్ జోషి | 1985 | 1990 |
| 15 | సర్వశ్రీ కె. కృష్ణకాంత్ | 1990 | 1997 |
| 16 | సర్వశ్రీ జి. రామానుజం | 1997 (August to Nov, Incharge) | |
| 17 | సర్వశ్రీ సి. రంగరాజన్ | 1997 | 2003 |
| 18 | సర్వశ్రీ సూర్జిత్ సింగ్ బర్నాలా | 2003 | 2004 |
| 19 | సర్వశ్రీ సుశీల్ కుమార్ షిండే | 2004 | 2006 |
| 20 | రామేశ్వర్ ఠాకూర్ | 2006 | 2007 |
| 21 | నారాయణ్ దత్ తివారి | 2007 | 2009 |
| 22 | ఈ. స్. ల. నరసింహన్ | 2009 | 2019 |
| 23 | బిశ్వభూషణ్ హరిచందన్ | 2019 | until |

## 6.7 సారాంశము :

గవర్నరు రాష్ట్రానికి రాజ్యాంగాధినేత. నామమాత్రపు కార్యనిర్వాహక అధికారి. ముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి వాస్తవ కార్యనిర్వాహక అధికారములు నిర్వహించును. ముఖమంత్రిని, ఇతర మంత్రులను నియమించే అధికారము, తొలగించే అధికారము గవర్నరుకు కలదు. గవర్నరుకు రాజ్యాంగాధికారములు విచక్షణాధికారములు కలవు. గవర్నర్ల నిర్ణయాలు అప్పుడప్పుడు వివాదాస్పదంగా మారుతున్నాయి. గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా పనిచేస్తునారని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం ఆదేశం మేరకు రద్దుచేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. గవర్నర్ల పనితీరును చక్కదిద్దటానికి సర్కారియా కమిషన్ అమూల్యమైన సలహాలను నివేదికలో పేర్కొన్నది. గవర్నర్లు రాజకీయాలకు అతీతంగా పని చేస్తే మంచి పేరు తెచ్చుకోగలుగుతారు.

## 6.8 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. రాష్ట్ర గవర్నరు అధికారములను వివరింపుము?
2. రాష్ట్ర గవర్నరు పాత్రను విమర్శనాత్మకంగా తెలియచేయుము
3. గవర్నరు నియామకానికి సంబంధించిన అర్హతలు ఏమిటి?
4. గవర్నరు విచక్షణాధికారములను వివరింపుము
5. సర్కారియా కమిషన్ గవర్నరుకు సంబంధించి తెలియచేసిన సూచనలు ఏమి?

## 6.9 ఉపయుక్త గ్రంథాలు :

Text of the Indian Constitution

Dr. Durga Das Basu : Introduction to the Constitution of India

G.Ram Reddy & B.A.V. Sharma : Government and Politics of Andhra Pradesh.

Prof: A.Prasanna Kumar, K. Ravi., Lingamurthy : Government and Politics in Andhra Pradesh.

S.R. Maheswari : భారతీయ పాలనా శాస్త్రము

K. Pandu Rangam., Dr. V. Krishna Rao Acharya : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - రాజకీయాలు. Edited by Prof. K.R.

**డా॥ఎ. వెంకటరావు**

# పాఠం-7
# ముఖ్యమంత్రి మరియు మంత్రుల మండలి అధికారాలు మరియు విధులు

**లక్ష్యము :**

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో మంత్రిమండలి రాజకీయ అధికారానికి కేంద్ర స్థానంగా చెప్పవచ్చును. అటు దేశ పరిపాలనను నిర్వహించటానికి కేంద్ర మంత్రిమండలిని, ఇటు రాష్ట్ర పరిపాలనను నిర్వహించటానికి రాష్ట్ర మంత్రి మండలిని భారత రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేసారు. రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర మంత్రి మండలికి సంబంధించిన వివిధ అంశాలను తెలియ చేయటమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


7.1 పరిచయం

7.2 మంత్రిమండలి- వర్గీకరణ

7.3 మంత్రిమండలి- పదవీకాలం – జీతభత్యాలు

7.4 మంత్రిమండలి నిర్మాణం

7.5 ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నిర్మాణంలో పరిగణనలోనికి తీసుకొనే అంశాలు

7.5.1 పెద్ద మనుషుల ఒప్పందం

7.5.2 ప్రాంతాలవారీగా ప్రాతినిధ్యం

7.5.3 కులాలవారీగా ప్రాతినిధ్యం

7.5.4 ఇతర అంశాలు

7.6 మంత్రిమండలి - మరికొన్ని ముఖ్య అంశాలు

7.6.1 గవర్నరు పేరిట పరిపాలన

7.6.2 మంత్రి శాసనసభ్యుడై ఉండాలి

7.6.3 మంత్రులు ఉభయ సభలకు బాధ్యులే

7.6.4 సమిష్టి బాధ్యత

7.7 మంత్రిమండలి – విధులు

7.8 రాష్ట్ర ముఖ్యమంత్రి

7.9 ముఖ్యమంత్రి - మంత్రిమండలితో సంబంధాలు

7.10 రాష్ట్ర ముఖ్యమంత్రుల జాబితా

7.11 సారాంశం

7.12 స్వీయ అంచనా ప్రశ్నలు

7.13 ఉపయుక్త గ్రంధాలు


## 7.1 పరిచయం :

పార్లమెంటరీ ప్రజాస్వామ్య, వర్ధకు మాతృక బ్రిటన్ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో వాస్తవిక కార్యనిర్వాహక విధులను నిర్వహించే అతి కీలకమైన భాగమే మంత్రిమండలి. భారతదేశాన్ని బ్రిటీష్ వారు పరిపాలించిన రోజులలో మంత్రిమండలిని ఒక క్రమబద్ధమైన పరిపాలనా భాగంగా అభివృద్ధి పరిచారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశాన్ని పరిపాలించిన కాలంలో 'ప్రెసిడెన్సీ ప్రభుత్వ నిర్వహణ కొరకు గవర్నరుకు సహాయపడేందుకు ఒక సలహా మండలి ఉండేది. దీనినే గవర్నరు కార్యనిర్వాహక మండలి అని పిలిచేవారు. ఈ గవర్నరు కార్యనిర్వాహక మండలి కాలక్రమేపి రాష్ట్ర మంత్రిమండలిగా రూపు చెందింది. 1950లో రచించిన నూతన రాజ్యాంగం ఈ మంత్రి వర్గ నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలకు రాజ్యాంగ బద్ధతను చేకూర్చింది.

విధాన నిర్ణయ కల్పన అధికారం కలిగి ఉండటమే మంత్రిమండలి ప్రత్యేకత. మంత్రి మండలి చేసే విధాన నిర్ణయాలు ప్రకారమే ప్రజా పరిపాలన నిర్వహించబడుతుంది. భారత రాజ్యాంగంలో సమాఖ్య అనే మాట ఎక్కడా ఉపయోగించనప్పటికీ భారతదేశాన్ని సమాఖ్య వ్యవస్థగా అనేక మంది రాజ్యాంగ నిపుణులు పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజ్యాంగం. ద్వారా శాసన, కార్యనిర్వాహక, న్యాయ అధికారాలను విభజించుటయే సమాఖ్య ప్రభుత్వ సారాంశం. (Constitutional Division of Legislative, Executive and Judicial Powers between the centre and states is the essence of Federation) భారతదేశంలో కేంద్రంలోను, రాష్ట్రాలలోను పార్లమెంటరీ తరహా ప్రభుత్వాలను ఏర్పాటు చేసారు. భారత రాజ్యాంగం పరిపాలనా వ్యవస్థలో రెండు అధికార కేంద్రాలను నెలకొల్పింది.

కేంద్రంలో రాష్ట్రపతి దేశాధినేత మరియు నామమాత్రపు కార్యనిర్వాహక అధికారి. ప్రధానమంత్రి ప్రభుత్వాధినేత మరియు వాస్తవ కార్యనిర్వాహక అధికారి, ప్రధానమంత్రి, ఆయన మంత్రిమండలి దేశ పరిపాలన, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన నిర్ణయాలు చేస్తుంది.రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర గవర్నర్ రాష్ట్రాధినేత మరియు నామమాత్రపు కార్యనిర్వాహక అధికారి. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వాధినేత. వాస్తవ కార్యనిర్వాహక అధికారి, రాష్ట్రానికి సంబంధించిన పరిపాలన నిర్వహణ, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన నిర్ణయాలను ముఖ్యమంత్రి ఆయన మంత్రిమండలి తీసుకుంటారు.

భారత రాజ్యాంగం 163(1) నిబంధన ప్రకారం, రాష్ట్ర గవర్నర్ తన విధులను నిర్వహించే క్రమంలో ఆయనకు సూచనలు పలహాలు ఇవ్వటానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది.

భారత రాజ్యాంగం 164 (1 నుండి 5) నిబంధన ప్రకారం రాష్ట్ర గవర్నరు ముందుగా ముఖ్యమంత్రిని నియమించును. ఆ తర్వాత ముఖ్యమంత్రి సిఫారసు చేసిన వారిని మంత్రులుగా నియమించును.

## 7.2 మంత్రిమండలి - వర్గీకరణ :

మంత్రిమండలి నిర్మాణ బాధ్యత పూర్తిగా ముఖ్యమంత్రిదే. రాష్ట్ర ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించటానికి, ఎన్నికలలో ప్రజలకు చేసిన వాగ్దానాలను శీఘ్రగతిని నెరవేర్చటానికి మంచి జట్టు (TEAM) కావాలి. ఈ జట్టునే మంత్రిమండలి అంటారు. ముఖ్యమంత్రికి విశ్వాసంగా ఉంటూ ఎవరైతే సమర్థవంతంగా పనిచేయగలుగుతారని భావిస్తాడో అట్టి వారిని మంత్రులుగా ఎంపిక చేసుకొని మంత్రిమండలిని నిర్మించుకుంటాడు. మంత్రిమండలి నిర్మాణమే భవిష్యత్ ప్రభుత్వం యొక్క పనితీరుకు దర్పణం.

అయితే మంత్రిమండలి సంఖ్య ఎంత ఉండాలి అనేది పెద్ద ప్రశ్న? ఎందుకంటే ఇటీవలి కాలంలో మంత్రిమండలి సంఖ్యను ఒక పద్ధతి లేకుండా విపరీతంగా పెంచేస్తున్నారు. ఎంతో విలువైన ప్రజాధనాన్ని వృధాగా ఖర్చు పెడుతున్నారు. ఇది మంచి సాంప్రదాయం కాదు. నిజం చెప్పాలంటే పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం శాసనసభ్యులు మంత్రుల నిష్పత్తి 10:1 గా ఉంటే అన్ని విధాలగాను సమతూకంతో బాగుంటుందని రాజనీతి పండితుల అభిప్రాయం. అంటే పది మంది శాసనసభ్యులకు ఒక మంత్రి సరిపోతాడు.

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభ్యుల సంఖ్య 294, కనుక మంత్రి మండలి సంఖ్య 30 అయితే బాగుంటుంది. సంజీవరెడ్డి రెండు దఫాలు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు. రెండు దఫాలు కూడా కేవలం 14 మంది మంత్రులతో పరిపాలన నిర్వహించడం విశేషం. ఈ సాంప్రదాయాన్ని తరువాత ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన సంజీవయ్య, బ్రహ్మానందరెడ్డి, పి.వి. నరసింహారావు, జలగం వెంగళరావు, మర్రి చెన్నారెడ్డి వరకు చక్కగా పాటించారు. ఎటొచ్చీ టి. అంజయ్య ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనే మంత్రిమండలి సంఖ్యను అనూహ్యంగా 61కి పెంచేసారు. కొంతమంది విమర్శకులు ఈ మంత్రిమండలిని వ్యంగ్యంగా "అంజయ్య ఏర్ బస్ మినిస్ట్రీ" అనగా పుష్పక విమానం అని వ్యాఖ్యానించారు.

ఈ మధ్య కాలంలో రాష్ట్రానికి B.J.P. సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన కళ్యాణసింగ్ 90 మంది సభ్యులతో మంత్రి మరియు కావు, సర్వత్రా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. మనిషికి మితాహారం ఎంత ఆరోగ్యకరమో, అలాగే మంత్రిమండలి సంఖ్య కూడా పిత నిర్మించి సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇది మాత్రం చాలా విపరీతమైన ధోరణి, ఇటువంటి పోకడలు మంచివి.

మంత్రుల ప్రాధాన్యతను బట్టి మంత్రి మండలిని ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చును.

1. కేబినేట్ మంత్రులు : (CABINET MINISTERS)

2. రాజ్య మంత్రులు : (STATE MINISTERS)
3. ఉప మంత్రులు : (DEPUTY MINISTERS)

వీరు కాకుండా పార్లమెంటరీ కార్యదర్శులు అనే పేరుతో మరో అంచె కూడా ఉంది. (ప్రస్తుతం పార్లమెంటరీ కార్యదర్శులు, నియమించుట లేదు).

### కేబినెట్ మంత్రులు :

మంత్రి మండలిలో కేబినెట్ మంత్రులు అత్యంత శక్తివంతమైన రాజకీయ వర్గమని చెప్పవచ్చును. ప్రభుత్వపరమైన విధాన నిర్ణయాలు చేసే అధికారం కేబినెట్కు ఉంటుంది. సాధారణంగా కేబినెట్ మంత్రుల సంఖ్య పరిమితంగా ఉంటుంది. బాగా సమర్థవంతులైన వారిని మాత్రమే కేబినెట్ మంత్రులుగా నియమించటం జరుగుతుంది. ఆర్థిక, రెవెన్యూ హోమ్ వంటి కీలకమైన మంత్రిత్వ శాఖలను కేబినెట్ మంత్రులకు కేటాయిస్తారు. వీరు అవసరమైతే స్వతంత్రంగా కూడా నిర్ణయాలు తీసుకొనే అధికారం కలిగి ఉంటారు.

### స్టేట్ లేదా రాజ్య మంత్రులు :

తాజ్యమంత్రి ఒక మంత్రిత్వ శాఖను స్వతంత్రంగా నిర్వహించవచ్చును లేదా కేబినిలి మంత్రికి అనుసంధానంగా పనిచేయవచ్చును. ఇతను కేబినెట్ సమావేశాలకు హాజరు కాడు.

### డిప్యూటీ లేదా సహాయ మంత్రి :

ఇతను కేబినెట్ మంత్రికి సహాయకారిగా పని చేస్తాడు. సీనియర్ కేబినెట్ మంత్రి కొంత పనిభారం తగ్గించటానికి సహాయమంత్రిని నియమిస్తారు. ఇతను కూడా కేబినెట్ సమావేశాలకు హాజరు కాడు.

పార్లమెంటరీ కార్యదర్శులు పేరుకు తగ్గట్టుగానే పార్లమెంటరీ కార్యక్రమాల నిర్వహణలో తోడ్పడతారు. పరిపాలన సంస్కరణల సంఘం ఈ పదవులను రద్దు చేయమని కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వీటిని రద్దు చేయలేదు. అయితే 197 నుండి కేంద్ర ప్రభుత్వంలో పార్లమెంటరీ కార్యదర్శులను నియమించలేదు.

### 7.3 మంత్రిమండలి - పదవీ కాలం - జీత భత్యాలు :

రాజ్యాంగం ప్రకారం మంత్రిమండలి గవర్నరుకు సంతృప్తి ఉన్నంత కాలం అధికారంలో కొనసాగుతుంది అని చెప్పినప్పటికీ • మాత్రం, శాసనసభ విశ్వాసం పొందినంత కాలం అధికారంలో ఉంటుంది. పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం మంత్రిమండలి పదవీకాలం దిగువ సభ పదవీ కాలంతో ముడిపడి ఉంటుంది. రాష్ట్ర అసెంబ్లీ పదవీ కాలం 5 సంవత్సరాల కనుక మంత్రిమండలి పదవీ కాలం కూడా 5 సంవత్సరాలుగా చెప్పుకోవచ్చును. ముఖ్యమంత్రి రాజీనామా చేసినప్పుడు మంత్రిమండలి కూడా రాజీనామా చేస్తుంది. మధ్యలో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడి రాష్ట్రపతి పాలన విధిస్తే, అపుడు కూడా మంత్రిమండలి దద్ధవుతుంది. ఆ తర్వాత అసెంబ్లీని మధ్యంతరంగా అంటే 5 సంవత్సరాలు పూర్తికాక మునుపే రద్దు చేస్తే మంత్రిమండలి కూడా రద్ధవుతుంది. రాష్ట్రపతి పాలన విధించకుండా, అసెంబ్లీ ఎన్నికలు జరిపినప్పుడు మాత్రమే మంత్రివర్గం రద్దు కాకుండా, కేర్టేకర్ ప్రభుత్వంగా కొనసాగుతుంది.

### జీత భత్యాలు :

మంత్రుల జీతభత్యాలను రాష్ట్ర శాసనసభ నిర్ణయిస్తూ ఉంటుంది. ప్రస్తుతం మంత్రి జీతం నెలకు రూ. 12,000లు, ఇవికాక అలవెన్సులు, ఉచిత వసతి, కారు, టెలిఫోన్ మొదలైన సౌకర్యాలు ఉంటాయి.

### 7.4 మంత్రి వర్గ నిర్మాణం :

బ్రిటన్ దేశంలోని రాజకీయవేత్తను మీ జీవితాశయం ఏమిటని అడిగితే, కేబినెట్ మంత్రి కావాలనేదే తన జీవితాశయం అని చెబుతాడట. బ్రిటన్లో కేబినెట్ మంత్రి పదవికి ఎంతటి విలువ ఉందో పై వాక్యం తెలియచేస్తుంది. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం రాజకీయ అధికారం కోసం రెండు బలమైన కులాలు తీవ్రంగా పోటీపడుతున్న నేపథ్యంలో మంత్రిమండలి నిర్మాణం ముఖ్యమంత్రికి పెద్ద సవాలుగా పరిణమించింది. ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ పదవులకు ఉన్న విపరీతమైన మోజును దృష్టిలో పెట్టుకొని పరిశీలిస్తే మంత్రిమండలి నిర్మాణం ముఖ్యమంత్రికి ఒక అగ్ని పరీక్ష.

అర్హత ఉన్నా, లేకపోయినా అధికార పార్టీకి చెందిన ప్రతీ శాసనసభ్యుడు మంత్రిపదవి కోరుకునే నేటి తరుణంలో, మంత్రి పదవులు రానివారు ముఠాలు కట్టి అసమ్మతి వర్గంగా ఏర్పడటం, అదిష్టానానికి ఫిర్యాదులు పంపడం, తదితర నిరసన పద్ధతులు సర్వసాధారణంగా తయారయ్యాయి. అందరికీ మంత్రి పదవులు ఇవ్వటం సాధ్యం కాదు కదా! ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ పరిస్థితిని ఒకసారి సమీక్షిద్దాం. భారతదేశంలో రాజకీయాలలో కులం ప్రభావం ప్రధానమైనది అనేది జగమెరిగిన సత్యం. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మినహాయింపు లేనేలేదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో కుల రాజకీయాలు విలయ తాండవం చేస్తున్నాయి. ఇది అన్ని రాజకీయ పార్టీలకు విస్తరించింది. ఆంధ్రప్రదేశ్లో ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. అదేమనగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో విజయం సాధించి, ఎప్పుడు అధికారంలో వచ్చినా. రెడ్డి కులస్తులే ఎక్కువగా ముఖ్యమంత్రులు కాగలుగుతున్నారు. అలాగే ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం అధికారంలోకి వస్తే. కమ్మ కులస్థులు మాత్రమే ముఖ్యమంత్రి పదవిని చేపడుతున్నారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రాష్ట్ర రాజకీయ చరిత్రను సమీక్షిస్తే పై వ్యాఖ్యానంలోని మర్మం ఇట్టే అర్థమౌతుంది.

## 7.5 ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నిర్మాణంలో పరిగణనలోనికి తీసుకునే వివిధ అంశాలు :

- పెద్ద మనుషుల ఒప్పందం.
- ప్రాంతాలవారీగా ప్రాతినిధ్యం
- కులాల వారీగా ప్రాతినిధ్యం
- ఇతర అంశాలు

ఈ పైన పేర్కొన్న అంశాలను వివరంగా పరిశీలించుదాం.

### 7.5.1 పెద్దమనుషుల ఒప్పందం (20-02-1956) :

ఆంధ్రరాష్ట్రానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులకు హైదరాబాదు రాష్ట్రానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయ మధ్య కుదిరిన ఈ ఒప్పందాన్ని, పెద్ద మనుషుల ఒప్పందంగా పిలుస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రాలుగా ఉన్న ఆంధ్రరాష్ట్రంలోని, మాట్లాడే భాష, హైదరాబాదు రాష్ట్రంలోని ప్రజలు మాట్లాడే భాష తెలుగే కనుక, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు చేయబడింది. ఈ ప్రచార ఫలితంగా, ఆంధ్ర మరియు హైదరాబాదు రాష్ట్రాలు ఒకే రాష్ట్రంగా, విశాలాంధ్ర ఆంధ్రప్రదేశ్ తెలుగుభాష మాట్లాడే ప్రజలందరూ ఒకే ఉమ్మడి రాష్ట్రంగా ఏర్పడాలి అనే నినాదం 1955-56 సంవత్సరాలలో అమ్మడి నూతన రాష్ట్రంగా ఏర్పడటానికి, 20-2-1956వ తేదీన ఢిల్లీలో ఒక సమావేశం ఏర్పాటయ్యింది.

ఈ సమావేశంలో, ఒప్పందాన్ని పెద్ద మనుసుల మిమ్నులుకు చెందిన ప్రజులు తకు, తమ రాష్ట్రాల ప్రయోజనాలకు సంబంధించిన వారు. అం పిమ్మట, ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు అనుకూలంగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం అని పిలుస్తారు. ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్న ప్రముఖ రాజకీయ నాయకులు

ఆంధ్ర రాష్ట్రం నుండి :

1) శ్రీ బెజవాడ గోపాలరెడ్డి - ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి

2) శ్రీ నీలం సంజీవ రెడ్డి - ఉప ముఖ్యమంత్రి

3) శ్రీ గౌతు లచ్చన్న - కేబినెట్ మంత్రి

4) శ్రీ అల్లూరి సత్యన్నారాయణ రాజు - ఎ.పి. కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్

**హైదరాబాదు రాష్ట్రం నుండి :**

1) శ్రీ బూర్గుల రామకృష్ణారావు - హైదరాబాదు రాష్ట్ర ముఖ్యమంత్రి

2) శ్రీ కె.వి. రంగా రెడ్డి - కేబినెట్ మంత్రి

3) శ్రీ మర్రి చెన్నారెడ్డి - కేబినెట్ మంత్రి

4) శ్రీ జె.వి. నరసింగరావు - హైదరాబాదు కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్

పెద్ద మనుషుల ఒప్పందంలో అనేక ప్రధానమైన అంశాలు ఉన్నప్పటికీ మంత్రిమండలి నిర్మాణానికి చెందిన అంశాన మీకు వివరించడం జరుగుతుంది.

### మంత్రిమండలి నిర్మాణానికి చెందిన అంశాలు :

1. మంత్రిమండలిలో మంత్రుల నిష్పత్తి, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య 60:40గా ఉండాలి.

2. తెలంగాణా ప్రాంతం నుండి ఒక ముస్లిం తప్పకుండా మంత్రిమండలిలో ఉండాలి.

3. ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతానికి చెందిన వాడైతే, ఉప ముఖ్యమంత్రి తెలంగాణా ప్రాంతం వాడై ఉండాలి. ముఖ్యమం తెలంగాణా ప్రాంతం వాడైతే, ఉపముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతం వాడై ఉండాలి.

4. హెూం, ఆర్థిక, రెవెన్యూ, వాణిజ్యం, పరిశ్రమలు, ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ శాఖలలో కనీసం రెండు శాఖలు తప్పకు తెలంగాణా వారికి కేటాయించాలి.

### 7.5.2 ప్రాంతాలవారీగా ప్రాతినిధ్యం :

మంత్రిమండలిలో, కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు మంత్రి పదవుల పంపిణీ సమతూకంగా ఉండేటట్లు జాగ్రత్త పడాలి. ప్రతిజాల్లాకు తప్పకుండా ఒక మంత్రి పదవి కేటాయించడం సమంజసంగా ఉంటుంది.

### 7.5.3 కులాలవారీగా ప్రాతినిధ్యం :

భారత రాజకీయాలలో ప్రాచీన కాలం నుండి ఈనాటి వరకు కులం ప్రధాన భూమికను నిర్వహిస్తున్నది అనే పరిశీలకుల వ్యాఖ్యానం నూటికి నూరు పాళ్ళు సత్యం. వివిధ రాజకీయ పార్టీల నాయకులు వేదికలెక్కి కులరహిత సమాజాన్ని నిర్మిస్తామని ఎన్ని ఊకదంపుడు ఊపన్యాసాలు చేసినా కులం ప్రభావం రోజు రోజుకూ పెరుగుతున్నదే తప్ప తగ్గటం లేదు. ఎన్నికలలో పార్టీ టిక్కెట్ల కేటాయింపు నుంచి మంత్రి పదవుల కేటాయింపు వరకు కులం ప్రాతిపదిక గానే జరుగుతున్నాయి.

భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రధానమంత్రి పదవిలో, బ్రాహ్మణులు మాత్రమే 5 సంవత్సరాల పూర్తి పదవీ కాలాన్ని పూర్తి చేయగలుగుతున్నారు. బ్రాహ్మణేతరులెవ్వరూ కనీసం మూడు సంవత్సరాలు పదవీ కాలాన్ని పూర్తి చేసిన దాఖలాలు లేవు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ పరిస్థితిని సమీక్షించినట్లైతే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎక్కువగా రెడ్డి కులస్తులే ముఖ్యమంత్రులు కావటం, రెడ్డి కులస్తులకే కీలకమైన మంత్రి పదవులు, అధికార హెూదాలు లభిస్తున్నాయి.

ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం అధికారంలోకి వస్తే కమ్మ కులస్తులు మాత్రమే ముఖ్యమంత్రి పదవిని, కీలకమైన పదవులను, రాజకీయ లబ్ధిని పొందుతున్నారు. మిగిలిన కులాల పరిస్థితి అంతంత మాత్రమే. దేశంలోను, రాష్ట్రంలోను, అధిక శాతం జనాభా కలిగిన వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డు కులాలు, తెగల వారికి అప్రధానమైన ఒకటి, రెండు శాఖలు కేటాయించి బుజ్జగిస్తారు. మంత్రివర్గంలో ప్రధానమైన కులాలకు కనీసం ఒక మంత్రి పదవి లభించేటట్లుగా ప్రతీ ముఖ్యమంత్రి జాగ్రత్త పడుతున్నారు.

### 7.5.4 ఇతర అంశాలు :

అల్ప సంఖ్యాక వర్గాలకు, స్త్రీలకు, యువకులకు, పార్టీలో నమ్మకస్తులకు అవసరాన్ని బట్టి పదవులు కేటాయించబడుతూ.

## 7.6 మంత్రిమండలి - మరికొన్ని అంశాలు :

### 7.6.1 గవర్నరు పేరిట పరిపాలన :

రాజ్యాంగం 166(1) 'ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలు, గవర్నరు పేరు మీద జరుగుతాయి. అయితే వాస్తవంలో గవర్నరు నామమాత్రపు అధికారి మాత్రమే. ప్రజల ద్వారా ఎన్నికైన ప్రభుత్వం అధికారంలో కొనసాగినంత కాలం ఆయనకు పరిపాలనకు సంబంధించి స్వతంత్ర నిర్ణయాలు చేసే వీలు లేదు. విధాన నిర్ణయాలన్నీ మంత్రి

మండలే చేస్తుంది. ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలి పరిపాలన సజావుగా సాగటానికి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటూ, రాష్ట్రంలో శాంతి, భద్రతలను కాపాడుతూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలోకి నడిపించాలి. రాష్ట్ర పరిపాలనకు సంబంధించి మంత్రిమండలి సమిష్టిగా రాష్ట్ర శాసనసభకు బాధ్యత వహిస్తుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక శాఖ, శాసనశాఖకు జవాబుదారీగా ఉంటుంది అనేది చాలా ప్రధానమైన సూత్రం.

### 7.6.2 మంత్రి శాసనసభ్యుడై ఉండాలి :

అధికార పార్టీకి చెంది. శాసనసభలో సభ్యత్వం కలవారికి మాత్రమే మంత్రి పదవి ఇవ్వాలి, అయితే బ్రిటీష్ పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం శాసన సభ్యత్వం లేనివారిని కూడా మంత్రిగా నియమించవచ్చు.

రాజ్యాంగం 164(4) ప్రకారం శాసనసభ్యత్వం లేని వ్యక్తి మంత్రిగా నియమించబడితే, అతను ఆరు నెలలలోపు శాసనసభ సభ్యత్వం పొందాలి. లేనిచో అతని మంత్రి పదవి రద్దు అవుతుంది. 1991 మే నెలలో రాజీవ్ గాంధీ మరణం తర్వాత, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడుగా ఎన్నికైన పి.వి. నరసింహారావు అప్పట్లో పార్లమెంటు ఉభయ సభలలో దేనిలోనూ. కాదు. అయినప్పటికీ ఆయనను ప్రధానిగా నియమించడం జరిగింది. ఆ తర్వాత 6 నెలల నుండి ఎన్నికైన సంగతి మనకు తెలుసు.

### 7.6.3 మంత్రులు ఉభయ సభలకు బాధ్యులే :

శాసనసభలో ఉభయ సభలు ఉన్న చోట, మంత్రి ఏదో ఒక సభలో సభ్యత్వం కలిగి సభలోనే ఓటు వేసే హక్కు ఉంటుంది. తన మంత్రిత్వ శాఖ నిర్వహణకు సంబంధించి, ఉభయ ప్రశ్నలకు, అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ చర్చలలో పాల్గొంటాడు..

### 7.6.4 సమిష్టి బాధ్యత :

ప్రభుత్వ నిర్వహణ, పరిపాలనకు సంబంధించి, మంత్రిమండలి సమిష్టిగా వ్యవహారంలు పరమైన నిర్ణయాలు కేబినెట్ చేసినప్పటికీ, ఆ నిర్ణయాలకు మొత్తం మంత్రిమండలి సభ్యులందరూ ఉత్పన్నమయ్యే తదుపరి పరిణామాలకు అందరూ బాధ్యులే. ఒకవేళ ఏ మంత్రి అయినా ఆ రాజీనామా చేసి అప్పుడు బహిరంగంగా విమర్శించాలి. పదవిలో కొనసాగుతూ విమర్శించ రహస్యంగా ఉంచాలి. అధికారికంగా అనుమతి పొందిన వారు తప్ప, ఇతరులు ఎవ్వరు 1987 ఫిబ్రవరిలో కేబినెట్లో చర్చించిన విషయాలు బహిర్గతం అయ్యాయి అని భావించిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు తాను తప్ప మిగిలిన మంత్రిమండలి సభ్యులందరి చేత రాజీనామా చెయ్యించారు.

శాసనసభలో ప్రతిపక్షం ప్రభుత్వ పనీతీరుపై దాడి చేస్తూ విమర్శ శాస్త్రాలు సంధించినపుడు, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ప్రయత్నించినప్పుడు, మంత్రిమండలి సమిష్టిగా ఆ ప్రయత్నాలను తిప్పి కొట్టాలి. మంత్రిమండలిపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన సందర్భంలో తమ పార్టీ సభ్యులను, సానుభూతి పరులను కూడగట్టుకొని అవిశ్వాస తీర్మానాన్ని ఓడించాలి. తన ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి. ఒకవేళ అవిశ్వాస తీర్మానం నెగ్గితే సమిష్టిగా రాజీనామా చెయ్యాలి.

## 7.7 మంత్రిమండలి అధికారాలు :

1) వాస్తవ కార్యనిర్వాహక అధికారం కలిగినది. రాష్ట్ర పరిపాలన పై నిర్ధం
2) రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్ర పరిపాలనను నిర్వహిస్తుంది. అందుకు సంబంధించిన నియమ నిబంధనలు, విధానాలు, పథకాలను రూపొందించి, ఉద్యోగి బృంద పాలన ద్వారా వాటిని అమలు పరుస్తూ పర్యవేక్షిస్తుంది.
3) రాష్ట్ర పరిపాలనకు అవసరమైన చట్టాలను తయారు చేస్తుంది.
4) శాసనసభ ఆమోదించిన తీర్మానాలను అమలు పరచడం.
5) రాష్ట్ర వార్షిక బడ్జెట్టు ఆర్థిక మంత్రి తయారు చేసి ప్రతీ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపుగా శాసనసభ ద్వారా ఆమోదింప చేయించుట.
6) రాష్ట్ర వార్షిక ప్రణాళికను తయారు చేస్తుంది.
7) దర్యాప్తు సంఘాల నివేదికలను శాసనసభకు నివేదిస్తుంది.
8) రాష్ట్రంలో అత్యున్నత పదవుల నియామకాలకు సంబంధించి గవర్నరుకు సిఫారసు చేయుట.
9) శాసనసభ సమావేశాలు జరగని సమయంలో గవర్నరు చేత అత్యవసర ఉత్తర్వులు (Ordinances) జారీ చేయించులు.

10) ఉద్యోగి బృందం, సర్వీసు నిబంధనలు, వేతన సవరణలు, బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించిన సోయమ నిబంధనలను రూపొందించి అమలు పరచుట.
11) కేంద్ర శాసనాలను అమలు పరచడం.
12) రాష్ట్రంలో అమలు చేయతలపెట్టిన నీటి పారుదల, విద్యుత్ ప్రాజెక్టులకు, పథకాలకు, కేంద్రం అనుమతి లభించేటట్లు, సంబంధిత మంత్రులు చర్యలు తీసుకోవటం.
13) రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సమీక్షించి మెరుగైన పాలన అందించుట
14) బలహీన వర్గాలు, షెడ్యూల్డు కులాలు, తెగల వారి ప్రయోజనాలకు పథకాలు రూపొందించి అమలు పరచుట.
15) రాష్ట్రం ఆదాయం, వ్యయం పై మదింపు చేసి, రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందే మార్గాలను అన్వేషించుట.
16) ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు, అంటురోగాలు ప్రబలినప్పుడు, మత కల్లోలాలు, జరిగినప్పుడు ఆ ప్రాంతాలను, సందర్శించి, ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని కలిగించి, చేదోడు వాదోడుగా మిమ్మల్ని ఆదుకోవటానికి మేమున్నామంటూ ధైర్యం చెప్పి, మంత్రుల పర్యవేక్షణలో సత్వర చర్యలు చేపట్టి పరిస్థితిని చక్కదిద్దుట.
17) ప్రపంచంలోను, దేశంలోను, సంభవిస్తున్న మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలో ఉపయోగకరమైన మార్పులు చేయుట.
18) అంతర్జాతీయ స్థాయిలో, రాష్ట్రం తరపున పాల్గొని భాగస్వాములు కావటం.

### 7.8 ముఖ్యమంత్రి :

రాష్ట్ర ముఖ్యమంత్రి, నియామకం, తొలగింపు మొదలైన అంశాల గురించి పాఠం 3లో వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి. మంత్రిమండలికి జీవం. పార్లమెంటరీ మరియు కాబినెట్ ప్రభుత్వ విధానంలో ప్రధాన మంత్రి లేదా ముఖ్యమంత్రి (First among equals) సమానులలో మొదటివాడు అని అంటారు. అంటే మంత్రిమండలిలో మంత్రులందరూ (ముఖ్యమంత్రితో సహా) సహచరులే. అయితే ముఖ్యమంత్రి ఈ సహచర మంత్రివర్గ బృందానికి నాయకుడు అనేది ఒక అభిప్రాయం. ఈ అభిప్రాయంలో కొంత నిజం ఉన్నప్పటికీ ప్రస్తుత కేబినెట్ ప్రభుత్వ వ్యవస్థలో, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల చుట్టూనే రాజకీయ వ్యవస్థ పరిభ్రమిస్తున్నది. ముఖ్యంగా ముఖ్యమంత్రితోనే రాష్ట్ర మంత్రిమండలి మనుగడ ముడిపడి ఉంది.

ముఖ్యమంత్రి చేయించిన తర్వాత, ముఖ్యమంత్రి సిఫా మంత్రిమండలి లేదు కదా! గవర్నరు ముందుగా ముఖ్యమంత్రితో ప్రకారం మంత్రిమండలి సభ్యులను నియమిస్తారు. అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలోని విజయవంతంగా, సకాలంలో అమలు పరచడానికి తగిన మంత్రివర్గ సభ్యులను ఎంపిక చేసుకొని ముఖ్యమంత్రి పరిపాలు పగ్గాలు చేపడతాడు.

మంత్రి మండలి పనితీరును సమీక్షిస్తూ అవసరమైన మార్పులు చేస్తూ ఉంటాడు. మంత్రులను మార్చడం, వారి శాఖలను మార్చడం, పాత మంతులను ఎవరికి ఏ మంత్రి పదవి ఇవ్వాలి అనేది ముఖ్యమంత్రి ఇష్టం. నిర్ణీత కాల వ్యవధిలో తన ప్రభుత్వాధినేత. మొత్తం మంత్రిమండలి ముఖ్యమంత్రి నేతృత్వంలో పనిచేయాలి. మంత్రివర్గం సమర్థవంతంగా పనిచేస్తే ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుంది. మంత్రివర్గం సరిగా పనిచేయకపోతే ఆ వైఫల్యం ముఖ్యమంత్రిపై పడుతుంది.

కార్యక్రమాలు, పథకాలు రూపొందించి తగిన ఆర్థిక వనరులను సమకూర్చుకొని తన మంత్రుల ద్వారా విజయవంతంగా అమలు చెయ్యించాలి. కేంద్రంతో సఖ్యతతో పనిచేస్తూ కేంద్ర సహాయం పొందాలి. మంత్రుల పని తీరును సమీక్షిస్తూ, సమన్వయ పర్వాల మంత్రులలోను, తన పార్టీ శాసనసభ్యులలోను, పార్టీ శ్రేణులలోను ఉత్తేజాన్ని నింపాలి. మంత్రులకు ధైర్యాన్ని, మనోబలాన్ని కలిగిస్తూ వారిని మందుకు నడిపించాలి. అసమర్థులను తొలగించి, కొత్త వారితో మంత్రి వర్గాన్ని పునర్నిర్మిస్తూ సమర్థవంతంగా పని చెయ్యించాలి. తాను పనిచేస్తూ ఇతరులు పనిచేసేటట్లు స్ఫూర్తినివ్వాలి. ముఖ్యమంత్రి నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలవాలి. కోట్లాది మంది రాష్ట్ర ప్రజలు నూతన ప్రభుత్వంపై పెట్టుకొన్న ఆశలకు కార్యరూపం ఇస్తూ, ఒక ఆదర్శమైన ప్రభుత్వ ఒక ఆదర్శమైన

ముఖ్యమంత్రిగా ప్రజారంజితంగా పాలిస్తూ, సుపరిపాలనను ప్రజలకు అందించాలి. ముఖ్యమంత్రి అంటే ఇలా ఉండాలి అని నలుగురూ మెచ్చాలి..

### 7.9 ముఖ్యమంత్రికి - మంత్రివర్గంతో గల సంబంధాలు :

ముఖ్యమంత్రికి మంత్రి మండలితో మండలి ముఖ్యమంత్రి సంబంధం పాత్ర నూనెవంటిది. ముఖ్యమంత్రి లేనిదే మంత్రిమండలి లేదు. ముఖ్యమంత్రి నియామకం సత్సంబంధాలు ఉన్నప్పుడే ప్రభుత్వం సమర్ధవంతంగా పని చేస్తుంది. మంత్రి తర్వాత మిగిలిన మంత్రులు ముఖ్యమంత్రి సిఫారసు రాజీనామా చెయ్యాలి. ఒక్కో సందర్భంలో ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యకుండా మంత్రిమండలి సభ్యులందర్నీ రాజీనామా నియమించబడతారు. ముఖ్యమంత్రి రాజీనామా చేస్తే మంత్రులంగా చెయ్యించవచ్చు. మంత్రిమండలి సమిష్టి బాధ్యత అనే సూత్రంపై పని చెయ్యాలి. సమిష్టిగా విజయాన్ని అందుకోవాలి. సమిష్టిగా పరాజయాన్ని స్వీకరించాలి. కలిసి బ్రతకాలి లేదా కలిసి మునగాలి. సమిష్టిగా పని చెయ్యాలి. సమిష్టిగా ప్రతిఫలం స్వీకరించాలి. మంత్రిగా ఉండగా ముఖ్యమంత్రిపై విమర్శలు చేయరాదు. ముఖ్యమంత్రి మిగిలిన మంత్రం.

ఎందుకంటే ఈనాటి మంత్రి రేపు ముఖ్యమంత్రి కావచ్చు. అలా జరిగాయి కూడా .రాష్ట్రమే. ఎంతో సమ్మోహన శక్తి, ప్రజాబలం కలిగిన ఎన్.టి. రామారావే. రెండు సార్లు ముఖ్యమంత్రి ఎదవి నుండి వైదొలగవలసిన పరిస్థితి, తన సహచర కేబినెట్ మంత్రులు మరియు అతి నమ్మకస్తులు అనుకున్నవారి నుండే ఉత్పన్నమైన దంటే, ముఖ్యమంత్రి ఎంత జాగ్రత్త వహించాలో వేరే చెప్పనవసరం లేదు.

1984లో జరిగిన కుట్రను భగ్నం చేసి, నాదెండ్ల భాస్కరరావును గద్దె దింపి, తిరిగి ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ఎన్.టి. రామారావు, 1995లో జరిగిన తిరుగుబాటును తిప్పికొట్టి నారా చంద్రబాబునాయుడిని పదవి నుంచి దించలేక, తానే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసాడు. తన ముఖ్యమంత్రి పదవిని తిరిగి రాబట్టుకోలేక, కలలోనైనా ఊహించని ఈ పాతాత్పరిణామానికి తట్టుకోలేక మనోవేదనతో 1996 జనవరి 18వ తేదీన మరణించాడు.

### 7.10 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రుల జాబితా :

| వరుస | పేరు | నుండి | వరకు |
|---|---|---|---|
| 1 | పర్వశ్రీ నీలం సంజీవరెడ్డి | 01-11-1956 | 16-04-1957 |
| 2 | సర్వశ్రీ నీలం సంజీవరెడ్డి | 17-04-1957 | 10-01-1960 |
| 3 | సర్వశ్రీ దామోదరం సంజీవయ్య | 11-01-1960 | 11-03-1962 |
| 4 | సర్వశ్రీ నీలం సంజీవరెడ్డి | 12-03-1962 | 28-02-1964 |
| 5 | సర్వశ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి | 29-02-1964 | 06-03-1967 |
| 6 | సర్వశ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి | 07-03-1967 | 30-09-1969 |
| 7 | సర్వశ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి | 19-07-1969 | 30-09-1971 |
| 8 | సర్వశ్రీ పి.వి. నరసింహరావు | 30-09-1971 | 20-03-1972 |
| 9 | సర్వశ్రీ పి.వి. నరసింహరావు | 20-03-1972 | 18-01-1973 |
| 10 | రాష్ట్రపతి పాలన | 18-01-1973 | 10-12-1973 |
| 11 | సర్వశ్రీ జలగం వెంగళరావు | 10-12-1973 | 05-03-1978 |
| 12 | సర్వశ్రీ డా॥ మర్రి చెన్నారెడ్డి | 06-03-1978 | 10-10-1980 |
| 13 | సర్వశ్రీ టి. అంజయ్య | 11-10-1980 | 2-02-1982 |
| 14 | సర్వశ్రీ భవనం, వెంకట్రామిరెడ్డి | 24-02-1982 | 09-01-1983 |
| 15 | సర్వశ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి | 20-09-1982 | 09-01-1983 |

| | | | |
|---|---|---|---|
| 16 | సర్వశ్రీ డా॥యన్ టి రామారావు | 09-01-1983 | 16-09-1984 |
| 17 | సర్వశ్రీ నాదెండ్ల భాస్కరరావు | 16-08-1984 | 16-09-1984 |
| 18 | సర్వశ్రీ డా॥యన్ టి రామారావు | 16-09-1984 | 1985 |
| 19 | సర్వశ్రీ డా॥యన్ టి రామారావు | 1985 | 05-12-1989 |
| 20 | సర్వశ్రీ డా॥ మర్రి చెన్నారెడ్డి | 05-12-1989 | 18-12-1990 |
| 21 | సర్వశ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి | 18-12-1990 | 08-10-1992 |
| 22 | సర్వశ్రీ కోట్ల. విజయ భాస్కర రెడ్డి | 09-10-1992 | 12-12-1994 |
| 23 | సర్వశ్రీ డా॥యన్ టి రామారావు | 12-12-1994 | 1995 |
| 24 | సర్వశ్రీ నారా చంద్ర బాబు నాయుడు | 1995 | 13-05-2004 |
| 25 | సర్వశ్రీ డా॥ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి | 14-05-2004 | 2009 |
| 26 | సర్వశ్రీ నారా చంద్ర బాబు నాయుడు | 2009 | 2014 |
| 27 | సర్వశ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి | 2014 to | |

### 7.11 సారాంశం :

రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్ర పరిపాలన, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన నిర్ణయాలు చేస్తుంది. పరిపాలనా తప్పులు, లోపాలకు అదే బాధ్యత వహించాల్సి ఉంటుంది. మంత్రిమండలి ముఖ్యమంత్రి నాయకత్వంలో పని చేస్తుంది. బాధ్యత అనే అంశం ప్రాతిపదికగా పని చేస్తుంది. రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేది దీని - చెయ్యాలి. మంత్రిమండలి మంత్రిమండలి, రాష్ట్ర అసెంబ్లీ సభ్యుల విశ్వాసం కోల్పోయిన వెంటనే మంత్రిమండలి అసెంబ్లీకి జవాబుదారీగా ఉంటుంది. మంత్రిమండలి నిర్మాణ బాధ్యత అంతా ముఖ్యమంత్రిదే. అలాగే మంత పదవుల కేటాయింపు కూడా ముఖ్యమంత్రి ఇష్టానుసారమే జరుగుతుంది.

సమర్థులైన వ్యక్తులను మంత్రులుగా ఎంపిక చేసుకొని, మంచి పరిపాలనను అందించటానికి ముఖ్యమంత్రి ప్రయత్నించాలి. ప్రజలకు జనరంజకమైన పాలనను అందించాలి. కేంద్రంతో సఖ్యతగా వుంటూ, రాష్ట్రానికి అవసరమైన నిధులు, పథకాల రాబట్టుకోవాలి. స్వంత పార్టీలో అందరినీ కలుపుకొని, ఇతర రాజకీయ పార్టీలతో చర్చించి మంచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆదర్శంగా మెలగాలి.

### 7.12 స్వీయ అంచనా ప్రశ్నలు :

1) రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం, అధికారాలను తెలియచేయుము.
2) ముఖ్యమంత్రి అధికారాలపై ఒక వ్యాసము వ్రాయుము.
3) మంత్రిమండలి నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పరిగణనలోనికి తీసుకునే అంశములు ఏమిటి?
4) పెద్ద మనుషుల ఒప్పందమును వివరింపుము?

### 7.13 ఉపయుక్త గ్రంధాలు :


Text of the Indian Constitution
Prof. G. Ram Reddy and Prof B.A.V. Sharma : State Govt. and Politics of Andhra Pradesh
Prof: A. Prasanna Kumar K. Ravi and Lingamurthy : Govt. and Politics in Andhra Pradesh
Prof. K.R. Acharya (Ed) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము – రాజకీయాలు


**డా॥ ఎ.వెంకటరావు**

# పాఠం - 8
# భారత ఎన్నికల సంఘం

**లక్ష్యము :**

విద్యార్థులకు భారత దేశములో ఎన్నికలు నిర్వహించుటకు ఏర్పాటు చేయబడ్డ సర్వస్వతంత్ర రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘపు నిర్మాణము, అధికారము, నిర్వహించు పద్ధతులను గురించి తెలియజేయుట.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

8.1 పరిచయం

8.2 ఎన్నికల సంఘము

8.3 ఎన్నికల సంఘము అధికారాలు – విధులు

8.4 నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ

8.5 ఎన్నికల సంఘవిధి, నిర్వహణపై సమీక్ష

8.6 సారాంశం

8.7 స్వీయ అంచనా ప్రశ్నలు

8.8 ఉపయుక్త గ్రంథాలు

## 8.1 పరిచయం :

ఆధునిక యుగము ప్రజాస్వామ్య యుగము. ప్రజలు ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తప్ప వేరే దేనిని ఒర్చుకొనే పరిస్థితిలో లేదు. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలలో భారత ప్రజలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పాల్గొంటున్నారు. ప్రజాస్వామ్యం విజయవంతమవ్వాలంటే నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి. అందుకొరకు రాజకీయాలకు అతీతంగా విష్పక్షపాతంగా వ్యవహరించే వ్యవస్థ యొక్క అవసరము ఎంతైనా ఉంది. అసంఖ్యాక నిరక్షరాశ్యులైన ఓటర్లు పాల్గొనే మనదేశ ఎన్నికలు రహస్య బాలెట్ పద్ధతి ద్వారా నిర్వహించబడుచున్నవి.

రహస్య బాలెట్ లేని యెడల ఓటరు ఓటు' చేయటానికి భయపడటానికి అవకాశముంది. ఎన్నికలు నిర్వహించబడటానికి భారత రాజ్యాంగంలో కట్టుదిట్టమైన చర్య తీసుకోబడింది. భారత రాజ్యాంగ చట్టములో 15వ విభాగములో 324వ నిబంధన నుండి 329 నిబంధన వరకు పొందుపరచిన ఎన్నికల కమీషన్కు ఎన్నికల నిర్వహణ బాధ్యతను అప్పచెప్పటం జరిగింది.

మనదేశంలో ఎన్నికలు రెండు స్థాయిలలో నిర్వహించబడుచున్నవి. కేంద్రస్థాయిలో లోక్సభ, రాజ్యసభ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతికి, రాష్ట్ర శాసనసభలలో దిగువ సభలకు ప్రాదేశిక నియోజక వర్గాల ప్రాతిపదిక పద్ధతిలో ఎన్నికలు జరుగును దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుల పదవులకు ఓటు మార్పిడి నైష్పత్తిక విధానము ద్వారా ఎన్నికలు నిర్వహించబడును. దేశంలో జరిగ ఎన్నికలలో దిగువసభకు జరిగే ఎన్నికలకు అధిక ప్రాధాన్యత ఉన్నది. రాజ్యాంగ పరిషత్ సార్వజనీన వయోజన ఓటింగ్ హక్కు క అనుకూలంగా నిర్ణయము చేసినది. ఒక్క వయఃనిబంధన తప్ప, ఎటువంటి అర్హతలు లేకుండా వయోజనులందరికి ఓట హక్కును ప్రసాదించడం జరిగింది.

అల్లాడి కృష్ణస్వామి అభిప్రాయములో ప్రజాస్వామ్యం విజయం కొరకు సామాన్య వ్యక్తి మీద ఉంచిన అపారమైన నమ్మకమే దీనికి కారణము. ప్రస్తుత ఓటరు వయోపరిమితి 21 సంవత్సరముల నుండి 18 సంవత్సరములకు తగ్గించబడినది. రాజ్యాంగం 330, 332 నిబంధనలలో షెడ్యూలు కులాలకు, తెగలకు నియోజక వర్గాలు రిజర్వు చేయవచ్చునని పేర్కొనటం జరిగింది. మత ప్రాతిపదిక మీద రిజర్వేషనుకు స్వస్తి చెప్పటం ఇండియన్ కమ్యూనిటికి తగిన ప్రాతినిధ్యము లేదని భావించి, అధ్యక్షుడు ఇద్దరు ఆంగ్లో ఇండియన్ సభ్యులను లోక్సభకు నామినేట్ చేయుపద్ధతిని, రాష్ట్ర శాసనసభలకు ఒక్క సభ్యుడ్ని మాత్రమే నియమించటానికి వీలు కల్పించటం జరిగింది.

## 8.2 ఎన్నికల కమీషన్ నిర్మాణము :

రాజ్యాంగ శాసన నిబంధనల ననుసరించి దేశంలో ఎన్నికలు' నిర్వహించి, పర్యవేక్షించి, ఇతర ఎన్నికల బాధ్యతలను చేపట్టటానికి రాష్ట్రపతి ప్రధాన ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఎన్నికల కమీషన్ను నియమించును. 1950 నుండి 1989 వరకు మనకు ఒకే ఎన్నికల అధికారి ఉండేవాడు. అక్టోబరు 16, 1989వ తేదీన రాష్ట్రపతి మరి ఇద్దరు ఎన్నికల అధికారులను నియమించెను. దానితో ఎన్నికల కమీషన్ త్రిసభ్య కమీషన్ గా మారింది. 1990 జనవరిలో తిరిగి ఎన్నికల కమీషన్ ఏకసభ్య కమీషన్ మారింది. అక్టోబర్లో 1993లో రాష్ట్రపతి ఇద్దరు కమీషనర్లను నియమించటంతో మన ఎలక్షన్ కమీషన్ తిరిగి కమీషన్గానే వ్యవహరిస్తూ మరొకమారు త్రిసభ్య కమీషన్గా మారింది. అప్పటి నుండి నేటి దాకా ఎలక్షన్ కమీషన్ త్రిసభ్య ఉన్నది. ఎలక్షన్ కమీషన్ తీసుకునే ఏ నిర్ణయమైనా, మెజారిటీ సభ్యుల అంగీకారంతో తీసుకోబడుతుంది. ఇది రాజ్యాంగబద్ధమైన సంస్థ.

ఎన్నికల ప్రధానాధికారి అతనిని నియమించిన అధ్యక్షుడికి తప్ప వేరెవ్వరికి బాధ్యత వహించడు, కేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక వర్గాలకి, శాసనసభల, ఇతర జాతీయ, ప్రాంతీయ రాజకీయ పక్షాల ప్రభావానికి గురికాడు. సాధారణంగా కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఉద్యోగులలో ఒకరిని ఎన్నికల కమీషనర్ గా నియమిస్తారు. అతని జీతభత్యాలు భారతదేశ సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు. అతని పదవీకాలం జీతభత్యాలు పార్లమెంట్ తగ్గించటానికి వీలుకాదు. నిర్దుష్టమైన నేరారోపణ మీద పార్లమెంట్ ఉభయసభ సభ్యుల అత్యధిక మెజారిటీతో మాత్రమే ఎన్నికల కమీషనరు పదవీచ్యుతుడ్ని చేయవచ్చు.

65 సంవత్సరముల వయస్సు వచ్చేంతవరకు పదవిలో కొనసాగవచ్చు. ఎన్నికల ప్రధానాధికారి, అతని వ్యవస్థతోపాటు రాష్ట్రస్థాయిలో ఎన్నికల వ్యవస్థను ప్రధాన అధికారి ఆధ్వర్యంలో రూపకల్పన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ఉంటాడు. 1952లో మొదటి సాధారణ ఎన్నికల నుండి చీఫ్ ఎన్నికల ఆఫీసరు పదవి అమలులోనికి వచ్చినది. ఇతని ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఎన్నికలు నిర్వహించబడును. జిల్లాస్థాయిలో జిల్లాలోని ఎన్నికల యంత్రాంగము మొత్తమునకు జిల్లాకలెక్టరు బాధ్యత వహించును. ఆయనే ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రత్యేక రిటెర్నింగ్ ఆఫీసరుగా వ్యవహరించును. ఎన్నికల నిర్వహణ బాధ్యత రెవిన్యూ శాఖకు అప్పజెప్పబడినది.

## 8.3 అధికారాలు – విధులు :

1) ఎన్నికల కమీషన్ విభిన్నమైన బాధ్యతలను నిర్వహించును. అవసరమని తోచిన యితర ఉన్నత ఉద్యోగుల సహాయాన్ని అధ్యక్షుని చేత నియమింప చేసుకొని పొందవచ్చును. కమీషన్ మొదటి బాధ్యత కేంద్ర, రాష్ట్రాలలో జరుపబోవు ఎన్నికలకు ఓటర్ల జాబితాలను సిద్ధము చేయించటము, ఎప్పటికప్పుడు చేర్పులు, మార్పులు చేయించడము. దేశాధ్యక్షుడి, ఉపాధ్యక్షుడి ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను కూడా సిద్ధముగా నుంచవలయును. 5 సంవత్సరములకొక పర్యాయము జరుగు సాధారణ ఎన్నికలతోపాటు, అవసరమైనప్పుడు మధ్యంతర ఎన్నికలు కూడా నిర్వహించవలె

2) ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థి ఎన్నికలలో గెలిచిన సభ్యుని మరణముల వలన న్యాయస్థానాల తీర్పు వలన ఏర్పడిన ఎన్నికల సంఘము ఖాళీలు భర్తీ చేయించుటకు ఉపఎన్నికలు కూడా నిర్వహించవలెను.

3) ఎలక్షన్ కార్యక్రమమును సిద్ధం చేయవలెను.

4) ఎలక్షన్ జరిపించు తేదీలు, నామినేషన్లు తీసికొనుటకు ఉపసంహరణకు ఆఖరు తేదిని నిర్ణయించటం.

5) అర్హమైన నామినేషన్ల పరిశీలన, ప్రకటన కమీషన్ విధి.

6) దేశ వ్యాప్తంగా ఎన్ని రోజులలో ఎన్నికలు పూర్తి చేయవలెనో నిర్ణయము తీసికొమట.

7) పోలింగ్ బూత్ లను ఏర్పరచటము.

8) ఓట్ల లెక్కింపు, ఎన్నికలు జరిపిన రోజులు (తేదీలు) లో మార్పు ఉన్నప్పుడు, ఒక ఎన్నిక ఫలితము, ఇంకొక ప్రాంతపు ఎన్నికపై ఉండకుండ నివారించుటకు ఓట్ల లెక్కింపు ఎన్నికలు అన్ని ప్రాంతాలలో ముగిసిన తరువాతనేచేపట్టడము.

9) అంతవరకు బాలెట్ పెట్టెల రక్షణ బాధ్యత.

10) ఓట్ల లెక్కింపు జరుగుతున్నప్పుడు తరువాత శాంతి భద్రతలను కాపాడు బాధ్యత కూడ ఎన్నికల కమీషన్. ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు అనుసరించవలసిన ప్రవర్తనా నియమావళిని రూపొందించుటతో పాటు దానిని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఆమోదించి అనుసరించేటట్లు చేయటము.

11) రాజ్యాంగ చట్ట నిబంధనల ప్రకారము అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి ఖర్చుపెట్టే మొత్తాలపై గరిష్ఠ పరిమితిని విధించటం.

12) ఎన్నికల గుర్తులను కేటాయించవలసిన బాధ్యత కూడా ఎన్నికల కమీషనదే. వాటిని రాజకీయ పక్షాలకు, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించవలసి ఉంటుంది.

13) జాతీయ, ప్రాంతీయ రాజకీయ పక్షాలను గుర్తించటము.

14) ఎన్నికలలో విజయము సాధించిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలను యిచ్చుట.

## 8.4 నియోజక వర్గాల పునర్ వ్యవస్థీకరణ :

ఎన్నికలు సంబంధించినంత వరకు ఒక ప్రధానమైన అంశం నియోజకవర్గాలను ఏర్పాటు చేయడం. మనదేశములో ఏకసభ్య నియోజకవర్గ ఎన్నికల విధానము అమలులో ఉన్నది. పెరుగుతున్న జనాభా, పారిశ్రామికీకరణ వలన జనసాంద్రతలో వస్తున్న మార్పులను అనుసరించి నియోజక వర్గాలను పునర్వ్యవస్థీకరించవలసిన అవసరము ఏర్పడుతున్నది. కేంద్ర పార్లమెంటు మరియు రాష్ట్ర శాసన సభ్యుని ఎన్నుకొను నియోజకుల సంఖ్యలను వీలైనంత వరకు సమానము చేయటం కోసం కూడా ఒక నియోజక వర్గంలోని కొంత ప్రాంతాన్ని తీసి మరో నియోజక వర్గానికి కలపటం తప్పనిసరిఐనది.

కాని ఈ ప్రక్రియలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల ప్రభావము, మరియు కుల, మత ప్రాతిపదికపై ఓటర్లను చీల్చటం వంటి చర్యలకు పాల్పడకుండ 1952 సంవత్సరములో అమలులోనికి వచ్చిన చట్టము ప్రకారము 'డిలిమిటేషన్ కమీషన్' ఏర్పాటు చేయటం జరిగింది. ఇందులో ముగ్గురు సభ్యులుంటారు. ఎన్నికల ప్రధానాధికారి అధికార సభ్యుడు. మిగతా ఇద్దరు హైకోర్టు లేక సుప్రీంకోర్టు న్యాయమూర్తులు లేక రిటైర్డ్ అయిన న్యాయమూర్తులు ఒక రాష్ట్రంలోని నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ నిమిత్తము పరిశీలిస్తున్నప్పుడు ఆ నియోజక వర్గం నుంచి ఎన్నుకోబడిన రాష్ట్ర శాసన సభ్యుడు, మరియు పార్లమెంటు సభ్యుడు కూడా పరిశీలకులుగా పాల్గొనవచ్చును. ఆసక్తి ఉన్న వర్గాలు, సంఘాలు కూడా ప్రతిపాదనలను పునర్వ్యవస్థీకరణ సంఘానికి పంపవచ్చు.

సంవత్సరముల ఒకసారి జరుగు జనాభా లెక్కల సేకరణ ప్రాతిపదికగా మాత్రమే ఈ నియోజక వర్గాలను పునర్ వ్యవస్థీకరించవలెను. ఒకసారి నియోజక వర్గాలను పునర్వ్యవస్థీకరించిన తరువాత ఎన్నికల సంఘానిదే అంతిమ నిర్ణయము . దానిని మార్చటానికి వీలులేదు.

## 8.5 ఎలక్షన్ కమీషన్ విధి నిర్వహణపై సమీక్ష :

ప్రపంచములో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఎన్నికలు నిర్వహించుట అంత సులభమైన పనికాదు. ఎలక్షన్ కమీషన్ ప్రధాన బాధ్యత స్వేచ్ఛాయుత వాతావరణములో, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించుట. పెరుగుతున్న జనాభా తదనుగుణంగా పెరుగుతున్న ఓటర్ల సంఖ్య వలన ప్రతి ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాను సవరణ చేయవలసి వస్తుంది. ఓటర్ల సంఖ్యతోపాటు ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య కూడా ఊహించనంత పెరుగుతున్నది.

1985 సం॥లో లోక్సభ ఎన్నికలలో కర్నాటకలో బెంగుళూరు దగ్గర ఒక నియోజకవర్గంలో 50 మందికి పైగా అభ్యర్థులు చివరికి పోటీకి నిలబడగా, వార్తా పత్రికంత బాలెట్ పేపరు, యినుప బీరువా సైజు బ్యాలెట్ బాక్స్ తయారుచేయటంతో పాటు ఎన్నికల చిహ్నాలు కేటాయించటం ఎన్నికల కమీషను పెద్దతలనొప్పిగా తయారైంది. విజయం సాధించటమే ధ్యేయంగా పెట్టుకున్న రాజకీయ పక్షాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించటంతోపాటు అనేక అక్రమాలకు పాల్పడుచున్నవి. దౌర్జన్య చర్యలు, బాలెట్ పెట్టెలను ఎత్తుకొని వెళ్ళటం, బూతుల ఆక్రమణ, వ్యతిరేక పక్షము వారిని ఓటు చేయకుండ నివారించడము, దొంగఓట్లు వేయడం జరుగుతున్నది. షె

డ్యూల్ కులాలు, తెగల వారిని ఓటు చేయనీయకుండా నివారించడం వంటి చర్యలను కూడా పాల్పడుచున్నారు. ఇక ఎన్నికలలో ధనము పాత్ర చెప్పనవసరము లేనంతగా పెరిగిపోయింది. అభ్యర్థులు అనుమతించిన దానికంటే కొన్ని వందలరెట్లు ఎక్కువ ఖర్చు చేయటమేగాక చిట్టచివరగా ఓట్లను నోట్ల కట్టలతో కొనుగోలు చేయటము సర్వసామాన్యమై పోయింది. ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన వ్యవస్థ ఏ లోపభూయిష్ఠమైనదని తీవ్ర విమర్శ యున్నది. కాని దీని పరిష్కారమార్గంగా ఎన్నికల కమీషన్ సెప్టెంబర్ 21, 1992న చేసిన సిఫార్సు ననుసరించి

- ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు తాము ఎన్నికల సందర్భంగా చేసిన వ్యయం వాస్తవ వివరాలను అందించలేకపోయినా, తప్పుడు లెక్కలు చూపించినా వారిని శిక్షార్హులుగా పరిగణించించడము.
- ఈ నేరానికి జరిమానాతో పాటు ఆరు నెలల నుంచి ఏడాదిపాటు కారాగారా శిక్ష ఉండాలని కమీషన్ సూచించింది.
- ఈ నేరం క్రింద శిక్ష పడిన వారిని కనీసం ఆరేళ్లపాటు ఎన్నికలలో పాల్గొనకుండా అనర్హులుగా ప్రకటించాలని ఎన్నికల సంస్కరణలలో చేసిన సిఫార్సుల్లో కమీషన్ సూచించింది.
- ప్రతి రాజకీయపక్షం తన వార్షిక ఆదాయ వ్యయ వివరాలను ప్రచురించి కమీషన్ సూచించిన సంస్థతో వాటిని ఆడిట్ చేయించాలని కూడా ఎన్నికల కమీషన్ సూచించింది.

## 8.6 సారాంశం :

భారత దేశములో ఎన్నిక నిర్వహణ వ్యవస్థలో రావలసిన మార్పులను గురించి అనేక వాదోపవాదాలు ఉన్నవి. చిన్నచిన్న పార్టీలను ప్రాంతీయ పార్టీలుగా మాత్రమే గుర్తించి కేంద్రంలో బలమైన ద్విపార్టీ విధానము ప్రవేశ పెట్టడం వల్ల ధనం పాత్రను తగ్గించటం, ఎలక్ట్రానిక్ ఓటింగు యంత్రాలను ప్రవేశపెట్టడం వంటి చర్యల ద్వారా ఎన్నికలను మరింత కట్టుదిట్టంగా నిర్వహించవచ్చు. ఆషామాషీగా పోటీ చేయు అభ్యర్థుల సంఖ్యను కూడా తగ్గించవలసి ఉంది.

## 8.7 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. ఎన్నికల కమీషన్ నిర్మాణము, అధికార విధులను వివరించుము.
2. ఎన్నికల కమీషన్ విధి నిర్వహణలో ఎదుర్కొనుచున్న సమస్యలను తెలుపుము.
3. నియోజక వర్గాల పునరవ్యవస్థీకరణ ఆవశ్యకతను వివరించుము.
4. ఎన్నికల కమీషన్.

**రచయిత**
**శ్రీమతి మెహ్రున్నీసా బేగం.**

# పాఠం-9
# యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

**లక్ష్యము :**

ఈ పాఠంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏ విధంగా ఆవిర్భవించింది. దాని నిర్మాణం, దాని విధులు, రాజ్యాంగ బద్ధంగా దానికి గల హెూదా, కమీషన్ స్వతంత్ర ప్రతిపత్తి, దానికి గల పరిమితులను గురించి మీరు తెలుసుకుంటారు.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


9.1 పరిచయం
9.2 యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆవిర్భావం
9.3 యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్మాణం
9.4 కమీషన్ విధులు
9.4.1 కార్యనిర్వాహక విధులు
9.4.2 రెగ్యులేటరీ విధులు
9.4.3 అర్ధ న్యాయ విధులు
9.5 కమీషన్కు గల రాజ్యాంగ బద్ధమైన హెూదా
9.6 కమీషన్ స్వతంత్ర ప్రతిపత్తి
9.7 కమీషన్కు గల పరిమితులు
9.8 సారాంశం
9.9 స్వీయ అంచనా ప్రశ్నలు
9.10 ఉపయుక్త గ్రంధాలు


**9.1 పరిచయం :**

వారెన్ హేస్టింగ్స్, లార్డ్ కారన్ వాలిస్ల కృషి ఫలితంగా సివిల్ సర్వీసులను శాశ్వత సర్వీసుల గాను, ప్రభుత్వ ఉద్యోగులకు నియమ నిబంధనలు ఏర్పరచి, వాటిని 'కవనెంటెడ్' సర్వీసులుగా గుర్తించడం జరిగింది. సివిల్ సర్వీసుల క్రమబద్ధీకరణలో ఇది తొలిచర్యగా భావించవచ్చు.

**9.2 యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆవిర్భావం :**

- మొదటిలో ఆంగ్లేయులనే సివిల్ సర్వీసులలోనికి తీసుకునేవారు.
- అయితే 1833 చార్టరు చట్టం ద్వారా ఎవరినైనా సివిల్ సర్వీసులలోనికి తీసుకునే అవకాశం కల్పించారు.
- ఆ తరువాత 1853 చార్టరు చట్టం, 1858 విక్టోరియా మహారాణి ప్రకటవల ద్వారా భారతీయులకు మరింత అవకాశం కల్పించడం మాత్రమే కాక, నిబంధనల ననుసరించి ఉద్యోగులను నియమించాలని భావించడం జరిగింది.
- కొంత కాలానికి "కవనెంటెడ్" అనే పేరును "ఇంపీరియల్ సివిల్ సర్వీసులు"గా మార్చడం జరిగింది. 1919 చట్టం పబ్లిక్ సర్వీసు కమీషన్ ఏర్పాటుకు అవకాశాన్ని కల్పించింది.
- 1935 చట్టం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేరు వేరు సర్వీస్ సంఘాలను ఏర్పాటు చేసుకోడానికి అవకాశాన్ని కల్పించడం మాత్రమే కాకుండా, ఉద్యోగులకు భద్రత కల్పించింది.
- ఇప్పుడు భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమీషన్లు రాజ్యాంగంలోని 14వ భాగంలో పేర్కొన్న విధంగా రూపొందింపబడ్డాయి. ఖచి ఇంచుమించుగా 1935 చట్టంలోని 10వ భాగంలో పేర్కొన్న సివిల్ సర్వీసు నిబంధనలను పోలి ఉంటాయి.

## 9.3 యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్మాణం :

రాజ్యాంగాన్ని అనుసరించి కేంద్రానికి, రాష్ట్రాలకు వేరు వేరు పబ్లిక్ సర్వీసు కమీషన్లు ఉండవచ్చు. లేదా కొన్ని రాష్ట్రాలకు కలిపి ఉమ్మడి పర్వీన్ సంఘం ఉండవచ్చు. కేంద్ర పబ్లిక్ సర్వీస్ సంఘ ఛైర్మన్ సభ్యులను రాష్ట్రపతి నియమిస్తాడు. సభ్యుల సంఖ్య 6 నుండి 8 వరకు ఉంటుంది. సభ్యులు ఎంతమంది ఉండాలనే దానిని గురించి రాజ్యాంగం పేర్కొనలేదు.

సర్వీసు కమీషన్లో నియమింపబడే సభ్యులు అంతకు మునుపు పది సంవత్సరములు తక్కువ కాకుండా కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలలో అనుభవం కలవారై ఉండవలెను. కమీషన్ లోని సభ్యులు లేదా ఛైర్మన్ కమీషన్ పదవీకాలం పూర్తి అయ్యాక ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగం చేయరాదు. ఛైర్మన్ సభ్యుల పదవీ కాలం 6 సంవత్సరాలపాటు లేదా 65 సం॥ల వయస్సు వచ్చే వరకు ఏది ముందు పూర్తి అయితే అది. పదవీ కాలం పూర్తి అయిన తరువాత ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగం స్వీకరింపరాదని ఉన్నప్పటికి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ సంఘ సభ్యుడు అదే రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ సంఘ ఛైర్మన్ గా కాని, ఇతర రాష్ట్ర పబ్లిక్ పర్వీన్ సంఘ ఛైర్మన్ గా కాని లేదా యూనియన్ పబ్లిక్ సర్వీసు సంఘ సభ్యులు అదే కమీషన్ ఛైర్మన్ గా నియమింపబడవచ్చు.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ సంఘ ఛైర్మన్ గా ఎవరూ లేకపోయినట్లయితే కమీషన్లోని సీనియర్ సభ్యుడు ఆ పదవీ బాధ్యతలు నిర్వహిస్తాడు, కమీషన్ అంతర్గత పాలనను ఛైర్మన్ మరియు కార్యదర్శి నిర్వహిస్తారు. కమీషన్ అధిక సభ్యుల ఆమోదంతో నిర్ణయాలు తీసుకుంటుంది.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ సంఘ సభ్యుడిని తొలగించాలంటే, ఏ సభ్యుడి ప్రవర్తన గురించి అయినా రాష్ట్రపతి సుప్రీంకోర్టు దృష్టికి తీసుకురావచ్చు. సుప్రీంకోర్టు నియమావళి ననుసరించి పరిశోధన జరిపి రాష్ట్రపతికి నివేదిక సమర్పిస్తుంది. సుప్రీంకోర్టు నివేదిక వచ్చేలోగా తాత్కాలికంగా ఏ సభ్యుడివైనా సస్పెండ్ చేయు అధికారం రాష్ట్రపతికి గలదు.

రాజ్యాంగాన్ని అనుసరించి ఈ క్రింది పేర్కొన్న కారణాల వలన ఒక సభ్యుణ్ణి అనర్హునిగా ప్రకటించవచ్చు.

a. అప్పు చెల్లించు శక్తి లేనివాడు
b. ఇతర లాభదాయకమైన ఉద్యోగము లేదా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే నిర్వహింపబడు లాభదాయకమైన ఒప్పందాలలో భాగస్వామి అయినప్పుడు
c. శారీరకంగా కాని మానసికంగా గాని అశక్తుడు అయినప్పుడు
d. అతని ప్రవర్తన సరికాదని భావించనపుడు సుప్రీం కోర్టు ధృవీకరణతోనే రాష్ట్రపతి సభ్యుడుని తొలగించగలడు.

## 9.4 కమీషన్ విధులు :

యూనియన్ పబ్లిక్ సర్వీస్ సంఘం తన విధులను రాజ్యాంగంలో నిర్దేశించినట్లుగా నిర్వహిస్తుంది. అంతేగాక కమీషన్ తన విధులకు సంబంధించి

- కార్యనిర్వాహకుని ఆజ్ఞలు,
- శాసనసభల చట్టాలు
- ఆచారాల వంటి పైన కూడా ఆధారపడుతుంది.

రాజ్యాంగంలోని 320వ నిబంధన ననుసరించి,

a) ఇది జాతీయ స్థాయిలో సివిల్ సర్వీసులకు పోటీ పరీక్షలు నిర్వహిస్తుంది.
b) సివిల్ సర్వీసుల నియమ నిబంధనలను రూపొందిస్తుంది.
c) సివిల్ సర్వీసులకు సంబంధించి రాష్ట్రపతి కోరిన యెడల సలహాలు ఇస్తుంది.
d) కొన్ని రాష్ట్రాలు ఉమ్మడిగా కోరినట్లయితే, సిబ్బంది నియామకానికి కావలసిన ఉమ్మడి పరీక్షలను నిర్వహిస్తుంది.

e) పార్లమెంటు శాసనం ద్వారా. కమీషన్కి ఇచ్చిన అదనపు నిధులను నిర్వహిస్తుంది.

కమీషన్కు గల విధులను

i. కార్యనిర్వాహక
ii. రెగ్యులేటరీ
iii. అర్ధ న్యాయ విధులుగ

ఈ విధం గా వర్గీకరించవచ్చు

i) **కార్యనిర్వాహక విధులు :** కమీషన్ తనకి కావలసిన కార్యదర్శి, ఉపకార్యదర్శి, ఇతర కార్యదర్శులను నియమించుకుంటుంది. తనకు కావలసిన తాత్కాలిక, శాశ్వత ఉద్యోగులను కూడా నియమించుకుంటుంది. ప్రభుత్వ సర్వీసులకు కావలసిన ఉద్యోగాలకు దేశవ్యాప్తంగా పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. దీనివలన తెలివైన వారిని, సమర్థులను అభ్యర్థులుగా నియమించవచ్చు. అర్హత పరీక్షలో యోగ్యులైన అభ్యర్థుల క్రమపట్టిక తయారుచేయవలసిన బాధ్యత ! కమీషన్ యొక్క విధి. మొదలగు విషయాలలో సలహా ఇస్తుంది. అభ్యర్థుల అర్హతలు, వయస్సు మొదలగు నియామకాలకు సంబంధించి కూడా

ii) **రెగ్యులేటరీ విధులు:** రెగ్యులేటరీ విధులు కేవలం సలహా రూపకమైనవి. ఉద్యోగులకు చెందిన భర్తీ, పదోన్నతి, బదిలీ సలహాల నిస్తుంది.

iii) **అర్ధ న్యాయ విధులు :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఈ క్రింది వాటికి సంబంధించి అర్ధ న్యాయ విధులను నిర్వహిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు తమ క్రమశిక్షణ విషయాలకు సంబంధించి ప్రభుత్వానికి విన్నవించు కున్నప్పుడు, ఉద్యోగుల నియామకాలకు సంబంధించి, ఏ విషయమైనా కోర్టులో నివేదించుకున్నప్పుడు ప్రభుత్వము ఉద్యోగికి కావలసిన ఖర్చు భరించు సందర్భంలోను, ఉద్యోగి ఉద్యోగంలో ఉండగా ఎటువంటి శారీరక లోపమునకు గురిఅయినా, అతను ఉద్యోగ విరమణ తరువాత భరణం ఇవ్వవలసిన సందర్భంలోను అర్ధ న్యాయ సలహాలిస్తుంది.

పై అంశాలను పరిశీలించినట్లయితే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ రాష్ట్రపతికి సలహాలు ఇవ్వడానికే ఏర్పాటు చేయబడింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ సంఘ సలహాలను పాటించడమా లేదా అన్న విషయాన్ని ఆయా పరిస్థితిని బట్టి రాష్ట్రపతిని నిర్ణయిస్తాడు.

## 9.5 కమీషన్కు గల రాజ్యాంగబద్ధ హోదా :

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్మాణము, ధాని అధికార పరిధులు గురించి రాజ్యాంగంలోని 316, 316 నిబంధనలు "పేర్కొన్నాయి. అదే విధంగా కమీషన్కు గల అధికారాలను పెంచడం లేదా తగ్గించడంలో పార్లమెంటుకు గల అధికారాన్ని ఇక్కడ పేర్కొనవచ్చు. కమీషన్ రాష్ట్రపతి ద్వారా తన నివేదికలను పార్లమెంటుకు సమర్పిస్తుంది.

ఈ పై అంశాలను పరిశీలించినట్లయితే రాజ్యాంగం ద్వారా కమీషన్ ఏర్పాటు చేయబడినప్పటికి, పార్లమెంటుకు దానిపైన అదే విధంగా రాష్ట్రపతికి-నియంత్రణాధికారం కలదు. అయితే కమీషన్కు గల స్వతంత్ర ప్రతిపత్తి ద్వారా కమీషన్ తన సమర్ధతను నిరూపించుకునే అవకాశం కలదు.

## 9.6 కమీషన్కు గల స్వతంత్ర ప్రతిపత్తి :

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ స్వతంత్ర ప్రతిపత్తి కాపాడుటకు రాజ్యాంగంలో అనేక కట్టుదిట్టాలు చేయబడినాయి. ఇంతకు ముందు మీరు చదివినట్లుగా కమీషన్ చైర్మన్ మరియు సభ్యులు రాష్ట్రపతిచే నియమింపబడతారు.

ఏ సభ్యుడి ప్రవర్తన నైనా సుప్రీంకోర్టు ధృవీకరించనిదే రాష్ట్రపతి తొలగించలేడు.చైర్మన్ గాని, సభ్యులు కాని పదవిలో ఉండగా వారి జీత భత్యాలను గాని, వారి హోదాలను కాని తగ్గించరాదు. సభ్యుల పదవీవిరమణ తరువాత లాభసాటి అయిన ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగం చేయరాదు. అయితే ఇంతకు ముందు ప్రస్తావించినట్లు సభ్యులను ఇతర కమీషన్లు లేదా అదే కమీషన్ చైర్మన్లుగా నియమించవచ్చు.

సభ్యులకు జీతం భారతదేశ సంఘటిత నిధి నుండి చెల్లించబడుతుంది. 1964లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ సంఘానికి చేసిన సవరణ ననుసరించి కమీషన్ సభ్యులుగా ఉన్న కాలంలో, ప్రభుత్వ ఉద్యోగులు కాకపోయినా భరణ

సౌకర్యాన్ని కల్పించారు. అదే సవరణలో ఏయే సందర్భాలలో సభ్యులు భరణము పొందుటకు వీలు లేదో కూడా వివరింపబడింది.

ఈ విధంగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ సంఘ సభ్యులు నిష్పక్షపాతంగాను, నిస్సంకోచముగాను వ్యవహరించుటకు కమీషన్కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పింపబడింది.

## 9.7 కమీషన్కు గల పరిమితులు :

నియామకాల విషయంలో కమీషన్ పై పరిమితులు కలవు. 335వ నిబంధన ననుసరించి, పరిపాలనా సామర్థ్యానికి రంగం కలగకుండా రాష్ట్రపతి షెడ్యూల్డ్ కులాలు, తెగలకు సంబంధించిన అభ్యర్థులను నియమించవచ్చు. 30 నిబంధన ప్రసరించి కమీషన్ని సంప్రదించిన విషయాలు మినహా మిగతా విషయాలకు సంబంధించి నియమ నిబంధనలు రూపొందించు అధికారం రాష్ట్రపతికి కలదు.

పార్లమెంట్ ఆమోదంతో కొన్ని సర్వీసులను కమీషన్ పరిధిలో నుండి మినహాయించవచ్చు. కొన్ని విభాగాలకు చెందిన క్రమశిక్షణా చర్యలు కూడా కమీషన్ పరిధికి దూరంగా ఉంచబడ్డాయి. ఈ విధంగా కమీషన్ అధికారాలను రాష్ట్రపతి అనేక ధాల పరిమితం చేయవచ్చును. ఇతర న్యాయ నిర్ణయాల విషయంలో కూడా కమీషన్ కేవలం అర్ధ - న్యాయ విధులనే నిర్వహిస్తుంది.

## 9.8 సారాంశం :

- యూనియన్ పబ్లిక్ సర్వీస్ సంఘం రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేయబడి, స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థ అయినప్పటికీ, అది కార్య నిర్వాహక వర్గముచే నియంత్రింప బడుతుందనేది నిర్వివాదాంశం.
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ సంఘ అధికారాలను పరిశీలించినట్లయితే అవి ఎక్కువగా సలహా రూపకమైనవి.
- ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని అంచనా వేయడం, నివేదికలను పరిశీలించడం వంటి విషయాలలో స్వతంత్రత లేదు.
- ఉద్యోగుల నియామకాలు, (వారి భర్తీ) విషయంలో పాత పద్ధతులనే అనుసరించడం జరుగుతుంది. కాని నూతన పద్ధతిని అనుసరించడం లేదు.
- సత్వరంగా ధరఖాస్తు ఫారాల పరిశీలన, పరీక్షల నిర్వహణ, అభ్యర్థుల ఎంపిక వంటి వాటికి సంబంధించి ప్రత్యే సిబ్బంది అవసరం.
- కమీషన్ సిబ్బంది విషయంలో ఇతర మంత్రిత్వ శాఖలపైన ఆధారపడ వలసి వస్తుంది.
- ఇది కూడా త కంటూ ప్రత్యేకత నిలుపుకో లేకపోవడానికి ఒక కారణం. కమీషన్ చేసిన సిఫార్సులు కూడా అంతంత మాత్రంగానే ఆమోదించడం జరుగుతుంది.
- కమీషన్ విషయాలలో వివి మంత్రిత్వశాఖల జోక్యం వలన, ముఖ్యమైన ఉద్యోగి బృంద ఏజెన్సీగా ఉండాల్సిన కమీషన్ మంత్రిత్వ శాఖలలో ఒకటిగా గుర్తింపబడుతుంది.
- వీలైనంత వరకు కార్యనిర్వాహక శాఖ నియంత్రణకు దూరంగా ఉంటూ, స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకుంటా నిష్పక్షపాతంగా, నిజాయితీగా ఉన్నవాడే కమీషన్ పట్ల ప్రజలకు సదభిప్రాయం ఏర్పడుతుంది.

## 9.9 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్మాణము, విధులను గూర్చి వ్రాయము
2. పబ్లిక్ సర్వీస్ కమీషన్కు గల రాజ్యాంగబద్ధ హోదాను గూర్చి వ్రాయుము.
3. పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధికారాలు, పరిమితులు

## 9.10 ఉపయుక్త గ్రంధాలు :

1. అవస్థి & మహేశ్వరి : పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్
2. మహేశ్వరి : ఇండియన్ అడ్మినిస్ట్రేషన్

**రచయిత**
**డా॥ కె. రఘునాధ్.**

# పాఠం-10

# కేంద్ర రాష్ట్ర సంబంధాలు (శాసన, కార్యనిర్వాహక మరియు ఆర్థిక)

**లక్ష్యము :**

- భారత రాజ్యాంగంలో XI మరియు XII వ భాగంలో పొందుపరచిన శాసన, పరిపాలన, ఆర్థికపరమైన సంబంధాలను గురించి వివరించటం.
- ఈ పాఠం యొక్క లక్ష్యం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


10.1 పరిచయం
10.2 శాసన సంబంధాలు
10.3 పాలన సంబంధాలు
10.4 కేంద్ర రాష్ట్ర సంబంధాలను ప్రభావితం చేసే రాజకీయ పరిణామాలు
10.5 పాలన సంస్కరణల సంఘం
10.6 రాజమన్నార్ సంఘం నివేదిక
10.7 ఆనందపూర్ సాహెబ్ తీర్మానం
10.8 సర్కారియా కమిషన్ నివేదిక
10.9 సంఘర్షణ రంగాలు
10.10 రావాల్సిన మార్పులు
10.11 కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో గవర్నర్ పాత్ర
10.12 గవర్నర్ పై వివాదాలకు కారణాలు
10.13 గవర్నర్ కేంద్రం హితకారియా?
10.14 ముఖ్యమంత్రి సలహా గవర్నర్ పాటించాలా?
10.15 గవర్నర్ ముఖ్యమంత్రిని తొలగించగలరా?
10.16 రాష్ట్రపతి పాలన
10.17 గవర్నర్ పదవిని రద్దు చేయాలి?
10.18 సారాంశం
10.19 స్వీయ అంచనా ప్రశ్నలు
10.20 ఉపయుక్త గ్రంధాలు


## 10.1 పరిచయం :

**కేంద్ర రాష్ట్ర సంబంధాలు :**

భారత రాజ్యాంగంలో నిర్మాతలు సిద్ధాంతపరంగా కాకుండా కేవలం పాలనా సౌలభ్యం కోసమే సమాఖ్య విధానాన్ని అనుసరించినట్లు కనిపిస్తుంది.

కారణం రాజ్యాంగంలో ఎక్కడా సమాఖ్య అను పదము పేర్కొనబడలేదు సరికదా బలమైన కేంద్ర ప్రభుత్వమును సృష్టించారు. అందువలన మన రాజ్యాంగంలో సమాఖ్య లక్షణాల కంటే ఏకకేంద్ర లక్షణాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

Note: మనదేశం అనుసరించే సమాఖ్య విధానం కెనడాను పోలి ఉంటుంది. "కెనడాలో లాగానే మనం కూడా సమాఖ్యకు బదులుగా యూనియన్ అనే పదాన్ని ఉపయోగించాము.

భారత రాజ్యాంగంలోని XI వ భాగంలో ప్రకరణలు 245 నుండి 295 వరకు గల ప్రకరణలలో శాసన స ంబంధాలను, ప్రకరణలు 256 నుండి 263 వరకు గల ప్రకరణలలో పరిపాలనా సంబంధాలను మరియు XI 1 వ భాగంలోని ప్రకరణలు 264 నుండి 300(A) వరకు గల ప్రకరణలలో ఆర్థిక సంబంధాలను పేర్కొన్నారు.

కేంద్ర జాబితా (Union List) (List-I)

కేంద్ర జాబితాలోని ఎంట్రీల క్రమసంఖ్య 97 ఉన్ననూ, ప్రస్తుతం మొత్తం ఎంట్రీల (అంశాల) సంఖ్య 100.

రాష్ట్ర జాబితా (State List) (List-II)

రాష్ట్ర జాబితాలోని అంశాల క్రమసంఖ్య 66 ఉన్ననూ, కొన్ని తొలగించబడినవి ప్రస్తుతం మొత్తం అంశాల సంఖ్య 61.

ఉమ్మడి జాబితా (Concurrent List) (List-III)

ఉమ్మడి జాబితాలోని అంశాల క్రమసంఖ్య 47 ఉన్ననూ, ప్రస్తుతం మొతం అంశాల సంఖ్య 52

డాక్రిన్ ఆఫ్ అక్యుపైడ్ ఫీల్డ్ సిద్ధాంతం ఉమ్మడి జాబితా (Lin-III) కు వర్తిస్తుంది.

అవశిష్ట అంశాలు (Residual Powers):-

ఉదా:

1. అంతరిక్ష రంగంశక్తి
2. అణు శక్తి
3. మానవ వనరుల వినియోగము
4. పర్యావరణ శాస్త్రము
5. వాతావరణ కాలుష్యం

## 10.2 శాసన సంబంధాలు :

దేశ పరిపాలనకు సంబంధించిన అంశాలను మూడు జాబితాల కింద విభజించింది. అవి: కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా,ఉమ్మడి జాబితా. కేంద్ర జాబితాలోని పాలనాంశాలపై చట్టాలను రూపొందించే అధి కారం ఒక్క పార్లమెంటుకు మాత్రమే ఉంది. ఇందులో 97 అంశాలు ఉన్నాయి. వాటిలో దేశరక్షణ, విదేశీ వ్యవహారాలు, సాయుధబలాలు, మందుగుండు సామాగ్రి, అణుశక్తి, యుద్ధం, శాంతి, పౌరసత్వం, విదేశీ నేరస్తుల అప్పగింతలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్, నౌకాయానం, విమానయానం, తంతి తపాలా, ఆకాశవాణి, టెలిఫోను, సుప్రీంకోర్టు, కరెన్సీ నాణాలు, విదేశీ వ్యాపారం, అంతర్ రాష్ట్ర వర్తక వ్యాపారాలు, బ్యాంకులు మొదలైనవి.

రాష్ట్రజాబితాలో చేర్చిన పాలనాంశాలపై శాసనాలను రాష్ట్ర విధాన సభ ఆమోదిస్తుంది. రాష్ట్ర జాబితాలో 66 అంశాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి వ్యవసాయం, శాంతిభద్రతలు, పోలీసు, కారాగారాలు, నీటి సరఫరా, పంచాయితీల సంస్థలు, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మొదలైనవి. వీటితో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా పరిపాలన చేయటానికి అనువుగా కొన్ని పాలనాంశాలను ఉమ్మడి జాబితాలో చేర్చారు. అయితే ఉమ్మడి జాబితాలోని ఏదైనా ఒక అంశంపై పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టాల్లో తేడా ఉన్నట్లైతే ఆ వైవిధ్యం మేరకు కేంద్రచట్టమే అమల్లోకి వస్తుంది. ఉమ్మడి జాబితాలో 52 అంశా లు ఉన్నాయి. వీటిలో ముఖ్యమైనవి వివాహం, విడాకులు, వ్యవసాయేతర భూములు, ఆస్తుల మార్పిడి, ఒప్పందాలు, ధర్మకర్తలు, ధర్మకర్తృత్వ సంస్థలు, ఆహార పదార్థాల కల్తీ, ఆర్థిక సామాజిక ప్రణాళికా రచన మొదలైనవి.

రాష్ట్ర శాసనసభకు రాష్ట్ర జాబితాలోని పాలనాంశాలపై చట్టాలను రూపొందించే అధికారం ఉన్నప్పటికీ ఆ అధికారం బేషరతుగా లేదు. రాజ్యాంగ పరంగా శాసన సభ అధికారాలపై ఈ కింది పరిమితులు ఉన్నాయి.

1. జాతీయ ప్రయోజనం దృష్ట్యా రాష్ట్ర జాబితాలో ఏ అంశాన్నైనా 2/3 వంతు మెజారిటీతో ఒక తీర్మానాన్ని ఆమోదించి ఒక సంవత్సర కాలానికి సదరు అంశంపై చట్టాలను రూపొందించే అధికారాన్ని పార్లమెంటుకు రాజ్యసభ కల్పించవచ్చు. తర్వాత అవసరమైతే మరొక తీర్మానం ద్వారా ఈ కాలాన్ని ఇంకో సంవత్సరానికి పొడిగించవచ్చు.

2. రాష్ట్రంలో 'రాష్ట్రపతి పాలన' ను ప్రవేశపెట్టినప్పుడు శాసన సభ రూపొందించాల్సిన చట్టాలన్నింటిని పార్లమెంటే రూపొందిస్తుంది.
3. కొన్ని రాష్ట్రాలు తమ సమిష్టి ప్రయోజనం కోసం రాష్ట్ర జాబితాలో పేర్కొన్న ఒక అంశంపై చట్టాన్ని రూపొందించమని పార్లమెంట్ను కోరవచ్చు.
4. జాతి అత్యవసర పరిస్థితిని ప్రవేశపెట్టినపుడు పార్లమెంటుకు రాష్ట్ర జాబితాలోని పాలనాంశాలపై చట్టాలను ఆమోదించే అధికారం లభిస్తుంది.
5. అదే విధంగా భారత ప్రభుత్వం విదేశాలతో చేసుకున్న ఒడంబడికలను అమలు చేయటానికి అవసరమైన చట్టాలను పార్లమెంటు ఆమోదిస్తుంది. అవి మొత్తం దేశానికి వర్తించటమే కాకుండా కొన్ని సందర్భాల్లో రాష్ట్ర జాబితాకు సంబంధించిన అంశాలు కూడా కావచ్చు.
6. కొన్ని సందర్భాల్లో శాసన సభ ఆమోదించిన బిల్లుకు గవర్నర్ తమ సమ్మతిని ఇవ్వకుండా ఆ బిల్లులో వివాదాస్పదమైన అంశాలున్నాయని భావిస్తే దాన్ని రాష్ట్రపతి అభిప్రాయానికి పంపించవచ్చు.
7. వీటన్నిటి కంటే కేంద్ర రాష్ట్ర శాసన సంబంధాల్లో అత్యంత వివాదాస్పదమైన అంశం రాష్ట్రపతికి శాసనసభ కాలపరిమితి పూర్తి కాకుండానే రద్దుచేసే అధికారం. దీనివల్ల శాసనసభ ఉనికి కేంద్ర ప్రభుత్వ ఇష్టానిష్టాపై ఆధారపడి ఉంటుంది.

## 10.3 పాలనా సంబంధాలు :

కేంద్ర రాష్ట్రాల మధ్య పాలనా సంబంధాలను రాజ్యాంగంలోని 256 - 262 నిబంధనలు ఈ విధంగా వివరిస్తున్నాయి.

1. రాష్ట్రాలు తమ కార్యనిర్వాహణాధికారాన్ని కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వాహణాధికారానికి భంగం కలగని పద్ధతి. లో ఉపయోగించుకోవాలి. ఆ మేరకు అవసరమైన ఆదేశాలను కేంద్రం రాష్ట్రాలకు జారీ చేస్తుంది. కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా రాష్ట్రాలు తమ కార్యనిర్వాహణాధికారాలను చలాయించటానికి వీలులేదు.
2. కేంద్రం తమ విధానాలను నిర్వహించటంలో రాష్ట్రప్రభుత్వం ఎటువంటి ఇబ్బందులను, అడ్డంకులను కలుగనీయకుండా లేదా కల్గించరాదని రాష్ట్రాలకు ఆదేశాలను ఇవ్వవచ్చు. ఇటువంటి ఆదేశాలు ఉదా:- జాతీయ భద్రత, రైల్వేశాఖ ఆస్తులు, ప్రభుత్వరంగ సంస్థలు, ఆకాశవాణి దూరదర్శన్ కేంద్రాలు మొదలైనవి సంబంధించినవై ఉంటాయి.
3. కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్డు కులాలు తరగతుల సంక్షేమానికి సంబంధించిన కొన్ని ఆదేశాలను రాష్ట్రాలకు ఇవ్వవచ్చు.
4. రాష్ట్రాల సమ్మతితో కేంద్రం కొన్ని షరతులతో లేదా ఎటువంటి షరతులను విధించకుండా కొన్ని విధులను రాష్ట్రాలకు అప్పగించవచ్చు. అటువంటి సందర్భాల్లో సదరు విధుల నిర్వహణకు రాష్ట్రాలు అంగీకరించాలి.
5. ప్రతి రాష్ట్రాన్ని విదేశ దురాక్రమణ నుంచి కాపాడటం, ఆ రాష్ట్రప్రభుత్వం కోరినపుడు అవసరమైన సైన్యాన్ని పంపి అక్కడ శాంతి భద్రతలకు ఏర్పడ్డ ప్రమాద పరిస్థితిని తొలగించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అదే విధంగా ప్రతి రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ పరంగా వ్యవహరించేటట్లు కేంద్ర ప్రభుత్వం చూడాల్సి ఉంటుంది.
6. నదీ జలాల వినియోగం వాటి పంపిణీకి సంబంధించిన కేంద్ర రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను పరిష్క రించటానికి అవసరమైన చట్టాలను ఆమోదించే అధికారం పార్లమెంటుకు ఉంది.
7. రాష్ట్రాల మధ్య ఏర్పడ్డ వివాదాల పరిష్కరణకు కేంద్రం ఒక అంతర రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయవచ్చు.
8. జాతీయ అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం జారీ చేసే ఆదేశాలను తు.చ. తప్పకుండా అనుసరించాలి. సదరు అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు భారత రాజ్యాంగం సమాఖ్య తత్వాన్ని కోల్పోయి ఏక కేంద్ర వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది.
9. పైన పేర్కొన్న వాటికంటే అత్యంత కీలకమైంది. వివాదాస్పదమైన అంశం ఏమంటే రాష్ట్ర ప్రభుత్వాలను అర్ధాంతరంగా రద్దు చేసే రాష్ట్రపతి అధికారం. రాజ్యాంగంలోని 356 నిబంధన కింద రాష్ట్రప్రభుత్వాన్నిఅంటే మంత్రిమండలిని శాసన సభలో మెజారిటీ ఉన్నప్పటికి పదవీ కాలం పూర్తి కాకుండానే రాష్ట్రపతి రద్దు చేయవచ్చు.

## ఆర్థిక సంబంధాలు:

కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలను రాజ్యాంగం ఈ కింది విధంగా నిర్దేశిస్తుంది.

1. కేంద్ర జాబితాలో పేర్కొన్న పాలనాంశాలపై విధించిన పన్నుల నుంచి లభించే ఆదాయం మొత్తం కేంద్రానికే చెందుతుంది. అదే విధంగా రాష్ట్ర జాబితాలోని అంశాలపై విధించిన పన్నుల నుంచి వచ్చే రాబడి రాష్ట్రాలకు చెందుతుంది. కేంద్ర ప్రభుత్వానికి ఆదాయంపై పన్ను, విదేశీమారకం, కష్టమ్స్ సుంకాలు, పొగాకు, తంతి తపాలా కార్యాలయాల్లో పొదుపు ఖాతాలు, రైల్వేలు, బ్యాంకులు, జీవిత బీమా, కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలు మొదలైన వాటినుంచి ఆదాయం లభిస్తుంది. రాష్ట్రాలకు భూమిశిస్తు, విద్యుచ్ఛక్తి భవనాలు, ఆబ్కారి, వాహనాలు, అమ్మకం పన్ను, వినోదంపై పన్ను మొదలైనవి ఆదాయ మార్గాలు.
2. కొన్ని పన్నులను కేంద్రం విధిస్తుంది. అయితే వాటిని వసూలుచేసి ఆ ఆదాయాన్ని రాష్ట్రాలు వేసుకుంటాయి. వీటిలో స్టాంపు పన్నులు, మందుల తయారీపై విధించే సుంకాలు మొదలైనవి ఉన్నాయి.
3. మరికొన్ని పన్నులను కేంద్ర ప్రభుత్వం విధించి వసూలుచేసి అందులో కొంత ఆదాయాన్ని రాష్ట్రాలకు ఇస్తుంది. ఉదా:- రైల్వే చార్జీలపై విధించే పన్నులు.
4. కొన్ని పన్నులను కేంద్ర ప్రభుత్వమే విధించి వసూలు చేసి ఆ మొత్తాన్ని కేంద్ర రాష్ట్రాల మధ్య పంపిణీ చేయటం జరుగుతుంది.

   ఉదా:- ఆదాయం పన్ను

రాష్ట్రాలకు ఆర్థిక వనరులను పంపిణీ చేయటంలో సలహాలివ్వటానికి అయిదు సంవత్సరాలకొక పర్యాయం రాష్ట్రపతి ఒక ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు. ఈ సంఘం సలహాలను సాధారణంగా కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుంది. అంతేకాక వివిధ రాష్ట్రాల మధ్య వనరుల పంపిణీ చేయటానికి అవసరమైన సూచనలు ఇవ్వటం, కేంద్ర రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాల్సిన పన్నుల మూల నికర ఆదాయ మొత్తాలను కేంద్ర రాష్ట్రాల మధ్య పంపిణీ చేయటం, ఇటువంటి ఆదాయాలను వివిధ రాష్ట్రాలకు కేటాయించటం, భారత సంఘటిత నిధినుంచి రాష్ట్రాల ఆదాయాల కోసం ఇచ్చే సహాయ మొత్తాలు (గ్రాంట్స్ ఇన్ -ఎయిడ్) నిర్దేశిం చే సూత్రాలను రూపొందించటం ఆదాయ పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా వ్యవహరించ కుండా నివారించటం. ఎప్పటికప్పుడు మారుతూ ఉన్న రాష్ట్రాల అవసరాలను మదింపు చేయటం ఆర్థిక సంఘ బాధ్యత.

అయితే ఆర్థిక సంబంధాల్లో కూడా రాష్ట్రాలపై కేంద్రానికి ఆధిక్యత ఉంది. రాజ్యాంగంలోని 290, 291 నిబంధనల కింద ప్రజారుణాలను సేకరించే అధికారం కేంద్ర రాష్ట్రాలకు ఉన్నప్పటికీ, కేంద్రానికి రాష్ట్రాల కంటే అపారమైన వనరులు ఉన్నాయి. అతి ముఖ్యమైన సంస్థలు వాటి నిర్వహణపై కేంద్రానికి ఎక్కువ ప్రభావం చూపించే అవకాశం ఉంది. ఆర్థిక సంఘం, జాతీయ ప్రణాళికా సంఘం, భారత రిజర్వ్ బ్యాంక్ మొదలైన సంస్థలు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పడి పని చేస్తున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వనరులను ప్రభావితం చేసే ఈ సంస్థలపై కేంద్ర ప్రాబల్యం ఎక్కువగా ఉండటం వల్ల రాష్ట్రాలు ఆర్థిక సంబంధాల్లో తరచు ఇబ్బందులకు గురి అవటమే కాకుండా కేంద్రంలో వివాదాలకు దిగుతున్నాయి.

కేంద్రంతో పోల్చినట్లైతే రాష్ట్రాల ఆదాయ వనరులు చాలా స్వల్పం. రాష్ట్ర ఆదాయంలో 40% ప్రభుత్వోద్యోగుల వేతనాలకిందే పోతుంది. మిగిలిన వాటిలో విద్య, సాంఘిక సంక్షేమం జనాకర్షణ విధానాల అమలుకు పెద్ద పీట లభిస్తుంది. ఏదైనా కాస్తో కూస్తో మిగిలి ఉన్నట్లైతే వాటిని కరువుకాటకాలు, తుఫాన్ సృష్టించిన బీభత్సం కబళించివేస్తాయి. అటువంటి పరిస్థితుల్లో దీర్ఘకాలిక ప్రాతిపదికపై పారిశ్రామికీకరణ వ్యవసాయాభి వృద్ధి, మంచినీటి కొరత నివారణకు కావాల్సిన నదీజలాల వినియోగంకై ప్రాజెక్టుల నిర్మాణం సహజంగానే అప్రాధాన్యత స్థితిలో ఉంటాయి.

అందువల్ల రాష్ట్రాలు తరచూ కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడతాయి. కేంద్రం తో అనుకూలంగా ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ సహాయం సకాలంలో లభిస్తుందని, రాజకీయంగా కేంద్రంతో విభేదించే రాష్ట్రాలకు రుణ సహాయం నామమాత్రంగా ఉంటుందని ఒక సాధారణ విమర్శ సర్వత్రా వినిపిస్తూ ఉంటుంది. తెలుగు గంగ నిర్మాణం విషయంలో అనేక అడ్డంకులను కేంద్ర ప్రభుత్వం సృష్టిస్తుందని, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికీకరణకై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకే కేంద్రం ప్రాధాన్యత ఇస్తుందని, తరచూ తెలుగు దేశం చేసే విమర్శలను పై ధోరణికి ఉదాహరణలుగా తీసుకోవచ్చు. ఆర్థిక సంబంధాల విషయంలో కేంద్ర రాష్ట్రాల మధ్య తరచూ వివాదం రావటానికి ఇటీవలి కాలంలో ఏర్పడ్డ అనేక సమస్యలు ముఖ్యకారణం. కాంగ్రెసేతర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడటానికి కేంద్ర ప్రభుత్వ పాక్షిక ధోరణే కారణమని కాంగ్రెసేతర

ముఖ్యమంత్రులు తరచూ విమర్శిస్తున్నారు. ఆదాయం పన్ను, ఎక్సైజ్ పన్ను మొదలైన వాటిలో రాష్ట్రాలకు కేంద్రంతో సమానంగా వాటా కావాలని తొమ్మిదో ఆర్థిక సంఘంతో కాంగ్రెసేతర ప్రభుత్వాలు వాదించాయి.

అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఉదా:- తమిళనాడులో ఎం.జి. రామచంద్రన్ ప్రవేశపెట్టిన విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, వయసు మళ్ళిన వారికి పెన్షన్ సౌకర్యం, ఆంధ్రప్రదేశ్లో అమల్లో ఉన్న రెండు రూపాయల కిలో బియ్యం, సగం ధరలకే జనతా వస్త్రాలు మొదలైన సబ్సిడీ పథకాల వల్ల రాష్ట్రాల ఖర్చు విపరీతంగా పెరిగిపోయింది. వీటిని అంటే, అనుత్పాదక వ్యయాన్ని తగ్గించినట్లైతే రాజకీయంగా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్న భయం ఒకవైపు, అదుపు తప్పిన వ్యయం దివాలాకోట స్థితికి మరొకవైపు లాగుతూ ఉండటంవల్ల రాష్ట్రాలు తీవ్రమైన వత్తిడికిలోనై కేంద్రంతో తరచూ వివాదాలకు దిగుతున్నాయి. అందువల్ల ఆర్థిక వెసులుబాటుతనం, కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలు సాఫీగా కొనసాగటానికి అడ్డంకులను సృష్టిస్తున్నాయి.

## 10.4 కేంద్ర రాష్ట్ర సంబంధాలను ప్రభావితం చేసే రాజకీయ పరిణామాలు :

రాజ్యాంగ పరంగానే కాకుండా ఇతరత్రా కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలను ప్రభావితం చేసే అంశాలు అనేకం ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి రాజకీయ పరిణామాలు. 1950 నుంచి 1967 వరకూ కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో పెద్దగా వివాదాలు ఏర్పడలేదు. దీనికి ఒక ప్రధాన కారణం ఇటు కేంద్రంలోనూ అటు రాష్ట్రాల్లో నూ ఒక రాజకీయ పక్షం కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగడం. గవర్నర్లు, ముఖ్యమంత్రులు ఒక రాజకీయ పక్షానికి - కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పక్షానికి చెంది ఉండటంవల్ల కేంద్ర రాష్ట్రాల మధ్య ఎటు వంటి రాజ్యాంగ, రాజకీయ పరమైన వివాదాలు ఉత్పన్నం కాలేదు.

అయితే 1967 నుంచి 1972 వరకూ కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాల విషయంలో, వనరుల విషయంలో తరచూ వివాదాలు తలెత్తాయి. దీనికి ప్రధాన కారణం 1967 సాధారణ ఎన్నికల అనంతరం అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోయి మొదటిసారిగా కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. తమిళనాడులో డి.ఎమ్. కె., పశ్చిమ బెంగాల్లో యునైటెడ్ ఫ్రంట్, బీహార్, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో సంయుక్త విధాయక దళ (ప్రతిపక్షకూటమి) ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దాంతోపాటు ఈ ప్రభుత్వం అధికారాల కోసం, కేంద్రం జోక్యం రాష్ట్ర వ్యవహారాల్లో తగ్గించటానికి ఆందోళన చేయటం ప్రారంభమైంది.

కానీ 1972-77 మధ్యకాలంలో మళ్ళీ కేంద్ర రాష్ట్రాల మధ్య తిరిగి ఎటువంటి వివాదాలు ఏర్పడ లేదు. దీనికి ముఖ్య కారణం తిరిగి ఒక రాజకీయ పక్షం కేంద్ర రాష్ట్రాల్లో అధికారాన్ని చేబట్టటం. 1972 సాధారణ ఎన్నికలలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో మళ్ళీ అధికారంలోకి వచ్చింది. అందువల్ల ఈ కాలం లో కేంద్ర రాష్ట్రాల మధ్య చెప్పుకోదగ్గ వివాదాలు ఏర్పడలేదు. అయితే 1977-1980 మధ్య కాలంలో తిరిగి భారత రాజకీయాల్లో మరొక నూతన పరిణామం ఏర్పడింది. 1977 లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయి జనతాపార్టీ కేంద్రంలో అధికారంలోకి రావటం, తదనంతరం 1978లో రాష్ట్ర శాసన సభలకు జరిగిన ఎన్నికల్లో జనతాపార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారంలోకి రావటంతో పాటు తమిళనాడులో ఎ.ఐ.డి.ఎమ్.కె., పంజాబ్లో అకాళీదళ్, జమ్మూకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్, పశ్చిమబెంగాల్లో వామపక్ష సమైక్య కూటమి ప్రభుత్వాలను ఏర్పరచటంతో అధికారం విషయంలో రాష్ట్రాలు కేంద్రంపై ఒత్తిడిని తీసుకురావటానికి ప్రయత్నించాయి. అయితే మొరార్జీదేశాయ్ రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలను ఇవ్వాల్సిన అవసరంలేదని భావించటంతో పాటు జనతా ప్రభుత్వం పతనం అవటం కూడా జరిగింది.

1980లో లోక్సభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ ఘనవిజయాన్ని సాధించి కేంద్రంలో అధి కారంలోకి రావటంతోపాటు అనేక రాష్ట్రాల్లో జనత ప్రభుత్వం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తిరిగి ఏర్పడ్డాయి దీంతో తిరిగి కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో సాధారణ స్థితి ఏర్పడింది.

అయితే 1983 నుంచి అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడటంతో కేంద్ర రాష్ట్రాల మధ్య తిరిగి అధికారం విషయంలో, ఆర్థిక వనరుల విషయంలో, కేంద్రం రాజకీయ జోక్యం విషయంలో, ముఖ్యంగా గవర్నర్ తన పదవీబాధ్యతలను నిర్వహించే విషయంలో తరచూ వివాదాలు ఏర్పడ్డాయి.

1983లో ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలన్న రాజకీయ వివాదాన్ని లేవ నెత్తింది. 1983 మార్చిలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం బెంగుళూరులో జరిగింది. వీరు రాష్ట్రాలకు ఆర్థిక అధికారాలు, రాజ్యాంగ పరిధిలో ఉన్న సంబంధాలను సమీక్షించటానికి, అవసరమైన మార్పు లను సూచించటానికి ప్రభుత్వ జస్టిస్ సర్కారియా సంఘాన్ని నియమించింది. ఇంతవరకూ కేంద్ర రాష్ట్ర సంబంధాలను పరిశీలించిన సంఘాలు, వాటి సూచనలను ఇప్పుడు సంక్షిప్తంగా పరిశీలిద్దాం.

## 10.5 పాలనా సంస్కరణల సంఘం :

ఎమ్.సి. సీతల్వాడ్ నాయకత్వంలో పాలనా సంస్కరణల సంఘం అధ్యయన కేంద్ర రాష్ట్ర సంబంధాల పై

ఈ కింది సూచనలు చేసింది:

- సాధారణ పరిస్థితుల్లో కేంద్రం రాష్ట్ర వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదు.
- అత్యవసర పరిస్థితిలో రాష్ట్ర జాబితాలోని పాలనాంశాలపై కేంద్ర ప్రభుత్వానికి పరిమితమైన అధికారాలు మాత్రమే ఉండాలి.
- ఉత్పాదక శక్తి గల ప్రణాళికా పరమైన పథకాలకు మాత్రమే కేంద్రం రాష్ట్రాలకు ఋణసహాయం చేయాలి.
- రాష్ట్రాలకు అనుత్పాదక పథకాల విషయంలో మూలధనాన్ని గ్రాంటుల రూపంలో కేంద్రం లభ్యం చేయాలి.
- జాతీయ ప్రణాళికా పథకాల కింద రాష్ట్రాలు కేంద్రానికి చెల్లించాల్సిన రుణాల వ్యవహారాలను ఒక నిపుణులు సంఘం పరిశీలించి తగిన సూచనలు ఇవ్వాలి.
- రాష్ట్రాల మధ్య ప్రణాళికా గ్రాంటుల పంపిణీని ఆర్థిక సంఘం నిర్ణయించాలి. అంతేకాక ఆర్థిక సంఘానికి ప్రణాళికా సంఘానికి మధ్య సమన్వయం ఉండటానికి వీలుగా జాతీయ ప్రణాళికా సంఘంలోని ఒక సభ్యుడు ఆర్థిక సంఘంలో సభ్యునిగా నియమితుడవ్వాలి.
- ప్రధానమంత్రి అధ్యక్షతన ఆర్థికమంత్రి, దేశవ్యవహారాల మంత్రి, లోక్సభలోని ప్రతిపక్షనాయకుడు, జోనల్ కౌన్సిల్ నుంచి ఒక ప్రతిపక్ష ప్రతినిధి సభ్యులుగా ఒక అంతః రాష్ట్ర సమితిని ఏర్పాటు చేయాలి.
- గవర్నర్కు రాజ్యాంగం కల్పించిన విచక్షణాధికారాలను నిర్వహించటంలో పై సమితి కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించాలి.
- మంత్రిమండలి శాసనసభలో మెజారిటీ మద్దతును కోల్పోయిందని గవర్నర్ భావించినప్పుడు వెనువెంటనే గవర్నర్ శాసనసభను సమావేశపరిచి మంత్రిమండలికి మెజారిటీ మద్దతు ఉండాలనే నిర్ధారణ చేసుకోవాలి.
- అంతరాష్ట్ర నదీజలాల వినియోగం విషయంలో ఏర్పడే వివాదాలు మూడు సంవత్సరాల వ్యవధిలో పరిష్కరించాలి. కాలపరిమితి మించిన తర్వాత నిర్బంధ మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించాలి.
- కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, ఆస్తి పాస్తుల భద్రత, జాతీయ రహదారి భవనాల నిర్మాణం మొదలైన విషయాలకు, సంబంధించినంత వరకూ రాష్ట్రాల్లో రక్షణ దళాలను నియమించే అధికారం కేంద్రానికి ఇవ్వాలి.

## 10.6 రాజమన్నార్ సంఘం నివేదిక :

1970లో తమిళనాడు ప్రభుత్వం నియమించిన రాజమన్నార్ సంఘం కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో ఈ కింది సూచనలను ఇచ్చింది.

1. రాష్ట్రపతి, ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రులు నియమించిన ప్రతినిధులతో కూడిన ఒక అంతర్ రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలి. రాష్ట్రాలకు రాజ్యాంగంలోని 256, 257,339(2) నిబంధనలను అనుసరించి కేంద్రం ఆదేశాలను ఇచ్చే అధికరాన్ని రద్దు చేయాలి. లేదా అటువంటి ఉత్తర్వులను అంతర్ రాష్ట్రమండలి అనుమతిలేకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు జారీచేయరాదు.
2. రాష్ట్ర అవసరాలను ప్రభావితం చేసే ముసాయిద బిల్లులను అంతర్రాష్ట్ర మండలి అనుమతితోనే పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలి.
3. కేంద్ర, ఉమ్మడి జాబితాల్లోని పాలనాంశాలను పునర్విభజించటానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలి.
4. పన్నుల విధింపుకు సంబంధించిన అంశాలకు సంబంధించిన అవశేషాధికారాలను రాష్ట్రాలకు ఇవ్వాలి.
5. రాష్ట్రాలకు, రాష్ట్రాల్లోని సంస్థలకు బాధ్యతలను అప్పగించేటందుకు పార్లమెంటు చేసే చట్టాలను రాష్ట్ర ప్రభుత్వంతో ముందుగా ప్రస్తావించాలి.
6. ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల కోసం రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం అందిచ్చే ఆర్థిక సహాయం ఆర్థిక సంఘం చేసిన సూచనలకు అనుగుణంగా ఉండాలి.
7. ప్రస్తుతం అమల్లో ఉన్న జాతీయ ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష, పరోక్ష జాప్యాలకు అతీతంగా వ్యవహరించగల, స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న ఒక నూతన ప్రణాళికా సంఘాన్ని పార్లమెంట్ చట్టం ద్వారా నియమించాలి.

8. శాసన సభలో మెజారిటీ సభ్యులు బలపరచిన నాయకుడిని ముఖ్యమంత్రిగా గవర్నర్ నియమించాలి.
9. ఏ రాజకీయ పక్షానికి మెజారిటీ లేనప్పుడు శాసనసభను సమావేశపరిచి మెజారిటీ సభ్యులు బరపరచిన నాయకుని గవర్నర్ ముఖ్యమంత్రిగా నియమించాలి.
10. శాసనసభలో మెజారిటీ మద్ధతుని ముఖ్యమంత్రి కోల్పోయిరని గవర్నర్ భావించినప్పుడు తక్షణమే శాసనసభను సమావేశపరిచి తన బలాన్ని నిరూపించుకోవాలని గవర్నర్ ముఖ్యమంత్రిని ఆదేశించాలి.
11. రాష్ట్రాల్లో "రాష్ట్రపతి పాలన" ను విధించటానికి రాష్ట్రపతికి అవకాశాన్ని కల్పించే 356 రాజ్యాంగ నిబంధనలను రద్దుచేయాలి.
12. అన్ని రాష్ట్రాలకు రాజ్యసభలా సమాన సభ్యుల ప్రాతినిధ్యాన్ని కల్పించాలి.
13. రాజ్యసభకు సభ్యులను నియమంచే 12 మందిని రాష్ట్రపతికి ఉన్న అధికారాన్ని రద్దు చేయాలి.
14. అంతర్ రాష్ట్ర వివాదాలను సుప్రీంకోర్టు ద్వారా పరిష్కరించాలి.
15. కేంద్ర మంత్రిమండలిలో అన్ని రాష్ట్రాలకూ సమానంగా ప్రాతినిధ్యం కల్పించాలి.
16. రాజ్యాంగ సవరణలకు 2/3 వంతు రాష్ట్రాల ఆమోదం ఉండాలి.

రాజమన్నార్ సంఘం నివేదిక ప్రారంభంలో చాలా సంచలనాన్ని కల్గించింది. నిజానికి 1973లో అకాలీదళ్ చేసిన తీర్మానం ఒక విధంగా సంఘం నివేదిక నుంచి స్ఫూర్తిని పొందిందని చెప్పవచ్చు.

## 10.7 ఆనందపూర్ సాహెబ్ తీర్మానం :

1973లో అకాలీదళ్ ఆనందపూర్ సాహెబ్లో సమావేశం అయి కేంద్ర రాష్ట్ర సంబంధం గురించి సమీక్షిస్తూ ఈ కింది అంశాలను ఉటంకిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. నిజానికి తర్వాత కాలంలో ఏర్పడ్డ పంజాబ్ తీవ్రవాదం, ఖలిస్తాన్ ఉద్యం ఈ తీర్మానాన్ని అధారం చేసుకొన్నాయి.

1. పంజాబ్ నుంచి తీసుకొన్న ప్రాంతాలను ఇతర రాష్ట్రాల్లో చేర్చిన వాటిని తిరిగి పంజాబ్లో చేర్చాలి.
2. కేంద్ర ప్రభుత్వం రక్షణ, విదేశీవ్యవహారాలు, తంతి తపాలాలు, కరెన్సీ, నాణేలు రైల్వేలను నిర్వచించి మిగతా అన్నింటిని పంజాబు వదిలివేయాలి.
3. జాబ్ అవతల జీవించే అల్పసంఖ్యాక వర్గాల వారికి ముఖ్యంగా సిక్కు మతస్థులకు రక్షణ కల్పించాలి. వారి పట్ల ఏ రకమైన విచక్షణ చూపకూడదు.
4. శిరోమణి అకాలీదళ్ భారత రాజ్యాంగాన్ని సమాఖ్యగా కొనసాగించటానికి రాష్ట్రాలను కేంద్రంతో సమానహెూదాతో దించటానికి కృషి చేస్తుంది.

సంబంధంలో మౌలికమైన మార్పును తీసుకురావటానికి తగిన సూచనలు చేస్తుందని ఆశించిన సమయంలో కమీషన్ తన నివేదిక సమర్పించటం వల్ల ఆసక్తి సహజంగానే పెరిగింది. అయితే ఈ కమీషన్ నివేదిక కీలకమైన అంశాలను దాటవేసింది. ప్రతిపక్ష ప్రభుత్వం మారిన మౌలిక మార్పును సర్కారియా కమీషన్ అంగీక రించలేదు. సూచించలేదు కూడా. ఆర్థిక వనరుల్లో, పన్నుల విధింపులో కొద్దిపాటి మార్పులను మాత్రం సూచించింది. కార్పొరేషన్ పనుల్లో రాజ్యాంగంలోని 299 నిబంధనలో మార్పులు తెచ్చి వ్యాపార ప్రకటన, రేడియో, దూరదర్శన్ ప్రకటనల నుంచి ఏర్పడే ఆదాయాలలో కొంత భాగం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వమని సూచించింది.

## 10.8 సర్కారియా కమీషన్ నివేదిక :-

1993 జూన్ 9న ఆర్. ఎమ్. సర్కారియా అధ్యక్షతన కేంద్ర రాష్ట్ర సంబంధాలను పరిశీలించటాని

కి ముగ్గురు సభ్యులతో ఒక కమిషన్ను శ్రీమతి ఇంతిరా గాంధీ నియమించారు. 1988 జనవరి 30న సర్కారి యా సమర్పించింది.

కేంద్ర ప్రభుత్వం సర్కారియా కమీషన్ను ఈ కింది అంశాలను పరిశీలించమని కోరింది.

1. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ప్రస్తుతం ఉన్న సంబంధాల తీరును చక్కబరచాలి

2. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటినుంచి భారతదేశంలోని పరిస్థితులను పరిశీలించి అభివృద్ధికి తగిన సూచనలు చేయటం.
3. ప్రస్తుతం ఉన్న సమస్యల దృష్ట్యా కేంద్ర రాష్ట్ర సంబంధాలను మరింత మెరుగుపరచటానికి అవసరమైన మార్పులు (రాజ్యాంగంలో)

సర్కారియా కమీషన్ నాలుగున్నర సంవత్సరాలు వివిధ రాజకీయ పక్షాలలో, రాష్ట్ర ప్రభుత్వాలను చర్చించింది. ఒక ప్రశ్నావళిని తయారు చేసి వివిధ వ్యక్తులను, ప్రభుత్వాధికారాన్ని మౌఖికంగా పరిశీలించింది. చివరకు కమీషన్ 4900 పుటలు నివేదికను పైన ఉటంకించిన తేదీన కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. సర్కారియా కమీషన్ నియామకం కేంద్ర ప్రభుత్వం తనంతటతానే చేయలేదు.

**కమీషన్ సూచించిన ఇతర మార్పులు:-**

1. ఆర్థిక సంఘం సూచించినట్లు రైళ్ళలో ప్రయాణం చేసే ప్రయాణికుల నుంచి వచ్చిన ఆదాయంలో రాష్ట్రాల కు వాటా కల్పించాలి.
2. ముడి సరుకుల గనులపై వచ్చే ఆదాయ పంపకం గురించి రెండు సంవత్సరాలకొకసారి ఒక సమీక్ష చేయాలి (ఇప్పుడు నాలుగు సంవత్సరాలకొకసారి పరిశీలిస్తున్నారు).
3. బ్యాంకుల నుంచి ఒక సంవత్సరం కోసం అప్పు తీసుకొనే హక్కు రాష్ట్రాలకు ఉండాలి.
4. రాష్ట్రాల్లో పన్ను లేనటువంటి మునిసిపల్ బాండ్లను ప్రవేశపెట్టుకోవచ్చు.

ఈ సూచనలు రాష్ట్రాలకు ఓదార్పుగానే కనిపిస్తున్నాయే కాని నిజానికి వాటి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచే విధంగా లేవు.

గవర్నర్ గురించి సర్కారియా సంఘం చేసిన మరొక సూచన ఏమిటంటే ఒకసారి గవర్నర్ నియమితుడైన వ్యక్తిని గవర్నర్ పదవికి తప్ప ఇతర పదవులకు నియమించరాదు. అయితే ఉపరాష్ట్రపతి పదవికానీ రాష్ట్రపతి పదవికానీ పోటీ చేయటంలో తప్పులేదని కమీషన్ భావించింది.

రాజకీయ నాయకులను, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిని, కేంద్రమంత్రులుగా గతంలోఉన్న వారిని గవర్నర్లుగా నియమించరాదని సర్కారియా సంఘం సూచించింది. అయితే ఈ సూచన ఆచరణ సాధ్యంకాదు. ఎందుకంటే అధికారపక్షం పదవులను పంపిణీ చేయటంలో రాజకీయ వేత్తలను పూర్తిగా విస్మరించి లేదు. కాబట్టి సర్కారియా కమీషన్ తన నివేదికను సమర్పించిన ఒక సంవత్సరం దాటినప్ప టేక్ మాజీ మంత్రులు, ముఖ్యమంత్రులు వివిధ రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమితులవుతూనే ఉన్నారు.

సర్కారియా కమీషన్ ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించే విషయంలో చేసిన సూచనలు కూడా గమనించదగ్గవిగా ఉన్నాయి. "రాజ్యాంగం ఈ అధికారాలను కల్పించటానికి గల ప్రధాన లక్ష్యం జాతీయ సమైక్యత కాబట్టి ఈ అధికారాన్ని అధికదాహం తీర్చుకోటానికి ఉపయోగించకూడదు. ఈ విషయంలో 356 నిబంధనను ఆచి, తూచి ఉపయోగించాలి. ఈ నేపథ్యంలో 1977లో జనతాపార్టీ తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయటం, అదే విధంగా 1980లో కాంగ్రెస్ పార్టీ జనతా ప్రభుత్వాలను రద్దుచేయటం అధికార దుర్వినియోగమే" అని కమీషన్ అభిప్రాయపడింది.

ఒక రాష్ట్రంలో రాష్ట్రపతిపాలనను విధించాలని నిర్ణయం తీసుకునేటప్పుడు అలా విధించటానికి గల కారణాలను రాష్ట్రపతి పాలన విధింపు పత్రంలో ప్రకటించాలి. రాజ్యాంగంలోని 356 నిబంధనను ఈ కార ణాలను చూపటానికి అనుగుణంగా సవరణ చేయాలి. రాష్ట్రపతిపాలనను విధించిన తర్వాత ఒక రాష్ట్ర శాసన సభను కానీ పార్లమెంట్ను కానీ రద్దు చేయ్యాలనుకుంటే ఆ యా సభల్లో ఆ ప్రతిపాదనను పెట్టి ఆమోదం పొందకుండా వాటిని రద్దు చేయకూడదు", ఎటువంటి పరిస్థితుల్లో అయినా రాష్ట్రపతి పాలన ఒక రాష్ట్రంలో విధించవచ్చు సర్కారియా కమీషన్ చెబుతూ ఈ కింది సూచనలను చేసింది.

**భారత సమాఖ్య సాధించిన విజయాలు :**

భారత రాజ్యాంగం సువిశాల భారతదేశంలో వివిధ రకాల ప్రాంతీయ, భాష, మత, ఆర్థిక, సాంఘిక వైవిధ్యాలున్న భారత సమాజానికి సరిపడిన రాజకీయ వ్యవస్థను సూచించటంలో నూటికి నూరుపాళ్ళు సిద్ధాంత బద్ధమైన సమాఖ్య వ్యవస్థను రూపొందించలేదు. భారత రాజ్యాంగవేత్తలు సిద్ధాంతం కంటే ఆచరణకే ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చారు.

భారత రాజ్యాంగంలో రూపొందించిన సమాఖ్యవ్యవస్థ ఈ కింది విజయాలను సాధించింది.

1. ఒక ప్రబలమైన కేంద్ర ప్రభుత్వ స్థాపన ద్వారా సమాఖ్య వ్యవస్థ భారతదేశ స్వతంత్ర ప్రతిపత్తి సమగ్రత, సార్వభౌమాధికారాలను కాపాడగలిగింది. అనేక వేర్పాటు ఉద్యమాలను కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా ఎదుర్కోగలిగింది.
2. బలమైన కేంద్ర ప్రభుత్వ స్థాపనవల్ల విదేశీ దండయాత్రల ప్రమాదాన్ని (పాకిస్తాన్, చైనా) విజయవంతంగా తిరగగొట్టడం సాధ్యమైంది.
3. 1956 లో రాష్ట్రాలు పునర్నిర్మాణం ద్వారా భారత రాజకీయ పటాన్ని తిరిగి రాయటం సులభమైంది. 4. అనేక రాష్ట్రాల్లో రాజకీయ, పాలనా సుస్థిరతకు ఉపకరించింది. 356 రాజ్యాంగ నిబంధన కింద తరచూ పార్టీ మార్పిడుల ద్వారా అనేక రాష్ట్రాల్లో ఏర్పడ్డ రాజకీయ అస్థిరతకు కేంద్ర ప్రభుత్వం "రాష్ట్రపతి పాలన" ద్వారా తొలగించడం సాధ్యమైంది.
4. అఖిల భారత సేవల ద్వారా అన్ని రాష్ట్రాల్లో ఉన్నత స్థాయిలో సామర్థ్యంతో కూడ కొన్ని ఉద్యోగ బృందం ఏర్పాటుకు ఉపకరించింది.
5. అనేక రాష్ట్రాల్లో శాంతి భద్రతలకు ఏర్పడ్డ ప్రమాదాన్ని ఆయా రాష్ట్రాలకు సైనిక సహాయాన్నే అందించటం ద్వారా అనేక రాష్ట్రాల్లో శాంతి భద్రతలను కాపాడటం సాధ్యమైంది.

పైవిధంగా రాజ్యాంగం ఏర్పాటు చేసిన సమాఖ్య వ్యవస్థ రాజ్యాంగవేత్తలు ఆశించిన మౌలిక లక్ష్యాల సాధనకు విజయవంతంగా ఉపయోగపడింది. సమగ్రత, అభివృద్ధి, సమైక్యతలను సాధించటంలో చాలా వరకు

## 10.9 సంఘర్షణ రంగాలు :

అయితే ఒక వైపు పై చర్చించిన ప్రయోజనాలతో పాటు కొన్ని సమస్యలను కేంద్ర రాష్ట్రాల మధ్య సంఘర్షణను తరచూ ఉత్పన్నం అవటానికి కూడా ఈ సమాఖ్య వ్యవస్థ దోహదం చేసింది. ఫలితంగా మన రాజ్యాంగం కాలక్రమంలో బలంతోపాటు కొన్ని బలహీనతలను కూడా చూపించింది. కొన్ని ప్రత్యేక ధోరణులు కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో ముఖ్యంగా 1980 దశాబ్దంలో కనిపించటం ప్రారంభించాయి. కేంద్ర రాష్ట్రాల మధ్య తరచూ ఏర్పడే సంఘర్షణలకు ఈ కింది విధంగా పేర్కొనవచ్చు.

1. కేంద్ర రాష్ట్రాల మధ్య తరచూ ఏర్పడే సంఘర్షణలు రాజకీయమైనవే కాని న్యాయ సంబంధమైనవి కావు.
2. 1967 వరకు కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే పార్టీ సంబంధాల్లో చెప్పుకోదగ్గ వివాదాలు ఈ కాలంలో ఏర్పడలేదు. అయితే 1977 నుంచి ముఖ్యంగా 1983 అనంతరం కాంగ్రెసేతర ప్రతిపక్షాలు, ప్రాంతీయ పార్టీలు కొన్ని రాష్ట్రాల్లో అధికారాన్ని చేపట్టడంతో కేంద్ర రాష్ట్రాల మధ్య రాజకీయమైన వివాదాలు ఎక్కువైనాయి.
3. ఆంధ్రప్రదేశ్ అధికారంలో ఉన్న తెలుగు దేశ ప్రభుత్వం ప్రధానిపై, కేంద్ర మంత్రులపై, రాష్ట్ర గవర్నర్ల పై తరచూ ధ్వజం ఎత్తడం, తమ వైఫల్యానికి కేంద్రాన్ని అనేక సందర్భాల్లో నిందించటం సర్వసాధారణ.
4. 36 నిభంధన కింద ఒక రాష్ట్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి కేంద్ర పాలనను విధించటానికి రాష్ట్రపతికి రాజ్యాంగ రీత్యా అధికారం ఉంది. ఈ అధికారాన్ని అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం పాక్షిక ప్రయోజనాల దృష్టా దుర్వినియోగం చేయటం జరిగింది. 1988 లో నాగాలాండ్లో, మిజోరంలో, కాంగ్రెస్ ప్రభుత్వాలు పడిపోయిన తర్వాత కాంగ్రెసేతర కూటమికి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి అవకాశం ఇవ్వకుండా రాష్ట్రపతి పాలనను విధించటం సర్వత్రా నిరసన ఏర్పడింది. అందువల్ల కొన్ని ప్రతి పక్షాలు ఈ 356 నిబంధన ను రాజ్యాంగం నుంచి తొలగించాలని కోరుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ స్వంతంత్ర ప్రతిపత్తిని, అధికారాలను తగ్గించినందుకు చూపించేనిరసన రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణం రాజ్యాంగంగా గుర్తింపు పొంది ఏర్పడినప్పటికీ రాష్ట్రకార్యనిర్వాహక వర్గం, శాసనసభల.

## 10.10 రావల్సిన మార్పులు :

కొరతల రాజకీయాల వల్ల కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో తరచూ వివాదాలు, ఉద్రిక్తతలు ఏర్పడుతు తొలగించడానికి రాజ్యాంగ చట్టాల్లో అమల్లో ఉన్న కేంద్ర రాష్ట్ర సంబంధాలను పటిష్ఠం చేయ సూచించిన మార్పులు అవసరం.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలను మెరుగుపరచటంలో పార్టీ వ్యవస్థ చాలా ప్రధాన పాత్రను నిర్వహిస్తుంది. కాంగ్రెస్, కాంగ్రెసేతర ప్రభుత్వాలకు కేంద్ర రాష్ట్రాలను ఏకకాలంలో పనిచేస్తున్నపుడు ఈ రాజకీయ పక్షాలు ఒక మౌళిక అంశాన్ని బాగా గుర్తించుకోవాలి. ఒక పార్టీలో వ్యవహరించటం వేరు, ఒక ప్రభుత్వంలో వ్యవహ రించడం వేరు. ప్రభుత్వపరంగా వ్యవహరిస్తున్నపుడు పార్టీ పరంగా చేసే విమర్శనలు మరీ చౌకబారుగా ఉంటే అవి కేంద్ర రాష్ట్ర సంబంధాలను మరింత బెడిసి కొట్టే ప్రమాదం ఉంది. అంతేగాక బహుపార్టీ పద్ధతి ఉన్న భారతదేశంలో రాజకీయహుందాతనం ప్రదర్శించటం ద్వారా కేంద్ర రాష్ట్రాలు సజావుగా వ్యవహరించటం సాధ్యమౌతుంది. కేవలం రాజకీయ ప్రయోజనాలను ఆశించి పరస్పరం మిమర్శించుకోవటం వల్ల నిందారోపణలు చేయటం వల్ల ప్రయోజనం ఏర్పడదు.

జాతీయ ప్రణాళిక సంఘం నిర్మాణంలో కొన్ని మౌలిక మార్పులు అవసరం. జాతీయ ప్రణాళికలను రూపొందించటంలో రాజకీయ వేత్తల ప్రమేయాన్ని తగ్గించాలి. ప్రణాళికాసంఘం నిపుణులతో ఏర్పాడాలి. దాని నిర్వహణపై రాజకీయవేత్తల పెత్తనం పరిమితినివ్వాలి. ఈ ప్రణాళికా సంఘం వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ప్రణాళికా పరమైన పథకాలను, తరచూ సమీక్షిస్తూ, నిర్మాణాత్మకమైన మార్పులను, చేర్పులను సూచించాలి. వనరుల సమీకరణ, ఉత్పత్తి పెరుగుదల, రవాణా, పంపిణీ సౌకర్యాలు, స్థానిక అవసరాలు మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకుని సత్వర ఆర్థికాభివృద్ధికి అనుగుణంగా పారిశ్రామికీకరణకు వివిధ పథకాల విస్తీరణకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలే కాని రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనేక అనుత్పాదక పథకాలకు కావాల్సిన నిధులను సమకూర్చుకోవటానికి ఆందోళనలు, ఒత్తిడి పెరుగుతాయి. అంతే కాకుండా ప్రణాళికల్లో లేని అంశాలను సూచించని పతకాలకు అమలు పరచటంలో రాష్ట్రప్రభుత్వం తక్కువ ఉత్సాహాన్ని చూపించనట్లైతే ఆర్థిక రంగంలో కేంద్ర రాష్ట్ర సంబంధాలు మెరుగుపడానికి అవకాశాలు ఉన్నాయి.

1980 సంవత్సరాల్లో ఏర్పడ్డ ప్రాంతీయ పక్షాలు చాలావరకు కేంద్రవ్యతిరేకధోరణిని అనవసరమైన సందర్భా ల్లో కూడా అనుసరుస్తున్నాయి.

## 10.11 కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో గవర్నర్ పాత్ర :

కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో గవర్నర్ పాత్ర ఇటీవలి కాలంలో అనేక విమర్శలకు గురైంది. ఆంధ్రప్రదేశ్, కేరళలో తమిళనాడులో, పశ్చిమబెంగాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తరచూ వివాదాలకు దిగటమే కాకుండా 1988 లో లోకాయుక్త నియామకాన్ని జాప్యం చేయటం వల్ల రాష్ట్ర ప్రభుత్వం సూచించిన వ్యక్తికి ఆపదవికి నియమించటానికి గవర్నర్ నిరాకరించటం వల్ల గవర్నర్ మీద ఫిర్యాదు చేస్తూ గవర్నర్ చర్య ను విమర్శిస్తూ రాష్ట్ర మంత్రిమండలి ఒక తీర్మానాన్ని అమోదించింది. అంతేకాక గవర్నర్ పై ఒక వినతి పత్రాన్ని రాష్ట్రపతికి కూడా తెలుగుదేశ ప్రభుత్వం సమర్పించింది. సర్కారియా కమిషనరు కూడా తెలుగుదేశం గవర్నర్ పదవి అవసరమని, రాజకీయ వివాదాలకు నిలయమని అందువల్ల గవర్నర్ పదవిని రద్దు చేస్తే బాగుంటుంద ని ఒక వాదాన్ని సమర్పించింది. అంతకు ముందు డి.యం.కె పార్టీ కూడా ఇటువంటి విజ్ఞప్తినే చేసింది.

రాష్ట్రాని కి లాంచన ప్రాయమైన రాజ్యాంగాధిపతిగా వ్యవహరించాల్సిన గవర్నర్ కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో కీలకపాత్ర వహిస్తున్నాడు. రాష్ట్రానికి రాజ్యాంగాధిపతియైన గవర్నర్ను రాష్ట్రపతి ఐదు సంవత్సరాల పదవికాలానికి నియమి స్తారు. గవర్నర్ను ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి బదిలీ చేయవచ్చు. పదవీ కాలాన్ని పొడిగించవచ్చు. గవర్నరు పదవి నుంచి తొలగించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే ఉంది. రాజ్యసభ సభ్యుడికి కావాల్సిన అర్హతలు ఉన్న వ్యక్తికి గవర్నర్ గా నియమించే వ్యక్తి కేంద్రంలో అధికార పార్టీ సభ్యుడు లేదా వివాదాస్పదమైన నాయకుడు లేదా ఎన్నికల్లో ఓడిపోయిన మంత్రి, ముఖ్యమంత్రి అవడం తరచుగా జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు దూరంగా ఉంచటానికి డాక్టర్ చెన్నరెడ్డి రెండు పర్యాయాలు (ఉత్తర ప్రదేశ్, పంజాబ్) గవర్నర్ నాటి ప్రధాని శ్రీమతి గాంధి సలహాపై రాష్ట్రపతి నియమించాడు. కలప కుంభకోణం లో వివాదాస్పదమై రాజకీయంగా తలనొప్పిని సృష్టించిన హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి రామ్లాల్ను ఆంప్రదేశ్ గవర్నర్ నియమించారు.నిజానికి రాజ్యాంగ పరిషత్ సభ్యుల్లో కొంతమంది గవర్నర్ను ఎన్నుకోవాలని సూచించారు, అయితే శాసన సభ ద్వారా ఎన్నికైన గవర్నర్ రాష్ట్ర ముఖ్యమంత్రితో సమానంగా అధికారాన్ని చెలాయించటానికి ప్రయత్నించ వచ్చని, అంతేకాకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో రాష్ట్రపతి నామమాత్రంగా వ్యవహరించాలంటే గవర్నర్ రాష్ట్రపతి నియమించటం సమంజసమని భావించటం జరిగింది.

## 10.12 గవర్నర్ వివాదాలకు కారణాలు :

1967 వరకు గవర్నర్ పదవి ఎటువంటి వివాదాలకు అవకాశం కల్పించలేదు. అంతవరకు గవర్నర్ పదవి అలంకార ప్రాయంగా ఉండేది. మధ్యప్రదేశ్ గవర్నర్ గా పనిచేసిన డా. భోగరాజు పట్టాభి సీతారామయ్య గవర్నర్ పదవి అలంకార ప్రాయమైందని ఎవరైన రాజకీయాల నుంచి విరమించి విశ్రాంతి తీసుకోవటానికి చక్కగా ఉపయోగపడుతుందని తన ఆత్మకథలో రాసాడు.

1967 వరకు కేంద్రంలోను రాష్ట్రాల్లోను ఒకే పార్టీ (కాంగ్రెస్ పార్టీ) అధికారంలో ఉండటం వల్ల కేంద్ర రాష్ట్రాల మధ్య వివాదాలు ఎక్కువగా ఏర్పడలేదు. అందువల్ల గవర్నర్ సాహిత్యం, సాంస్కృతిక, తాను నిర్వహించాల్సిన అధికార కార్యక్రమాల్లో పాల్గొనటం మినహాయిస్తే ఇతరత్రా మరేమి పని ఉండేది కాదు. కొన్ని సార్లు ఆయన పేరు కూడా ప్రజల్లో చాలామందికి తెలిసేది కాదు అనటం అతిశయోక్తి కాదేమో! అయితే 1967లో జరిగిన నాల్గో సాధారణ ఎన్నికల్లో మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ అనేక ఉత్తరాది రాష్ట్రాల్లో తన ప్రాభవాన్ని కోల్పోయింది. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రతిపక్ష ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి. -1967-72 మధ్య కాలంలో ప్రతిపక్షాల బలహీనత, కాంగ్రెస్ పార్టీ మార్పిడుల ద్వారా రాజకీయ అస్థిరత ఏర్పడింది. కొన్ని రాష్ట్రాల్లో శాసన సభల్లో ఏ పార్టీకి మెజారిటీ లేకపోవటం వల్ల గవర్నర్ జోక్యంతో రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది. ఆ సందర్భంలో మెజారిటీ నిరూపించుకోవటానికి అవకాశం ఇవ్వకుండా గవర్నర్ లు శాసనసభను రద్దు చేయమని రాష్ట్రపతికి నివేదిక పంపారని ప్రతిపక్షాలు విమర్శించటం, కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావటానికి గవర్నర్లు తోడ్పడుతున్నారన్న విమర్శకూడా సర్వత్రా వినిపించింది.

గవర్నర్ను రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వ సలహాపై నియమించటంవల్ల కేంద్రంలో అధికార పక్షానికి చెందిన వ్యక్తి ఉంటారని, అటువంటి వ్యక్తి కేంద్రానికి విధేయత చూపిస్తారన్న విషయం ఎన్నో సార్లు స్పష్టమైం దని పలువురు భావిస్తున్నారు. ఇందుకు ఉదాహరణలు చెప్పుకోవాలంటే జమ్ము కాశ్మీర్లో ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని కూలదోసి సలాంపాను కాంగ్రెస్ మద్ధతులో ముఖ్యమంత్రిని చేయటంలో ఆ రాష్ట్ర గవర్నర్ జగన్ మోహన్ ప్రోత్సాహంతో నిర్వహించిన పాత్ర సర్వత్రా విమర్శలకు గురైంది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్లో 1984 ఆగస్టులో యన్.టి. రామారావు ప్రభుత్వాన్ని రద్దుచేసి నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిని చేసి మెజారిటి ని నిరూపించుకోవడానికి అప్పటి గవర్నర్ రామలాల్ భాస్కరరావును నెలరోజులు వ్యవధిని ఇవ్వటంతో రాష్ట్ర మంతటా "ప్రజాస్వామ్య పునరుద్ధరణం" ఉద్యమం జరిగి శాంతి భద్రతలు లోపించి చివరికి గవర్నర్ రామలాల్ రాజీనామా చేసి ప్రజా జీవితం నుంచి తెరమరుగు అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## 10.13 గవర్నర్ - కేంద్రం హితకారియా?

ఒక రాష్ట్రానికి లాంఛన ప్రాయమైన అధిపతిగా రాష్ట్రపతి ద్వారా నియమితులైన గవర్నర్ తన పదవి బాధ్యతలను నిర్వహించటంలో ఎలా వ్యవహరిస్తారు? శాసనసభలో మెజారిటీ మద్ధతు ఉన్న ముఖ్యమంత్రి సలహాను గవర్నర్ పాటించాలి. అయితే గవర్నర్ ముఖ్యమంత్రిని కాదని వ్యవహరించటం తరచుగా జరుగుతుంది. దీనికి ప్రధాన కారణం కేంద్రంలో, రాష్ట్రంలో విభిన్న రాజకీయ పక్షాలు అధికారంలో ఉండటమే. కేవలం రాజ్యాంగపరంగా నామమాత్రపు అధిపతిగా లాంఛనప్రాయంగా మంత్రిమండలి సలహాపై మాత్రమే వ్యవహరిస్తే గవర్నర్ కేంద్రాన్ని కాదనాల్సివస్తుంది. కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాలు ఉన్నంత వరకే ఆయన తన పదవిని నిలుపుకోగలుగుతారు. స్వతంత్రంగా వ్యవహరించాలన్న గవర్నర్ కేంద్రం అయిష్టానికి సరి అవ్వక తప్పదు. జమ్మూ కాశ్మీర్లో ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని పడగొట్టడంలో సహకరించని బి.కె. నెహ్రూను తప్పించి జగన్మోహన్ను గవర్నర్ గా నియమించి ఫరూక్ ప్రభుత్వాన్ని కేంద్రం ఆయన సహాయంతో పడగొట్ట గలిగింది. అదే విధంగా గవర్నర్ రామ్లాల్ సహాయంలేకుండా 1984లో యన్.టి.ఆర్ పతనం సాధ్యమయ్యేది కాదు. ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా గవర్నర్ పరిస్థితి ప్రస్తుత రాజకీయ పరిణామాల మధ్య సందిగ్ధావస్థలో ఉంది.

## 10.14 ముఖ్యమంత్రి సలహాను గవర్నర్ పాటించాలా?

రాష్ట్ర గవర్నర్ రాజ్యాంగం కొన్ని విచక్షణాధికారాలను కల్పించింది. వీటిని నిర్వహించటంలో గవర్నర్ మంత్రి మండలి సలహాను గవర్నర్ పాటించాల్సిన అవసరంలేదు. మంత్రిమండలి రద్దు చేయటంలో లేదా శాసన సభను సమావేశపరచటంలో లేదా శాసనసభ ఆమోదించిన ఒక బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం ఆపడంలో లేదా రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగ పరంగా పనిచేయటంలో విఫలమైనప్పుడు, రాష్ట్రపతి పాలన కోసం సిఫారసు చేసే సందరర్భంలో గవర్నర్ తన విచక్షణాధికారాన్ని ఉపయోగించవచ్చు.

పైన పేర్కొన్న సందర్భాలే కాకుండా రాష్ట్రపతికి 15 రోజులకొకసారి రాష్ట్ర పరిస్థితిని గురించి శాంతిభద్రతలను గురించి సాధారణ పాలన గురించి గవర్నర్ ఒక రహస్య నివేదికను పంపుతారు. ఈ సందర్భంలో

గవర్నర్ మంత్రిమండలి సలహాను గవర్నర్ తీసుకోవాల్సిన అవసరం లేదు. అయితే గవర్నర్ విచక్షణాధికారాలు రాజకీయ దృక్పథంతో ముడిపడటం వల్ల అవి తరచూ వివాదాస్పదం అవుతాయి.

## 10.15 గవర్నర్ ముఖ్యమంత్రిని తొలగించగలరా? :

శాసనసభలో ముఖ్యమంత్రి మెజారిటీని కోల్పోయినట్లు గవర్నరుకు అనుమానం కలిగితే ఆయన రెండు విధానాలను అవలంబించవచ్చు. శాసనసభ సమావేశం వెంటనే ఏర్పాటుచేసి ముఖ్యమంత్రి తన మెజారిటీని నిరూపించుకోమని కోరటం. మరొకరిని ముఖ్యమంత్రిగా నియమించి ఆయన తన మెజారిటీని నిరూపించుకోవాలని నిర్దేశించటం. మెజారిటీని కోల్పోయిన ముఖ్యమంత్రి సలహాను గవర్నర్ స్వంతంగా నిర్ణయం తీసుకోవాల్సిందే. రాజ్యాంగం ఇతమిద్ధంగా ఏమి చెప్పలేదు.

ప్రభుత్వ బలాబలాలు తేల్చాల్సిన వేదిక శాసనసభ. శాసనసభ విశ్వాస లేదా అవిశ్వాస తీర్మానం ద్వారా ముఖ్యమంత్రికి మెజారిటీ మద్దతు ఉందో లేదో నిర్ణయిస్తుంది. అయితే ముఖ్యమంత్రికి మద్దతు ఉందా లేదా తేల్చుకోవటం గవర్నర్ సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే రాజ్యాంగం ప్రకారం గవర్నర్ సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే రాజ్యాంగం ప్రకారం గవర్నర్ ముఖ్య మంత్రిని నియమిస్తాడు. ఆయన సలహాపై గవర్నర్ మంత్రులను నియమిస్తాడు. మంత్రిమండలి గవర్నర్ ఆమోదంపై పదవిలో కొనసాగుతుంది అని రాజ్యాంగం చెబుతుంది. అయితే అదే రాజ్యాంగం "మంత్రిమండ లి శాసనసభకు సమిష్టి బాధ్యత వహిస్తుంది"

## 10.16 రాష్ట్రపతి పాలన :

రాజ్యాంగంలోని 356వ నిబంధన కింద ఒక రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించటంలో గవర్నర్ రాజ్యాంగం ఇచ్చిన విచక్షణాధికారాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీని మెప్పించటానికి ఉపయోగించటం జరుగు తుందన్న విమర్శ, ఆ విమర్శకు తగిన అనుకూల సాక్ష్యాలు అనేక సందర్భాల్లో కొట్టొచ్చినట్లు కనపడటంవల్ల గవర్నర్ పదవి వివాదాస్పదంగా ముఖ్యంగా ఆయన విచక్షణాధికారాలను వినియోగించే సందర్భంలో అనేక విమర్శలకు గురైంది. రాష్ట్రంలో రాజ్యాంగపరంగా ప్రభుత్వం పనిచేయటంలో విఫలమైందని నిర్ధారించినపుడు లేదా శాంతిభద్రతలను పరిరక్షించటంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గవర్నర్ భావించినపుడు ఈ ముగింపు అభిప్రాయానికి రావటానికి గవర్నరుకు ఖచ్చితమైన సమాచారం ఎలా లభ్యమవుతుంది? అంతేకాక గవర్నర్ రాష్ట్రపతికి పంపిన నివేదికను ఆ నివేదికపై రాష్ట్రపతి తీసుకున్న చర్యను న్యాయస్థానంలో సవాలు చేయటం వీలుకాకపోవటంవల్ల గవర్నర్ నిర్ణయం చాలా సందర్భాల్లో కేంద్రం అభిప్రాయం ద్వారా ప్రభావితం అవుతుందన్న విమర్శ సర్వత్రా ఉంది. అందువల్ల కేంద్రం నియమించిన గవర్నర్ కేంద్రానికి ఏజంట్లా పనిచే స్తున్నారని తీవ్రంగా విమర్శలకు లోనైన గవర్నర్ ఒకవైపు రాజ్యాంగ పరంగా అలంకార ప్రాయంగా రాష్ట్రాధిపతి గా ఉంటూ మరొకవైపు విచక్షణాధికారాలను ఉపయోగిస్తూ రాష్ట్రపతి ప్రతినిధిగా వ్యవహరించటం ద్విపాత్రా భినయంగా కనిపిస్తుంది.

గవర్నర్లను కేవలం లాంఛన ప్రాయమైన రాష్ట్రాధినేతలుగా మాత్రమే రాజ్యాంగం ఉద్దేశించింది. మంత్రి వర్గాలు వస్తాయి, పోతాయి. కాని రాజ్యాధికారం (స్టేట్) అవిచ్ఛిన్నంగా కొనసాగాల్సిందే. అందువల్లనే గవర్నర్ పదవిని రాజ్యాంగం సృష్టించింది. అయితే అసలు పరిపాలనంతా ప్రజలు ఎన్నుకొన్న మంత్రిమండలి నిర్వహిం చాలని రాజ్యాంగం నిర్ణయించింది. ఒక రాష్ట్రంలో రెండు అధికార కేంద్రాలు ఉండరాదు. కాబట్టి మంత్రి మండలిదే పై చేయిగా నిర్దేశించింది.

గవర్నర్ విచక్షణాధికారాలను రాజ్యాంగం పేర్కొన్నప్పటికీ అవి ప్రధానంగా రెండు సందర్భాల్లోనే అమల్లోకి వస్తాయి. ఒక ముఖ్యమంత్రిని నియమించే సందర్భంలో, రెండోది రాజ్యాంగ బద్ధంగా రాష్ట్రపరిపాలన కొనసాగటానికి వీలులేని పరిస్థితి ఏర్పడిందని నిర్ణయించాల్సిన సమయంలో ఇక సందర్భాల్లో గవర్నర్ మంత్రివర్గ సూచన మేరకు నడుచుకొన్నట్లైతే రాజకీయంగా రాజ్యాంగ పరంగా వివాదాలు తొలగిపోతాయి.

## 10.17 గవర్నర్ పదవిని రద్దు చేయాలి? :

గవర్నర్ పదవికి నియామకంపట్ల, గవర్నర్ పదవి నిర్వహణ పట్ల ఎపుడు వివాదాలు వస్తూనే ఉన్నాయి. గవర్నర్లను సాధారణంగా ఈ కింది వర్గాలనుంచి నియమిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శకులు విమర్శిస్తూ ఉంటారు.

ఎన్నికల్లో ఓడిపోయిన అధికారపార్టీకి సంబంధించిన ప్రముఖులు. ఉదా:- బ్రహ్మానందరెడ్డి, కోన ప్రభాకరరా వు, వెంకటసుబ్బయ్య.

ఆయా రాష్ట్రాల్లో కేంద్రంలోని అధికారపార్టీ నామినేట్ చేసే ముఖ్యమంత్రిలకు అదే పార్టీలో ఉండి అడ్డంకు లు, అసమ్మతి వర్గాలను సృష్టించేవారు. ఉదా:- యం. చెన్నారెడ్డి, వసంత దాదా పాటిల్.

కేంద్రంలోనే లేదా రాష్ట్రాల్లోనే ముఖ్యమంత్రులుగా ఉండి అక్కడ అసమర్థులని అవాంఛనీయులని భావిం చేవారు. ఉదా:- రామూల్

అధికార పార్టీకి విధేయులుగాను, అనుకూలంగానూ ఉండి కొన్ని పరిస్థితుల్లో మెహర్బానీ సంపాదించిన మాజీ ఉన్నతోద్యోగి వర్గం. ఉదా:- ఎ.ఎల్. ఖురానా, కె.సి. అలెగ్జాండర్

కొంచెం చురుకుగా వ్యవహరించాల్సిన మంత్రిపదవిని నిర్వహించలేక అశక్తులై వృద్ధాప్యంలో ఉన్నవారు. ఉదా:- కె.సి. అబ్రహం, ప్రభుదాన్ పట్వారీ

అయితే అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాల్లో ఏర్పడ్డప్పటినుంచీ అక్కడి కాంగ్రెస్వాదులైన గవర్నర్లకు కాంగ్రెసేతర మంత్రి వర్గాలకు బొత్తిగా పడకపోవడంవల్ల గవర్నర్ పదవి వివాదాల వలయంలో చిక్కుకొన్నది. ఇందుకు ఉదా:- కేరళ గవర్నర్ శ్రీమతి రామ్ దుల్హారి సిన్హాకు అక్కడి వామపక్ష సంఘటన మంత్రి వర్గానికి మధ్య ఏర్పడ్డ తీవ్రమైన విభేదాలు, ఆమె వ్యవహారసరళి పట్ల రాష్ట్ర అసెంబ్లీ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఆమోదించిన తీర్మానం ఆంధ్రప్రదేశ్లో గవర్నర్ కుముద్బెన్ జోషికి రాష్ట్ర మంత్రివర్గానికి మధ్య అభిప్రాయ భేదాలు ఎంత తీవ్ర స్థాయికి వెళ్ళాయి. ఇటువంటి వివాదాస్పదమైన గవర్నర్లు కాంగ్రెసేతర రాష్ట్రాలకే పరిమితం కాలేదు. కాంగ్రెస్ మంత్రి వర్గం ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్వారి గవర్నరైనప్పుడు కూడా అంతా సామరస్యంగా సాగిపోతుందని చెప్పటానికి వీల్లేదని బీహార్ ముఖ్యమంత్రి భగవతూ ఆజార్కు ఆ రాష్ట్ర గవర్నర్ గోవింద నారాయణ్సింగ్కు మధ్య వచ్చిన తీవ్రమైన విభేదాలను ఉదాహరణగా తీసుకోవచ్చు. అయితే విభేదాలు ఉన్నంత మాత్రాన గవర్నర్ పదవిని రద్దు చేయాలనటం సమంజసం కాదు.

### 10.18 సారాంశం :

పార్లమెంటరీ ప్రభుత్వంలో మంత్రిమండలి శాసన సభ మద్దతుపై పదవిలో కొనసాగుతుంది. కాబట్టి అనిశ్చిత రాజకీయ పరిస్థితిలో ప్రభుత్వం రద్దయినపుడు ప్రత్యామ్నాయ ప్రభుత్వం సాధ్యంకానపుడు గవర్నర్ ఆవశ్యకత తప్పనిసరి అవుతుంది. అందువల్ల గవర్నర్ పదవిని రద్దు చేయాలని వారించటంకంటే ఆ పదవిని నిర్వహించేవారు తమ అధికారాలను దుర్వినియోగం చేయకుండా కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లో మెలగకుండా రాజ్యాంగపరమైన జాగ్రత్తలు తీసుకోవటం అవసరం.

### 10.19 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. కేంద్ర రాష్ట్ర సంబంధాలలో శాసన పరమైన సంబంధాలను గురించి వివరించుము.
2. కేంద్ర రాష్ట్ర సంబంధాలలో పరిపాలన మరియు ఆర్థిక సంబంధాలు గురించి వివరించుము.
3. కేంద్ర రాష్ట్ర సంబంధాలపై ఏర్పాటు చేయబడిన సర్కారియా కమిషన్ చేసిన సిఫార్సులను వివరించుము.
4. కేంద్ర రాష్ట్ర సంబంధాలపై గవర్నర్ పాత్రను విమర్శనాత్మకంగా వివరింపుము.

### 10.20 చదువతగిన గ్రంథాలు :

1. Indian Government and Politics - J.C Johari
2. Introduction to the Constitution of India - D.D.Basu P
3. Indian Political System - Hans Raj.

# పాఠము - 11

# కేంద్రీయ సతర్కత ఆయోగ్ (కేంద్ర నిఘా కమిషన్) (సెంట్రల్ విజిలెన్స్ కమిషన్)

**అధ్యయన లక్ష్యాలు :** ప్రభుత్వ అధికారులపై అవినీతి ఆరోపణలు విచారణను గురించి తెలుసుకోవచ్చు. వివిధ భాగాలలో, సంస్థలలో అవినీతికి దారితీసే వైఫల్యాలు, మెరుగుదలలు, వివిధ నివారణ చర్యలు గురించి అధ్యయనం.

**పాఠ్యాంశ విషయ క్రమం :**


11.1 పరిచయం

11.2 కేంద్ర విజిలెన్స్ కమిషన్ వ్యవస్థీకరణ

11.3 కేంద్రవిజిలెన్స్ కమిషన్ విధులు

11.4 సివిసి వివరించిన అవినీతి రకాలు

11.5 కేంద్ర నిఘావిభాగం అవినీతిని అరికట్టె చర్యలు

- 11.5.1 ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- 11.5.2 ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లక్షణాలు
- 11.5.3 ఫెమాకేసుల దర్యాప్తు
- 11.5.4 మనీలాండరింగ్ నిరోధక చట్టం

11.6 సంతానం కమిటి

11.7 అవినీతిని అరికట్టడానికి మార్గాలు

11.8 విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

11.9 యాంటీ కరప్షన్ బ్యూరో


## 11.1 పరిచయం :

అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవినీతి, అంచగొండితనం, విచ్చలవిడిగా, విస్తారంగా వ్యాప్తి చెందాయి. ప్రభుత్వం, పాలనపై, అభివృద్ధి కార్యక్రమాలపై ఖర్చు చేసే నిధులలో అధికభాగం అవినీతిపరుల చేతుల్లోకి పోతుందనే విమర్శలు మనం సర్వసాధారణంగా వింటూఉంటాం. పాలనావ్యవస్థలలో అవినీతి చర్యలను అరికట్టడానికి కేంద్రప్రభుత్వం అనేక చర్యలను చేపట్టి అందులో భాగంగానే కొన్ని ప్రత్యేక సంస్థలను ఏర్పాటుచేసింది. అలాంటి సంస్థలలో ముఖ్యమైనదే కేంద్రనిఘా విభాగం. పరిపాలనలో జరుగుతున్న అవినీతిని పరిశీలించడానికి భారత పార్లమెంట్ 1964వ సం॥లో సంతానం కమిటిని ఏర్పాటు చేసింది. ఈ కమిటి నివేదిక ఆధారంగానే కేంద్రప్రభుత్వం 1964లో కేంద్ర నిఘా విభాగాన్ని ఏర్పాటు

చేసింది.

## సంతానం కమిటీ నివేధికలోని ముఖ్యాంశాలు

## 11.2 కేంద్ర విజిలెన్స్ కమిషన్ వ్యవస్థీకరణ

కేంద్ర నిఘా విభాగ అధిపతి విజిలెన్స్ కమిషనర్ ఇతనిని భారత రాష్ట్రపతి నియమిస్తాడు. సి.వి.సి ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ప్రధానమంత్రి హెూమ్‌మినిస్టర్, ప్రతిపక్ష పార్టీ నాయకుడు సభ్యులుగా ఉంటారు. తొలగించె అధికారం కూడ రాష్ట్రపతికి కలదు.

65 సంవత్సరముల వయస్సుగాని, 6 సంవత్సరముల పదవీకాలం కానీ, ఈరెండింటిలో ఏది ముందు పూర్తయితే అంతవరకు విజిలెన్స్ కమిషనర్ పదవిలో కొనసాగుతారు. 1954 నుండి కమిషన్ ఏకసభ్య సంస్థగా ఏర్పాటు అయినది. 1964లో మొదటి ఛైర్మన్‌గా సంజేమ్‌కొఠారి నియమించబడినారు. ప్రస్తుతం సి.వి.సి చైర్మన్ శ్రీనివారరావు కొనసాగుచున్నారు. 1998 ఆగస్టునాటికి ముగ్గురు సభ్యులు (1.ఛైర్మన్, ఇద్దరు సభ్యులు) గల సంస్థగా రూపాంతరం చెందింది. 2003లో పార్లమెంట్ "కేంద్ర నిఘాచట్టం" 2003న ఆమోదించింది. ఈ సంస్థ విధి విధానాలను ప్రకటించింది.

కేంద్ర నిఘా విభాగపరిధిని అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలకు ప్రభుత్వం ఆధీనంలోని కంపెనీలకు, ఢిల్లీ పాలనకు విస్తరింపచేశారు. అఖిలభారత సర్వీసులకు చెందిన అధికారులు, కేంద్రపప్రభుత్వానికి చెందిన కేంద్ర సర్వీసుల అధికారులు సి.వి.సి పరిధిలోకి వస్తారు.

కేంద్ర నిఘా విభాగం రాజ్యాంగబద్ధమైన సంస్థకాదు. యిది పార్లమెంట్ ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పాటు చేయబడిన వ్యవస్థ.

## 11.3 కేంద్రవిజిలెన్స్ కమిషన్ విధులు:

కేంద్రనిఘా విభాగం అవినీతిని అరికట్టడంలో భాగంగా ఈ క్రింది విధులను నిర్వర్తిస్తుంది.

1) కేంద్రప్రభుత్వంలోని వివిధ శాఖలకు చెందిన అవినీతి నిరోధక పనితీరును సమీక్షించి పర్యవేక్షించడం.
2) ఢిల్లీ ప్రత్యేక పోలీస్ విబాగం చేపట్టే అన్ని కర్యాకలాపాలలోని అవినీతి చర్యలపై అజమాయిషి చేయడం.
3) అఖిల భారత సర్వీసులకు చెందిన అధికారులపై వచ్చిన ఆరోపణలను పరిశీలించడం.
4) అవినీతి నిరోధక చట్టం 1988 ప్రకారం, కేంద్ర నిఘా విభాగం, ఢిల్లీ ప్రత్యేక పోలీస్ వ్యవస్థపై కూడా నిఘా చర్యలు చేపట్టవచ్చు.
5) ప్రభుత్వశాఖలకు చెందిన కార్యకలాపాలలో ఏ అధికారి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉన్నా ఆరోపణలు వచ్చినా వాటిపై విచారణ చేపట్టే అధికారం కేంద్రనిఘా విభాగానికి ఉంది.
6) సి.బి.ఐ, డైరెక్టర్, లన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఎంపికలోను చీఫ్ విజిలెన్స్ కమీషనర్ పాల్గొంటాడు.

7) ప్రతిసంత్సరము కేంద్ర విజిలెన్స్ కమిషన్ తాను చేపట్టిన కార్యకలాపాలపై నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.

## 11.4 కేంద్రనిఘా విభాగం వివరించిన అవినీతి రకాలు :

1. తక్కువ ప్రమాణం గల నిలువలు, పనులను అంగీకరించడం.
2. ప్రజాధనాన్ని, ప్రజానిలువలను దుర్వినియోగం చేయడం.
3. ప్రభుత్వ ఉద్యోగులతో యితర వ్యక్తులు జరిపే ఆర్థిక సంబంధమైన వ్యవహారాలు
4. ప్రభుత్వ పనులు చేసే కాంట్రాక్టర్‌లు లేదా సంస్థల నుంచి అధికారులు, డబ్బు తీసుకోవడం.
5. కాంట్రాక్టర్‌ల పట్ల, సంస్థలపట్ల పక్షపాతం చూపించడం
6. ప్రమాణభత్యం, ఇంటిఅద్దె మొదలైన వాటిని తప్పుగా వసూలు చేయడం.
7. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉండటం
8. పూర్వానుమతి లేదా పూర్వ ప్రకటన లేకుండా స్థిరాస్తులు కొనుగోలు చేయడం.
9. అధికా హెూదాను, అధికారాలను దుర్వినియోగపరచడం
10. సొంతపనులకోసం ప్రభుత్వ ఉద్యోగులను వాడటం
11. నియామకాలు, పదోన్నతులు, బదిలీలకు సంబందించిన చట్టవ్యతిరేకమైన ప్రతిఫలాలు తీసుకోవడం
12. నైతిక విలువలు పాటించకపోవడం
13. బహుమతులు స్వీకరించడం
14. వయస్సు, కులం, పుట్టుక మొదలైన వాటిగురించి తప్పుడు పత్రాలు సమర్పించడం.
15. ఆర్థిక లాభం కోసం ఆదాయపుపన్ను, ఆస్తిపన్ను మొదలైన వాటిని తక్కువ అంచనాలో చూపటం.
16. వాహనాలు కొనడానికి మంజూరు చేసిన ఋణాలు దుర్వినియోగం.
17. నిర్వాసిత వ్యక్తుల నష్టపరిహారం చెల్లింపులో జాప్యం చేయడం.
18. నివేశ స్థలం కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన మోసాలు.
19. ప్రభుత్వ క్వార్టర్లను అనధికారంగా ఆక్రమించడం, అద్దెకివ్వడం.
20. దిగుమతి, ఎగుమతి లైసెన్స్‌ల జారీలో అక్రమాలు.

## 11.5 కేంద్ర నిఘా విభాగం అవినీతిని అరికట్టే చర్యలు :

కేంద్ర నిఘా విభాగం అవినీతిని అరికట్టడంలో భాగంలో క్రింది విధులను నిర్వర్తిస్తుంది.

ఎ) కేంద్రప్రభుత్వంలోని వివిధ శాఖలకు చెందిన అవినీతి నిరోధక పనితీరును సమీక్షించి పర్యవేక్షించడం.

బి) ఢిల్లీ ప్రత్యేక పోలీస్ విభాగం చేపట్టే అన్ని కార్యకలాపాలలోని అవినీతి చర్యలపై అజమాయిషి చేయడం

సి) అఖిలభారత సర్వీసులకు చెందిన అధికారులపై వచ్చిన ఆరోపణలను పరిశీలించడం

డి) అవినీతి నిరోధక చట్టం 1988 ప్రకారం, కేంద్ర నిఘా విభాగం, ఢిల్లీ ప్రత్యేక పోలీస్ వ్యవస్థ పై కూడా నిఘా చర్యలు చేపట్టవచ్చును.

ఇ) ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యకలాపాలలో ఏ అధికారి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉన్నా, ఆరోపణలు వచ్చినా వాటిపై విచారణ చేపట్టే అధికారం కేంద్ర నిఘా విభాగానికి ఉంది.

ఎఫ్) సి.బి.ఐ డైరెక్టర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఎంపికలోను చీఫ్ విజిలెన్స్ కమిషనర్ పాల్గొంటాడు.

జి) ప్రతీ సంవత్సరం కేంద్ర విజిలెన్స్ కమిషన్ తాను చేపట్టిన కార్యకలాపాలపై నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.

### 11.5.1 ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ :

భారతదేశంలో ఆర్థిక చట్టాలను అమలుచేయడం మరియు ఆర్థికనేరాలను నిమంత్రించడం, విదేశీ మారక ద్రవ్యం నియంత్రణ చట్టం, 1947 వినిమయనియంత్రణ చట్టం యొక్క ఉల్లంఘనలను నిర్వహించడానికి మే 1, 1956 న డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎకనామిక్ ఎన్‌ఫోర్సుమెంట్ ను ఏర్పాటు చేయబడినది. దీనిప్రకారం న్యూఢిల్లీలొ కలదు. దేశవ్యాప్తంగా ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.

ఆర్థిక వ్యవహారాల శాఖ నియంత్రణలో స్థాపించబడినప్పటికి, ఇది రెవిన్యూశాఖలో అంతర్భాగంగా కొనసాగుతూ, 1960 నుండి నియంత్రణ డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (E.D) అనేది రెండు కీలకమైన ఆర్థిక చట్టాలను అమలుచేసే ఒక ప్రత్యేక సంస్థ. అవి:

1. మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) 2002
2. ఫారిన్ ఎక్స్ఛేంచ్ మేనేజ్‌మెంట్‌యాక్ట్ (FEMA) 1999.

### 11.5.2 ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ యొక్క లక్షణాలు :

1) ప్రధానంగా ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ మరియు ఫైనాన్స్ మరియు ఎకనామిక్స్‌కు సంబంధించిన విషయాలను డీల్ చేస్తుంది.

2) E.D పారిన్‌ఎక్స్చేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్, మరియు ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్‌తో వ్యవహరిస్తుంది.

3. తన కార్యాలయాల పరిధిలో స్వంత కోర్టులు మరియు అప్పిలేట్ ట్రిబ్యునల్‌లను కలిగి ఉంది.

4) చట్టాలలోని నిబంధనలద్వారా విషయాలను తీర్పునిస్తుంది.

5) ప్రాథమిక ఆధికారాలలో మనీలాండరింగ్ ఆస్తులను అటాచ్‌చేయడం మరియు చట్టాల ప్రకారం నేరానికి పాల్పడినట్లు తేలిన వారిని విచారించడం.

6) ఆదాయపు పన్ను అధికారులకు మంజూరు చేసిన అన్ని దర్యాప్తు అధికారాలను వినియోగించుకునే అధికారం కలిగి ఉంటారు.

7) ITA (ఆదాయపు పన్ను చట్టం) లోని సెక్షన్ 131 కింద సబ్జెక్ట్‌లకు సంబంధించి చర్యను ప్రయత్నించినప్పుడు సివిల్ ప్రొసిజర్ కోడ్ 1908 ప్రకారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సివిల్ కోర్టుకు సమానమైన అధికారాలు యివ్వబడినాయి.

8) మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 ప్రకారం ఒక దర్యాప్తు అధికారి వీటిని నిర్వహించవచ్చును.

* లాండర్డ్ డబ్బుతో కొనుగోలు చేసిని ఏదైనా ఆస్తిని అటాచ్ చేయడం.
* కొనుగోలు చేసిన ప్రాంతాన్ని, ఆస్తి రికార్డులను పరిశీలించడం.
* నిందితులను అరెస్టు చేయడం, సాక్షులను పిలిపించి, వారి వాంగ్మూలాలను నమోదు చేయడం.
* ఆస్తులను జప్తు చేయడానికి, లేదా స్తంభింపచేయడానికి అధికారం కలదు.
* ప్రాథమిక విచారణలో భాగంగా మరియు చట్టం దృష్టిలో వ్యక్తిని "నిందితుడు"గా మార్చదు. ఫలితంగా, సమన్ల జారీఒక వ్యక్తి కలకు హక్కులకు భంగం కలిగించదు. కనుక వారు దానిని కోర్టులో సవాలు చేయరు.

### 11.5.3 ఫెమా కేసుల దర్యాప్తు :

ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ అధికారులు ఫెరా మరియు ఫెమా కింద ఉల్లంఘనలను పరిశోదించి, తీర్పుయిస్తారు. ఫారిన్ ఎక్స్ఛేంచ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (FEMA) కింద ఉల్లంఘలను ఎగుమతి ఆదాయాన్ని గ్రహించక పోవడం, విదేశీ మారకపు రాకెట్‌లు మరియు విదేశీ మారక ద్రవ్యాన్ని తిరిగి తీసుకురావడం వంటివి ఉండవచ్చును ఈ నిబంధనల ప్రకారం ఉల్లంఘిస్తే E.D ఆరెస్టు చేయడం, సెటిల్‌మెంట్ చేయడం లేదా మొత్తం కంటే మూడురెట్లు ఎక్కువ జరిమానా విధించడం ద్వారా శిక్షార్హులు.

### 11.5.4 మనీలాండరింగ్ నిరోధక చట్టం

మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (E.D) కి దోషిగా తేలిన నిందితుల ఆస్తులను అటాచ్ చేయడానికి లేదా స్వాధీనం చేసుకోవడానికి, ఆస్తులను స్తంభింపచేయడానికి అధికారం అప్పగించబడింది. ఆస్తులను అటాచ్ చేయడం అంటే ఆస్తిని మార్చడం, బదిలీచేయడం, లేదా ఆస్తిని తరలించడాన్ని నిషేధించడం.

భారతదేశం నుండి పారిపోయిన, పారీలో ఉన్న వారి కేసులను నిర్వహించడం E.D యొక్క ముఖ్యకర్తవ్యం. పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్ళ చట్టం 2018, దేశంలోని చట్టాన్ని తప్పించుకోకుండా మరియు న్యా వ్యవస్థను కాపాడుకోవడానికి దేశం యొక్క అధికార పరిధికి వెలుపపల ఉండడాన్ని ఎంచుకునే ఆర్థిక నేరస్థులను నిషేదిస్తుంది. ఈ చట్టం ప్రకారం దోషలను కనిపెట్టడానికి మరియు అరెస్ట్ చేయడానికి భారత ప్రభుత్వానికి మరియు విదేశీ ప్రభుత్వాలకు సహకరించే అధికారం ఈడికి యివ్వబడింది.

**ప్రత్యేక కోర్టులు :**

మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002 సెక్షన్ 4 ప్రకారం శిక్షార్హమైన నేరం విచారణ కోసం, తే కేంద్ర ప్రభుత్వం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, సంప్రదించి, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రత్యేక కోర్టు లేదా సెషన్ కోర్టులను నియమించింది. వీటిని "PMLA కోర్టు" అనికూడ అంటారు. PMLA కోర్టు ఆమోదించిన ఏదైనా ఉత్తవర్వుపై ఏదైన అప్పీలను నేరుగా హైకోర్టులో అధికార పరిధిక పంపవచ్చు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం భాదితుడి ప్రాధమిక హక్కుపై నేరుగా భంగం కలిగించే ఏ సందర్భంలోనైనా చట్టం యొక్క సారాంశం నుండి వైదొలగకుండా ఉండటమే న్యాయ నిర్ణీత అధికారి కర్తవ్యం.

## 11.6 సంతానం కమిటి :

**భారతదేశంలో అవినీతి సంతానంకమిటి నివేదిక:**

అవినీతి అనేది నిజాయితీలేని లేదా నేపూరితమైన చర్యయొక్క ఒక రూపం. ఒక వ్యక్తి లేదా సంస్థ ద్వారా అధికారం అప్పగించబడి, తరచుగా అక్రమ ప్రయజనాలను పొందడాన్ని అవినీతి అంటారు. 1964లో సంతానం కమిటి నివేదికలో అవినీతికి 4 ప్రధాన కారణాలను గుర్తించింది. అవి:

1) రెగ్యులర్ ఫంక్షన్ల ద్వారా ప్రభుత్వం నిర్వహించగలిగే దానికంటే ఎక్కువగా ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వంలోని వివిధ వర్గాలకు చెందిన అధికారాల వినియోగంలో వ్యక్తిగత విచక్షణకు అవకాశం...మరియు పౌరులకు వారిదైనందిన వ్యవహాలలో ప్రాముఖ్యత కలిఇన వివిధ విషయాలతో వ్యవహరించడంలో గటిబిజిగా ఉండే విధానాలు.
2) మానవ వనరుల నిర్వహణ అనేది అన్ని సంస్థలకు సాధారణం మరియు రిక్రూట్‌మెంట్, ప్రమోషన్, బదిలీ మరియు పోస్టింగ్‌లకు సంబంధించిన ప్రక్రియలు తారుమారు మరియు అవినీతికి గురవుతాయి.
3) అన్ని పబ్లిక్ సర్వీస్ సెక్టార్‌లకు సాధారణం కానప్పటికి ప్రజలకు సేవలను అందించడం.
4) ప్రధానంగా పౌరులలో అవగాహన లేకపోవడం మరియు అసమర్ధమైన పిర్యాదుల పరిష్కార యంత్రాంగం కారణంగా చట్టాలు, నియమాలు మరియు నిబంధన అమలు కూడా అవినీతికి గురయ్యే అవకాశం ఉంది.

## 11.7 అవినీతిని అరికట్టడానికి మార్గాలు :

అమలులో ఉన్న నియమ నిబంధనలను పూర్తిగా సమీక్షించి వాటి ద్వారా నియమాల సరళీకరణను మరియు ప్రమాణికల వలన స్పష్టత మరియు జవాబుదారితనాన్ని మెరుగు పరుస్తుంది. తద్వారా వ్యక్తులు, వ్యవస్థన పట్ల విచక్షణ మరియు ఏక పక్షతను తొలగించి, అవినీతిని తగ్గించవచ్చు.

ఇ–ప్రొక్యూర్‌మెంట్‌లు, ఇ–చెల్లింపులు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి మరియు అవగాహన కల్పించడానికి వెబ్‌సైట్‌లు, పబ్లిక్ డీల్ చేసే ప్రదేశాలలో సిసిటివి, జిపిఎస్ ఎనేబుల్డ్ పరికరాలు / ఆర్.ఎఫ్.ఐ.డి లు,మోసాలను గుర్తించడానికి కంప్యూటర్ అఫెస్టెడ్ ఆడిట్ టెక్నికల్ మొదలైన సాంకేతికతను ఉపయోగించుకోవడం.

పారదర్శకత, జవాబుదారితనం, అవగాహన ప్రజలను మరియు ప్రభుత్వ అధికారాలను మధ్య సమాచార అంతరాన్ని తొలగిస్తుంది. తద్వారా అవినీతి తగ్గుతుంది.

సజావుగా పనిచేయడానికి, సమర్ధతకోసం, తప్పుగా ప్రవర్తించినప్పుడు సమర్ధవంతమైన కాలపరిమితితో కూడిన శిక్షాత్మక చర్యతోపాటు స్పష్టమైన జవాబుదారితనంతో కూడిన వ్యవస్థ అవసరం.

ప్రభుత్వ అధికారులకు తను విధులు మరియు భాద్యతలు ప్రవర్తనా నియమావళి నియమాలు, విధానాలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలి.

క్రమబద్ధమైన పర్యవేక్షణ, నియంత్రణ, సాధారణ తనిఖీలు ఆశ్యర్యకరమైన తనిఖీలు, ఆడిట్ మరియు సమీక్షలు అసహజమైన మరియు అవినీతి ప్రవర్తనపై చెక్ ఉంచుతాయి. దుష్ప్రవర్తనను ముందస్తుగా గుర్తించడం వలన నష్టాన్ని తిరిగి పొందడం మరియు తదుపరి నష్టాన్ని నియంత్రించడం సులభతరంకావచ్చు.

అనుకూలమైన పనివాతావరణం, నైతిక, విలువలను పెంపొదించడం ముఖ్యంగా యువతలో నైతిక ప్రవర్తనను పెంపొందించడం ముఖ్యమైన సాధనం.

సమగ్రత ఒప్పందం, ప్రభుత్వం / ప్రభుత్వశాఖ / కంపెని మొదలైనవాటి మధ్య వ్రాతపూర్వక ఒప్పందం, మరియు బిడ్డర్లందరూ లంచం, సిండికేట్ మొదలైన వాటికి దూరంగా ఉండేందకు అంగీకరిస్తున్నారు.

సి.వి.సి ద్వారా ప్రభుత్వరంగా సంస్థలు, ఆర్ధిక సంస్థలు, విభాగలు మరియు మంత్రిత్వశాఖల వార్షిక స్కోర్‌లు, ర్యాంకింగ్‌లను ప్రభుత్వ సంస్థల దీర్ఘకాలిక సామర్ధ్యం లాభదాయకత మరియు సుస్థిరతతో అనుసంధానించడం విజిలెన్స్‌కు సంబంధించిన ప్రధాన విధి.

భారతదేశం పారదర్శకత ప్రకారం 180 దేశాలలో 81వ స్థానంలో నిలిచింది. అవినీతి నిరోధక చట్ట సవరణ 2018, భారతదేశంలోని అవినీతి ముప్పును ఎదుర్కోవడానికి ప్రశంసనీయమైన సంస్థ. భారతదేశంలో అవినీతి అనేది బ్యూరోక్రసి, రాజకీయాలు మరియు నేరస్థుల మధ్య అనుబంధం యొక్క పర్యవసానం.

## 11.8 విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు:

అవినీతి అరికట్టడంలో, అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో సమిష్టిగా పాల్గొనడానికి మరియు దాని ఉనికి, కారణాలు, ముప్పుగురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి అన్ని వాటా దారులను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరము అక్టోబర్ చివరి వారంలో విజిలెన్స్ అవేర్‌నస్ వారోత్సవాలు పాటించడం జరుగుతుంది. దీనిని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ నిర్వహిస్తుంది. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలోని

అన్ని విజిలెన్స్ కార్యకలాపాలను పర్యవేక్షించడం, పాలనలో దైహిక అభివృద్ధిని తీసుకువావడానికి వారి విజిలెన్స్ పనిని ప్లాన్ చేయడం, అమలు చేయడం మరియు సమీక్షించడంలో కేంద్రప్రభుత్వం మరియు దాని పరిధిలోని సంస్థల్లోని వివిధ అధికారులకు సలహా ఇస్తుంది. పారదర్శకత, జవాబుదారితనం, మరియు అవినీతి రహిత పాలనను సాధించె విధానం పట్ల సామాన్యులకు, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడానికి కూడ ప్రయత్నిస్తుంది.

"అభివృద్ధి చెందిన దేశంకోసం అవినీతి రహిత భారతదేశం" అనే థీమ్‌తో 2022 విజిలెన్స్ అవెర్‌నెస్ వీక్ 31 అక్టోబర్ నుండి నవంబర్ 6, 2022 వరకు నిర్వహించడినది "సమగ్రత ప్రతిజ్ఞతతో ప్రారంభమవుతుంది.

## 11.9 యాంటీ కరప్షన్ బ్యూరో :

అవినీతి నిరోధక చట్టము, 1988 ప్రకారం నేరాలకు పాల్పడే ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రవేట్ వ్యక్తులపై ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో అవినీతికి వ్యతిరేకంగా పోరాడడంలో ఈ ఏజన్సీ ప్రత్యేకత కలిగి ఉంది. ఇది 2 జనవరి 1964న స్థాపించబడినది. సీనియర్ ఐ.పి.యస్ అధికారి శ్రీ పెండ్యాల సీతీరామ ఆంజనేయులు ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక బ్యూరో ప్రస్తుత డైరెక్టర్ జనరల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నవంబర్ 8న సభ్యులకు యిచ్చిన 'సాధారణ' సమ్మతిని ఉపసంహరించుకుంది. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ (...........) రాష్ట్రంలోని సెర్చ్ మరియు ఆపరేషన్‌లను ప్రభుత్వానికి తెలియజేయకుండా ఎ.సి.బి ఏపిలో గొప్ప పాత్ర వహించవలసి ఉంది.

**సిబిఐ :**

సిబిఐ దర్యాప్తు యొక్క చట్టపరమైన అధికారాలు కేంద్రపాలిత ప్రాంతాల అధికారులకు అధికారాలు, విధులు, భాద్యతలు అందిస్తుంది. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ సమ్మతికిలోబడి, దర్యాప్తుకోసం సి.బి.ఐ యొక్క అధికారాలను కేంద్రప్రభుత్వం ఏదైనా ప్రాంతానికి విస్తరించవచ్చు. సబ్-ఇన్‌స్పెక్టర్ స్థాయి లేదా అంతకంటే ఎక్కువ స్థాయి ఉన్న సి.బి.ఐ సభ్యులను పోలీస్ స్టేషన్‌లకు భాధ్యత వహించె అధికారులుగా పరిగణించవచ్చు. కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్‌తో మాత్రమే సి.బి.ఐ దర్యాప్తు చేయవచ్చు 2022 మొత్తం 9 రాష్ట్రాలు ఆయా రాష్ట్రాల్లోని కేసులను దర్యాప్తు చేసేందుకు సిబి.ఐ కి సాధారణ సమ్మతిని ఉపసంహరించుక్కు మన ప్రధాన మంత్రి కార్యాలయం పేర్కొంది.

సి.బి.ఐ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ భారతదేశంలోని ప్రధాన దర్యాప్తు సంస్థ. ఇది మిస్ట్రీఆఫ్ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్ అండ్ పెన్షన్స్ అధికార పరిధిలో పనిచేస్తుంది. వాస్తవానికి అంచము మరియు ప్రభుత్వ అవినీతిని పరిశోధించడానికి 1965లో ఏర్పాటు చేయబడింది. బహుళరాష్ట్ర వ్యవస్థీకృత నేరాలు, బహుళ ఏజెన్సీలేదా అంతర్జాతీయ కేసులచే అమలు చేయబడిన కేంద్ర చట్టాల ఉల్లంఘనను పరిశోధించడానికి విస్తరించిన అధికార పరిధిని పొందింది. ఈ ఏజెన్సీ అనేక ఆర్థిక నేరాలు, ప్రత్యేక నేరాలు, అవినీతి కేసులు

మరియు యితర కేసులను దర్యాప్తు చేస్తుంది. సమాచార హక్కుచట్టంలోని నిబంధనల నుంచి సి.బి.ఐ కి మినహాయింపు ఉంది. సి.బి.ఐ అనేది ఇంటర్‌పోల్‌తో అనుసంధానం కోసం భారతదేశం యొక్క అధికారికంగా నియమించబడిన ఏకైక సంస్థ.

**ముగింపు:**

పరిపాలనలో జరుగుతున్న అవినీతిని, అలసత్వాన్ని, తగ్గించి, పాలకులలో, ఉద్యోగులలో జవాబుదారితనాన్ని పెంపొందించడానికి భారత ప్రభుత్వం నిష్పక్షపాతముగా, వ్యవస్థలు వాటి కార్యకలాపాలు కొనసాగించెందుకు అవకాశం కల్పించాలి దేశాభివృద్ధికి ప్రజాసంక్షేమానికి అవినీతి అనేది ఒక కలంకితము అవుతుంది.

References Books

1) తెలుగు అకాడమి బుక్స్ (our constitution Dr. Harati Dwarakarath)

2) J.C. Johari - Indian Constitution.

3) KA మంజూర్ Vs అసిస్టెంట్ డైరెక్టర్, ఎన్‌ఫోర్స్‌మెంట్

ప్రశ్నలు :

**I**

(1) కేంద్రవిజిలెన్స్ కమిషన్ వ్యవస్థీకరణ, విధులను తెలుపుము

(2) కేంద్ర నిఘా విభాగం వివరించిన వివిధ అవినీతి మార్గాలు ఏమి?

(3) ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ యొక్క కార్యకలాపాలు తెలుపుము.

**II**

(1) సంతానం కమిటి

(2) విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు.

(3) అవినీతిని అరికట్టడానికి ఉన్న మార్గాలు తెలుపుము

పసుమర్తి అప్పారావు
లెక్చరర్
టి.జె.పి.యస్ కాలేజ్
గుంటూరు.

**పాఠం - 12**

# లోక్‌పాల్ లోకాయుక్త

**లక్ష్యం:–** ఈ పాఠం చదివిన తరువాత కేంద్రస్థాయిలో జరిగే అవినీతిని అరికట్టటానికి లోక్ పాల్ వ్యవస్థ ఏర్పాటు చేశారు, అది ఏ విధంగా తన విధులను నిర్వహిస్తుంది మరియు రాష్ట్ర స్థాయిలో లోకాయుక్త అధికారాలు, విధులు నిర్వహిస్తుందో తెలుసుకోవచ్చు.

12.1 పరిచయం

12.2 చారిత్రక నేపథ్యం

12.3 లోక్‌పాల్, లోకాయుక్త చట్టంలోని ముఖ్యంశాలు

12.4 ఛైర్‌పర్సన్ లేదా సభ్యులు అర్హతలు

12.5 ఛైర్‌పర్సన్, సభ్యుల ఎంపిక

12.6 పదవీకాలం

12.7 జీత భత్యాలు

12.8 అధికారాలు - విధులు

12.9 లోకాయుక్త

12.10 లోకాయుక్త వ్యవస్థ లక్షణాలు

12.11 లోకాయుక్తా నియామకం - పదవీకాలం

12.12 ముగింపు

12.13 మాదిరి ప్రశ్నలు

12.14 చదవదగిన పుస్తకాలు

## 13.1 పరిచయం :

A Lokpal means [Saskrit - Lokapala -- Defender of prepare (or) people's Friend.ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రజలకు పలురకాల సేవలందించడంతోపాటు, ప్రభుత్వ రంగాల్లో జరిగే అవినీతి కార్యకలాపాలను నియంత్రించడానికి విజిలెన్స్ కమీషన్లను ఏర్పాటు చేశాయి. అయితే రాజకీయ అవినీతి నిర్మూలనకు ఇంతవరకు కేంద్రస్థాయిలో ఎటువంటి ఏర్పాటు చేయలేదు. ఈ కర్తవ్య నిర్వహణకు స్కాండినేవియా దేశాల్లో (స్వీడన్, డెన్మార్క్, ఫిన్లాండ్, నార్వే) ఏర్పాటు చేసిన 'అంబుడ్స్‌మన్ (Ombudsman)' లాంటి వ్యవస్థను ఏర్పాటు చేసి పౌరకేశ నివారణకు కేంద్రస్థాయిలో లోక్‌పాల్ వ్యవస్థ ఏర్పాటుకు 1959 నుండి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికి నేటి వరకు ఒక నిర్దిష్ట రూపం దాల్చలేదు.

## 12.2 చారిత్రక నేపథ్యం :

మొదటిసారిగా 1959లో ఆనాటి కేంద్ర ఆర్థికమంత్రి సి.డి. దేశముఖ్ లోక్‌పాల్ వ్యవస్థను ఏర్పాటుచేసేందుకు మొదటిసారిగా ప్రతిపాదన చేశాడు.

డా. రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు అత్యున్నత స్థాయిలో ఉన్నవారిపై అవినీతి ఆరోపణలను విచారించడానికి లోక్‌పాల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూకు సూచించాడు. లక్ష్మీమాల్ సింఘ్వి అనే పార్లమెంట్ సభ్యుడు 1963లో లోక్‌పాల్ అనే పదానికి నామకరణం చేశాడు.

1964లో సంతానం అధ్యక్షతన ఏర్పరచబడిన అవినీతిపై కమిటీ కేంద్రస్థాయిలో లోక్‌పాల్, రాష్ట్రస్థాయిల్లో లోకాయుక్తను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది.

1966లో మొరార్జీదేశాయ్ అధ్యక్షతన మొదటి పాలనా సంస్కరణ కమిటీ లోక్‌పాల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.

ఈ నేపథ్యంలో 1968లో మొట్టమొదటి సారిగా లోక్‌పాల్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కాని 1970లో లోక్‌సభ రద్దు కావడంతో ఆ బిల్లు వెలుగు చూడలేదు. ఆ తర్వాత 1971, 1977, 1985, 1989, 1996, 1998, 2001 వరకు 8 సార్లు మరియు 2004, 2008, 2010 సంవత్సరాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టినా రాజకీయనాయకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో చట్టరూపం సంతరించుకోలేకపోయింది.

లోక్‌పాల్, లోకాయుక్త బిల్లు (2011)ను, 22 డిసెంబరు 2011న లోక్‌సభలో ప్రవేశపెట్టగా 27 డిసెంబరు 2011న లోక్‌సభ ఆమోదించింది. 29 డిసెంబరు 2011న రాజ్యసభలో ఈ బిల్లు ప్రవేశపెట్టబడినది. బిల్లుపై రాజ్యసభలో సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఈ చర్చ అర్ధరాత్రి వరకు కొనసాగడంతో సమయాభావం వలన బిల్లుపై ఓటింగ్ జరగలేదు. 21 మే 2012న రాజ్యసభలోని సెలక్ట్ కమిటీకి ఈ బిల్లు నివేదించబడినది. లోక్‌పాల్ లోకాయుక్త బిల్లుకు సవరణలు చేయబడి, 16 డిసెంబరు 2013న రాజ్యసభలో ప్రవేశపెట్టబడింది. దీనిని రాజ్యసభ 17 డిసెంబరు 2013న ఆమోదించింది. లోక్ సభ ఈ బిల్లును తిరిగి 18 డిసెంబరు 2013న ఆమోదించింది. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ 1 జనవరి 2014న లోక్‌పాల్ లోకాయుక్త బిల్లు 2013కు ఆమోదం తెలపడంతో చట్టరూపంలో అమల్లోకి వచ్చింది.

## 13.3 లోక్‌పాల్, లోకాయుక్త చట్టంలోని ముఖ్యాంశాలు

ఈ చట్టం భారతదేశమంతటికీ వర్తిస్తుంది. అంతేకాకుండా భారతదేశంతో పాటు విదేశాలలో నివసించే భారత పబ్లిక్ సర్వెంట్లందరికీ వర్తిస్తుంది.

ఈ చట్టం అమలులోకి వస్తే లోక్‌పాల్ అనే వ్యవస్థ ఏర్పాటు చేయబడుతుంది. లోక్‌పాల్ నందు ఒక ఛైర్‌పర్సన్ ఉంటాడు. సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధానన్యాయమూర్తి గాని లేదా మాజీ ప్రధానన్యాయమూర్తి గాని, లేదా సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తి గాని, మాజీ న్యాయమూర్తి గాని లేదా ఒక నిష్ణాతుడైన వ్యక్తి గా నియమించబడతాడు.

- 8 మందికి మించకుండా సభ్యులు ఉంటారు. ఈ సభ్యులలో కనీసం 50% సభ్యులు న్యాయ వ్యవహారాల నిపుణులు అయి ఉండాలి. అంతేకాకుండా కనీసం 50% సభ్యులు షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు, వెనుకబడిన తరగతులకు చెందినవారై ఉండాలి. వీరిలో ఒకరు మహిళ అయి ఉండాలి.
- న్యాయసభ్యునిగా నియమింపబడే వ్యక్తి సుప్రీంకోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి గాని (లేదా) హైకోర్టు ప్రస్తుత లేదా మాజీ ప్రధానన్యాయమూర్తి గాని అయి ఉండాలి.

- ఇతర సభ్యులుగా నియమించబడే వ్యక్తులు అవినీతి వ్యతిరేక విధానం, ప్రభుత్వపాలన, విజిలెన్స్, ఆర్థిక (బీమా, బ్యాంకింగ్), న్యాయ మరియు నిర్వహణ రంగాల వంటివానిలో 25 సంవత్సరాలకంటే తక్కువ కాకుండా నైపుణ్యం, ప్రత్యేక పరిజ్ఞానం కలిగి ఉండి అత్యంత సమగ్రతాభావం కలిగిన వ్యక్తులు అయి ఉండాలి.

## 12.4 ఛైర్‌పర్సన్ లేదా సభ్యులు అర్హతలు :

- పార్లమెంట్ సభ్యుడు లేదా రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత శాసనసభలలో సభ్యుడై ఉండరాదు.
- ఎటువంటి అనైతిక కార్యకలాపాల చేత గాని శిక్ష విధింపబడి ఉండరాదు.
- పదవీ బాధ్యతలు చేపట్టేనాటికి 45 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగి ఉండరాదు.
- పంచాయతీ లేదా మునిసిపాలిటీ సభ్యుడై ఉండరాదు.
- కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగింపబడినవారై ఉండరాదు. అంతేకాకుండా ఎటువంటి లాభదాయకమైన ఆదాయాన్నిచ్చే పదవిలో ఉండరాదు. ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం కలిగి ఉండరాదు. ఎటువంటి వ్యాపారాన్ని లేదా వృత్తిని చేస్తూ ఉండరాదు. ఒకవేళ వీటిలో ఏదైనా పనిచేస్తూ ఉంటే పదవీ బాధ్యతలు చేపట్టే ముందుగా దానిని వదిలివేయాలి.

## 12.5 ఛైర్‌పర్సన్, సభ్యుల ఎంపిక :

ఛైర్‌పర్సన్ మరియు సభ్యులు క్రిందివారితో కూడిన ఒక ఎంపిక కమిటీ సిఫారసుల మేరకు రాష్ట్రపతిచే నియమింపబడతారు.

ఎంపిక కమిటీ చైర్మన్ - ప్రధానమంత్రి.

సభ్యులు - లోక్‌సభ స్పీకరు.

- లోక్‌సభలో ప్రతిపక్షనాయకుడు
- భారత ప్రధానన్యాయమూర్తి లేదా అతనిచే నామినేట్ చేయబడిన ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి.
- రాష్ట్రపతి నామినేట్ చేసిన ఒక విశిష్ట న్యాయ నిపుణుడు -

ఎంపిక కమిటీ ఛైర్‌పర్సన్ లేదా సభ్యుల నియామకంలో సెర్చ్ కమిటీ సహాయం పొందవచ్చు. సెర్చి కమిటీ కొందరి పేర్లను ఎంపిక కమిటీకి సూచిస్తుంది. ఆ పేర్లలో నుండి కొందరిని ఎంపిక కమిటీ నిర్ణయిస్తుంది. సెర్చ్ కమిటీలో అవినీతి వ్యతిరేక విధానం, ప్రభుత్వపాలన, విజిలెన్స్, విధాననిర్ణయం, ఆర్థికరంగం వంటి రంగాలలో నైపుణ్యం, ప్రత్యేక అనుభవం కలిగిన కనీసం 7 మంది సభ్యులు ఉంటారు. సెర్చ్ కమిటీలోని సభ్యులలో 50%నికి తగ్గకుండా సభ్యులు షెడ్యూల్డ్ కులాలు, తెగలకు, OBCలకు, మహిళలకు చెందినవారై ఉండాలి..

## 12.6 పదవీ కాలం :

లోక్‌పాల్ ఛైర్‌పర్సన్ మరియు సభ్యులు ఎంపిక కమిటీ సిఫారసు మేరకు రాష్ట్రపతిచే నియమించబడతారు (Appointed by the President by warrant under his hand and seal). వీరి పదవీకాలం 5 సంవత్సరాలు లేదా 70 ఏళ్ళ వయసు, ఈ రెండింటిలో ఏది ముందు పూర్తవుతుందో అంతకాలం పదవిలో కొనసాగుతారు. వీరి పదవీకాలం ముగిసే 3 నెలల ముందుగానే

రాష్ట్రపతి వీరి స్థానాన్ని భర్తీచేసేందుకు చర్యలు చేపడతాడు. ఛైర్పర్సన్ లేదా సభ్యులు పదవీకాలం పూర్తయిన తర్వాత తిరిగి నియమింపబడేందుకు అనర్హులు. అయితే సభ్యులు ఎవరైనా తమ పదవీకాలం ఇంకా మిగిలి ఉంటే 'ఛైర్‌పర్సన్ గా నియమింపబడవచ్చు. సభ్యునిగా, ఛైర్‌పర్సన్ గా కలిపి పనిచేసిన మొత్తం కాలం 5 సంవత్సరాలు మించరాదు.

ఛైర్‌పర్సన్ లేదా సభ్యులుగా పనిచేసిన వ్యక్తులు ఎటువంటి రాయబార పదవికి గాని, కేంద్రపాలిత ప్రాంత పాలకుని పదవికి గాని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఎటువంటి ఆదాయాన్నిచ్చే పదవికి గాని అనర్హులౌతారు. అంతేకాకుండా 5 సంవత్సరాలపాటు రాష్ట్రపతి పదవికి గాని, ఉపరాష్ట్రపతి పదవికి గాని, పార్లమెంట్ సభ్యత్వానికి లేదా శాసన సభ్యత్వానికి జరిగే ఎన్నికలలో గాని మునిసిపాలిటీ, లేదా పంచాయతీ సభ్యత్వానికి గాని పోటీ చేయడానికి అనర్హులు.

## 12.7 జీతభత్యాలు :

లోక్‌పాల్‌కు సంబంధించిన అన్ని పాలనాపరమైన ఖర్చులు, ఛైర్‌పర్సన్, సభ్యుల, ఉద్యోగుల జీతభత్యాలు భారత సంఘటిత నిధి నుండి చెల్లించబడతాయి. లోక్‌పాల్‌కు సొంత దర్యాప్తు విభాగంతోపాటు, సొంత ప్రాసిక్యూషన్ విభాగం కూడా ఉంటుంది. లోక్‌పాల్ ఛైర్‌పర్సన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో. సమానమైన వేతనం చెల్లించబడుతుంది. సభ్యులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతానికి సమానమైన వేతనం చెల్లించబడుతుంది. ఛైర్‌పర్సన్ జీతం రూ.2,80,000/-లు సభ్యుల జీతం రూ.2,50,000/-లు.

## 12.8 అధికారాలు - విధులు :

ప్రధానమంత్రిపై అవినీతి ఆరోపణలకు సంబంధించి లోక్‌పాల్ విచారణ జరుపవలసిన సందర్భంలో ఛైర్‌పర్సన్‌తో సహా అందరు సభ్యులూ ఆ విచారణను ప్రారంభించేందుకు అనుమతించాలి మరియు మొత్తం సభ్యులలో 3/4 వంతు మంది సభ్యులు ఆ విచారణను జరిపేందుకు ఆమోదించాలి. ప్రధానమంత్రిపై చేయబడిన అవినీతి ఆరోపణలు అంతర్జాతీయ సంబంధాలు, దేశ బాహ్య మరియు అంతరంగిక భద్రత, ప్రజాశ్రేయస్సు, అణుశక్తి మరియు అంతరిక్ష రంగానికి సంబంధించినవైతే అటువంటి ఆరోపణలపై లోక్‌పాల్ ఎటువంటి విచారణ జరుపదు.

- ఒకవేళ ప్రధానమంత్రి పై ఏదైనా ఆరోపణపై విచారణ జరుపవలసి వస్తే అటువంటి విచారణ మొత్తాన్ని అతిరహస్యంగా చేయవలెను. ఒకవేళ ప్రధానమంత్రిపై వచ్చిన ఫిర్యాదును లోక్‌పాల్ తోసిపుచ్చవలెనని భావించినట్లయితే దానికి సంబంధించిన రికార్డులను ప్రచురించకుండా మరెవరికీ అందకుండా చేయాలి. కేంద్రప్రభుత్వ మంత్రులు, ప్రస్తుత, మాజీ పార్లమెంట్ సభ్యులు కూడా లోక్‌పాల్ పరిధిలోకి వస్తారు. అయితే పార్లమెంట్లో నివేదించిన అంశాలపై గానీ, అక్కడ ఓటింగ్ జరిగిన అంశాలపైగానీ లోక్‌పాల్‌కు అధికారం ఉండదు.

- కొన్ని కేసులకు సంబంధించి లోక్‌పాల్, సివిల్ కోర్టు కలిగి ఉండే అధికారాలను కలిగి ఉంటుంది.

- ప్రాథమిక విచారణార్థం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని ఏ అధికారి లేదా ఏ సంస్థ లేదా ఏ దర్యాప్తు సంస్థ సేవలనైనా వినియోగించుకోవచ్చు,

- విచారణార్థం ఎటువంటి డాక్యుమెంటునైనా, అఫిడవిట్లనైనా లోక్‌పాల్ పరిశీలించే అధికారాన్ని కలిగి ఉంటుంది. దర్యాప్తు 60 రోజుల్లో, విచారణ 6 నెలల్లో ముగించాలి.

- CBIతో సహా మరే ఇతర దర్యాప్తు సంస్థకైనా లోక్‌పాల్ ద్వారా నిర్దేశించబడిన కేసులకు సంబంధించి ఆయా సంస్థలపై పర్యవేక్షణాధికారం ఉంటుంది.

- CBI డైరెక్ట్‌గా ఎంపికయ్యే అధికారి పేరును ప్రధానమంత్రి నేతృత్వంలోని ఒక అత్యున్నత బృందం సిఫారసు చేస్తుంది.

- లోక్‌పాల్ నిర్దేశించిన కేసును దర్యాప్తు చేస్తున్న CBI అధికారుల బదిలీ లోక్‌పాల్ ఆమోదం మేరకే జరగాలి. లోక్‌పాల్ చట్టం క్రింద గాని లేదా అవినీతి నిరోధక చట్టం (1988) క్రింద గాని నమోదు చేయబడిన కేసుల విచారణ, తీర్పు కొరకు లోక్‌పాల్ సిఫారసు మేరకు ప్రత్యేక కోర్టులను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ప్రత్యేక కోర్టులు కేసు విచారణను నమోదైన తేదీ నుండి 1 సంవత్సరంలోపు పూర్తిచేసి తీర్పు వెలువరించాలి. ఒకవేళ ఒక సంవత్సరం దాటితే దానికిగల కారణాలను లిఖితపూర్వకంగా రికార్డు చేసి, కేసును మరొక 3 నెలలు పొడిగించవచ్చు. ఇలాగే మరో మూడు నెలలు పొడిగిస్తూ కూడా పోవచ్చు. అయితే కేసు నమోదైన రోజునుండి తీర్పు వెలువరించడం గరిష్ఠంగా రెండు సంవత్సరాల కాలపరిమితిలోపే పూర్తి చేయాలి.

- అవినీతి నిరోధక చట్టం-1988 పరిధిలోకి వచ్చే గ్రూప్-ఏ, బీ, సీ, డీ తరగతుల్లోని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ నిధులతో నడుస్తున్న, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న సంస్థల ఉద్యోగులు అందరూ కూడా లోక్‌పాల్ పరిధిలోకి వస్తారు. అయితే.. గ్రూప్-ఏ, బీ తరగతులు అధికారులపై వచ్చిన అవినీతి ఆరోపణలు దర్యాప్తు తర్వాత లోక్‌పాల్‌కు వస్తాయి. గ్రూప్-సీ, డీ ఉద్యోగులపై ఆరోపణలను చీఫ్ విజిలెన్స్ కమీషనర్ దర్యాప్తు CVC చేసి, లోక్‌పాల్‌కు నివేదిస్తారు. నిజాయితీ, నిబద్ధత గల ప్రభుత్వోద్యోగులకు తగినంత భద్రత ఉంటుంది.

- ప్రభుత్వం నిధులు అందించే సొసైటీలు, ట్రస్టులు, సంఘాలు లోక్‌పాల్ పరిధిలోకి వస్తాయి. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్సీఆర్ఏ) కింద విదేశాల నుంచి ఏటా రూ.10 లక్షలకు మించి నిధులు అందుకునే అన్ని సంస్థలూ దీని పరిధిలో ఉంటాయి. ప్రార్థనాస్థలాల నిర్మాణాలకు, మతపరమైన కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు సంబంధించిన ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు లోక్‌పాల్ పరిధిలోకి రావు.

- విచారణ పెండింగ్‌లో ఉన్నా కూడా అవినీతిమార్గాల్లో సంపాదించిన ఆస్తుల అటాచ్‌మెంట్, జప్తుకు కూడా అవకాశముంటుంది. ఈ చట్టం కింద దోషులుగా నిర్ధారితులైన వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష విధించవచ్చు. తప్పుడు ఫిర్యాదులు చేసినట్లయితే ఏడాది వరకూ జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించటం జరుగుతుంది. లోక్‌పాల్ ఛైర్‌పర్సన్ లేదా సభ్యులపై వచ్చే అవినీతి ఆరోపణలపై ఫిర్యాదులపై లోక్‌పాల్ విచారణ జరుపదు. ఎవరైనా లోక్‌పాల్ సభ్యుడు/సభ్యురాలిపై కనీసం 100 మంది పార్లమెంటు సభ్యులు సంతకాలు చేసి పిటిషన్ సమర్పించినట్లయితే రాష్ట్రపతి సూచన మేరకు సుప్రీంకోర్టు సదరు సభ్యుడు/సభ్యురాలిపై విచారణ చేపట్టవచ్చు. లోక్‌పాల్ సభ్యుడిని/సభ్యురాలిని సుప్రీంకోర్టు సిఫారసు లేదా మధ్యంతర ఉత్తర్వు మేరకు రాష్ట్రపతి సస్పెండ్ చేయవచ్చు. ఎవరైనా లోక్‌పాల్ సభ్యుడు/సభ్యురాలిపై సుప్రీంకోర్టు విచారణ అనంతరం సదరు సభ్యుడు/సభ్యురాలిని రాష్ట్రపతి తొలగించవచ్చు.

- న్యాయవ్యవస్థపై విచారణ చేసే అధికారం లోక్‌పాల్‌కు ఉండదు.

- లోక్‌పాల్, లోకాయుక్త బిల్లు 2013 చట్టరూపంలో అమలులోనికి వచ్చిన తేదీ నుండి ఏడాదిలోపు అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలో తగిన చట్టాన్ని రూపొందించి లోకాయుక్తను ఏర్పాటు చేసుకోవాలి.

**SPECIALNOTE :** CBI ని స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా మార్చాలని సుప్రీంకోర్టు 1998లో వినీత్ నారాయణ్ కేసులో తీర్పునిచ్చింది. ఇటీవల సుప్రీంకోర్టు CBI గురించి ప్రస్తావిస్తూ వినీత్ నారాయణ్ కేసు తీర్పు వెలువడి 15 సంవత్సరాలు అయినప్పటికీ CBI పై గల రాజకీయ ప్రభావం దాని నిష్పాక్షికతను దెబ్బతీస్తూనే ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేసింది.

## 12.9 లోకాయుక్త

రాష్ట్ర పాలనాయంత్రాంగ ప్రముఖులు మరియు ఉన్నత ఉద్యోగుల అధికార దుర్వినియోగాన్ని అరికట్టేందుకు - 1966 "అంబుడ్స్‌మన్" వంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించిన మొదటి పాలనా సంస్కరణ సంఘ సిఫారసుల మేరకు రాష్ట్రాలలో లోకాయుక్త వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. రాష్ట్రాలలో లోకాయుక్త వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఆయా రాష్ట్రప్రభుత్వాలు లోకాయుక్త చట్టాన్ని రూపొందించి అమలులోకి తెచ్చాయి. అయితే అన్ని రాష్ట్రాల లోనూ లోకాయుక్త వ్యవస్థ ఏర్పాటుచేయబడలేదు. ప్రస్తుతం మనదేశంలోని 19 రాష్ట్రాలలో లోకాయుక్త వ్యవస్థ పనిచేస్తోంది. దేశంలో మొదటిసారిగా ఒరిస్సా 1970లో లోకాయుక్త చట్టాన్ని రూపొందించినప్పటికీ అది 1983లో అమలులోనికి వచ్చింది. కాని 1971లో మహారాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ప్రథమంగా లోకాయుక్త వ్యవస్థను ఏర్పాటుచేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో లోకాయుక్త, ఉపలోకాయుక్త చట్టం (1983) 1 నవంబర్, 1983 నుండి అమల్లోకి వచ్చింది. 15 నవంబర్, 1983 నుండి లోకాయుక్త వ్యవస్థ పనిచేస్తోంది.

## 12.10 లోకాయుక్త వ్యవస్థ లక్షణాలు

(1) కార్యనిర్వాహక వ్యవస్థ నియంత్రణలో లేకుండా స్వతంత్రంగా పనిచేస్తుంది.

(2) ఒక పద్ధతి ప్రకారం గిరి గీసుకుని కాకుండా అనుకూల విధానాలతో, సులభరీతిలో ఫిర్యాదులు చేసేందుకు అందుబాటులో ఉండటం.

(3) దాదాపు ఉచితంగా మరియు వేగవంతమైన సేవలను పౌరులకు అందించడం.

## 12.11 లోకాయుక్త నియామకం - పదవీకాలం

- హైకోర్టు ప్రస్తుత న్యాయమూర్తిని లేదా మాజీ న్యాయమూర్తిని లోకాయుక్తగా గవర్నర్ నియమిస్తాడు.
- లోకాయుక్త ఎంపిక కమిటీలో ముఖ్యమంత్రిని, మంత్రిమండలిని, ప్రతిపక్ష నాయకున్ని, అడ్వకేట్ జనరల్‌ను సంప్రదించిన తర్వాత గవర్నర్ లోకాయుక్త నియామకం జరిపి అతనిచేత ప్రమాణస్వీకారం చేయిస్తాడు.
- జిల్లా న్యాయమూర్తిని ఉపలోకాయుక్తగా నియమిస్తాడు.
- పదవీకాలం 5 సంవత్సరాలు. వీరు తిరిగి ఈ పదవులు పొందడానికి అనర్హులు.
- లోకాయుక్తకు సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయి.
- లోకాయుక్త పాలనాధిపతి రిజిస్ట్రార్, ప్రత్యేక ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హోదాలో విచారణ సంచాలకుడు ఉంటాడు. ఈయనకు సహాయకులుగా నలుగురు ఉపసంచాలకులు, ముగ్గురు విచారణాధి కారులు, నలుగురు పోలీస్ కానిస్టేబుల్స్ మరియు ఇద్దరు జవానులు ఉంటారు.

## 12.12 లోకాయుక్త పరిధిలోకి వచ్చే అంశాలు

- ప్రభుత్వ అధికార దుర్వినియోగం
- ప్రభుత్వ ఉద్యోగి అవినీతి కార్యకలాపాలు
- బాధితులెవరైనా ఈ వ్యవస్థ దృష్టికి తమ అభియోగాలను తేవచ్చు. అప్లికేషనుతోపాటు రూ.150 డి.డి. జతపర్చాలి.
- 6 ఏళ్ల లోపు జరిగిన సంఘటనలకు సంబంధించి మాత్రమే ఫిర్యాదులను స్వీకరిస్తుంది.

- తనంతట తానుగా కూడా చొరవ తీసుకుని విచారణ జరపవచ్చు. గవర్నర్ ఆదేశాల మేరకు కూడా విచారణ జరపవచ్చు.
- ప్రస్తుత మాజీ మంత్రులు, శాసనసభ్యులు, జిల్లాపరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మున్సిపాలిటీల ఛైర్మన్లు, స్థానిక సంస్థల నిర్వహణ అధ్యక్షులు, సంచాలకులు, సహకారసంఘం అధ్యక్షులు, విశ్వవిద్యాలయాలు, ఉపకులపతి, రిజిస్ట్రార్, ప్రభుత్వోద్యోగులు దీని పరిధిలోకి వస్తారు.
- లోకాయుక్త ఫిర్యాదులను విచారించి, నివేదిక తయారుచేసి, నిందితుడు పనిచేసే శాఖాధికారికి తగిన సిఫారసులు చేస్తుంది. సంబంధిత అధికారి మూడునెలల్లోపు తగిన చర్యలు తీసుకుని ఆ సమాచారాన్ని లోకాయుక్తకు తెలియచేయాలి. అలాకాకుండా సంబంధిత శాఖ నివేదిక అమలుకు విముఖత చూపితే, దానిపై లోకాయుక్త ప్రత్యేక నివేదికను గవర్నరుకు సమర్పిస్తుంది. గవర్నరు దానిని శాసనసభలో ప్రవేశపెడతారు.
- ప్రస్తుతం దేశంలో లోకాయుక్త పనిచేస్తున్న రాష్ట్రాలు - ఆంధ్రప్రదేశ్, అసోం, బీహార్, ఛత్తీస్గఢ్, ఢిల్లీ, గోవా, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిషా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్.
- ఒడిషా, పంజాబ్ లలో లోకాయుక్తను లోక్‌పాల్‌గా పిలుస్తారు. ఛత్తీస్‌గడ్‌లో లోకాయుక్తను లోక్‌ఆయోగ్ గా పిలుస్తారు.
- ఇటీవల గోవా రాష్ట్రంలో నూతనంగా లోకాయుక్త ఏర్పాటు చేయబడినది. సుప్రీంకోర్టు మాజీ న్యాయ మూర్తి జస్టిస్ B. సుదర్శన్‌రెడ్డి 16 మార్చి, 2013న గోవా మొదటి లోకాయుక్తగా గవర్నర్ బి.వి. వాంఛూ ఎదుట ప్రమాణస్వీకారం చేశారు.
- ఆంధ్రప్రదేశ్లో లోకాయుక్తగా జస్టిస్ B. సుభాషణ్ రెడ్డి 12 అక్టోబర్, 2012న నియమితులయ్యారు. ఈయన 5 సంవత్సరాలపాటు ఈ పదవిలో కొనసాగుతారు.
- ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త ఇటీవలి కాలంలో అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అనేక ఫిర్యాదులను త్వరితగతిన విచారించి తగిన తీర్పులను వెలువరిస్తోంది.
- కర్ణాటక లోకాయుక్తగా 2006 నుండి 2011 వరకు విధులు నిర్వర్తించిన జస్టిస్ N. సంతోష్ హెగ్డే అక్రమ గనుల త్రవ్వకానికి సంబంధించి సమర్థవంతంగా నివేదికలు సమర్పించారు. తద్వారా కర్ణాటకలో ప్రజాధనాన్ని కాపాడేందుకు, అక్రమ త్రవ్వకాల నిషేధానికి ఉత్తర్వులు వెలువడినవి.
- బూట్ల పేరుతో కోట్లు కొల్లగొట్టారు... D.G.P. కార్యాలయంలో మరోసారి అక్రమాలకు రంగం సిద్ధం''. శీర్షికన 10 అక్టోబర్, 2010న ఒక దినపత్రిక ప్రచురించిన పరిశోధనాత్మక కథనాన్ని ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ S. ఆనందరెడ్డి సుమోటోగా విచారణకు స్వీకరించారు. దీనికి బాధ్యులైన ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ అధిపతి అయిన సీనియర్ I.P.S. అధికారిపై, పాలనాధికారిపై చర్యలు తీసుకోవాలని లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శిని ఆదేశించారు. అక్రమార్కులపై తీసుకున్న చర్యలను వివరిస్తూ 18 జులై 2011 లోగా నివేదిక సమర్పించాలని లోకాయుక్త తన ఉత్తర్వులలో స్పష్టం చేశారు.
- లోకాయుక్త నియామకంలో గవర్నర్ మంత్రిమండలి సలహాను పాటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2011 గుజరాత్ లోకాయుక్తగా జస్టిస్ A. R. మెహతాను గవర్నర్ కమలా బేణీవాల్ నియమించడంలో తమను సంప్రదించలేదని గుజరాత్ ప్రభుత్వం సుప్రీంలో వాదించింది. అయితే గవర్నర్ గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించారని, ప్రధానన్యాయమూర్తి ఈ విషయంలో పూర్తి సమాచారాన్ని ముఖ్యమంత్రికి అందించి, ఆయన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే గవర్నర్ కమలా బేణీవాల్ లోకాయుక్తను నియమించారని, కాబట్టి ఈ నియామకం సరైనదేనని, రాష్ట్రప్రభుత్వం లోకాయుక్తకు సహకరించాలని సుప్రీంకోర్టు సూచించింది.

- క్రికెట్‌బాల్ వాహనానికి తగిలిందన్న కారణంతో హైద్రాబాదు పోలీసులు ఓ బాలుడిని చితకబాదిన కేసుకు సంబంధించి ప్రసారమాధ్యమాల ద్వారా తెలుసుకున్న లోకాయుక్త "సుమోటో"గా కేసును స్వీకరించి నిజాలను తెలుసుకొనేందుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముజమిల్ అనే బాలుడి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో సమీక్షించారు. ముజమిల్‌పై దాడి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుళ్ళపై విచారణ చేపట్ట నున్నట్లు లోకాయుక్త విచారణాధికారి B. సర్సింహారెడ్డి తెలిపారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలు. తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియచేస్తామని ఆయన వివరించారు.

**NOTE :** అంబుడ్స్‌మన్ వ్యవస్థను ఏర్పాటుచేసిన రాష్ట్ర తొలి విశ్వవిద్యాలయం "తెలంగాణ విశ్వవిద్యాలయం".

- ఢిల్లీ కేబినెట్ జన్ లోక్‌పాల్ బిల్లును 3 ఫిబ్రవరి 2014న ఆమోదించింది. 13-16 ఫిబ్రవరి వరకు జరిగే ఢిల్లీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలలో ఈ బిల్లును ఆమోదించాలని కేజీవాల్ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కాంగ్రెస్, B.J.P కి చెందిన 42 మంది సభ్యులు బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టే తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. జన్ లోక్‌పాల్ బిల్లుపై జరిగిన పరిణామాలతో కేజ్రివాల్ పదవికి రాజీనామా చేశారు.

## ముగింపు :

ప్రపంచంలోని చాలా ప్రజాస్వామ్య దేశాలు లోక్‌పాల్ మరియు లోకాయుక్త వంటి అంబుడ్స్‌మన్ (Ombudsman) వ్యవస్థలను ఏర్పాటు చేసి రాజకీయ నాయకులు మీద నమ్మకం కలిగే విధంగా విధానాలు రూపొందించి ప్రజాస్వామ్య వ్యవస్థలను బలపరుస్తున్నారు. అయితే అభివృద్ధి చెందుతున్న భారతదేశం లాంటి ప్రజాస్వామ్య దేశాలు స్వాతంత్ర్యం వచ్చిన 70సం.లు వరకు కూడా ఇటువంటి వ్యవస్థలను ఏర్పాటు చేయటంలో వెనకఅడుగు వేస్తున్నారు. కాని కొంత మంది మేధావులు మరియు ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందన్న భయంతో 2015 సంవత్సరంలో ఇండియాలో లోక్‌పాల్ ఏర్పాటు చేయటం ఒక శుభపరిణామంగా చెప్పవచ్చు.

## 12.13 ప్రశ్నలు :

1. లోక్‌పాల్ వ్యవస్థ ఏర్పాటు చారిత్రక నేపథ్యాన్ని వివరింపుము.
2. లోక్‌పాల్ వ్యవస్థ ఏర్పాటు మరియు అధికారాలు, విధులు వివరింపుము.
3. లోకాయుక్త వ్యవస్థ ఏర్పాటు అధికారాలు, విధులు వివరింపుము.
4. లోక్‌పాల్ మరియు లోకాయుక్త వ్యవస్థల అమలులో ఎదురయ్యే సమస్యలు వివరింపుము.

## 12.14 చదువదగిన పుస్తకాలు :


1) D.D. Basu - Introduction to the Constitution of India.
2) Granville Austin - The Indian Constitution Cornerstone of a Nation
3) P.M. Bakshi - The Constitution of India
4) H.R. Khanna - Making of India's Constitution.



రచయిత

**డా॥ కె.వి.ఆర్. శ్రీనివాస్**

రాజనీతి శాస్త్ర విభాగం, A.N.U.